
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
బుధవారం 3 జనవరి 2018





సూపర్ మూన్

పౌర్ణమి రోజున చంద్రుడిని పూర్ణబింబంలో చూడడం మామూలే. కాకపోతే ఈసారి ఓ స్పెషల్ ఉంది. శాస్త్రజ్ఞుల కథనం ప్రకారం 14 శాతం అదనపు సైజులో చందమామ మనకు సాక్షాత్కరించిందని అంచనా. కాకినాడలో మంగళవారం రాత్రి దర్శనమిచ్చిన మన పెద్ద చందమామ చిత్రమిది..

ఊళ్లలో సందడి

సంక్షేమమే ధ్యేయంగా జన్మభూమి-మాఊరు ప్రారంభం

ఉత్సాహంగా పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

కోనసీమలో కొంత ఉత్సాహం.. కొంత నిరుత్సాహం

ప్రత్యక్ష ప్రసారాల కోసం టీవీలు ఏర్పాటు



తొండంగి మండలం వేమవరంలో జరిగిన జన్మభూమిలో సంక్రాంతి కానుకను అందజేస్తున్న యనమల

జన్మభూమి సభలు మంగళవారం మొదలయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారుల రాకతో గ్రామాలన్నీ కళకళలాడాయి. తమ అభ్యర్థనలు తెలియజేయడానికి ప్రజలు కూడా పెద్దఎత్తున చేరుకున్నారు. జిల్లావ్యాప్తంగా చాలాచోట్ల సందడిగా మొదలుకాగా కోనసీమలో మాత్రం మిశ్రమ స్పందన కనిపించింది. టీవీల ద్వారా లైవ్‌లో లబ్ధిదారులతో మాట్లాడే ఏర్పాట్లు కొన్నిచోట్ల చేయగలిగినా పూర్తి స్థాయిలో జరగలేదు.

కాకినాడ (ఆంధ్రజ్యోతి) జనవరి 2:

జన్మభూమి- మా ఊరు 5వ విడత తొలిరోజు మంగళవారం సంక్షేమమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. వివిధ గ్రామాలు, మండల టీమ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక ఎగ్జిబిషన్‌లు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సీఎం ప్రసంగాన్ని లైవ్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా వివిధ గ్రామసభలు వచ్చిన ప్రజలకు వినిపించారు. జన్మ భూమి ప్రతిజ్ఞ, పలు సంక్షేమ పథకాల అమలుకు తొలిరోజు నాంది పలికారు. మంత్రి యనమల రామకృష్ణుడు, మరో మంత్రి నిమ్మకాయల - **మిగతా 15లో**



పంచాయతీలకు శిరోభారం..

ఎల్‌ఈడీ లైట్లు

- పెరుగుతున్న నిర్వహణా వ్యయం
- కష్టాల్లోకి పంచాయతీలు
- ఏజన్సీ పేరిట నిలువుదోపిడీ

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

గ్రామీణ ప్రాంతాల్లో ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు ద్వారా నిర్వహణ ఖర్చులు తగ్గించవచ్చని గతంలో చేసిన ప్రకటనలపై అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి - **మిగతా 15లో**



ఓ సన్నివేశంలో హీరో కార్తికేయ, హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్

ఆత్రేయపురంలో షూటింగ్

- విశేషాలు 16లో

భద్రతకు రారాజు బ్లాక్‌చైన్ టెక్నాలజీ

- కథనం 9లో



రాజా నివాసంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి చినరాజప్ప

ఇంకొంతకాలం..

పదవీ కాలం పొడిగింపు కోసం యత్నం

మంత్రులతో డీసీసీబీ చైర్మన్ రాజా మంతనాలు

ప్రత్తిపాడులో పలు జిల్లాల చైర్మన్ల సమావేశం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

ఇంకొంత కాలం పొడిగించేలా మీరే రికమండ్ చేయాలి..' అంటూ పలు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్లు జిల్లా మంత్రులను ఆశ్రయించారు. డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్తిపాడులో ఆయన ఇంట్లో పది జిల్లాలకు చెందిన చైర్మన్లు సమావేశ మయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరుతో డీసీసీబీ చైర్మన్‌ల పదవీ కాలం ముగుస్తోంది. 2013 ఫిబ్రవరిలో చివరిసారిగా సహకార సంఘా లకు ఎన్నికలు జరిగాయి. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో - **మిగతా 15లో**



పన్ను వసూళ్లు డల్!

మున్సిపాలిటీల ఆస్తి పన్ను లక్ష్యం రూ.114.96 కోట్లు

డిసెంబరు 31కి రూ.57.70 కోట్లు వసూలు

1 నుంచి నూటికి రూ.2 అపరాధ రుసుం

నీటి పన్ను లక్ష్యం రూ.26.14 కోట్లు

వసూలైంది రూ.7.77 కోట్లు

మార్చి 31 వరకు గడువు

ఆన్‌లైన్‌ను ఉపయోగించుకోవచ్చు

రాజమహేంద్రవరం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) :

మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను చెల్లింపు గడువు ముగిసింది. డిసెంబరు 31లోపు మొత్తం పన్ను చెల్లించవలసి ఉంది. జిల్లాలో ఏప్రిల్ 1 నుంచి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మున్సిపాలిటీల నుంచి రూ.114.96 కోట్లు వసూలు కావాలి. కానీ రూ.57.70 కోట్లు మాత్రమే వసూలైంది. ఇక నుంచి ప్రతి రూ.100 బకాయికి రూ.2 రూపాయలు అపరాధ రుసుం చెల్లించాల్సిందే. ఇక ఎన్ని నెలలు చెల్లిస్తే నూటికి అన్ని నెలలు అపరాధ రుసుం కట్ట వలసి ఉంది. రూ.వెయ్యి రూపాయలు చెల్లించవలసిన ఆస్తి పన్నుకి నెలకు రూ.20 అపరాధ రుసుం అవుతుంది. రెండు నెలలకు అయితే రూ.40 అవుతుంది. ఇలా నెలకు రూ.20 వంతున పెరుగుతూనే ఉంటుంది. మార్చి 31 తరువాత కొత్త డిమాండ్ నోటీసులు జారీ అవుతాయి. అందులో ఈ బకాయిని కూడా కలుపుతారు. అప్పుడు కూడా బకాయికి నూటికి రూ.2 వంతున అపరాధ రుసుం చెల్లించవలసిందే. మున్సిపాలిటీలలో విస్తీర్ణాన్ని బట్టి ఆయా ప్రాంతాలలో, ఆయా భవనాల వినియోగాన్ని బట్టి ఆస్తి పన్ను ఉంటుంది. ఖాళీ స్థలాలకు కూడా - **మిగతా 15లో**

కడియం నర్సరీల్లో విదేశీ పర్యాటకులు



కడియపులంక పల్ల వెంకన్న నర్సరీని మంగళవారం అమెరికా, కెనడా, గ్రీస్, జర్మనీ, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన పర్యాటకులు సందర్శించారు

ఆత్రేయపురంలో సినీ సందడి

ఆత్రేయపురం, జనవరి 2: కార్తికేయ క్రియేటివ్ వర్క్స్ సరస్వతి శుక్లా సమర్పణలో నిర్మిస్తున్న చలనచిత్ర సన్నివేశాలు ఆత్రేయపురంలో శరవేగంగా రూపొందిస్తున్నారు. ప్రముఖ తారాగణంతో నిర్మిస్తున్న తెలుగుచలనచిత్రంలోని ముఖ్యమైన దృశ్యాలను ఈ ప్రాంతంలో చిత్రీకరిస్తున్నారు. హీరోగా కార్తికేయ, హీరోయిన్‌గా పాయల్‌రాజ్‌పుత్‌లతో పాటు నటీనటులుగా రావురమేష్, రాంకీ(సింధూరపువ్వు) నటిస్తున్నారు. డైరెక్టర్‌గా అజయ్ భూపతి, నిర్మాతగా అశోక్‌రెడ్డి సారథ్యంలో చలనచిత్ర దృశ్యాలు శరవేగంగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా మొదటి షెడ్యూల్ సెంటిమెంట్‌గా ఆత్రేయపురంలో రూపొందిస్తున్నట్టు డైరెక్టర్ భూపతి తెలిపారు. సినిమాటోగ్రఫీ రామ్, ఎడిటర్ ప్రవీణ్(కబాలి ఫేమ్), సంగీతం ప్రభాకర్‌లు సమకూరుస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా రఘు కులకర్ణి వ్యవహరిస్తున్నారు.



సినిమాలో ఓ సన్నివేశం

సమస్యలు లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

▸▸ ఆర్థికమంత్రి యనమల ▸▸ వేమవరంలో ఐదో విడత జన్మభూమి ప్రారంభం

తొండంగి అర్బన్, జనవరి 2: సమస్యలు లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మంగళవారం తొండంగి మండలం వేమవరంలో నిర్వహించిన 5వవిడత జన్మభూమి సదస్సులో పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో రూ.2,400 కోట్లతో 1.54లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. జిల్లాకే అత్యధికంగా కేటాయించామన్నారు. శివారుగ్రామాల్లోనూ అందరికీ ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించాలని సంకల్పించి నిధులిచ్చామన్నారు. అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్రమంతా ఒకే విధా నం ఉండడం కరెక్టు కాదని, జిల్లాలో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నివేదికలను రూపొందించాలని కలెక్టరుకు సూచించామన్నారు. పత్తిపాడు నియోజకవర్గంలో రూ.500కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. బీచ్ రోడ్డును త్వరలోనే 6లేన్ల రోడ్డుగా అభివృద్ధి చేస్తామని ఆర్థికమంత్రి యనమల చెప్పారు. సదస్సులో కలెక్టరు కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్ గున్ని, సాంఘిక సంక్షేమశాఖ డీడీ హైమావతి, డిఈఓ అబ్రహాం తదితరులు మాట్లాడుతూ తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.



తొండంగిలో జరిగిన సమావేశంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రులు, అధికారులు

19 లక్షల గృహాలు: హోం మంత్రి

పెద్దాపురం రూరల్, డిసెంబరు 2: రాబోయే రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో 19 లక్షల గృహాల నిర్మాణానికి బృహత్తర ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. దివిలి గ్రామంలో టీడీపీ మండలాధ్యక్షుడు కొత్తెం శ్రీనివాసరావు (కోటి) ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అలాగే రూ.1650 కోట్లతో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో సమాచార సాంకేతిక విధానం ద్వారా ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని, అలాగే వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వ కృషి చేస్తునట్లు చెప్పారు. అనంతరం పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన తిలకించారు. చంద్రన్న సంక్రాతి కానుకలు, నూతన ఫించన్లు, రేషన్‌కార్డులను స్కాలర్‌షిప్పులు మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.

సమాచారం

అన్నవరం



అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మంగళవారం 480 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.6లక్షలు ఆదాయం లభించగా అన్నదానపథకానికి రూ.లక్షా37,305 విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

సత్రంవివరం	గదులు	ఖాళీలు
సీతారామసత్రం	93	19
ఓల్డ్‌సీసీ	47	10
న్యూసీసీ	47	8
ప్రకాశX సదనX	86	14
ఎస్‌జీహెచ్	59	22
హరిహరసదన్	140	95
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	4

- అన్నవరం

అంతర్వేది



శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్న దానానికి మంగళవారం 737మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.46,065 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.7,263 వచ్చినట్టు ఆలయ ఇనX చార్జి సహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

-అంతర్వేది

మధురపూడి విమానాశ్రయం



● జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● స్పైస్‌జెట్ సర్వీస్

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

చికెన్ ధరలు

వెన్‌కాబ్(రూ.)

ఫారం	89
రిటైల్	104
విత్‌స్కిన్	146
స్కిన్‌లెస్	172

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.75
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.75

నిధుల.. పంచాయితీ

- పంచాయతీలను వెంటాడుతున్న సమస్య
- పూర్తయిన పనులకు బిల్లులు పెండింగ్
- జిల్లాలో రూ.100 కోట్ల వరకు బకాయిలు
- బయోమెట్రిక్‌తో రూ.8కోట్ల అదనపు భారం

సామర్లకోట: జిల్లాలోని మొత్తం పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న నిధులతో చేసిన పనులకు రూ.90కోట్ల నుంచి రూ.100కోట్ల మేర బకాయిలున్నాయి. ప్రధానంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచాయతీ నిధులను అనుసంధానం చేసి సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు చేపట్టారు. పలు గ్రామాల్లో ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగానే ఉండడంతో నిధులు లేకపోయినా 2018-19 బడ్జెట్‌లో వచ్చే నిధులతో వీటిని పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రవాస గ్రామస్తులు, పారిశ్రామికవేత్తలు ఇచ్చే నిధులతో వివిధ పనులను చేపట్టారు. నిబంధనల మేరకు పూర్తి చేసిన పనులను రికార్డులు, ఎమ్‌బుక్కుల్లో నమోదు చేశారు. ఈ పనులకు ఉపాధి హామీ ఇతర నిధులు జమ చేసుకున్నారు.

పంచాయతీలకు రూ.100కోట్ల వరకు అవసరం

ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పంచాయతీ కార్యాలయాల్లో సిబ్బంది హాజరు నమోదు చేసేందుకు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా పంచాయతీలకు సంబంధించిన క్లస్టర్లలో బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని డీపీవో టీవీఎస్‌జీ కుమార్ ఆదేశాలిచ్చారు. దీంతో జిల్లాలోని 650 పైబడి క్లస్టర్లు ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ పంచాయతీల ఏర్పాట్లలో భాగంగా గతంలో 380 క్లస్టర్ పంచాయతీలకు కంప్యూటర్



సామాగ్రిని అందజేశారు. ఈ గ్రామాల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్ ద్వారానే అందిస్తున్నారు. ఈ గ్రామాల్లో ప్రస్తుతం బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేసుకున్నారు. కంప్యూటర్‌కు బయోమెట్రిక్ అనసంధానం చేసే పరికరాలు రూ.5వేలు అవుతుందని అంచనా వేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బయోమెట్రిక్ కొనుగోలు చేసి కంప్యూటర్‌కు అనుసంధానం చేశారు. మిగిలిన 200 క్లస్టర్లలో ప్రస్తుతం కంప్యూర్ బయోమెట్రిక్‌ను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఒక్కొక్క పంచాయతీకి కంప్యూటర్, బయోమెట్రిక్ దీన్ని అనుసంధానం చేసే పరికరాలు రూ.50వేలు.. బయోమెట్రిక్, కంప్యూటర్ల ఏర్పాటుకు రూ.8కోట్ల నుంచి రూ.10కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

జిల్లావ్యాప్తంగా మొత్తం పంచాయతీల్లో రూ.100కోట్ల వరకు నిధులు అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఒకవైపు సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయ్యే దశలో అడ్వాన్సుగా పనులు పూర్తి చేసి తమకు బిల్లులు ఎప్పుడు ఇస్తారంటూ సర్పంచ్‌లు, వారి అనుచరులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

కోట్లలో బిల్లుల బకాయిలు

ఉదాహరణకు సామర్లకోట మండలం, వేట్లపాలెం, వి.కె.రాయపురం, జి.మేడపాడు, పెదబ్రహ్మదేవం వంటి గ్రామాల్లోనే రూ.3కోట్ల నుంచి రూ.5కోట్ల వరకు బిల్లుల బకాయిలు ఉన్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. మండల ఇంజనీరింగ్ అధికారి మండల స్థాయిలోనే మరొక అధికారితో కలసి పంచాయతీలకు మంజూరు కావాల్సిన లక్షలాది రూపాయల నిధులు పక్కదోవ పట్టించారన్న ఆరోపణలతో విచారణలు జరుగుతుండగా ఇదే కోవలో జిల్లాలో మరికొన్ని మండలాల్లో మండల ఇంజనీరింగ్ అధికారులు, మండలస్థాయి అధికారుల చేతులవాటంతో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు చెందిన బిల్లులు గండిపడే ప్రమాదం ఉంది. పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియకు సన్నాహాలు చేస్తున్న ప్రస్తుత తరుణంలో కోట్లాది రూపాయలు బిల్లులు విడుదలవుతాయా అనే సందిగ్ధత సర్వత్రా ప్రజాప్రతినిధుల్లో నెలకొంది.

'గ్రామశుభ్రత'తో.. ఆరోగ్యం ఆదాయం



- మంచి ఆలోచనకు శ్రీకారం.. ఆచరణలో సాధ్యమైతే అద్భుత ఫలితాలు
- పేడ, చెత్త నుంచి వర్మీకంపోస్టు.. నాలుగునెలల్లో రైతుకు సగం చెల్లింపు
- గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం.. ప్రజల భాగస్వామ్యం అవసరం

దివాన్‌చెరువు, జనవరి 2: గ్రామీణ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే గ్రామ శుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని గ్రామ పంచాయతీలు కోరుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఫొటోలతో ప్రభుత్వం ముద్రించిన ఈ కరపత్రాలు గ్రామ పంచాయతీలకు చేరాయి. రైతుల నుంచి పశువుల పేడ, చెత్త సేకరణ ద్వారా గ్రామ పంచాయతీకి కలిగే లాభాలు వివరిస్తూ రెండు పేజీల కరపత్రం విడుదలైంది. దానిలో పేర్కొన్న వివరాలు ఇవి.

ఒక వెయ్యి కిలోల పేడ... 300 కిలోల వర్మీ కంపోస్టు

రైతుల నుంచి సేకరించిన పేడను వానపాములు ఉపయోగించడం ద్వారా వర్మీ కంపోస్టు తయారు చేస్తామని కరపత్రంలో పేర్కొన్నారు. ఇవి నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం పోషకాలను అత్యధికంగా కలిగి ఉండడమే కాక మొక్కలకు సులభంగా బలం అందుతుందన్నారు. రైతులు ఇచ్చే ఒక వెయ్యి కిలోల(టన్ను) పేడ నుంచి 4 నెలల వ్యవధిలో 300-350 కిలోల వర్మీ కంపోస్టు తయారవుతుందని వివరించారు. అందులో సగం అంటే 150-175 కిలోల వర్మీ కంపోస్టు రైతుకు ప్రతిఫలంగా 4 నెలలో ఇస్తామని, రైతులు వాటిని పొలంలో ఉపయోగించుకోవచ్చని సూచించారు. వర్మీ కంపోస్టు బదులు నగదు కావాలనుకుంటే కిలో వర్మీ కంపోస్టు రూ.10 వంతున ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ద్వారా అమ్మి నగదు ఇస్తామని చెబుతున్నారు. గ్రామ పంచాయతీలు సేకరించిన చెత్త, పేడ ద్వారా వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి చేసి దాన్ని అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం కలిగించవచ్చన్నారు. వర్మీ కంపోస్టు విక్రయం ద్వారా వచ్చే ఆదాయంవల్ల గ్రీన్ అంబాసిడర్స్, కమ్యూనిటీ మొబలైజర్‌లకు ఉపాధి చేకూరుతుందన్నారు. షెడ్డు నిర్వహణకు అయ్యే ఖర్చుకు పంచాయతీ చేపట్టే ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఈ ఆదాయం వినియోగించవచ్చన్నారు. రైతులు వర్మీ కంపోస్టు వాడడం ప్రోత్సహించడం ద్వారా పంట పొలాలు సారవంతం అవుతాయని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా రసాయనాలు లేని నాణ్యమైన ఆహార పదార్థాలను పండించే అవకాశం గ్రామపరిధిలో ఉంటుందని, తద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం లభిస్తుందని కరప్రతంలో పేర్కొన్నారు. కుటుంబ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వర్మీ కంపోస్టు రూపంలో ఆదాయం పొందే అవకాశం గ్రామ శుభ్రత కార్యక్రమంలో ఉంటుందని అందులో స్పష్టం చేశారు.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం హాకీ జట్టు ఎంపిక

నరసాపురం టౌన్, జనవరి 2: ఆదికవి నన్నయ యూనివర్సిటీ హాకీ జట్టు జాబితాను సెలక్షనX కమిటీ డైరెక్టర్ తోట జయకుమార్ మంగళవారం ప్రకటించారు. గతవారం యూనివర్సిటీ పరిధిలోని పలు కళాశాలల నుంచి 69 మంది హాకీ క్రీడాకారులు పశ్చిమగోదావరి జిల్లా వైఎన్ కళాశాలలో నిర్వహించిన ఎంపికల్లో పాల్గొన్నారు. వీరిలో బాగా రాణించిన 18మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వారిలో కాకినాడ పీవీఆర్‌టీ కళాశాలకు చెందిన సీహెచX దినేష్, సాయికిరణ్, చక్రధర్, రాజమండ్రి ఎస్‌కేవీటీ కళాశాలకు చెందిన సీహెచX శ్రీకాంతX, కిషోర్‌కుమార్, సాయిప్రసాద్, వెంకట్రావు, అంజిబాబు, వైఎనX కళాశాలనుంచి వినయ్‌రంజనX, సాయిప్రసాద్, మణికంఠ, కాకినాడ పీఆర్‌జీసీ నుంచి ప్రసాద్, మనోహర్‌రాజు, ఆదిత్య నుంచి శ్రీనివాస్‌వర్మ, కాకినాడ పీఆర్‌జీసీ నుంచి క్రాంతికుమార్, భీమవరం బీవీ రాజు కళాశాల నుంచి విశ్వేశ్వరరావు, కాకినాడ వీఎస్‌ఎల్ కళాశాల నుంచి సురేష్, కాకినాడ ఐడియల్ కళాశాల నుంచి సతీష్‌కుమార్ ఎంపిక చేశారు. వీరితో పాటు మరో ఐదుగురిని ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. వారిలో మురళీకృష్ణ, శ్రీనివాస్‌రావు, సూర్యతేజ, సమంతX, తేజ ఉన్నారు. త్వరలో జరిగే ఆల్ ఇండియా అంతర్ యూనివర్సిటీల పోటీలకు ఈ జట్టు పాల్గొంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులను వైఎనX కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జీవీకే రామరావు, కోశాధికారి వై.గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరావు అభినందించారు.

క్రీడా జన్మభూమి ప్రారంభం

- 11వ తేదీవరకు నిర్వహణ

కాకినాడ స్పోర్ట్స్, జనవరి 2: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో మంగళవారం క్రీడా జన్మభూమిని ప్రారంభించినట్టు డీఎస్‌డీవో సయ్యద్ సాహెబ్ తెలిపారు. 11వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీ స్థాయి, మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయన్నారు. బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్స్, అథ్లెటిక్స్, కోతి కొమ్మచ్చి, గోలి ఆటలు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్స్, అథ్లెటిక్స్, తొక్కుడుబిళ్ల, స్కిప్పింగ్, త్రోబాల్ పోటీలు జరిగాయన్నారు. పంచాయతీస్థాయిలో విజేతలు మండల స్థాయిలో పాల్గొంటారని, విజేతలకు 11న బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలను ఎంపీడీవోల ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఏడో తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు 5కే రన్ నిర్వహిస్తామని డీఎస్‌డీవో చెప్పారు.

జాతీయస్థాయి చెస్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



విజేత వెంకట ద్రాక్షణ్య

శంఖవరం, జనవరి 2: జాతీయస్థాయి చెస్ పోటీలకు శంఖవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని కుడకల వెంకట ద్రాక్షణ్య ఎంపికైంది. ఇటీవల కాకినాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో వెంకట ద్రాక్షణ్య ఉత్తమ ప్రతిభ చాటి మొదటిస్థానం కైవసం చేసుకుంది. అండర్-14 విభాగంలో ఈ విజయం సాధించినట్లు ఉపాధ్యాయులు ఎనX.రమేష్ తెలిపారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో విశాఖలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఉపాధ్యాయులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఏటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

కూనవరం, జనవరి 2: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 2018 క్యాలెండర్, డైరీని ఎంపీపీ కొమరం పెంటయ్య, ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు మేకల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిచ్చడి బాబూరావు, చంద్రయ్య, జానికమ్మ, వీరయ్య, సీత, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు



రాజవొమ్మంగి మండల జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి
మన్యంలో జన్మభూమి గ్రామసభలు ప్రారంభం

రాజవొమ్మంగి, జనవరి 2: గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. మండలంలోని శరభవరంలో మంగళవారం సర్పంచ్ లోతా లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అధికారులను ప్రజలకు పరిచయం చేయడమే కాకుండా నేరుగా సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామ సభలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. అన్ని నియోజకవర్గాలకు రెండు వేల పింఛన్లు మంజూరు చేస్తుండగా రంపచోడవరం నియోజకవర్గానికి 4వేల పింఛన్లు మంజూరు చేయడం ఎంతో హర్షణీయమన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలోని 11మండలాలపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులు పింఛన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం, వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణానికి జాప్యం లేకుండా బిల్లులు త్వరితగతిన అందించాలని అధికారులకు సూచించారు. పీటీజీ(కొండరెడ్లు)లకు అందిస్తున్న 35కిలోల బియ్యం పథకం అన్ని గిరిజన తెగలకు అందించాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. అరకు పార్లమెంట్ పరిధిలోని 7శాశనసభ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాలకు త్వరలో కిరోసిన్ అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. పంచాయతీ పరిధిలోని అప్పన్నపాలెం లింకు రోడ్డుకు రూ.83లక్షలు మంజూరు చేసినట్లు ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ తెలిపారు. శరభవరం, దాకరాయిలో రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దోమతెరలను సద్వినియోగం చేసుకుని రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, ఎంపీపీ కలింకోట నూకరత్నం, వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు, ఎంపీటీసీ సభ్యురాలు దంతలూరి సుందర లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, జన్మభూమి మండల కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్దిరాజు, తమదాల సత్యనారాయణ, టీడీపీ జిల్లా యువత కార్యదర్శి తోలాటి దుర్గాప్రసాద్, కోఆప్షన్ సభ్యులు గురుజుప్రతాప్, ఆత్మా కమిటీ చైర్మన్ బొడ్డు రాంబాబు, ఎంపీడీవో కేఆర్ విజయ, తహసీల్దారు శ్రీనివాసు, జీసీసీ మేనేజర్ వెంకట్రావు, ఎంఈవో తాతాబ్బాయిదొర, ఏపీఎం నీలి సూరిబాబు, ఎస్ఐ రవికుమార్, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు మాతిరెడ్డి స్వామినాయుడు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

వైరామవరం, జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు అన్నారు. మండలంలో మంగళవారం దేవరమడుగుల, పి.ఎర్రగొండ గ్రామాల్లో ఎంపీడీవో బాపన్నదొర అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి, గిరిజన సంక్షేమశాఖ ఎడ్యుకేటివ్ ఇంజనీర్ పికే నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా, రుణమాఫీ, ఎన్టీఆర్ గృహనిర్మాణం తదితర పథకాలు ద్వారా పేదలకు మేలు జరుగుతుందన్నారు. పలు శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఎంపీపీ కర్రా వెంకటలక్ష్మి మాట్లాడుతూ పింఛన్ల విధానంలో జన్మభూమి కమిటీ ద్వారా అర్హులకు అందకుండా చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా పథకాలు అందజేయాలన్నారు. గిరిజనేతరులకు కూడా ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో బాపన్నదొర మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్డి నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు ఇస్తుందని, ఈనెలాఖరులోపు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలన్నారు. మండలంలో 50 ఏళ్లు దాటిన కొండరెడ్డి కులస్తులకు పింఛన్లు మంజూరయ్యాయని, మండలంలో మొత్తం 280 పింఛన్లు జన్మభూమిలో మంజూరయ్యాయన్నారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పలువురు వినతులు అందజేశారు. తొలుత జన్మభూమి ఉద్దేశం, వందేమాతర గీతం, ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ యూసఫ్ జిలాని, ఎంఈవో ప్రసాద్‌బాబు, పంచాయతీ మోడల్ అధికారి క్రిస్టియాని జేమ్స్, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు గొర్లె శ్రీకాంత్, పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్, వెలుగు ఏపీఎం రాజు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తొలిరోజు సమస్యలపై నిలదీత

ఎటపాక, జనవరి 2: తొలిరోజున నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభల్లో సమస్యలు, అభివృద్ధి పనుల విషయంపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. గ్రామ సమస్యలు పట్టించు కోవడం లేదని ఆగ్రహించారు. అధికారులు వారికి సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. మంగళవారం గుండాల, కన్నాయిగూడెంలో జన్మభూమి - మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. గుండాల గ్రామ సభలో తహసీల్దార్ పి.చిన్నారావు బృందం పాల్గొంది. గ్రామసభ ప్రారంభంలో గ్రామస్థులు ఒక్కసారిగా సభవేదిక వద్దకు వచ్చారు. అధికారులు జన్మభూమి సభలకే కనబడుతున్నారని ఆరోపించారు. గత జన్మభూమి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, పనులు మంజూరుచేయలేదని, గత జన్మభూమిలో ఇచ్చిన ఏఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. ఉపాధి కూలీలకు బిల్లులు బకాయి ఉందని, వారికి సొమ్ములు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ అభివృద్ధి నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. వార్డు సభ్యులతో సమావేశాలు నిర్వహించకుండా నిధులు ఎలా ఖర్చు చేశారని గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. దీంతో సభ కొంత సేపు గందరగోళంగా మారింది. అధికారులు వారిని సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ వారు శాంతిచంలేదు. ఈఅంశాలపై ఈనెల 5న గ్రామ సభ పెట్టి మాట్లాడదామని గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ చెప్పడంతో గ్రామస్థులు శాంతించారు. కన్నాయిగూడెంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్థులు సమస్యలపై ప్రశ్నించారు. గత జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తుల్లో ఏఒక్కటి మంజూరు కాలేదని, వాటి పరిస్థితి ఏమిటని నిలదీశారు. అర్హులకు పింఛన్లు, ఇళ్లు, రైతు రుణమాఫీ జరగలేదని సభల్లో లేవనెత్తారు. అన్ని సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎంపీడీవో రఘురామారావు తెలిపారు. సమస్యలపై దరఖాస్తులు అందజేస్తే పరిష్కరిస్తామన్నారు. తొలుత అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామసభల్లో పలువురు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు, భూసమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పొడియం శ్యామలత, డీటీ జానకీరామ్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి మావూరు

వరరామచంద్రాపురం, జనవరి 2: ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే జన్మభూమి మాఊరు కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాండ అన్నారు. మంగళవారం నుండి జన్మభూమి మావూరు గ్రామసభలు మండలంలోని కుందులూరు, ములకనపల్లిలో నిర్వహించారు. కుందులూరు సభలో ఎంపీడీవో మాట్లాడుతూ గత జన్మభూమిలో పింఛన్ దరఖాస్తులకు సంబంధించి మండలానికి మొత్తం 190కొత్త పింఛన్లు మంజారయ్యాయన్నారు. చంద్రన్నబీమా, పొదుపు సంఘాల రుణాలు, పదో తరగత విద్యార్థులకు ఏడాదికి రూ.1200 ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై వెలుగు ఏపీఎం వివరించారు. ధాన్యం రవాణా ఖర్చులు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని రైతులు ప్రశ్నించారు. ఏపీఎం మాట్లాడుతూ దీనికి సంబంధించిన సైట్ ఓపెన్ కావడంలేదని, ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ మాతృత్వ యోజనా పథకం ద్వారా గర్భిణులకు కూనవరంలో ఉచితంగా మూడుసార్లు స్కానింగ్ పరీక్షలు చేస్తున్నారన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు పాడైనవి ఇస్తున్నా సీడీపీవో ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు నిలదీశారు. మండలం మొత్తం ఇదే పరిస్థితి ఉందని, సీడీపీవో ఏం చేస్తున్నారని సీపీఎం నాయకులు సత్యనారాయణ ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ జన్మభూమి షెడ్యూల్‌కు సంబంధించి ఎంపీడీవో అన్ని శాఖల అధికారులతో సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. అనంతరం ములకనపల్లిలో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో వీరబాపన కుంట గ్రామం సమస్యలపై అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం శిరమయ్య, జన్మభూమి స్పెషల్ అధికారి నారాయణరాజు, తహసీల్దార్ జీవీఎస్ ప్రసాద్, సీడీపీవో శంశాద్‌బేగమ్, రేఖపల్లి పీహెచ్‌సీ వైద్యులు సుందర్ ప్రసాద్, ఏపీఎం కిషోర్‌బాబు, సర్పంచ్‌లు తెల్లం కన్నమ్మ, రవ్వా సుజాతా, టీడీపీ నాయకులు జె.మల్లికార్జునరావు, ముత్యా రామారావు, గోంది చంద్రయ్య, కోలా బాబూరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వై.రామవరం మండలం పి.ఎర్రగొండ సభలో దారులకు ఫింఛన్లు అందిస్తున్న దృశ్యం



ఎటపాక మండలం గుండాల సభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

ఇళ్ల స్థలాల మంజూరు పత్రాల పంపిణీ

అడ్డతీగల, జనవరి 2: జన్మభూమి గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు.మండలంలో భీముడు పాకలు, వీరవరం, కోనలోవ, డి.భీమవరం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. కోనలోవలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రాజేశ్వరి, ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్కాలర్‌షిప్‌లు పించన్లు పంపిణీ చేశారు. భీముడుపాకలు, వీరవరం పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో అర్హులకు 30 పింఛన్లు, 26 స్కాలర్‌షిప్‌లు, 72మందికి ఇళ్లస్థలాలు, చంద్రన్నబీమా సాయం 2.30 లక్షలు పంపిణీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. జడ్పీటీసీ సభ్యురాలు ఆడారి కృష్ణవేణి, టీడీపీ మండల అధ్యక్షుడు ఆడారి నాగబాబు, జన్మభూమి ప్రత్యేకాధికారి వరప్రసాద్, ఎంపీపీ అన్నసత్తిబాబు, ఎంపీడీవో శ్రీనివాసు దొర, తహసీల్దార్ ఈ.పల్లవి, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చదలవాడలో జన్మభూమి - మా ఊరు

మోతుగూడెం, జనవరి 2: చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని చదలవాడ పంచాయతీలో మంగళవారం ఐదో విడత జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. పలు శాఖల అధికారుల, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పించను, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ప్రభుత్వ పక్కా గృహాల మంజూరు తదితర విషయాలు గ్రామ సభలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చడి మురళి, తహసీల్దార్ తేజేశ్వరరావు, ఈవో రామ్మోహన్, తులసిపాక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ క్రాంతికిరణ్, వెటర్నరీ వైద్యాధికారి రవితేజ, ఏపీవో, వివధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మోతుగూడెం పంచాయతీ చదలవాడలో జన్మభూమి కార్యక్రమం



వి.ఆర్.పురం మండలం జన్మభమి కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ



అడ్డతీగలలో జన్మభూమిలో గృహ మంజూరు పత్రాల పంపిణీ

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

మోతుగూడెం, జనవరి 2: చింతూరు మండలం మోతుగూడెంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవారం శ్రీశైలం మహాసద్గురు శ్రీపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీసాయిదాస్ స్వామీజీ, శివప్రసాద్, సత్యనారాయణ, పీటీ రామారావు, పి.విశ్వనాథం, కిరణ్, కె.శ్రీను, వానపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



సమాచారం

విలీన మండలాల్లో నేడు హోంమంత్రి పర్యటన

చింతూరు, జనవరి 2: రాష్ట్ర హోం శాఖా మంత్రి చిన్నరాజప్ప బుధవారం విలీన మండలాల్లో పర్యటించనున్నారు. చింతూరు, ఎటపాక మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం, జన్మభూమి గ్రామసభల్లో పాల్గొంటారని చింతూరు సబ్‌కలెక్టర్ అభిషిక్తకిషోర్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోంమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, కూనవరం మండలంలో భోజనం చేస్తారని, తర్వాత కాకినాడ వెళ్తారన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ

రంపచోడవరం, జనవరి 2: స్థానిక రేషన్ దుకాణంలో సర్పంచ్ వై.నిరంజనీదేవి ఆధ్వర్యంలో మంగళవారం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఆరు రకాల నిత్యావసర వస్తువులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు అడబాల బాపిరాజు, పాటోజు సురేష్, సలాది బాపిరాజు, గుంటువాని వీరమణి, గెచ్చా ఆనంద్, మంగా రాణి తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం వద్ద ఘర్షణ



ఎటపాక, డిసెంబర్ 2: ఎటపాకలోని మద్యం దుకాణం వద్ద సోమవారం రాత్రి ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఎటపాక మద్యం దుకాణం వద్దకు ఎటపాకకు చెందిన మోతుకూరి లక్ష్మణ్ మద్యం కొనుగోలుకు కౌంటర్ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో తెలంగాణ భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీకు చెందిన చల్లా వెంకటేష్ మద్యం కొనుగోలుకు వచ్చాడు. ఈక్రమంలో మద్యం కొనుగోలు విషయంలో వీరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ పడ్డారు. దీంతో వెంకటేష్ బీరు సీసాతో లక్ష్మణ్ తలపై మోదాడు. లక్ష్మణ్ వెంకటేష్‌ను కొట్టాడు. ఒక దశలో మద్యం దుకాణం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. లక్ష్మణ్ తల పగిలి రక్తస్రావం కావడంతో భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



కూనవరం, జనవరి 2: మండలంలోని ముల్లూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని శ్రీలక్ష్మీ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు 40 మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమెను స్థానికులు విద్యార్థుల తల్లిండ్రులు అభినందనలు తెలియజేశారు.

చిడుమూరు జన్మభూమి - మాఊరు రసాభాస



చింతూరు మండలం చిడుమూరు గ్రామసభలో గృహనిర్మాణ శాఖ అధికారిపై విరుచకపడుతున్న లబ్దిదారులు

చింతూరు, జనవరి 2: మండలంలోని చిడుమూరులో మంగళవారం నిర్వ హించిన జన్మభూమి - మాఊరు గ్రామ సభ రసాభాసాగా మారింది. ప్రధానంగా గృహనిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ లంచం ఇస్తేనే ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి బిల్లులు మంజూరు చేస్తామని డిమాండ్ చేస్తున్నారని చిడుమూరుకు చెందిన పలువురు లబ్ధిదారులు గ్రామసభలో ధ్వజమెత్తారు. ఆ అధికారి తీరుతో నెలలు తరబడి బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన వస్తుందని, దీంతో సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడిందని లబ్ధిదారులు వాపోయారు. ఈవిషయం ముందుగా పసిగట్టిన సదరు అధికారి కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ప్రతి శాఖకు చెందిన మండల స్థాయి అధికారి విధిగా హాజరు కావాల్సి ఉండగా, ఆ అధికారి తన స్థానంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను పంపారు. ఆ అధికారి గ్రామసభలో సమాధానం చెప్పాలని లబ్ధిదారులు పట్టుపట్టారు. చివరకు కార్యక్రమ నిర్వహణ అధికారి వెంకటరత్నం ఈవిషయమై స్పందిస్తూ ఎన్టీఆర్ బిల్లుల మంజూరు విషయమై ప్రత్యేకాధికారి బృందంతో విచారణ జరిపిస్తామని, ఆ అధికారి సభకు హాజరు కానందున మెమో జారీ చేస్తామని లబ్ధిదారులకు నచ్చజెప్పారు. దీంతో లబ్ధిదారులు శాంతించారు. మండలంలోని చిడుమూరు, తులసిపాకలలో ఐదో విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కిరోసిన్ సరఫరా నిలిపి వేయడంతో ఇక్కట్లు పడుతున్నామని, తాగునీటి వసతి కల్పించాలని, ఉపాధి హామీ పనుల వ్యవహారంలో క్షేత్రస్థాయి సిబ్బంది తీరు సక్రమంగా ఉండటంలేదని గ్రామస్థులు మొరపెట్టు కున్నారు. తులసిపాకల గ్రామసభలో ఎంపీపీ చిచ్చడి మురళి మాట్లాడుతూ గత జన్మభూమిలో ప్రజల నుంచి వచ్చిన పలు వినతుల్లో ఇప్పటి వరకు ఎటువంటి పరిష్కారం చూపలేదని, ఇదే పరిస్థితి కొనసాగితే జన్మభూమి - మాఊరు గ్రామసభలు బహిష్కరిస్తామన్నారు.

'జన్మభూమి'లో వ్యక్తిగత మరుగుదొడ్లపై రసాభాస

దేవీపట్నం, జనవరి 2: ఐదో విడత జన్మభూమి మాఊరు గ్రామసభ మండలంలోని ఇందుకూరు సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి అధ్యక్షతన ఇందుకూరు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అర్జీలు స్వీకరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు, బిల్లుల చెల్లింపులు, మరుగుదొడ్లకు సంబంధించి సైజ్‌ల్లో వ్యత్యాసాలు, బిల్లుల చెల్లింపుల్లో అధికారుల చేతివాటంపై టీడీపీ నాయకులు అధికారులను నిలదీశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తే ఊరుకోమని అధికారులను హెచ్చరించారు. సమావేశంలో మరుగుదొడ్ల మంజూరు బిల్లులను ప్రకటిస్తుండగా ఒక్కసారిగా గందరగోళం చోటుచేసుకుంది. బిల్లులు ఇవ్వలేదంటూ సుమారు 30మంది వేదిక దగ్గరకు వచ్చి అధికారులతో ఘర్షణ పడ్డారు. తొలుత వివిధశాఖల అధికారులు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదికలు సభలో విన్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మిబాయి, గృహ నిర్మాణశాఖ ఏఈ సత్తిబాబు, ఎంఈవో జి.వీరభ్రదరావు, వెలుగు ఏపీఎం శ్యాంబాబు, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్, ఏపీవో శేషుకుమారి, (ప్రజాపతినిధులు, ఎంపీపీ పండా జయలక్ష్మి, జడ్పీటీసి సభ్యురాలు మట్టా రాణి, ఎంపీటీసీ సభ్యురాలు సూరం లక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు మాగాపు బాబూరావు, టీడీపీ నాయకులు ముండ్రు మధుసూదనరావు, జె.ఎస్.నగేష్, కుంజం రామారావు దొర, దాకారపు సత్యనారాయణ, తుర్రం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.జీవిఆర్ఎం1: నెల్లిపూడి జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి నాయుడు

ప్రజా సమస్యల పరిష్కారవేదిక జన్మభూమి

గంగవరం, జనవరి 2: ప్రజాసమస్యల పరిష్కారవేదిక జన్మభూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, ఐటీడీఏ ఏపీవో (జనరల్) పీఎస్ నాయుడు అన్నారు. మంగళవారం నెల్లిపూడిలో సర్పంచ్ విజయలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి మాఊరి గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాయుడు, ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యాకాంతం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వ అధికారులు గ్రామాలకు వస్తున్నారని, సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. పలుశాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామంలో తాగునీటీ సమస్య అధికంగా ఉందని, సీసీ రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదన్నారు. అర్హులకు సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు అందడంలేదని, ప్రభుత్వ ఆసుపత్రి పాఠశాలలో పోస్టులు భర్తీ చేయడం లేదని పలువురు అధికారులను నిలదీశారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ ద్వారా సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు భవానిశంకర్, మురళీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరం, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిన్నారావు, ఎంపీడీవో సుభాషిణి, వివిధ శాఖల అధికారులు, మల్లేశ్వరరావు అబ్బాయిదొర, మధుబాబు, రామకృష్ణ, ఉషా, టీడీపీ నాయకులు పాము అర్జున, నగేష్,భానుప్రకాష్, వైసీపీ నాయకులు ప్రభాకర్, అప్పలరాజు, శ్రీను, కాంగ్రెస్ నాయకులు బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



దేవీపట్నం మండల జన్మభూమిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి



గంగవరం మండలం నెల్లిపూడి జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి నాయుడు

'ఆర్ఎంపీ సేవలు మరువలేనివి'



రాజవొమ్మంగి, జనవరి 2: ఆర్ఎంపీ ముళ్ళపూడి సత్యమోహన్ సేవలు మరువలేనివని టీడీపీ జిల్లా యువత కార్యదర్శి తోలాటి దుర్గాప్రసాద్ అన్నారు. గిరిజనులకు సత్యమోహన్ వైద్య సేవలందించి ప్రాణాలు కాపాడారని కొనియాడారు. ఈసందర్భంగా ఆయనను దుశ్శాలువ, పూలమాలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చెరుకుంపాలెం ఉప సర్పంచ్ కొండా పెద్ద, నక్కా గోవింద్, జక్కి డానియల్, ఆవాల యేసుబాబు, నాగు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిపూడిలో ఫిజియోథెరపీ సేవలు



గంగవరం, జనవరి 2: మండలంలోని నెల్లిపూడి ప్రతిభా కేంద్రంలో సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు కేవిరమణ 18మంది పిల్లలకు ఫిజియోథెరపి సేవలందించారు. పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పిల్లలు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌డీలు లచ్చబాబు, ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి గ్రామసభలు: మండలంలోని పిడతమామిడి, పంద్రప్రోలు, మొహనాపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుభాషిణీ తెలిపారు.

దరాఖాస్తుల పంపిణీ

చింతూరు, జనవరి 2: చిడుమూరులో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులకు అవసరమైన దరఖాస్థులను స్థానిక శబరి, సాఫిడ్ స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా పంపిణీ చేశాయి. ప్రజలు తమ అవసరాలను గుర్తిస్తూ, అధికారులకు వినతి తెలియపర్చే విధంగా సంస్థలు దరఖాస్తులను తయారు చేయించాయి. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధి అహ్మద్అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మెట్లపూజ



రంపచోడవరం జనవరి 2: స్థానిక నారాయణగిరి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అర్చకులు కిరణ్‌స్వామి, అద్దంకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెట్ల పూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ మండల ప్రచారక్ ముర్లపొట్టిరెడ్డి, విండెల సత్యవతి, గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అల్లూరి 2018 క్యాలెండర్ ఆవిష్కరణ

అడ్డతీగల, జనవరి 2: రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో విప్లజ్యోతి అల్లూరి సీతరామరాజు చరిత్రకు సంబంధించిన తైలవర్ణంలో రూపొందించిన 2018 కేలండర్‌ను ఎమ్మెల్యే వంతలరాజేశ్వరి మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా అడ్డతీగలలో తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అల్లూరి సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో హర్షణీయమన్నారు. అల్లూరి చరిత్రను రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలో వ్యాప్తికి కృషి చేస్తున్నందుకు పడాలను ఆమె అభినందించారు. 2017లో రూ.10 లక్షలతో రాజమహేంద్రవరం గోదావరి తీరంలో అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందమైన విషయమన్నారు. ఈసందర్భంగా పడాల వీరభద్రరావును ఎమ్మెల్యే దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ కార్యనిర్వాహణా కార్యదర్శి దంగేటి సత్తిబాబు, కార్యవర్గ సభ్యులు రామన శ్రీనివాసరావు, సోమిశెట్టి రాజు, వాడపల్లి శేషాచార్యులు, అల్లూరి యూత్ కె.జయరామ్, పి.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

ఘటన

మెట్లపై నుంచి జారిపడిన వ్యక్తి మృతి

ముమ్మిడివరం, జనవరి 2: మద్యం మత్తులో ఇంటిమెట్లపై నుంచి జారిపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. చినకొత్తలంక గరువుకు చెందిన పొత్తూరి సుబ్బరాజు(55) గతనెల 25న మద్యంమత్తులో ఇంటి మెట్లపైనుంచి జారి కిందపడడపంతో తీవ్రంగా గాయపడ్డాడు. సుబ్బరాజును ముమ్మిడివరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య సేవల కోసం అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈమేరకు ముమ్మిడివరం ఏఎస్ఐ జి.రాజేశ్వరరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం పనసచెట్టు సమీపానికి చెందిన కొప్పుల రాజలింగేశ్వరరావు (39) మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్థాపం చెందిన అతను ఇంట్లో అందరూ పడుకున్నాక ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారమందుకున్న త్రీ టౌన్ పోలీసులు రాజలింగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

5న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు జాబ్ మేళా

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ చొరవతో ఈనెల 5వ తేదీన నన్నయ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగుల కోసం ప్రత్యేక జాబ్‌మేళను నిర్వహిస్తున్నారని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళూరి బాబూరాజేంద్రప్రసాద్ అన్నారు. రాజమహేంద్రవరం అంబేద్కర్ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు వికాస్‌తో సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్‌మేళ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో 30 కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని, 10, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ కోర్సులు పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు చిరంజీవి, గన్నెయ్య, ప్రొఫెసర్ టీ సత్యనారాయణ, మాలమహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మలతాతారావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు, దళిత సంఘాల నాయకులు ఉసురుమర్తి రామారావు, పొలుగుమాటి కుమార్, పులిదిండి ఆనంద్‌కుమార్, ఎలిపే శ్రీనివాస్, పాము బాబూరావు, ఎన్‌పే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కోసం 'జన్మభూమి'

జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్



చంద్రన్న కానుకను అందజేస్తున్న జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్

జగ్గంపేట రూరల్/జగ్గంపేట, జనవరి 2: గొల్లలగుంట-గుర్రంపాలెంలో మంగళవారం జన్మభూమి మా ఊరు మొదలైంది. ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ విచ్చేశారు. గొల్లలగుంట, టేకుమూడి సర్పంచ్‌లు సూర్యచంద్రం, పడాల ధర్మరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో వాసుదేవరావు అధ్యక్షత వహించారు. గ్రామాభివృద్ధి కోసం జన్మభూమి మా ఊరు చేపట్టినట్టు జడ్పీ చైర్మన్ అన్నారు. 5వ విడత కార్యక్రమంలో గ్రామస్థాయి సమస్యల పరి ష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, బీసీ స్కాలర్ షిప్‌లు అందజేశారు. కార్యక్రమానికి ఎంపీపీ గుడేలరాణి, ప్రత్యేకాధికారి డేవిడ్‌రాజు, తహసీల్దార్ ఎల్. శివమ్మ, వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, అన్నవరం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ కొత్త కొండబాబు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్‌వీఎస్ అప్పలరాజు, పలువురు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి రీజనల్ మేనేజర్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని, రీజియన్‌లోని 9 డిపోలలో ఈ నెల తొమ్మిదో తేది మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నట్టు రీజనల్ మేనేజర్ రవికుమార్‌కు నోటీసు అందజేశామని మంగళ వారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాజమహేంద్రవరం రీజనల్ అధ్యక్షుడు మేడిద శ్రీనివాసరావు, రీజనల్ కార్యదర్శి జి. చిరంజీవి తెలిపారు. నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్ఎం పక్షపాత వైఖరి చూపుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి అందుబాటులో లేకుండా సొంత పనులతో బిజీగా ఉంటున్నారన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్న విధానాలపై గతనెల 19న ఇచ్చిన సమ్మె నోటీసుపై నేటి కీ స్పందన లేదన్నారు. మరో గత్యంతరం లేక సమ్మెకు సిద్ధపడుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 4, 5 తేదీల్లో జిల్లాలోని 9 డిపోల్లోనూ యూనియన్ రాష్ట్ర నాయకులు పలిశెట్టి దామోదరరావు, పి.జార్జిబాబు, పి.సత్యానందం, ఎస్‌వి.రావు, విజయనగరం జోన్ ఈయూ జోనల్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, జోనల్ కార్యదర్శి పి.భానుమూర్తి పాల్గొంటారని వారు తెలిపారు.

ఘనంగా భీమేశ్వరుడికి ఆరుద్ర నక్షత్ర పూజలు



సామర్లకోట జనవరి 2: కుమారరామ భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామి జన్మనక్షత్రం ఆరుద్ర పురస్కరించుకుని మంగళవారం హోంమంత్రి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వేమూరి సోమేశ్వరశర్మ, కొంతేటి జోగారావు, సన్నిధి రాజు సుబ్బన్న, చెరుకూరి రాంబాబు భీమేశ్వరస్వామికి పంచద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామిని పుష్పార్చనతో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తుల దర్శనాలకు అనుమతించారు. ఆలయ ధర్మకర్తల మండలి ప్రతినిధులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అన్నదాన ట్రస్టు ప్రతినిధి బిక్కిన పరమేశ్వరసత్యనారాయణ, చుండ్రు గోపాలకృష్ణ ప్రసాద వితరణ చేశారు.

కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ పనులపై హర్షం

అమలాపురం(ఆంధ్రజ్యోతి), జనవరి 2: కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ పనులు ప్రారంభం కావడంపై కోనసీమ రైల్వే సాధన సమితి హర్షం ప్రకటించింది. కేఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ముక్తేశ్వరం శివారు పెదలంక ప్రాంతాన్ని ప్రతినిధుల బృందం పరిశీలించింది. కోనసీమ రైల్వేలైన్‌తో అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించవచ్చునని కన్వీనర్ డాక్టర్ ఇఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. 3.5 కిలోమీటర్ల మేర గౌతమీ రైల్వేబ్రిడ్జి 45 పిల్లర్లతో ముందుగా పూర్తిచేసేందుకు త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని వివరించారు. రైల్వేలైన్‌కు సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు అమలాపురం ఎంపీ డాక్టర్ పం డుల రవీంద్రబాబు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వారణాశి రామ్మాధవ్‌కు కోనసీమ రైల్వేసాధన సమితి కృతజ్ఞత తెలిపింది. రైల్వే ప్రాజెక్టు పనులను పరిశీలించినవారిలో నాయకులు కల్వకొలను తాతాజీ, సప్పా నాగేశ్వరరావు, ఆర్‌వీ నాయుడు, ఉప్పుగంటి భాస్కరరావు, యర్రమిల్లి పాండురంగారావు, వంకాయల రాజాపురుషోత్తమ్, గుత్తుల సత్యనారాయణమూర్తి, యలగర్త వెంకటేశ్వరరావు, పి.శివాజీ, జీవీ కృష్ణారావు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న కోనసీమ రైల్వే సాధన సమితి సభ్యులు



అంతర్వేదిలో స్వల్పంగా గ్యాస్ లీక్

అంతర్వేది, జనవరి 2: అంతర్వేది తీర ప్రాంతం ఆదర్శనగర్‌లో కేవీ 49/4 బావి వద్ద స్వల్పంగా మంగళవారం గ్యాస్ లీకైంది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఓఎన్జీసీ సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని లీకేజీని అదుపుచేశారు. దీంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం గ్యాస్ లీకవుతున్న పైపులైన్ వాల్వ్‌ను కంట్రోల్ చేసి మరమ్మతులు చేపట్టారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ఆందోళన వ్యక్తంచేశారు.



లబ్ధిదారులకు పథకాలను పంపిణీ చేస్తున్న మంత్రులు, కలెక్టర్

ప్రభుత్వ పథకాల పంపిణీ

తొండంగి అర్బన్, జనవరి 2: తొండంగి మండలం వేమవరంలో మంగళవారం జరిగిన జన్మభూమి సదస్సులో మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహిళలకు డ్వాక్రా రుణాలు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ రుణాలు, రైతురథం ట్రాక్టర్లు, పశువులకు పోషకాహార కిట్లను అందజేశారు. ప్రజలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహోరాత్రులు కష్టించి పనిచేస్తున్నారని, ఆయనను అందరూ ఆశీర్వదించాలన్నారు. సదస్సులో కలెక్టరు కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్ గున్ని, సాంఘిక సంక్షేమశాఖ డీడీ హైమావతి, డిఈఓ అబ్రహాం తదితరులు మాట్లాడుతూ తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమపథకాలను వివరించారు. జిల్లా స్థాయి అధికారులతోపాటు స్థానిక నాయకులు, తుని, తొండంగి, కోటనందూరు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పథకం పేదలకు వరం: యనమల



గృహ నిర్మాణ శాఖ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి యనమల

తుని, జనవరి 2: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా అందిస్తున్న రుణాలు పేదలకు చంద్రన్న ఇస్తున్న అపురూప బహుమానమని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్రంలో 2లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిన సందర్భంగా పోస్టర్‌ను మంగళవారం తునిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన తరువాత ఇప్పటికి 2లక్షల గృహాలను రాష్ట్రంలో పూర్తి చేశామన్నారు. మరో 1.50 లక్షల ఇళ్లు నిర్మాణాలు పూర్తవుతున్నాయని, వాటికి సంక్రాంతి తర్వాత సామూహిక గృహ ప్రవేశాలుంటాయన్నారు. అర్హులందరికి పక్కా ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి పేద కుటుంబానికి 2022 నాటికి గృహవసతి కల్పించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారన్నారు. రూ. 19వేల కోట్లతో 13లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. రాష్ట్రంలో పేదలందరికి ప్రభుత్వం ద్వారా అన్ని వసతులు కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 2 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిన సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి. విశ్వేశ్వరప్రసాద్, డీఈ పద్మవతి, తుని పట్టణం, తునిరూరల్, కోట నందూరు, తొండంగి మండలాల ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

గోకవరం, జనవరి 2: అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటనపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గోకవరానికి చెందిన బేలిం దివ్యకుమారికి ఏడేళ్ల క్రితం సూర్యప్రకాశరావు(28)తో వివాహమైంది. గత నెల 27న దివ్యకుమారి, ఆమె అత్త, మామ కలిసి ఓపని నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. ఈ నెల 1న ఇంటికి వచ్చేసరికి సూర్యప్రకాశరావు మృతి చెంది ఉన్నాడు. దివ్యకుమారి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

చెట్టును ఢీకొన్న బైక్: ఒకరి మృతి

కరప, జనవరి 2: వేములవాడలో సోమవారం రాత్రి బైక్ చెట్టును ఢీకొనడంతో మండపేటకు చెందిన ద్వారపురెడ్డి వెంకటేష్(25) చనిపోయాడు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కరప ఏఎస్ఐ అడబాల గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వెంకటేష్‌తో పాటు టేకి బాలాజీ, మేకా వినోద్‌కుమార్ సోమవారం మధ్యాహ్నం మోటారు సైకిల్‌పై కాకినాడ వెళ్లారు. రాత్రి తిరిగి మండపేటకు పయనమయ్యారు. వేములవాడ ఈబీసీ కాలనీ దగ్గరకు వారు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ లైట్ కంటిమీద పడడంతో కనిపించక చెట్టును బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా బాలాజీకి తీవ్ర గాయాలయ్యాయి. వినోద్‌కుమార్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మృతదేహాన్ని, క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ గంగరాజు తెలిపారు.



ప్రభుత్వ సహకారంతో డీసీసీబీలు ముందంజ

మంత్రులు యనమల, చినరాజప్పను కలిసిన చైర్మన్లు



యనమలను కలిసిన డీసీసీబీ చైర్మన్లు

ప్రత్తిపాడు,తుని జనవరి 2: విభజన అనంతరం రాష్ట్రంలోని డీసీసీబీలు ఆర్థిక పరిపుష్టి సాధించాయని అన్ని జిల్లాల డీసీసీబీ చైర్మన్లు అన్నారు. ప్రత్తిపాడులో హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్పను, తునిలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని మంగళవారం వారు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ప్రత్తిపాడులోని ఆప్కాబ్ ఉపాధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా నివాసం వద్ద డీసీసీబీ చైర్మన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు చైర్మన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీసీసీబీల బలోపేతానికి పూర్తిస్థాయిలో సహకరిస్తోందన్నారు. రాష్ట్రంలోని డీసీసీబీలు లాభాల బాట పట్టడమే దానికి నిదర్శనమన్నారు. డీసీసీబీ చైర్మన్ల పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో పదవీ పొడిగింపు అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. అనంతరం డీసీసీబీల సమస్యలను హోం మంత్రి దృష్టికి చైర్మన్లు తీసుకెళ్లారు. సమావేశంలో ఆప్కాబ్ అధ్యక్షుడు పిన్నమనేని వెంకటేశ్వరరావు, విశాఖపట్నం డీసీసీబీ చైర్మన్ డి.సుకుమార్‌వర్మ, పశ్చిమగోదావరి డీసీసీబీ చైర్మన్ ఎం.వెంకటేశ్వరరావుతో పాటు పలువురు డీసీసీబీ చైర్మన్లు పాల్గొన్నారు.

నార్కెడిమిల్లిలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు

మాజీ సర్పంచ్ విగ్రహం ధ్వంసంతో గ్రామస్థుల ఆందోళన

ఆత్రేయపురం, జనవరి 2: నార్కెడిమిల్లిలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ జరగడం పోలీసులు పరిస్థితిని చక్కదిద్దడం తెలిసిందే..అయితే శాంతియుతవాతావరణం వచ్చిందనుకున్న తరుణంలో మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ దివంగత మద్దింశెట్టి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో మళ్లీ ఘర్షణపూరిత వాతావరణం ఏర్పడింది. గ్రామాభివృద్ధికి వెంకన్న ఎంతో పాటుపడ్డారు. ఆయన సేవలకు గుర్తుగా అభిమానులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన విగ్రహాన్ని ధ్వంసం చేయడం గ్రామస్థులకు ఆగ్రహాన్ని తీసుకువచ్చింది. అభిమానులు నిరసన తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే సీఐ పెద్దిరాజు, ఎస్ఐ జేమ్స్‌రత్నప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



ధ్వంసమైన విగ్రహం చేయి

యానాంలో చెన్నై యువకుడి ఆత్మహత్య

యానాం, జనవరి 2: బెజవాడ గార్డెన్‌లో చెన్నైకు చెందిన ఎస్.శర్వన్‌కుమార్(24) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శర్వన్‌కుమార్ యానాంలోని ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్నాడు. మరో ఇద్దరుతో కలిసి బెజవాడ గార్డెన్‌లో ఉంటున్నాడు. రూమ్‌మేట్స్ మంగళవారం ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లగా శర్వన్‌కుమార్ వెళ్లలేదు. మధ్యాహ్నం రూమ్‌కు వచ్చిన స్నేహితులు శర్వన్ కుమార్ ఉరేసుకున్నట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారమందించారు. ఎస్ఐ శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శర్వX కుమార్ బంధువులకు సమచారం అందజేశారు. మద్యానికి బానిసవడం, నోటి కేన్సర్‌తో బాధపడడం తదితర కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు శర్వన్‌కుమార్ సూసైడ్‌నోట్ రాసినట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ శివకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఉరేసుకున్న శర్వన్‌కుమార్

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్య విద్యార్థుల ఆందోళన

- రంగరాయ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ
- బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు
- కలెక్టర్‌కు వినతిపత్రం

జీజీహెచ్(కాకినాడ), జనవరి 2: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) బిల్లుకు వ్యతిరేకంగా కాకినాడ రంగరాయ వైద్యకళాశాల విద్యార్థులు నిరసన తెలియజేశారు. కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ జూనియర్ డాక్టర్ల సంఘం కాకినాడ అధ్యక్షుడు డాక్టర్ వంశీజగన్నాథ్ మాట్లాడుతూ ఎన్‌ఎంసీలో వైద్య విద్యపై కనీస అవగాహన లేని రాజకీయ నాయకులు, ఇతర సభ్యులు ఉండడం నష్టం కలిగిస్తుందన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో ఫీజును నిర్దేశించే అధికారం యాజమాన్యాలకు కల్పిస్తూ బిల్లును రూపొందించారన్నారు. దీనివల్ల వైద్య విద్య సామాన్యులకు ఒక కలగానే మిగిలిపోతుందన్నారు. ప్రజారోగ్య రక్షణపై కూడా ప్రభావం చూపుతుందని చెప్పారు. అల్లోపతి వైద్యంపై పూర్తిస్థాయి అవగాహన లేని ఆయూష్ వైద్యులను ఒక ఏడాది బ్రిడ్జ్ కోర్సు ద్వారా అల్లోపతి ప్రాక్టీసుకు అనుమతించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం బిల్లును పునఃపరిశీలించి వైద్య విద్య, ప్రజారోగ్య పరిరక్షణకు అనుగుణంగా నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. అల్లోపతిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేసరికి సుమారు 10 నుంచి 12 సంవత్సరాల పడుతుందని, ఆయూష్ వైద్యులను ఒక్క ఏడాది కోర్సుతో అల్లోపతి వైద్యులుగా మార్చడం ఎంతవరకు సమంజసమన్నారు. డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య విద్యార్థులు

'ఎన్టీఆర్' గృహాలను మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ మల్లికార్జున

అమలాపురం టౌన్, జనవరి 2: ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద ప్రారంభించిన ఇళ్లను మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. ఇప్పటివరకు ప్రారంభించని గృహనిర్మాణాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమలాపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో బి.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన గృహనిర్మాణశాఖ అధికారుల సమీక్షలో జేసీ మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహనిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేసేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలన్నారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ ప్రసాద్, డీఈ ఐ.రామచంద్రరావు, ఏఈలు బి.సువర్ణరాజు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ మల్లికార్జున

అనారోగ్య కారణాలతో వివాహిత ఆత్మహత్య

ఆత్రేయపురం, జనవరి 2: అనారోగ్య కారణాలతో ఆత్రేయపురం మండలం మెర్లపాలానికి చెందిన మెర్ల కుమారి(35) ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ జేమ్స్‌రత్నప్రసాద్ తెలిపారు. కొన్ని రోజులుగా అనారోగ్యం ఉండడంతో తీవ్రమనస్తాపానికి గురైన కుమారి సోమవారం ఉదయం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. స్థానికులు ఆమెను 108 అంబులెన్స్ ద్వారా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం కుమారి మృతిచెందింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఏసీబీ కేసులో ఉద్యోగికి రెండేళ్ల జైలు

రాజమహేంద్రవరంసిటీ, కాకినాడ (ఆంధ్రజ్యోతి) జనవరి 2 : లంచం తీసుకుంటూ పట్టుబడిన కాకినాడ విద్యాశాఖ ఆర్‌డీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఆదిరెడ్డి వెంకటరమణకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పునిచ్చిందని అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ యం. సుధాకరరావు తెలిపారు. మలికిపురానికి చెందిన దెందుకూరి రామలింగేశ్వరరాజు స్కూల్‌ను ఏర్పాటు చేసే నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తును ముందుకు తీసుకువెళ్లాలంటే రూ.5 వేలు ఇవ్వాలని వెంకటరమణ డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా 2007 సెప్టెంబరు 17న బాధితుడు ఐదు వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన విజయవాడ ఏసీబీ కోర్టు వెంకటరమణకు రెండేళ్ల జైలు శిక్ష, 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

కోనసీమ పీఎంపీలకు నిపుణులైన వైద్యులతో శిక్షణ

పి.గన్నవరం, జనవరి 2: మారుతున్న వైద్య విధానానికి సంబంధించి కోనసీమ స్థాయిలో పీఎంపీలకు అమలాపురంలో నిపుణులైన వైద్యులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు కోనసీమ పీఎంపీల అసోసియేషన్ అధ్యక్షుడు కంబాల బాబూరావు తెలిపారు. పి.గన్నవరంలో చింతా ప్రయోగరావు అధ్యక్షతన జరిగిన పీఎంపీల అసోసియేషన్ సమావేశానికి బాబూరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గతంలో ప్రభుత్వం పీఎంపీలకు ప్రత్యేక గుర్తింపునిస్తూ జీవో జారీచేసిందని, ఈ జీవోకు చట్టబద్ధత కల్పించాలన్నారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కోనసీమ పీఎంపీల అసోసియేషన్ కార్యదర్శి ఎండీ రఫీ, సీహెచ్ చిట్టిబాబు, తాతారావు, బొడ్డు సత్యనారాయణ, రవి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



కోనసీమ పీఎంపీల అసోసియేషన్ అధ్యక్షుడు కె.బాబూరావు

పేకాట శిబిరంపై దాడులు

- 13 మోటారుసైకిళ్లు స్వాధీనం
- 13 మంది అరెస్టు

కడియం, జనవరి2: కడియం మండలం వేమగిరి శివారులో మంగళవారం సాయంత్రం పేకాట శిబిరంపై పోలీసులు దాడిచేశారు. రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి ఆదేశాల మేరకు ఏజీఎస్ ఎస్ఐ శివాజీ, కడియం ఎస్ఐ ఎల్.గౌరీనాయుడు సిబ్బందితో దాడులు నిర్వహించారు. పేకాడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 13 మోటారుసైకిళ్లు, 13 సెల్‌ఫోన్లు, రూ.53,200 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ గౌరీనాయుడు కేసు నమోదు చేశారు.

పోలీసుల అదుపులో నలుగురు

రావులపాలెం రూరల్, జనవరి 2 : రహస్య ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై రావులపాలెం పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పొడగట్లపల్లి శివారు ప్రాంతాల్లో పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్ఐ సీహెచ్ విద్యాసాగర్ సిబ్బందితో వెళ్లి దాడిచేశారు. దీంతో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి రూ.4200 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఉద్యోగి

గణితం.. ఆయన అభిమతం!



గణిత గ్రంథాలయం

- రామచంద్రపురంలో రామానుజన్ గణిత అకాడమీ ఏర్పాటు
- జాతీయస్థాయి గణిత పోటీలు.. త్రైమాసిక గణిత పత్రిక నిర్వహణ
- 28ఏళ్లుగా గణితసేవలో ఉపాధ్యాయుడు సత్యనారాయణ

రాష్ట్రంలోని గణిత సేవా సంస్థల్లో రామానుజన్ గణిత అకాడమీ ఒకటి. రామానుజన్ పేరు మీద 28ఏళ్లుగా రామచంద్రపురం కేంద్రంగా గణిత ఉపాధ్యాయుడు కేవీవీ సత్యనారాయణ గణిత సేవలందిస్తున్నారు. ఏటా గణితోత్సవాలను ఘనంగా నిర్వహించడమే కాకుండా గణిత గ్రంథాలయం, గణితవాహని పత్రిక, జాతీయస్థాయిలో గణిత పోటీలు నిర్వహిస్తూ గణితం పట్ల ఆయనకున్న మక్కువ చాటుకుంటున్నారు ఆ ఉపాధ్యాయుడు.

రామచంద్రపురం



రామానుజన్ కాంస్య విగ్రహం

1990 నుంచి గణిత సేవలు

సోమేశ్వరం గ్రామంలో ఆధునిక గణిత యుగకర్త శ్రీనివాస రామానుజన్ పేరున 1990లో గణితశాస్త్ర ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో ప్రారంభమై తర్వాత రామచంద్రపురం కేంద్రంగా 1994 నుంచీ గణిత కార్యక్రమాలను ఈ సంస్థ నిర్వహిస్తోంది. డాక్టర్ సంజీవరాయశర్మ ప్రథమ గౌరవాధ్యక్షుడిగా, ప్రస్తుతం కూళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీవీ సత్యనారాయణ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఎం.నాగార్జున కార్యదర్శిగా గణిత సేవలను అందిస్తోంది ఈ సంస్థ.

రామానుజన్ స్మారక అవార్డు

రామానుజన్ పేరు మీద ఏటా ఒక గణితవేత్తకు స్మారక అవార్డును అందజేస్తూ ఆయనకు ఘన నివాళులర్పిస్తోంది ఈ అకాడమీ. గణితశాస్త్రానికి విశేష సేవలను అందిస్తున్న వారికి గణితవేత్తలైన సంజీవరాయశర్మ, దేవినేని జగన్మోహనరావు, కృష్ణమూర్తిల పేరిట స్మారక అవార్డులను ఈ సంస్థ 1999 నుంచీ ప్రదానం చేసి నగదు పురస్కారాలు అందిస్తోంది.

గణిత శాస్త్ర గ్రంథాలయం

ఎన్నో వందలాది గణిత గ్రంథాలు ఇక్కడ వున్నాయి. ది వరల్డ్ ఆఫ్ మేథమెటిక్స్, లీలావతి గణితం, పావులూరి గణితం, రామానుజన్ నోట్‌బుక్, సంఖ్యాశాస్త్రంపై విభిన్న గ్రంథాలు, అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ ప్రారంభమైన 1959 నుంచి ఈనాటి వరకు గల గణిత సమస్యలు, వాటి సాధనలు, ఎన్నో పాఠ్యాంశాలకు సంబంధించిన రిఫరెన్సు గ్రంథాలు ఈ గణిత గ్రంథాలయంలో ఉన్నాయి. ఏ విద్యార్థి అయినా గ్రంథాలయం తెరిచి ఉండే వేళల్లో ఉచితంగా గణితశాస్త్ర అధ్యయనం చేసుకోవచ్చు.

గణిత వాహిని త్రైమాసిక గణిత పత్రిక

విద్యార్థులందరూ గణితశాస్త్ర గ్రంథాలయానికి వచ్చి గణిత పఠనం చేసే అవకాశం ఉండదన్న ఆలోచనతో గణిత విజ్ఞానాన్ని దేశవ్యాప్తంగా ఉన్న వారికి అందించాలనే లక్ష్యంతో గణితవాహిని పేరుతో జనవరి 2004 నుంచి అకాడమీ త్రైమాసిక గణిత పత్రిక ప్రారంభించింది. వెయ్యిమంది వ్యక్తిగతంగా, మరో 200 విద్యాసంస్థలు ఇందులో సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి.

జాతీయస్థాయి గణిత పోటీలు

1990లో సోమేశ్వరం గ్రామంలో ఒకే ఒక పరీక్షా కేంద్రంగా గణిత పోటీలను ప్రారంభించారు. ఆనాడు 175 మంది విద్యార్థులు గణిత పోటీలకు హాజరయ్యారు. ఈ సంవత్సరం పలు రాష్ట్రాల్లో నాలుగు వందలకు పైగా పరీక్షా కేంద్రాల్లో 4వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్‌స్థాయి వరకు వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. గణితశాస్త్రపరంగా విద్యార్థుల్లో పెరుగుతున్న పోటీతత్వానికి ఇది ఒక నిదర్శనం.

ఉచిత గణిత శిక్షణ తరగతులు

దసరా, వేసవి సెలవు దినాల్లో గణితశాస్త్ర ప్రత్యేక అంశాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. పైథాగరస్ సిద్ధాంతం, వేద గణితం, క్రీడాగణితం, సంఖ్యాక శాస్త్రం, గణిత ఒలింపియాడ్ సమస్యలు, నాన్ రొటీన్ ప్రాబ్లమ్స్, రీజనల్ మేథ్స్ ఒలింపియాడ్, ఇండియన్ నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్ వంటి వాటిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు.

రామానుజన్ కాంస్య విగ్రహం



రామానుజన్ రూపం ప్రతి విద్యార్థి మదిలో నిలిచిపోయేలా రామానుజన్ వర్ధంతి సందర్భంగా 2009, ఏప్రిల్ 26న అకాడమీలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దేశంలోనే మొట్టమొదటిగా రామానుజన్ కాంస్య విగ్రహాన్ని ఈ గణిత సేవా సంస్థ ఏర్పాటు చేయడం విశేషం. ఏటా రామానుజన్‌కు ఘనంగా నివాళులర్పిస్తారు. గణితశాస్త్రంపట్ల అభిరుచి, గణితశాస్త్ర సాంస్కృతిక దృక్పథం, గణిత శాస్త్రం మానవాళి జీవితంలో వినియోగపడుతున్న తీరును విద్యార్థి లోకానికి అందించాలన్న లక్ష్యంతో ఈ అకాడమీని స్థాపించాను. అకాడమీని భవిష్యత్తులో మరింత విస్తృత పరచాలన్నదే నా ఉద్దేశం.

-కేవీవీ సత్యనారాయణ, వ్యవస్థాపకుడు



రామానుజన్ అకాడమీ

ప్రభుత్వ ఉద్యోగులకు.. ఇంక్రిమెంట్లు ఇలా

- ఏడాది కోసం ఆర్థిక ప్రయోజనం
- సంతృప్తికర ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తేనే..



సామర్లకోట: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదికి ఒకసారి ఇంక్రిమెంట్లు అందించే విధానం కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఉద్యోగి ఏ నెలలో సర్వీసులో చేరతాడో ప్రతిఏడాది అదే నెలలో అతడికి ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తారు. ఈ ఇంక్రిమెంట్లు ఉద్యోగుల స్థాయిల ఆధారంగా ఉంటాయి. వీటివల్ల ఆర్థిక ప్రయోజనం ఏటా పెరుగుతూనే ఉంటుంది. ఉద్యోగి మూల వేతనంతోపాటు ఇంక్రిమెంట్ ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వార్షిక ఇంక్రిమెంట్‌లతోపాటు పలు దఫాల ఇంక్రిమెంట్‌లు పొందడానికి ఉద్యోగులకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ఫైనాన్షియల్ కోడ్‌తో ఇందుకు సంబంధించి నిబంధనలను రూపొందించారు. వార్షిక ఇంక్రిమెంట్‌ల గురించి ఆంధ్రజ్యోతి సేకరించిన సమాచారం మీముందు ఉంచుతోంది.

నిలుపుదల చేసే సందర్భాలు

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వారికి ఇచ్చిన ఇంక్రిమెంట్‌లను నిలుపుదల చేయడం, దాన్ని రద్దు చేయడం కానీ చేసే అధికారం ఉన్నతాధికారులకు ఉంది. సస్పెండ్ అయ్యే సందర్భాల్లో ఒకటి లేదా రెండు విధాలుగా నిలుపుదల చేసే అవకాశం ఉంది. మొదటి రకంలో ఫండమెంటల్ రూల్స్ 24 ప్రకారం ఒక ఏడాది ఇంక్రిమెంట్‌ను పొందకుండా ఉంటారు. మరుసటి ఏడాది నుంచి యథావిధిగా ఇంక్రిమెంట్‌లు మంజూరవుతాయి. ఈ విధానాన్ని విత్‌అవుట్ కుమ్యులేటీవ్ ఎఫెక్ట్‌గా పిలుస్తారు. ఇందులో తక్కువ కాలం మాత్రమే తమ ఎరియెర్స్‌ను కోల్పోతారు. రెండో రకమైన దాన్ని విత్ కుమ్యులేటివ్ ఎఫెక్ట్ అంటారు. దీన్ని అమలు చేసే ముందు ఉన్నతాధికారులు ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలు విచారించడానికి విచారణ అధికారిని నియమించాలి. ఉద్యోగిపై ఉన్న ఆరోపణను లిఖితపూర్వకంగా అతనికి తెలియజేయాలి. అతడికి అపీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలి. ఆ తర్వాత కూడా ఉన్నతాధికారులు అతడి ఇంక్రిమెంట్‌ను నిలిపివేయవచ్చును. ఇలా చేస్తే అతడి సర్వీసులో మళ్లీ ఇంక్రిమెంట్ తీసుకునే అవకాశం ఉండదు. లేకుంటే ఒకటి రెండేళ్ల ఇంక్రిమెంట్లను రద్దు చేయవచ్చును. ఈ విధానాన్ని తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి విషయంలో అమలు చేస్తారు.

ఎప్పుడుమినహా ఇస్తారంటే

జీతపు నష్టపు సెలవును వాడుకున్నప్పటికీ ఇంక్రిమెంట్‌ను వాయిదా వేయరాదని నిబంధనలున్నాయి. ఎన్నిరోజులు ఆ విధమైన సెలవు వాడుకుంటే అన్ని రోజులు ఇంక్రిమెంట్ వాయిదా పడే విషయాన్ని ఉన్నతాధికారులను అపీల్ చేసుకుని మినహాయింపు తెచ్చుకునే అవకాశం ఉంది. వైద్య కారణాలతో సెలవు పెట్టినప్పుడు, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి అంశాలను అధ్యయనం చేయడానికి సెలవు పెట్టినప్పుడు ఆరు నెలలు మించిన కాలానికి ప్రత్యేకంగా ఇంక్రిమెంట్‌ను అడ్డంకి చేసే అవకాశం ఉన్నతాధికారులకు ఉంది.

- ఉద్యోగులు ఏడాదిపాటు సంతృప్తికర ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి సేవలందించేందుకు ఇచ్చే ఇంక్రిమెంట్‌లను వార్షిక ఇంక్రిమెంట్‌లు అంటారు.
- ఏపీ ఫైనాన్సియల్ కోడ్ ఫారం 43 ప్రకారం జీతాలను చెల్లించే అధికారి మాత్రమే ఈ వార్షిక ఇంక్రిమెంట్ ధ్రువపత్రంపై ఆయన సంతకం చేయాలి. అలా చేయకపోతే వేతనంతోపాటు ఇంక్రిమెంట్‌గా వచ్చే నగదును ట్రెజరీ అధికారులు మంజూరు చేయరు.
- ఉద్యోగంలో చేరిన తేదీ నెల మధ్యలో ఉంటే దాన్ని మొదటి తేదీగా మార్పు చేస్తారు. మిగిలిన తేదీల్లో ఉంటే అదే తేదీని కొనసాగించి ఆ రోజు నుంచి ఇంక్రిమెంట్ అందిస్తారు.
- ఉద్యోగులు కేసుల్లో చిక్కుకుని వంచెనకు గురైన సమయంలో ఇంక్రిమెంట్‌లను నిలుపుదల చేస్తారు. మళ్లీ దండన పూర్తయిన తేదీనుంచి ఇంక్రిమెంట్‌లను పునరుద్ధరిస్తారు. ఉద్యోగి ఈ విషయాన్ని తనకు జీతాలను చెల్లించే అధికారులకు ముందుగా తెలియజేయాలి.
- ఉద్యోగంలో చేరిన సంవత్సరంలో ఏడాది పూర్తికాకముందే మూడో వార్షిక ఇంక్రిమెంట్ మాంజూరవుతుంది. ఆ తర్వాత నెలలో ఉద్యోగంలో చేరిన తేదీని ప్రాతిపదికగా తీసుకుంటారు.
- ఉద్యోగులపై ఆరోపణలు పెండింగ్‌లో ఉంటే అతడిపై ఛార్జి షీటు నమోదైన సందర్భంలో మాత్రమే ఇంక్రిమెంట్‌లను నిలుపుదల చేస్తారు.
- వార్షిక ఇంక్రిమెంట్‌లు చెల్లించే కాలమే అప్రయత్న పదోన్నతి పథకం (ఏఎఎస్) స్కేళ్ల మంజూరుకు పరిగణించాలి.
- నెలలో చివరి రోజు ఉద్యోగంలో చేరినవారు ఆ మరుసటి నెల మొదటి తేదీ నుంచి వార్షిక ఇంక్రిమెంట్‌లకు అర్హులవుతారు. ఇలా జీతంగా తీసుకున్న నెలనే ఇంక్రిమెంట్ తేదీగా లెక్కవేసేందుకు పరిగణిస్తారు.



భద్రతకు రారాజు..
బ్లాక్‌చైన్ టెక్నాలజీ

తుని: సాంకేతిక ప్రపంచంలో ఇటీవల తరచూ వినిపిస్తున్న పేరు బ్లాక్‌చైన్ టెక్నాలజీ.. ట్విట్టర్, ఫేస్‌బుక్, డెబిట్‌కార్డు డేటా మొత్తం హ్యాకింగ్ గురవుతున్న తరుణంలో సైబర్ భద్ర తకోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ సాంకేతికత రాష్ట్రంలో నగదు రహిత లావాదేవీల కోసం ఉపయోగించే అప్లికేషన్లకు అనుసంధానించే దిశగా చర్యలు చేపడుతున్నారు. సైబర్ నేరగాళ్లకు కొరకురాని కొయ్యగా ఉండే సాంకేతిక పరిజ్ఞానంగా బ్లాక్‌చైన్ టెక్నాలజీకి పేరుంది. ఆర్థిక లావాదేవీలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించే లక్ష్యంతో రూపొందించిన బ్లాక్‌చైన్ టెక్నాలజీపైనే ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ టెక్నాలజీని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేదిశగా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

- ఆర్థిక లావాదేవీలకు పూర్తిస్థాయిలో రక్షణ
- సైబర్ నేరాలకు కళ్లెం
- భూములకూ భద్రత కల్పించేందుకు చర్యలు
- అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

ఉద్యోగావకాశాలు

సాఫ్ట్‌వేర్ సంస్థలు భద్రతకోసం 20శాతం బడ్జెట్‌ను కేటాయిస్తున్నాయి. బ్లాక్‌టెక్నాలజీ వినియోగిస్తే భద్రతకు ఢోకా ఉండదు. అందుకే ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో బ్లాక్‌చైన్ టెక్నాలజీ నేర్చుకున్నవారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. భవిష్యత్తు ఈ టెక్నాలజీలో శిక్షణ పొందిన వారికి మంచి ఉద్యోగావకాశాలుంటాయి. క్రెడిట్, డెబిట్‌కార్డులను హ్యాకర్ల నుంచి రక్షించుకునేందుకు రానున్న రోజుల్లో బ్లాక్‌చైన్ చిప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల హ్యాకర్లు కార్డులను హ్యాక్ చేసే అవకాశం ఉండదు.

భూములకు భద్రత

భూములు రిజిస్ట్రేషన్‌ను పక్కాగా నిర్వహించేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ ఉపయోగించాలని రాష్ట్ర ఐటీశాఖా మంత్రి లోకేష్ ఇటీవల విశాఖలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రకటించారు. ఇందుకు సంబంధించి క్రొమావే సంస్థతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీవల్ల భూములకు రక్షణ లభిస్తుందని మంత్రి తెలిపారు. కేంద్రప్రభుత్వం సాయంతో ప్రత్యేక పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నట్లు ప్రకటించారు.

బ్లాక్‌చైన్ టెక్నాలజీ అంటే..

మన సమాచారాన్ని అంతా టెంపోగ్రఫీ సాయంతో అనేక బ్లాక్‌ల్లో స్టోర్ చేస్తారు. దీన్ని హోయ్ ష్ స్టోర్ అంటారు. ఎన్ని బ్లాక్‌లలో అయిన సమాచారాన్ని భద్రపరుచుకోవచ్చు. ప్రతి బ్లాక్‌లో మనకు సమాచారం కనిపిస్తుంది. ప్రతి బ్లాక్‌ను ఒకదానితో ఒకటి చెయిన్ సిస్టమ్‌లా లింక్ చేయడం వల్ల దీన్ని బ్లాక్‌చైన్ టెక్నాలజీ అంటారు. హ్యాకర్లు ఒకేసారి అన్ని బ్లాక్‌లపై దాడి చేసే అవకాశం లేదు. వీటికి సంబంధించిన నోడ్స్ ఎక్కడ ఉంటాయో హ్యాకర్లు కనిపెట్టడం కష్టం.

ఎందుకు హ్యాక్ చేయలేరంటే..

సాధారణంగా హ్యాకర్ల సర్వర్‌ను హ్యాక్ చేస్తారు. ఆ సర్వర్‌లో నిక్షిప్తమై ఉన్న సమాచారాన్ని తస్కరిస్తారు. సర్వర్ ఒకటే ఒక చోట ఉండడమే దీనికి కారణం. బ్లాక్‌చైన్ టెక్నాలజీ సర్వర్ ఒకటే ఉండదు. హ్యాక్ చేయాలంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సర్వర్లన్నింటినీ ఒకేసారి హ్యాక్ చేయాలి. ఇది అసాధ్యం. కనుక ఈ విధానం సురక్షితం. ప్రపంచవ్యాప్తంగా ఇష్టపడే ఈ సాంకేతిక పరిజ్ఞానం మరింత ప్రాచుర్యంలోకి వస్తోంది.

స్థిరాస్తులకు రక్షణ

డిజిటలైజేషన్‌లో భాగంగా స్థిరాస్తులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో భద్రపరుస్తున్నారు. దీంతో రికార్డులను ట్యాంపరింగ్ చేసి పేర్లు మార్చి వేరేవారికి విక్రయిస్తున్నారు. అదే బ్లాక్‌చైన్ టెక్నాలజీ వినియోగిస్తే స్థిరాస్తుల సమాచారం అనేక బ్లాక్‌ల్లో నిక్షిప్తంగా ఉంటుంది కనుక ఒక బ్లాక్‌ను హ్యాక్ చేసినా మిగిలిన బ్లాక్‌ల్లో ఆస్తి వివరాలు భద్రంగా ఉంటాయి.

పౌరసేవలకు వినియోగం

బ్లాక్‌చైన్ టెక్నాలజీ వల్ల పౌరులకు విద్యుత్X , నీరు, ఎంతవరకు అవసరమో తెలుసుకోవచ్చు. ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడం ఈవీఎం ట్యాంపరింగ్ చేయడం వంటివాటిని బ్లాక్‌చైన్‌తో నియంత్రించవచ్చు. ఓటుహక్కును ఎక్కడి నుంచైనా వినియోగించుకునే వీలుంది. పౌరసేవలు, ఓటింగ్‌లకు సంబంధించి ఈ టెక్నాలజీని ఇప్పటికే పలు దేశాల్లో వాడుకుంటున్నారు.

ఎలా ఉపయోగపడుతుంది

ఎంతో కష్టపడి సంపాదించుకున్న నగదు భవిష్యత్తు అవసరాలకు భద్రంగా దాచుకోవాలని అందరూ కోరుకుంటారు. ప్రస్తుతం డిజిట్‌లైజ్ కావడంతో సమాచారాన్ని బ్యాంకర్ల సులభంగా హ్యాక్ చేయగలుగుతారు. దానికి కారణం సమాచారమంతా ఒకే సర్వర్‌లో ఉండడం. కానీ బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగిస్తే సమాచారం నోడ్స్ రూపంలో అనేక బ్లాక్‌లో భద్రంగా ఉంటుంది. అందువల్ల దీన్ని హ్యాక్ చేయడం అంత సులభం కాదు. బ్యాంక్‌లకు సంబంధించి డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ సాయంతో బ్లాక్‌ను రూపొందిస్తారు. దీంతో మన ఖాతా సమాచారం అనేకచోట్ల భద్రంగా ఉంటుంది. ఖాతాల్లో లావాదేవీలు చేయాలంటే ఎన్ని బ్లాక్‌ల్లో సమాచారం ఉందో అన్నింటిలో ఒకేసారి మార్పుజరగాలి. అలా జరగాలంటే మన వద్ద నున్న 16 అంకెల డిజిటల్ కీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. హ్యాకర్లు అన్ని బ్లాక్‌లపై ఒకేసారి దాడి చేయలేరు. అందువల్ల నగదు భద్రంగా ఉంటుంది.

లావాదేవీలు సులభం

ఈ టెక్నాలజీతో లావాదేవీలు సులభంగా చేసుకోవచ్చు. వేరే దేశంలోని బ్యాంక్ ఖాతాకు నగదు జమ చేయాలంటే చాలా సమయం పడుతుంది. చార్జీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. అదే బ్లాక్‌చైన్ టెక్నాలజీ వల్ల సెకెన్లలో మన ఖాతా నుంచి వేరే ఖాతాకు నగదు బదిలీ చేసుకోవచ్చు. మధ్యలో బ్యాంక్‌లు ఉండవు.



బిట్ కాయిన్‌కు రెండు డిజిటల్ కీలు



ఇప్పుడంతా బిట్ కాయిన్(క్రిప్టో కరెన్సీ) గురించే చర్చిస్తున్నారు. ఈ బిట్ కాయిన్ అనేది ఒక డిజిటల్ కరెన్సీ, దీన్ని స్మార్ట్ మొబైల్స్‌లో ఎప్పటికప్పుడు చూసుకోవచ్చు. ఈ బిట్ కాయిన్ యాప్ ఎన్ని మొబైల్స్‌లో ఉందో అన్ని మొబైల్స్‌లో బిట్ కాయిన్‌కు సంబంధించిన సమాచారం భద్రపర్చి ఉంటుంది. ఒకవేళ హ్యాకర్లు మొబైల్ హ్యాక్ చేసినా మిగిలిన వారి మొబైల్‌లో సమాచారం నిక్షప్తమై ఉంటుంది. అన్ని మొబైల్స్‌ను ఒకేసారి హ్యాక్ చేయలేరు. బిట్ కాయిన్‌కు చాలా భద్రత ఉంటుంది. బిట్‌కాయిన్‌కు సంబంధించిన రెండు 16 అంకెల డిజిటల్ కీలు ఉంటాయి. ఒకటి పబ్లిక్ కీ మరొకటి ప్రైవేటు కీ ఉంటుంది. పబ్లిక్ కీ ద్వారా మన సమాచారం మొబైల్స్‌లో స్టోర్ అవుతుంది. ప్రైవేటు కీ ద్వారా మన బిట్ కాయిన్స్ వేరే వారికి బదిలీ చేయవచ్చు. సులభంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా లావాదేవీలను నడపడం వల్ల బిట్ కాయిన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. బిట్ కాయిన్‌ను బ్లాక్‌చైన్ టెక్నాలజీ తయారుచేయడం వల్ల అందరూ బ్లాక్‌చైన్‌పై ఆసక్తి కనబరుస్తున్నారు.



జ్ఞాన సరస్వతిపీఠంలో
గోదావరిమాతకు నృత్యనీరాజనం

గోదావరిసిటీ, రాజమహేంద్రవరంలోని జ్ఞాన సరస్వతి పీఠంలో లలిత కళానృత్యనికేతన్ నాట్యాచార్య అరవ ఆంజనేయులు శిష్య బృందం మంగళవారం గోదావరి మాతకు నృత్యనీరాజనం సమర్పించింది. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కూచిపూడి నృత్యంలో రంగపూజ, వినాయకకౌతమ్, బ్రహ్మాంజలి, శివపంచాక్షరి, వేదంలా ఘోషించే గోదావరి, ముద్దుగారే యశోధ, మరెన్నో కౌతములు, శబ్ధములు, కీర్తనలు ప్రదర్శించి అందరినీ అలరించారు. అనంతరం నాట్యాచార్య ఆంజనేయులును సరస్వతి ఛారిటబుల్ ట్రస్టువారు ఘనంగా సత్కరించారు.



గోదావరి మాతకు నృత్యనీరాజనం చేస్తున్న విద్యార్థినులు



What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or) With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them. The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

పొగతో వాహనదారుల అవస్థ

రౌతులపూడి, జనవరి2: గుమ్మరేగుల పంచాయతీ పరిధిలో రహదారి పక్కనే మంగళవారం చెత్తను తగలబెట్టారు దట్టమైన పొగ రావడంతో వాహనాలు కన్పించక ప్రజలు ఇబ్బంది పడ్డారు. బహిరంగ ప్రదేశంలో రహ దారి పక్కనే చెత్తను తగలబెట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. తహసీల్దార్ కార్యాలయం అతి సమీపంలోనే జరగడం గమనార్హం.



సమాచారం



వైసీపీ ప్రదర్శన

ఏలేశ్వరం,జనవరి 2: వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఏలేశ్వరంలో పార్టీ శ్రేణులు ప్రదర్శన చేశారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అలమండ చల మయ్య, పార్టీ కన్వీనర్ శాశపు నూకపతిరావుల నేతృ త్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు వురు నేతలు పాల్గొని బాలాజీ చౌక్ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్ర హానికి పూలమాలలు వేశారు.కౌన్సిలర్ సామం తుల సూర్యకుమార్, కర్రోతు గాంధీ, పాండ్రంకి అప్పారావు, తొండారపు రాం బాబు, వసంత మోహన్, కూనపురెడ్డి సీతా రాం పాల్గొన్నారు.

యూనిఫామ్ పంపిణీ

శంఖవరం,జనవరి2: స్థానిక పాఠశా లలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్‌ను సర్పంచ్ నక్కా అశ్విని అందజేశారు. కార్పొరేటు పాఠశా లకు దీటుగా ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బైరా రాంబాబు, పగడాల బాబ్జి, గుద్దటి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యా యులు సిహెచ్.చంద్రయ్య, జి.నూకరాజు, వి.వి.పార్థసారథి పాల్గొన్నారు.

నేత్ర వైద్యపరీక్షలు

ప్రత్తిపాడు,జనవరి2 స్థానిక హైస్కూల్ మైదానంలో డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శి బిరం జరిగింది. ప్రత్తిపాడు, ఏలేశ్వరం,రౌతు ల పూడి, శంకవరం మండలాల నుంచి 524 మంది శిబిరానికి తరలి వచ్చారు. వీరికి రాజ మహేంద్రవరం గౌతమీ నేత్రాలయా ఆసుపత్రి వైద్యులు రమేష్, శంకర్లు వైద్య పరీక్షలు నిర్వ హించి మందులు పంపిణీ చేశారు. 20 మం దిని ఆపరేషన్లకు ఎంపికచేసి రాజమహేంద్రవ రం గౌతమీ నేత్రాలయ ఆసుపత్రికి తరలిం చారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు,జనవరి 2: కిర్లంపూడి మం డలం కృష్ణవరంలో మంగళవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు జరిపారు. 25 కుండలు, 2 డ్రమ్ములలో సారా తయారీకి నిల్వ ఉంచిన 1650 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నలుగురు వ్యక్తులపై కేసులు నమో దు చేశారు. సీఐ అరుణకుమారి, ఎస్ఐ ఎస్. నవీన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	ఎంసీఏ
జయశ్రీ	హలో
కత్తిపూడి:	
సత్యనారాయణ	హలో
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	ఎంసీఏ







ఏలేశ్వరంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల, శంఖవరంలో రేషన్ కార్డులు అందజేస్తున్న దృశ్యం, దిగిశివాడలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్

నూరుశాతం అభివృద్ధి టీడీపీ లక్ష్యం

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే వరుపుల

ఏలేశ్వరం,జనవరి 2:ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా రాష్ట్రంలో నూరు శాతం అభివృద్ధి సాధించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బా రావు అన్నారు. మంగళవారం ప్రత్యేక అధికారులు ఎం.జ్యోతి, ఎ.రాధాకృష్ణారావు, ఎంపీడీవో డి.రత్నకుమారి,మున్సిపల్ కమి షనర్ ఎం.ఏసుబాబుల నేతృత్వంలో మన్రి వీడు,జె.అన్నవరం గ్రామాలు, పట్టణంలోని 1,20వ మున్సిపల్ వార్డులో జన్మభూమి-మన ఊరు సభలను నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, మన్రివీడు సర్పంచ్ ఓలపల్లి సుజాత, జె.అన్న వరం సర్పంచ్ శారదల అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలకు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిం చారు. గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే వివరించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా చెక్కును పంపిణీ చేశారు. ఏలేరు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రైతుల కష్టాలను తీరు స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పైల సత్య నారా యణ, మలకల వేణు, ముత్యాల నారాయణ పాల్గొన్నారు.

రూ.కోటి 80 లక్షలతో వాకపల్లి రహదారి అభివృద్ధి

ప్రత్తిపాడు,జనవరి2: వాకపల్లి పోతులూరు శాంతాశ్రమం రహదారికి రూ.కోటి 80లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తెలిపారు. మండలంలోని వాకపల్లిలో సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన జన్మ భూమి సభలో ఎమ్మెల్యే వరుపుల, ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకు మారి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావే శంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి, ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ప్రత్యేక అధికారులు ఎం. జ్యోతి, కె.వెంకటేశ్వరరావు, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గొంతిన సురేష్, ఎంపీటీసీ సభ్యులు పంచాది వీరబాబు, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎం పీడీవో ఎస్.వి.చలం ,ఏపీవో కొండలరావు, ఏవో రాజేష్‌లు పాల్గొ న్నారు. గర్భిణులకు పోతులూరులో సర్పంచ్ పంచాది సూర్యా కాంతం, వాకపల్లిలో ఎమ్మెల్యే వరుపుల ఎమ్మెల్సీలు శ్రీమంతాలు నిర్వహించారు. చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. యూజేపురంలో సర్పంచ్ వోటికూరి కృష్ణవేణి అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. ఎంపీటీసీ సభ్యులు వట్టి కూళ్ల కృష్ణ, సత్యన్నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

శంఖవరం,జనవరి2:సుస్థిర అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బద్దిమణి, జడ్పీటీసీ సభ్యులు బచ్చల గంగ అన్నారు. మంగళవారం మండలంలో జన్మభూమి గ్రామసభ జరి గింది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గోపికుమార్, సర్పంచ్ చాగంటి బేబీ, బద్ది రామారావు, చిన్నా, వెంకటరత్నం, ఎంపీ డీవో మల్లపురెడ్డి శ్రీను, తహశీల్దారు సుజాత తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



వాకపల్లిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రౌతులపూడి, జనవరి 2: సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జన్మభూమి సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకా ధికారి ఎం. శ్రీనివాస్ అన్నారు. గంగవరం, దిగిశివాడలోని పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి సభలు నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక లను పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కర రావు, జడ్పీటీసీ సభ్యుడు చెన్నాడ సత్తిబాబు, తహసీల్దార్ ఎం.సావిత్రి, ఈవో పీఆర్డీ కిషోర్, రమణికుమారి, శ్రీదేవి, ఎంఈవో ఎస్వీ నాయు డు, బుజ్జి, రమణ తదితరులు పాల్గొన్నారు.

'సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి'

ఏలేశ్వరం,జనవరి2: సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సిరిపురం శ్రీ గీతా ఆశ్రమ పీఠాధిపతులు పర బ్రహ్మనంద భారతస్వామి, దయానంద భారత స్వాములు అన్నారు. పుష్యమాసం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సిరిపురం శ్రీ గీతా ఆశ్రమంలో ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ప్రతీ ఒక్కరు కొంత సమ యాన్ని దైవ అనుగ్రహానికి కేటాయించాలన్నారు. ఆధ్యాత్మికతను అల వర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనం తరం భగవద్గీత పారాయణం, భజనలు చేశారు. లక్ష్మీనరసాపురం ఆశ్రమ పీఠాధిపతి సూర్యానందగిరి స్వామి, ఆశ్రమ కార్యదర్శి తిరువతిరావు, భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లపు సూర్యనారాయణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రతి నిధులు కోటేశ్వరరావు, పొలమూరి పెద కాపు, ధర్మ రాజు, దానంశెట్టి రాజా పాల్గొన్నారు.



సిరిపురంలో మాట్లాడుతున్న ఆశ్రమపీఠాధిపతులు

స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందాలి

ప్రత్తిపాడు,జనవరి2: స్వయం సహాయక సంఘాలు ఆర్థికం గా అభివృద్ధి చెందాలని సర్పంచ్ మత్యర్ల నాగలక్ష్మి కోరారు. రాజమ హేంద్రవరం ఆంధ్రాబ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం ఆంధ్రాబ్యాంకు పర్యవేక్షణలో గ్రామం లోని 42 మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణలో పాల్గొన్న వారికి మంగళవారం స్థానిక రాజ గోపాలస్వామి ఆలయంలో సర్పంచ్ నాగలక్ష్మి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు.. స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంచాలకులు సుబ్బరాజు, మేనేజర్ పిప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణవేణి, పి.గం గాధర్‌రావు ,కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు ధృవీకరణ పత్రాలు అందిస్తున్న దృశ్యం

వాకపల్లిలో సిమెంట్ రహదారుల ప్రారంభం



వాకపల్లిలో సిమెంట్ రహదారిని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు,జనవరి2: మండలంలోని వాకపల్లిలో రూ.13 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీభవనం, సిమెంట్ రహదారులను మంగళ వారం ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అల్లూరి లక్ష్మీశివకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ కన్న బాబు ఎంపీటీసీ సభ్యుడు పంచాది వీరబాబు, ఎంపీపీ బత్తుల లోవకుమారి నాగార్జున, టీడీపీ నాయకులు గొంతిన సురేష్,పురందాసు బాబూరావు అప్పలరాజు,చి నబాబు, ప్రత్యేక అధికారులు ఎం.జ్యోతి వెంకటేశ్వరరావు తహసీల్దారు నాగమల్లేశ్వరరావు ఎంపీడీవో చలం తదిత రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నెహ్రూకు శుభాకాంక్షలు

జగ్గంపేటరూరల్/ జగ్గంపేట, జనవరి 2: ఎమ్మెల్యే స్వగ్రామమైన ఇర్రిపాకలో మంగళవారం జగ్గంపేట సీఐ కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో పోలీసులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూతో కేక్ కట్ చేయించి నోటిని తీపి చేశారు. ఈ కార్యక్రమంలో మూడు స్టేషన్ల ఎస్ఐలు బాలాజీ, ఆలీఖాX , దుర్గా శ్రీనువాస్‌తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



సమాచారం



సారాపై ఎక్సైజ్ అధికారుల దాడులు

కిర్లంపూడి, జనవరి 2: మండలంలోని కృష్ణవరంలో సారా బట్టీపై ఎక్సైజ్ అధికారులు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో భారీగా సారా కాచి విక్రయిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం దాడులు చేసినట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కృష్ణవరంలో 25 కుండలు, 2 డ్రమ్ములతో 1650 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ నిజాముద్దీX తెలిపారు. దాడులో ఎం.అరుణకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు: ఎస్ఐ

గండేపల్లి, జనవరి 2: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ దుర్గాశ్రీనువాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగకు పురస్కరించుకుని రహస్యంగా కోడిపందాలు పేకాట నిర్వహించినట్టయితే కఠిన చర్యలు తప్పవని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దాబా హోటల్ వద్ద మద్యం తాగేందుకు అనుమతి ఇవ్వకూడదని, రాత్రి 10.30 దాటితే హోటల్ మూసివేయాలన్నారు. చలి ఎక్కువగా ఉండడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎవరైనా గ్రామాలలో ఒంటరిగా తిరిగితే వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

క్రీడా పోటీలలో గోకవరం రెవెన్యూ అధికారుల ప్రతిభ



గోకవరం, జనవరి 2: కాకినాడలో ఇటీవల జరిగిన రెవెన్యూ క్రీడా పోటీలలో గోకవరం అధికారులు విశేష ప్రతభ కనబర్చారు. ఈపోటీలలో తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ బాజి, ఇతర సిబ్బంది 20పతకాలను సాధించారు. ఈ సందర్భంగా వీరిని మంగళవారం రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

• సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీX -1	ఎంసీఏ
స్క్రీX -2	హలో
రాజవేణి	ఆకలిపోరాటం
కృష్ణవేణి	మాతాంగి
వెంకటరత్నం	ఉన్నది ఒకటే జిందగీ
శ్రీ నాగేశ్వరా	ఇఊ

సంక్షేమ పథకాల అమలే లక్ష్యం: నెహ్రూ





కిర్లంపూడి, గోకవరంలో నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు

గండేపల్లి/గోకవరం/కిర్లంపూడి, జనవరి 2: పూర్తిస్థాయి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలంలో ఎంపీడీవో కె. రమేష్ ఆధ్వర్యంలో జడ్‌రాగంపేట, నీలాద్రిరావు పేట గ్రామాలలో మంగళవారం సర్పంచ్‌లు గజ్జి లక్ష్మీగంగరాజు, దేవరపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరక్టర్ కందులకొండయ్యదొర, ఆత్మా కమిటీ చైర్మన్ కందుల చిట్టిబాబు హాజరయ్యారు. నీలాద్రిపేటలో చంద్రన్న బాట పథకంలో రూ. కోటి 80 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, కొత్తరేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. కిర్లంపూడి మండలం సింహాద్రిపురంలో సర్పంచX కంధా రాజామణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టి జన్మభూమి ద్వారా పరిష్క రించడానికి శ్రీకారం చుట్టారన్నారు. రామకృష్ణపురంలో జన్మభూమి ప్రత్యేకాధికారి ఎం.రత్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీటీసీ వీరంరెడ్డి కాశీబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జన్మభూమి గ్రామసభలతో అపరిష్కృత సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే జ్యోతుల అన్నారు. గోకవరం మండలంలోని మల్లవరంలో ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ద్వారా మల్లవరానికి సాగునీరు అందించేందుకు చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గానికి ఈ ఏడాది అదనంగా వెయ్యి యూనిట్ల ఇళ్ల మంజూరయ్యాయన్నారు. పింఛన్ల కోసం 30 మంది, ఇళ్ల కోసం 14 మంది, రేషన్‌కార్డులు కోసం 14 మంది అర్జీలు చేసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పాలూరి బోస్, మండల ప్రత్యేకాధికారి చిట్టిబాబు, సర్పంచ్ మోతి వెంకటలక్ష్మీపద్మనాభుడు, ఎంపీడీవో ఎం.వెంకటరమణారావు, తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణ, నాయకులు దొడ్డా విజయ్, జనపరెడ్డి సుబ్బారావు కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చదరం చంటి, రామ కృష్ణపురం సర్పంచX ఎంపీటీసీ గోడి దొరబాబు, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు కొత్త కొండబాబు, జంపన శ్రీరామచంద్రవర్మ, మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ తహసీల్దార్ గీతాంజలి, జడ్పీటీసీ యర్రంశెట్టి వెంకటలక్ష్మిబాబ్జి, సీడీపీవో లక్ష్మి, ఏపీవో భ్రమరాంబ, టీడీపీ నాయకులు బొడ్డు సత్తిరాజు, గోపి, ఎంపీటీసీ చిట్యాల గీత పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న సూర్యచంద్రరావు

బూరుగుపూడికి చిత్తూరు వాసుల రాక

కిర్లంపూడి, జనవరి 2: చిత్తూరు జిల్లా వి.కోట పాకాల, తొట్టంబేడు, అరగొండ, కార్వేటినగరం, కురబలకోట మండలాల నుంచి 8 మంది ఫీల్డ్ ఇXస్పెక్టర్లు, హరిత రాయబారులు, సర్పంచX ల బృందం బూరుగుపూడి పంచాయతీ నందు గల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, న్యూట్రీ గార్డెX , మొక్కల పెంపకం, గ్రామాభివృద్ధిలో గ్రామప్రజల భాగస్వామ్యం మొదలగు పలు కార్య క్రమాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచX సూర్యచంద్ర వానపాములు రైతు నేస్తాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో నేలతల్లిని విష పూరితమైన మందులతో నిర్జీవం చేస్తున్నామని, రైతులు సేంద్రీయ ఎరువు వాడేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మించడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తద్వారా స్వచ్ఛగ్రామం సాధ్యమవటమే కాక ఈ సంపద కేంద్రం ద్వారా తయారు చేసే సేంద్రీయ ఎరువు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూ రు జిల్లా రిసోర్స్‌పర్సX శివరాజు, సోము ప్రకాశరావు, పాటంశెట్టి గోవిందయ్య, ఎప్‌టీసీలు గణేష్, బాలాజీ, పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న విద్యార్థులు

ఆదిత్య ఎXX ఎస్‌ఎస్ విద్యార్థుల ఓడీఎఫ్ సర్వే

జగ్గంపేట/గండేపల్లి, జనవరి 2: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎX ఎస్‌ఎస్ విద్యార్థి బృందం రంగంపేట మండలంలోని దొడ్డిగుంట, సింగంపల్లి గ్రా మాలలో ఓడీఎఫ్‌పై అవగాహన, సర్వే నిర్వహించినట్టు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎX ఎస్‌ఎస్‌కో ఆర్డినేటర్స్ మాట్లాడుతూ దొడ్డిగుంట, సింగంపల్లి గ్రామాలలో రెండు రోజుల పాటు సర్వే నిర్వహించామన్నారు. 75 శాతం వివరాలు సేకరించామని, అధిక శాతం కుటుంబసభ్యులు మరుగు దొడ్డి కలిగియున్నప్పటికీ వినియోగించడంలేదని, కొన్ని అసంపూర్తిగా నిర్మించారన్నారు. ఇంటింటికి తిరిగి వ్యక్తిగత మరుగు దొడ్డి వల్ల ప్రయోజనలు, బహిరంగ మలవిసర్జణ వల్ల కలిగే అనర్థాలు, రో గాల గురించి అవగాహన కల్పించినట్టు కో ఆర్డినేటర్లు శివకుమార్, జ్ఞానవర్జిX తెలిపారు. కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులు

పైజర్ ఆస్పరా కంపెనీ ఉద్యోగాలకు 82 మంది ఎంపిక

జగ్గంపేట/గండేపల్లి, జనవరి 2: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీ పైజర్ ఆస్పరా నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 82 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆ విద్యాసంస్థల వైస్ చైర్మX ఎX. సతీష్ రెడ్డి తెలిపారు. ఎంపికైన వారు విశాఖపట్నం బ్రాంచX లో పని చేయాల్సి ఉంటుందని, శిక్షణ సమయంలో నెలకు రూ.13,500 వేతనం లభిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ.ఎస్.టీ.వీ.ఎస్.కుమార్ మాట్లాడుతూ ల్యాబ్‌లు చేయించడం అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది శిక్షణ, ప్లేస్‌మెంట్ విభాగం తర్ఫీదు విజయానికి కారణమన్నారు. సమావేశంలో ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మాధవరావు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ఆటో యూనియX సంబరాలు

జగ్గంపేట, జనవరి 2: జగ్గంపేట-కాకినాడ రహదారిలో గల సాయిగణేష్ ఆటో యూనియX స్థాపించి 20 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా యూనియX వ్యవస్థాపకులు కాటే చిన్న, చీకట్ల నాగరాజుని రావులమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియX అధ్యక్షుడిగా కాటే జయ, వైస్ ప్రెసిడెంట్ జుత్తుక చిన్న, పోకల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం 'ఎమ్మార్పీఎస్' నిరసన


గోకవరం, జనవరి 2: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలంటూ గోకవరంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గరబారపు శ్రీనువాస్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అఖిల పక్షాన్ని దిల్లీకి పంపి ఎస్సీ వర్గీకరణకు ఆమోదయోగ్యంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉపవాస దీక్షలకు మద్దతుగా తాము ఆందోళన చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెరవలి శ్యామలారావు, బివి.చంద్రం, ములపర్తి నాగేశ్వరరావు, బొద్దాని రాము, వి.రమేష్, చింతాటి చిట్టియ్య, బాతు గంగరాజు, బొడ్డపాటి ధర్మరాజు, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

'మహా పాదయాత్రను విజయవంతం చేయండి'

గండేపల్లి, జనవరి 2: పోలవరం ప్రాజెక్టును 2009లోపు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్ పార్టీ ఈ నెల 7నుంచి 10 వరకు ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మరోతి శివగణేష్ అన్నారు. మండలంలోని నీలాద్రిపేటలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కాసత్తిబాబు స్వగ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మరోతి మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరాన్ని కాంగ్రెస్ జాతీయ ప్రాజెక్టుగా చట్టంలో పొందుపరిచింది. ఎన్‌డీఏ, టీడీపీ ప్రభుత్వాలు నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయకులు అడబాల కుందరాజు వత్సాయి బాబు ఏవీ సుధాకర్ నకిరెడ్డి ప్రసాద్ చిట్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయిట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

తేడాలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్లే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.


ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



పన్ను వసూళ్లు డల్!

(ఒకటవ పేజీ తరువాయి)

ఆస్తి పన్ను ఉంటుంది. గతేడాది వరకు ఆరు నెలలకు ఒకసారి డిమాండు నోటీసులు ఇచ్చి పన్నులు వసూలు చేసేవారు. గత ఏడాది నుంచి ఏడాదికి ఒకేసారి నోటీసు ఇస్తున్నారు. ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ లోపుగా ఈ నోటీసులు జారీ చేస్తారు. ఈ నెలలోనే మొత్తం పన్ను సొమ్ము చెల్లిస్తే 5 శాతం తగ్గింపు ఉంటుంది. తరువాత 3 నెలలకు ఒకసారి సగం, సగం కట్టవలసిందే. మొదటి సగం ఆగస్టు నెలాఖరు లోపు, రెండవ సగం డిసెంబరు 31 లోపు చెల్లించాలి. మొత్తాన్ని 31 లోపు చెల్లించినా పరవాలేదు. కానీ చెల్లించకపోతే జనవరి 1 నుంచి అపరాధ రుసుం వర్తిస్తుంది. ఇక ఆన్‌లైన్ విధానంలో కూడా పన్నులు చెల్లించవచ్చు. కొత్తగా పన్ను విధింపు కోసం దరఖాస్తు కూడా చేసుకోవచ్చు. ఆస్తి పన్ను, కుళాయి కనెక్షన్లు, ట్రేడ్ లైసెన్స్‌ల కోసం కూడా అప్లై చేసుకోవచ్చు. వ్యాపార, ఇతర ప్రకటనల పన్ను కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

● ఇవీ వసూళ్లు

రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌లో 2017 పన్ను వసూళ్ల లక్ష్యం రూ.49.28 కోట్లు, కానీ డిసెంబరు 31కి కేవలం రూ.23.55 కోట్లు మాత్రమే వసూలైంది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.40.23 కోట్లు లక్ష్యం కాగా రూ.20.29 కోట్లు వసూలైంది. పెద్దాపురం మున్సిపాలిటీలో రూ.2.47 కోట్లు లక్ష్యం కాగా రూ.1.73 కోట్లు వసూలైంది. గొల్లప్రోలులో రూ.91 లక్షలు లక్ష్యం అవ్వగా రూ.60 లక్షలు వసూలయ్యాయి. తునిలో రూ2.85 కోట్లు లక్ష్యం, కానీ వసూలు రూ.1.88 కోట్లు. మండపేటలో లక్ష్యం రూ.3.36 కోట్లు, వసూలైంది రూ.2.19 కోట్లు, ఏలేశ్వరంలో రూ.83 లక్షలు లక్ష్యం, వసూలైంది రూ.51 లక్షలు. అమలాపురంలో రూ.4.95 కోట్లు లక్ష్యం, వసూలైంది రూ.2.58 కోట్లు, సామర్లకోటలో రూ.2.29 కోట్లు లక్ష్యం, వసూళ్లు రూ.1.10 కోట్లు, ముమ్మిడివరంలో రూ.63 లక్షలు లక్ష్యం, రూ.28 లక్షలు వసూళ్లు. రామచంద్రపురంలో రూ.3.71 కోట్లు లక్ష్యం, రూ. 1.6 కోట్లు వసూలు, పిఠాపురంలో రూ.3.45 కోట్లు లక్ష్యం, రూ.1.35 కోట్లు వసూలైంది.

● నీటి పన్ను వసూళ్లు ఇలా..

జిల్లాలోని మున్సిపాలిటీల్లో వసూలు కావాల్సిన నీటి పన్ను లక్ష్యం రూ.26 కోట్ల 14 లక్షల 60 వేలు, కానీ డిసెంబరు 31వ తేదీకి వసూలైంది రూ.7 కోట్ల77 లక్షల 26 వేలు. రాజమహేంద్రవరంలో నీటి పన్ను లక్ష్యం రూ. 7 కోట్ల 51 లక్షల 36 వేలు, వసూలైంది రూ.2 కోట్ల 70 లక్షల 69 వేలు, కాకినాడలో వసూళ్ల లక్ష్యం రూ.9 కోట్ల 9 లక్షల 7 వేలు, వసూలైంది రూ.2 కోట్ల 47 లక్షల 48 వేలు. గొల్లప్రోలులో రూ.30 లక్షల 86 వేలు లక్ష్యం కాగా వసూలైంది మాత్రం రూ.14 లక్షల 5 వేలు. పెద్దాపురంలో రూ. కోటి 24 లక్షల 56 వేలు లక్ష్యం, వసూలైంది రూ.54 లక్షల 91 వేలు, మండపేటలో రూ.32 లక్షల 26 వేలు లక్ష్యం కాగా వసూలైంది రూ.12 లక్షల 2 వేలు. తునిలో రూ. కోటీ 36 లక్షల 33 వేలు వసూలు కావలసి ఉండగా, రూ. 41 లక్షల 81 వేలు వసూలైంది. అమలాపురంలో కోటి 50 లక్షల 47 వేలు లక్ష్యం కాగా రూ.38 లక్షల 47 వేలు వసూలైంది. సామర్లకోటలో రూ. కోటీ 67 లక్షల 50 వేలు వసూలు లక్ష్యం కాగా రూ.38 లక్షల 99 వేలు వసూలైంది. ముమ్మిడివరంలో రూ.20 లక్షల 33 వేలు లక్ష్యం కాగా, రూ.4 లక్షల 35 వేలు వసూలైంది, పిఠాపురంలో రూ.2 కోట్ల 31 లక్షల 95 వేలు లక్ష్యం కాగా, రూ.44 లక్షల 48 వేలు వసూలైంది. ఏలేశ్వరంలో రూ. 15 లక్షల 14 వేలు లక్ష్యం కాగా రూ. 2 లక్షల 79 వేలు వసూలైంది. రామచంద్రపురంలో రూ.44 లక్షల 77 వేలు లక్ష్యం కాగా రూ.7 లక్షల 21 వేలు వసూలైంది. నీటి బకాయిలపై అపరాధ రుసుం లేదు.

ఇంకొంతకాలం..

(ఒకటవ పేజీ తరువాయి)

ఉంది. 2013 ఎన్నికలలో ఆ పార్టీ తరపున పదవి పొందిన వరుపుల రాజా... తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో రాజాతో పాటు మరికొంతమంది చైర్మన్లను టీడీపీలో చేర్పించారు. ఈ పరిణామాలతో రాజాకి ఆప్‌కాబ్ వైస్‌చైర్మన్ పదవి కట్టబెట్టారు. అప్పటి నుంచీ ఆప్కాబ్‌లో రాజా కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరి నెలాఖరునాటికి పదవీ కాలం ముగుస్తుండడంతో తమ పదవులకు గడువు పెంచాలంటూ రాజా ఆధ్వర్యంలో పలువురు చైర్మన్లు మంత్రులు చినరాజప్ప, యనమల రామకృష్ణుడులను కలసి విజ్ఞప్తి చేశారు. ప్రత్తిపాడులో రాజా ఇంట్లో సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హోంమంత్రి చినరాజప్ప కూడా పాల్గొనడం విశేషం. సమావేశం అనంతరం వీరంతా తుని వెళ్లి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని కలిశారు. పదవులకు గడువు పొడిగించేలా సీఎంకు రికమండ్ చేయాలంటూ డీసీసీబీ చైర్మన్ల తరపున హోంమంత్రి చినరాజప్ప కూడా యనమలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ ఆఫీసర్ల పాలన తీసుకురావాలా? లేక గడువు పెంచాలా? అనే అంశం సీఎం నిర్ణయిస్తారని యనమల తెలిపినట్టు సమాచారం. ఇటీవల జిల్లా రాజకీయాలలో క్రియాశీలక పాత్రపోషిస్తున్న వరుపుల రాజా ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ల సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

ఊళ్లలో సందడి

(ఒకటవ పేజీ తరువాయి)

చినరాజప్ప, కలెక్టర్ కార్తికేయ మిశ్రా తొండంగి మండలం వేమవరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. నిమ్మకాయల చినరాజప్ప పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో జరిగిన సభలో పాల్గొన్నారు. శాసన మండలి ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం ఆత్రేయపురం గ్రామసభలో పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ నవీన్ జగ్గంపేటలో, ఎమ్మెల్యే ఎ.ఆనందరావు అమలాపురంలో, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆలమూరులో గ్రామసభలో పాల్గొన్నారు. అలాగే మండపేట ఎమ్మెల్యే వి. జోగేశ్వరరావు రాయవరం మండలంలో, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బిక్కవోలు మండలం తొస్సిపూడిలో, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఎ. సత్యనారాయణ 50వ డివిజన్‌లో పాల్గొన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు వారి వారి నియోజక వర్గాల్లో గ్రామసభల్లో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

కోనసీమలో

అమలాపురం (ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం కోనసీమవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో అట్టహాసంగా ప్రారంభించారు. అయితే ఉదయం పూట జనంతో ఉత్సాహంగా ప్రారంభమైన సభలు సాయంత్రం పూట సభలకు జనస్పందన కరువైంది. ఇక జిల్లాలో జరిగే జన్మభూమి గ్రామసభలను సీఎం, రాష్ట్ర అధికారులు లైవ్‌లో వీక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే సీఎం లైవ్‌లో చేసే ప్రసంగాన్ని ప్రజలకు వినిపించేందుకు ఏర్పాట్లు చేయాలని ముందే ఆదేశాలు వచ్చాయి. దీంతో కొన్నిచోట్ల ఈ ప్రత్యక్ష ప్రసారాలకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. అమలాపురం పురపాలక సంఘంలో జన్మభూమి మాఊరు గ్రామసభల నిర్వహణ నిమిత్తం పురపాలక సంఘ అధికారులు 16 టీవీలను కొనుగోలుచేశారు. గ్రామసభలు పూర్తయిన తర్వాత ఆ టీవీలను పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలకు అందించే లక్ష్యంగా వీటిని కొనుగోలు చేశామని అధికారులు చెబుతున్నారు.

పంచాయతీలకు శిరోభారం ఎల్ఈడీ లైట్లు

(ఒకటవ పేజీ తరువాయి)

ఏర్పడింది. ప్రస్తుతం పంచాయతీల్లో ఎల్ఈడీ బల్బుల నిర్వహణ వ్యయం రోజురోజుకూ పెరుగుతున్న పరిస్థితులు అధికారులను కలవరపాటుకు గురిచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు ద్వారా విద్యుత్ వినియోగం ఆదా చేయడంతోపాటు గ్రామ పంచాయతీలపై వీధిలైట్ల నిర్వహణ భారం పెద్దగా లేకుండా చేసే లక్ష్యంతో వీటిని ఏర్పాటుచేశారు. పదేళ్లపాటు కాంట్రాక్టు సంస్థే వీధిదీపాల నిర్వహణ చేపట్టేవిధంగా గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి పంచాయతీ నిధుల నుంచి సొమ్ములను చెల్లించేలా ఇప్పటికే తీర్మానాలను ఆమోదించి ప్రభుత్వానికి పంపించారు. అయితే ప్రస్తుతం ఎల్ఈడీ బల్బుల నిర్వహణ వ్యయం అనూహ్యంగా పెరుగుతుండడంతో పంచాయతీ సర్పంచ్‌ల్లో ఆందోళన మొదలైంది.

ఎల్ఈడీ బల్బుల నిర్వహణలో ఇబ్బందులు

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా వివిధ జిల్లాల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రయోగాత్మకంగా జిల్లాలో ఎంపిక చేయబడ్డ 109 గ్రామాల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు ప్రారంభించారు. ప్రాధాన్యతాక్రమంలో మూడు విడతల్లో జిల్లాలోని 1069 పంచాయతీల పరిధిలో బల్బుల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇచ్చింది. అయితే ఎల్ఈడీ బల్బుల ఏర్పాటైన పంచాయతీల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. తొలి విడతలో కొన్ని పంచాయతీల్లో బల్బులు ఏర్పాటుచేశారు. అయితే నిర్వహణ వ్యయం అనూహ్యంగా పెరగడాన్ని జిల్లాలోని పంచాయతీ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ పెరుగుతున్న వ్యయం పంచాయతీలకు పెనుభారంగా మారనున్నాయి. ఉదాహరణకు స్మార్ట్ విలేజ్‌గా ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన సఖినేటిపల్లి మండలం మోరి గ్రామంలోని పరిస్థితినే తీసుకోవచ్చు. పంచాయతీలో నాడు ఆర్భాటంగా వేసిన లైట్లన్నీ ఒక్కొక్కటిగా మూలనపడుతున్నాయి. నిర్వహణాలోపంతోపాటు పర్యవేక్షణ లోపాల కారణంగా మోరి గ్రామంలోని వీధి దీపాలు అధ్వాన్నస్థితికి చేరాయి. ఇప్పటికే వేసిన లైట్లలో సగానికి పైగానే పనిచేయని దుస్థితి ఇందుకు అద్దంపడుతోంది. జిల్లాలోని పలు పంచాయతీల్లో ఎల్ఈడీ బల్బులు వేసిన తర్వాత బిల్లులు ఏ స్థాయిలో వస్తున్నాయో అధ్యయనం చేసే క్రమంలో పంచాయతీ అధికారులు ఇటీవల కోనసీమలో పలుచోట్ల పరిశోధనలు జరిపారు. అయితే గతంకంటే ప్రస్తుతం వస్తున్న బిల్లులను చూసి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు రాజ్యాంగబద్ధంగా స్వయంప్రతిపత్తి కలిగిన పంచాయతీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు అమలాపురం రూరల్ మండల పరిధిలోని ఓ మేజర్ పంచాయతీ పరిధిలో సుమారు 1200 బల్బులు వరకు ఉన్నాయి. వీటి నిర్వహణ వ్యయంపై పంచాయతీ ఆరా తీసింది. బల్బుకు వచ్చి రూ.50లు వంతున నెలకు రూ.60వేలు సదరు కాంట్రాక్టు సంస్థకు చెల్లించాల్సి రావడమే ఆందోళనకు కారణమైంది. అంటే ఏడాదికి రూ.7.20లక్షలు, పదేళ్లకైతే సుమారు రూ.72లక్షలు ఆ పంచాయతీ సదరు సంస్థకు చెల్లించాల్సి వస్తుంది. అయితే ప్రారంభంలోనే పనిచేసే బల్బులు వేసి ఆ తర్వాత కాలక్రమంలో వాటి నిర్వహణ తీరు పట్టించుకోని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధుల వైఖరితో పంచాయతీలకు తీవ్ర నష్టం కలుగనుందని పలువురు సర్పంచ్‌లు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి నష్టాలు, కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవాలని కోరుతున్నారు.



మహిళలను రక్షించిన బ్లూకోట్

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2 : గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఇద్దరు మహిళలను బ్లూకోట్ కానిస్టేబుల్ రక్షించారు. మంగళవారం సాయంత్రం స్థానిక పుష్కరాలరేవులో కణుపూరుకు చెందిన వెంకటలక్ష్మి అనే మహిళ గోదావరిలోకి లోపలికి వెళ్ళిపోతుండగా అనుమానం వచ్చిన బ్లూకోట్ మహిళా కానిస్టేబుల్ మహాలక్ష్మి రక్షించి బయటకు తీసుకొచ్చింది. ఇంతలో యానం ఫిషర్‌పేటకు చెందిన నల్లాదుర్గాదేవి అనే యువతి గోదావరిలోకి దూకుతుండగా ఆమెను రక్షిం చి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి బంధువులకు సమాచారం అందించి వారిని అప్పగించారు.

← బాధితురాలిని అన్నయ్యకు అప్పగిస్తున్న బ్లూకోట్ కానిస్టేబుల్

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కరాటేతో స్వీయ రక్షణ

కరప, జనవరి 2: బాలికలు చదువుతో పాటు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీఎన్‌వీ సత్యనారాయణ సూచించారు. కరాటే మాస్టార్ యు.లోవరాజు నేతృత్వంలో కరాటే శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించారు. మూడు నెలల పాటు కరాటేలో తర్ఫీదు ఇస్తామన్నారు. బండి మార్షల్ ఆర్ట్స్ కో-ఆర్డినేటర్ టి.అబ్బులు పాల్గొన్నారు.



అరట్లకట్ట గ్రామసభలో ఇండ్లపట్టాలపై అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు



గొడ్డటిపాలెం గ్రామసభలో ప్రతిజ్ఞచేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, అధికారులు

ఇళ్ల పట్టాల పంపిణీపై రగడ

కరప, జనవరి 2: అరట్లకట్ట, గొడ్డటిపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు ప్రారంభమయ్యాయి. తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో కామశాస్త్రి, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బందిని కలుపుకుని రెండు బృందాలుగా ఈ గ్రామసభలను నిర్వహించగా ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు ప్రారంభోపన్యాసం చేశారు. అందరితో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అరట్లకట్టలో పలువురు గ్రామస్థులు ఇళ్ల పట్టాల పంపిణీ తీరును నిరసిస్తూ అధికారులను చుట్టుముట్టారు. గతంలో పట్టాలు పొందిన వారి పేర్లను తొలగించి తాజాగా అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఆందోళనకారులకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. గ్రామసభల వద్ద పశువైద్యధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శిబిరాలను ఏర్పాటుచేశారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వకపోవడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కంటే సావిత్రి, పలివెల సత్యనారాయణ, పంచాయతీల కార్యదర్శులు వెంకటరమణ, సుబ్బారావు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దేవాదాయ భూముల పరిరక్షణకు చర్యలు

కరప, జనవరి 2: దేవాదాయ శాఖ భూములను పరిరక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ డీఎల్‌వీ రమేష్‌బాబు తెలిపారు. కరపలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పరాధీనంలో ఉన్న దేవస్థానం భూములతో పాటు ప్రైవేట్ భూములు దేవస్థానం భూముల్లో కలిసిపోయినా గ్రామసభల్లో ఫిర్యాదు చేస్తే వాటిని సర్వే చేసి విడదీస్తున్నామన్నారు. దేవుడి భూములు క్రయ, విక్రయాలు జరగకుండా వాటి సర్వే నెంబర్లను రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్లాక్ చేశారన్నారు. సబ్ డివిజన్లు జరగకపోవడంతో ఒకే సర్వే నెంబర్‌లలో కలిసి



విలేకరులతో మాట్లాడుతున్న దేవాదాయశాఖ డీసీ రమేష్‌బాబు

ఉన్న దేవస్థానం భూములు, జిరాయితీ భూముల విషయంలో కొంత గందరగోళం నెలకొంటోందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇటువంటివి 120 కేసుల వరకు ఉండగా వాటిని పరిశీలించి 71కేసులు పరిష్కరించి ఎన్‌వోసీలు మంజూరుచేశామన్నారు. జిల్లాలో 32,868 ఎకరాల దేవస్థానం భూములు ఉన్నాయన్నారు. బడుగు, బలహీన వెనుకబడిన వర్గాల్లోని హిందువులకు ఉచితంగా పది పుణ్యక్షేత్రాల్లో స్వామివార్ల దర్శనం కల్పించేందుకు తలపెట్టిన దివ్య దర్శనం ఇప్పటివరకు 22 మండలాల్లో పూర్తి చేశామని రమేష్‌బాబు చెప్పారు. ఆయన వెంట దేవాదాయ శాఖ తనిఖీదారు డేగల సతీష్‌కుమార్, సిబ్బంది దేవిశెట్టి రామారావు, కూసుమంచి రఘు, లీలారావు వున్నారు.

నాయీబ్రాహ్మణుల 'చలో విజయవాడ'

కరప, జనవరి 2: నాయీ బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 30న తలపెట్టిన 'చలో విజయవాడ'ను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు పసలపూడి బాలసుబ్రహ్మణ్యం కోరారు. నడకుదురులో మంగళవారం నాయీబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షుడు మల్లువలస విష్ణుచక్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల మంది నాయీబ్రాహ్మణులు ఉన్నారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా తమ ఓట్లను వినియోగించుకుంటున్నారు తప్ప సంక్షేమ పథకాలు కేటాయించట్లేదని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తమకు కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విజయవాడలో నిర్వహించనున్న మహాజనసభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యనిర్వాహక కన్వీనరు కేఎస్ ప్రసాద్, కొవ్వూరి శివప్రసాద్, పేరూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	ఎంసీఏ
శ్రీవీరేశ్వర	జవాన్
దేవీమహల్(తాళ్లరేవు)	ఎంసీఏ

వేళంగిలో విద్యార్థుల ర్యాలీ

కరప, జనవరి 2: వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామ పెద్దలు మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జన్మభూమిలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు జీఎస్ఆర్ కృష్ణారావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్క్రీన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని గ్రామస్తులతో కలిసి వీక్షించారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చుండ్రు వెంకన్నరాయచౌదరి, లైబ్రేరియన్ డీవీకే వర్మ, పంచాయతీ కార్యదర్శి సరోజారాణి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న గ్రామస్థులు

పొగబారుతున్న వృద్ధాశ్రమం

అవస్థలు పడుతున్న వృద్ధులు

కరప, జనవరి 2: నడకుదురు జనావాళి వృద్ధాశ్రమం ఎదురుగా పెంట, ఇతర వ్యర్థాలను గుట్టలుగా పోసి తగులబెట్టడంతో ఆశ్రమంలోకి పొగ చొరబడి వృద్ధులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. దీనిపై పంచాయతీ సిబ్బంది ఎన్నిసార్లు మొరపెట్టుకుంటున్నా ఫలితం ఉండట్లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధాశ్రమం పొగబారడంతో వృద్ధులు రోగాలకు గురవుతున్నారు. పంచాయతీ పాలకవర్గం స్పందించి వృద్ధాశ్రమం ఎదురుగా పెంట, ఇతర వ్యర్థాలు వేయకుండా నిరోధించాలని వాటికి నిప్పు పెట్టడం చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.



యానాం సమాచారం





క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

అంబేద్కర్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

యానాం, జనవరి 2: యానాం బుద్ధ పార్కులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం 2018 సంవత్సరం క్యాలెండర్‌ను రిపబ్లికన్ పార్టీ నాయకుడు మోకా మోహనరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు, తిరుకోటి నాగేశ్వరరావు, దుగ్గదుర్తి అప్పారావు, జల్లి రాఘవేంద్రరావు, గిడ్డి శ్రీహరి, జగడం వెంకటేశ్వరరావు, రఘు, నల్లా సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, తొలి ప్రధానోపాధ్యాయురాలు, పలువురు మహిళలకు, యువతులకు మార్గదర్శి అయిన సావిత్రీబాయి పూలే 187వ జయంతిని బుధవారం నిర్వహించనున్నట్టు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగడం వెంకటేశ్వరరావు తెలిపారు. అంబేద్కర్ నగర్‌లోని కమ్యూనిటీ హాలు వద్ద జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పుదుచ్చేరి మాజీ గవర్నర్ చెడ్డీలాల్ జయంతి

యానాం, జనవరి 2: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా పనిచేసి షెడ్యూల్డు కులాల సంక్షేమానికి కృషి చేసిన చెడ్డీలాల్ జయంతిని యానాంలో నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లోని దీనపోషక సమాజంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్సీ నాయకుడు పొనుగుమట్ల విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. చెడ్డీలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దీనపోషక సమాజం అధ్యక్షుడు గిడ్డి శ్రీహరి, అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగడం వెంకటేశ్వరరావు, కొమ్మాబత్తుల రఘు, నల్లా సూర్యప్రకాశరావు, గ్రామ పెద్దలు మధుర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


జాతీయ స్కూల్‌గేమ్స్‌లో రీజెన్సీ విద్యార్థుల ప్రతిభ

యానాం, జనవరి 2: మధురైలో జరిగిన 63వ జాతీయ స్కూల్ గేమ్స్ క్యారమ్స్ పోటీల్లో రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థులు పొన్నాడ సతీష్‌చంద్ర, నల్లా వీరవేణి ఉత్తమ ప్రతిభ కనబర్చి తృతీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్ తెలిపారు. విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన పీఈటీ శేరు విష్ణు, పి.సోమేష్‌లను రీజెన్సీ అధినేతలు డాక్టర్ జీఎన్ నాయుడు, రాంప్రసాద్ అభినందించారు. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు ఏలూరులో జరిగే 63వ జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్.మహాలక్ష్మిప్రసాద్ ఎంపికయ్యారు. పుదుచ్చేరిలో నిర్వహించే బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు ప్రసాద్ మంగళవారం బయల్దేరి వెళ్లాడు.

సుబ్బారాయ శాస్త్రికి మంత్రి పరామర్శ

యానాం, జనవరి 2: కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రీజెన్సీ పాఠశాల ఉపాధ్యాయుడు తాతపూడి సుబ్బారాయ శాస్త్రిని మంత్రి మల్లాడి కృష్ణారావు పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం తన సహకారం అందిస్తామని తెలిపారు. మంత్రి వెంట టీఎస్ రాజేశ్వరరావు, కొమ్మిరెడ్డి వాసు, బుజ్జి, కిష్టప్ప, టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



యానాం, జనవరి 2: కురసాంపేట పెట్రోలు బంకు సమీపంలో నివసిస్తున్న వాతాడి శ్రీకాంత్‌వర్మ (22) అదృ శ్యంపై ఆయన తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యానాం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నవంబరు 21వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీకాంత్ వర్మ తిరిగి రాలేదు. ఆచూకీ కోసం యానాం, పరిసర ప్రాంతాల్లోని బంధువులు ఇంటి వద్ద గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ కె.శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వర్మ ఆచూకీ తెలిసిన వారు సమీప, యానాం పోలీస్‌స్టేషన్‌కు సమాచారమందించాలని కోరారు.

బీచ్ బాడీబిల్డింగ్ పోటీలలో యానాం బాడీ బిల్డర్స్

యానాం, జనవరి 2: కోనసీమలోని ఓడలరేవు బీచ్ రిసార్ట్స్‌లో కోనసీమ బాడీబిల్డింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే 22వ కోనసీమ ఇన్విటేషన్ బీచ్ బాడీబిల్డింగ్ పోటీల్లో యానాం బాడీ బిల్డర్స్ పాల్గొననున్నారని యానాం బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాళ్ల జీవన ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఈ పోటీలు జరుగుతాయి. యానాం ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న పరిసర ప్రాంతాలకు చెందిన బాడీ బిల్డర్స్ పాల్గొంటారు.

గుమ్మిలేరులో జైనుల సందడి

ఆలమూరు, జనవరి 2: గుమ్మిలేరు జైన్ దేవాలయం మంగళవారం ఉభయగోదావరి జిల్లాల నుంచి వచ్చిన జైన్ భక్తులతో సందడిగా మారింది. మంగళవారం పౌర్ణమి పర్వదినం కావడంతో జిల్లా, వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక వాహనాలలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. పలువురు భక్తులు ఉపవాస దీక్షలను విరమించారు. పార్శ్వినాథ్‌భగవాన్‌ను దర్శించుకుని భజనలు చేశారు.



సంక్షిప్తం..

సంక్రాంతి సంబరాలు



చొప్పెల్లలో ముగ్గుల పోటీలు

ఆలమూరు, జనవరి 2: జన్మభూమి-మా ఊరు సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి సంబరాలు ఆలమూరు మండలం చొప్పెల్లలో మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పంచాయతీ వద్ద ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈనెల పది వరకు వివిధ ఆటలు, పాటల పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ మెర్లసత్యవతిగోపాలస్వామి తెలిపారు.

4న కలెక్టరేట్ ముట్టడి

కొత్తపేట, జనవరి 2: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని జిల్లా మత్స్యకార సంక్షేమక మిటీ ప్రధాన కార్యదర్శి మనకపల్లి త్రిమూర్తులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈనెల 4న కాకినాడలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నందున మత్స్యకారులను సమీకృతం చేసేందుకు కొత్తపేట వచ్చిన ఆయన మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పింఛను ఇవ్వాలని, జీఎస్‌పీసీ వారు 18నెలలుగా ఇవ్వాల్సిన డబ్బులను మత్స్యకారులకు వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

ఆలమూరు, జనవరి 2: ఎయిడ్స్ వ్యాధి సోకిన చిన్నారులకు ఆలమూరులో మంగళవారం పౌష్టికాహారం అందించారు. ఆలమూరుకు చెందిన చల్లా బాబీ, సంగితశ్రీ ఉమన్ వెల్ఫేర్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపును సర్పంచ్ గంధం బంగారుబాబు ప్రారంభించారు. ఆలమూరు, కడియం, కపిలేశ్వరపురం, మండపేట మండలాల్లో 80మంది హెచ్ఐవీ సోకిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో చల్లా బాబీ, నాతి కుమార్‌రాజా, జి.ప్రసాదం, పి.దుర్గాభవానీ పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రావులపాలెం రూరల్, జనవరి 2: రావులపాలెంలో ఎస్టీయూ 2018 నూతన సంవత్సర క్యాలెండర్ రావులపాలెం మండల సమాచారవాణి ఎస్టీయూ డైరీలను ఎంపీపీ కోట చెల్లయ్య ఆవిష్కరించారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	టైగర్ జిందాహై
అక్షర-2	హలో
పద్మశ్రీ	మిడిల్‌క్లాస్‌అబ్బాయి
వెంకటేశ్వరా	ఇఈ

ఇసుక అక్రమ దందా!

• లక్షలు ఆర్జిస్తున్న అక్రమార్కులు
• చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

ఆత్రేయపురం, జనవరి 2: ఇసుక అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ఇసుకరీచ్‌లలో అక్రమంగా చొరబడి ఇసుకను తరలిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం కానరావడం లేదు. అనధికారికంగా రాత్రివేళల్లో తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. కొంత కాలం నుంచి ఈ అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. రాజకీయ నేతల అండదండలు అక్రమార్కులకు పుష్కలంగా ఉండటంతో అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది ఉచితంగా ఇసుకను ప్రభుత్వం గృహనిర్మాణదారులకు అందజేసింది. ఆత్రేయపురం, అంకంపాలెం, తాడిపూడి, పులిదిండి, వద్దిపర్రు, వెలిచేరు ర్యాంపులకు అనుమతులు లభించాయి. అనంతరం ఆయా ర్యాంపులను మూసివేయడంతో అక్రమార్కులు మిగిలిన ప్రాంతాల్లో ర్యాంపులు ఏర్పాటు చేసి ఇసుకను సరఫరా చేస్తున్నారు. ఆత్రేయపురం మండలంలో అధికారికంగా ర్యాంపులు ప్రారంభించలేదు. కొన్ని గ్రామాల్లో గృహనిర్మాణాల పేరిట ఇసుకను నిల్వ చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు.



వెలిచేరు ఇసుకర్యాంపులో అక్రమ తవ్వకాల దృశ్యం

మరికొన్ని రీచ్‌లలో అక్రమార్కులు రాత్రివేళల్లో ఇసుక తవ్వకాలు జరిపి లక్షలు ఆర్జిస్తున్నారు. సత్వరమే అక్రమార్కులపై కొరడా ఝుళిపించి, రీచ్‌లను ప్రారంభించి గృహనిర్మాణదారుల అవసరాలను తీర్చాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

'మాతృత్వ వందన' ప్రారంభం

• వైద్యాధికారి సుమలత



ఆలమూరు, జనవరి 2: గర్భిణీలకు ప్రయోజనం కలిగేందుకు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం ప్రారంభించినట్లు చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎం.సుమలత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకర్లకు ఈ పథకం ప్రయోజనాలు వివరించారు. గర్భిణీలకు పనిదినాలలో జీతం నష్టపోకుండా ఉండేందుకు, పోషకాహారం తీసుకోవడానికి పథకం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. జనవరి ఒకటి 2017 నాటికి గర్భిణీ, పాలిచ్చు తల్లులు అర్హులని, దరఖాస్తుదారు మొదటి గర్భిణీ అయి ఉండి ఉండాలని, గ్రామంలో ఎంఎస్ఎం వద్ద తమ పేర్లు విధిగా నమోదు చేయించాలని సూచించారు. విధిగా ఆధార్‌కార్డు ఉండాలని, బ్యాంక్ అకౌంట్ సొంత పేరు మీద ఉండాలని డాక్టర్ సుమలత తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం • పలు గ్రామాల్లో 'జన్మభూమి- మా ఊరు'



మందపల్లిలో మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం



రావులపాలెంలో రేషన్‌సరుకులు అందచేస్తోన్న బండారు

ఆత్రేయపురం, జనవరి 2: పేదప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం 5వ విడత 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభ వాడపల్లిలో నిర్వహించారు. సర్పంచ్ కె.విమల అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జన్మభూమి పేదవర్గాలను గుర్తించి ఆదుకోవడమే కాకుండా ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందించి ఆదుకుంటున్నామన్నారు. అలాగే ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడారు. పేదవర్గాలకు సంక్షేమలబ్ధి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఏర్పడిన సమస్యలపై స్పందించి పరిష్కారానికి మార్గాలు సుగమం చేయాలని కోరారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అలాగే లొల్ల గ్రామంలో సర్పంచ్ కల్లూరి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో సీఎం చంద్రబాబు సందేశం వినిపించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేగేశ్న చంద్రరాజు, ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, జడ్పీటీసీ మద్దూరి సుబ్బలక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మద్దూరి సుబ్బారావు, అంకంపాలెం సర్పంచ్ కరుటూరి నరసింహారావు, స్పెషలాఫీసర్, ఛీఫ్ ఇంజనీర్ విజయకుమార్, మండల స్పెషలాఫీసర్ రామలింగప్రసాద్, ఎంపీడీవో జేఏ ఝాన్సీ, తహసీల్దార్ సుబ్బారావు ఉన్నారు.

నిలదీయలేని పరిస్థితుల్లో..

కొత్తపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో ప్రతిపక్షం అధికారపక్షాన్ని నిలదీయలేని పరిస్థితి ఏర్పడిందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం జన్మభూమి గ్రామసభలు మండల పరిధి కండ్రిగ, మందపల్లిలో ఆయా సర్పంచ్‌లు సాదే సత్యవాణి, కొల్లి వీరాస్వామి అధ్యక్షతన జరిగాయి. మందపల్లిలో జరిగిన గ్రామసభకు డిప్యూటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలుకాకపోతే ప్రతిపక్షం పోరాడి విమర్శలకు దిగుతుందని, కానీ అటువంటి పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని చెప్పారు. సీలింగ్ లేకుండా ఎంతమంది కుటుంబసభ్యులున్నా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు, ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ దర్నాల రామకృష్ణ, చింతా విజయకృష్ణమోహన్, ప్రత్యేకాధికారి పాండురంగారావు, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ,ఎంపీడీవో వీణాదేవి, తహసీల్దార్ శ్రీధర్, ఎంఈవో ఎం.హరిప్రసాద్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

అర్హులందరికి న్యాయం

ఆలమూరు: పార్టీ రహితంగా అర్హులందరికి న్యాయం చేయాలని, సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందించే చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సూచించారు. గుమ్మిలేరు, మోదుకూరులో మంగళవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు జరిగాయి. మోదుకూరు గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ పింఛన్లు అర్హులందరికి అందించాలని కోరారు. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని, వైసీపీ అధికారంలోకి రాగానే రుణమాఫీ రైతులందరికి వర్తించే విధంగా చేయడానికి జగన్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నిధులు ఇవ్వకుండా టీడీపీ ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కురుపూడి మంగాయమ్మ, బిట్రా వనమయ్య, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ దండంగి మమత, ఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, మండల ప్రత్యేకాధికారి ఎం.నాగభూషణం, ఎంపీడీవో నాతి బుజ్జి, తహసీల్దార్ కె.పద్మావతి, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు వీరన్ననాయుడు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

రావులపాలెం రూరల్: టీడీపీ ప్రభుత్వం పేదప్రజలను అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కొత్తపేట టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు అన్నారు. ముమ్మిడివరప్పాడు, కేతరాజుపల్లి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముమ్మిడివరప్పాడులో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను, పింఛన్లను పంపిణీ చేశారు. యువతులు వేసిన ముగ్గుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. కేతరాజుపల్లిలో బండారు సత్యానందరావు సంక్షేమ పథకాలను వివరించారు. నూతనంగా రేషన్‌కార్డుదారులకు రేషన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజమోహనరావు, ఎంపీటీసీ సత్యనారాయణ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎస్ఐ విద్యాసాగర్ ఉన్నారు.

సరైన శిక్షణతో అద్భుత ఫలితాలు

ఆత్రేయపురం, జనవరి 2: **నన్నయ్య వీసీ ముత్యాలనాయుడు**



విద్యార్థులకు సరైన శిక్షణ అందిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ఎం.ముత్యాలనాయుడు పేర్కొన్నారు. మంగళవారం ర్యాలి గ్రామంలోని మ్యాజిక్ హౌస్‌లో భారత్ టాలెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛబెయిన్ కౌన్సెలింగ్, శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తిని వెలికితీస్తే ఫలితాలు సాధించవచ్చన్నారు. శ్యామ్ జాదూగర్ మ్యాజిక్ ఫ్యామిలీ సమాజ చైతన్యానికి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో సత్యసాయి విద్యాసంస్థల అధినేత ఎస్.రవిచంద్ర, రావులపాలెం ప్రభుత్వ డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ మారయ్య, ఎస్ఎస్ డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

• సీఐపెద్దిరాజు

రావులపాలెం రూరల్, జనవరి 2: ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోయి గుర్తింపునిస్తాయని రావులపాలెం సీఐబి.పెద్దిరాజు అన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్ పోలీసు ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన కంటి ఆసుపత్రి వైద్యుడు గంధం రామారావు మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో నిబద్ధతతో చేసిన సేవలు పేరుప్రఖ్యాతలను ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్రరావు, స్వామి, హరికృష్ణ, బ్రహ్మాజీ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్నకు డిప్యూటీ చైర్మన్ పూజలు

ఆత్రేయపురం, జనవరి 2: వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిలు ప్రత్యేకపూజలు, ధనుర్మాసపూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు వారికి స్వామి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. గోదాదేవికి పూజలు, ద్రవిడ వేదపారాయణంచేపట్టారు.

ఆలమూరులో అన్నాభిషేకం

ఆలమూరు, జనవరి 2: ఆలమూరు విక్రమభట్టీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో ఆకుల సత్యవర్ధనరావు ఆధ్వర్యంలో ధనుర్మాసం ఆర్ద్ర నక్షత్ర మహాపర్వదిన సందర్భంగా స్వామివారికి అన్నాభిషేకం, ప్రత్యేకపూజలను వేదపండితులు కాళ్లకూరి సూరిపండు పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అన్నసమారాధన చేపట్టారు. పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భక్తాంజనేయుడికి ప్రత్యేక పూజలు

కపిలేశ్వరపురం, జనవరి 2: మండలంలోని అంగర ఇనుప వంతెన వద్ద నున్న శ్రీ భక్తాంజనేయస్వామి, నూకాలమ్మ ఆలయం వద్దనున్న భక్తాంజనేయ స్వామి ఆలయాల్లో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఆయా ఆలయ అర్చకులు కొంపెల్ల రాంబాబుశర్మ, ఎస్‌ఎల్‌ఎన్‌బీ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, తమలపాకులు, గంగ సింధూరంతో విశేష పూజలు జరిపారు.



సమాచారం

పశువుల ఆసుపత్రులకు నిధుల మంజూరు

కపిలేశ్వరపురం, జనవరి 2: నియోజకవర్గంలో 4 పశువుల ఆసుపత్రి భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. మంగళవారం వల్లూరులో ఆయన మాట్లాడుతూ కేశవరం పశువుల ఆసుపత్రి నిర్మాణానికి రూ.34 లక్షలు, మాచరకు రూ.34 లక్షలు, కూర్మాపురానికి రూ.34 లక్షలు, వెలగతోడుకు రూ. 27.50 లక్షల చొప్పున మంజూరయ్యాయన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే వేగుళ్ళ కృతజ్ఞతలు తెలిపారు.



వెదురుపాకలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

రాయవరం, జనవరి 2: మండలంలోని వెదురుపాక తుల్యబాగ కాలువ సమీపంలో ఉన్న అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం లక్షనాగవల్లిదళ అర్చనలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఇటికిరాల సుబ్రహ్మణ్యశర్మ, అంగర జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్చకుడు పల్లేటికుర్తి వెంకటసూర్యనారాయణశర్మ వేకువజాము నుంచే ఆంజనేయస్వామికి పంచద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు లక్షనాగవల్లిదళ అర్చనలు, నీరాజనమంత్ర పుష్పాలు, మహానివేదన, హోమం పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆదపురెడ్డి వెంకటరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

అగస్తేశ్వరస్వామికి అన్నాభిషేకం

మండపేట జనవరి 2: పట్టణంలో నున్న బాలాత్రిపుర సుందరీ సమేత శ్రీ అగస్తేశ్వర కైలాసేశ్వర స్వామికి మంగళవారం అన్నాభిషేకం నిర్వహించారు. వేదపండితులు వేదుల శ్రీనివాసఅవధాని, మంగిపూడి రామకృష్ణ, రాళ్లపల్లి సూర్యనారాయణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ జీవీవీ శర్మ, ఆడిటర్ దంటు సూర్యనారాయణ మూర్తి, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పెనుమర్తి సుబ్బారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మండపేట:

సత్యశ్రీ	జాnx
రాజారత్న	10
రాజారత్న మినీ	హలో
అంబికా	ఎంసీఏ
సప్తగిరి	ఒక్క క్షణం
సప్తగిరి మినీ	మళ్లీ రావా
విజయమహల్	2 కంట్రీస్
కృష్ణామహల్	మామా ఓ చందమామ

కపిలేశ్వరపురం:

అంగర శ్రీభీమేశ్వర	మిడిల్ క్లాస్ అబ్బాయ్
శ్రీవెంకట మాణిక్యాంబ	2 కంట్రీస్



కపిలేశ్వరపురం మండలం నేలటూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



రాయవరం మండలం నదురుబాదలో జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



మండపేటలో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చౌదరి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఎమ్మెల్యే వేగుళ్ల
- రేషnx కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

కపిలేశ్వరపురం, జనవరి 2: ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని నేలటూరు, వల్లూరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. తొలుత సీఎం చంద్రబాబు సందేశాన్ని వినిపించగా ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రతిజ్ఞ చేయించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఎన్ఎఫ్‌బీఎస్ పథకం చెక్కును, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణిలకు సీమంతాలు నిర్వహించారు. సమావేశాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి డీఎస్ సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్‌వీవీ రెడ్డి, ఎంపీపీ కాద వెంకటరాంబాబు, జడ్పీటీసీ జుత్తుగ సూర్యావతి, ఎంపీటీసీలు గండి చిట్టిబాబు, వల్లూరి జానకిరత్నం, సర్పంచ్ గుత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో వి.అబ్రహాంలింకన్, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వడ్లమూరు, నిసడనమెట్టలో జన్మభూమి గ్రామసభలు: మండలంలోని వడ్లమూరు, నిడసనమెట్ట గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.అబ్రహాంలింకన్ తెలిపారు. ఆయా గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు.

అభివృద్ధికి టీడీపీ పెద్దపీట

రాయవరం, జనవరి 2: అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యమని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని నదురుబాద, వి.సావరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. తొలుతగా నదురుబాదలో సర్పంచ్ జామిసీతారామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే జన్మభూమి లక్ష్యాలను వివరించారు.

టీడీపీ, వైసీపీ నాయకుల వాగ్వాదం: నదురుబాదలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో టీడీపీ మండలాధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాల రెడ్డి, వైసీపీ నాయకుడు, ఎంపీటీసీ సిరిపురపు శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను రాజగోపాలరెడ్డి వివరిస్తూ వైసీపీ నవరత్నాలను విమర్శించడంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే జోగేశ్వరరావు జోక్యంతో వారు శాంతించారు.

ఎమ్మెల్యేకు సన్మానం: నదురుబాద గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే జోగేశ్వరరావును వైసీపీ నాయకుడు సర్పంచ్ జామిసీతారామాంజనేయులు జన్మభూమి గ్రామసభలో సన్మానించారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు సన్మానించినట్లు సర్పంచ్ చెప్పారు. నదురుబాద, వి.సావరం గ్రామాల్లో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎంపీపీ మాకన మీనాక్షి, మాజీ వైస్ ఎంపీపీ దేవు వెంకట్రాజు, జన్మభూమి ప్రత్యేక అధికారి టీఎస్ సునీత, మండల ప్రత్యేక అధికారి ఎం.రామకోటేశ్వరరావు, ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు, చింతపల్లి శ్రీనివాసరావు, వుండవిల్లి శ్రీనివాస్‌చౌదరి, పోతుల గంగాధరప్రసాద్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం వి.సావరంలో జన్మభూమి గ్రామసభ సర్పంచ్ కేతా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డేగల వరలక్ష్మి, తహసీల్దారు వి.సీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

మండపేట జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి అన్నారు. సంక్షేమం అభివృద్ధి ప్రతీ ఒక్కరికి అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. మండపేటలోని 28, 29, 25, 26 వార్డుల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి, మాఊరు కార్యక్రమానికి చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 26వ వార్డులో జరిగిన జన్మభూమి, మాఊరు గ్రామసభకు కౌన్సిలర్లు రాంబాబు, సత్యవతులు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ల , మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ హాజరయ్యారు. పార్టీలకతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఛైర్మన్ చెప్పారు. నియోజకవర్గంలో రూ.2 కోట్ల మైనార్టీ శాఖ ద్వారా మంజూరయ్యాయని ఆ శాఖ అధికారి జన్మభూమి ప్రత్యేక అధికారి సునీత తెలిపారు. అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్‌లను అందించడంతోపాటు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గడి సత్యవతి, వార్డు కౌన్సిలర్లు బండి గోవిందు, బాపిరాజు, లంకలపల్లి రాంబాబు, సత్యవతి, మందపల్లి దొరబాబు, సత్యనారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ కన్యాకుమారి, డీఈ శ్రీనివాస ప్రసాద్, పట్టణ సీఐ గీతా రామకృష్ణ, నోడల్ బృందం అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాంఘిక సంక్షేమశాఖ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు



జన్మభూమి గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఛైర్మన్ ప్రకాష్, కమిషనర్, అధికారులు





పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో విజయదుర్గ అమ్మవారు. పక్క చిత్రంలో పీఠంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పీఠంలో పుష్యపౌర్ణమి పూజలు

రాయవరం, జనవరి 2: మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో మంగళవారం పుష్యపౌర్ణమి పూజలు నిర్వహించారు. పీఠం అర్చకుడు చిమలకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి వేకువజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. విజయవేంకటేశ్వరస్వామికి సుప్రభాతసేవ, తులసిదళ అర్చనలు, భవాని శంకర అష్టలింగేశ్వరస్వామికి ఏకవార రుద్రాభిషేకాలు, అమ్మవారికి దుర్గా, లక్ష్మి, సరస్వతి, లలితా అష్టోత్తర, సహస్ర నామాలతో కుంకుమ పూజలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించి గాడ్ ఆశీస్సులు పొందారు. వేదపండితుడు చిమలకొండ వీరావధాని, కోట లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నవగ్రహ నక్షత్ర హోమం జరిపారు. అడ్మినిస్ట్రేటర్ వీవీబాపిరాజు, పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమరాధన చేశారు.

రామన్న లేని లోటు తీరనిది

కపిలేశ్వరపురం, జనవరి 2: సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు కామ్రేడ్ రామన్న లేనిలోటు తీరనిదని ఆపార్టీ జిల్లా నాయకుడు చీకట్ల వెంకటేశ్వరావు అన్నారు. మండలంలోని అంగర గాంధీ సెంటర్‌లో ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు మంగళవారం రామన్న మృతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జనుపల్లి సత్తిబాబు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి వెంటపల్లి భీమశంకర్, ఐఎఫ్‌టీయూ సంఘం నాయకులు పడాల సత్యనారాయణ, అడపా సూరిబాబు, కె.లోవరాజు, పి.గోవిందు, వై.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సంతాప సభలో మాట్లాడుతున్న జిల్లా నాయకుడు వెంకటేశ్వ్రరావు

నిర్మాణపనుల్ని పూర్తిచేయాలి

సీపీఎం మండల కార్యదర్శి

తాళ్లరేవు, జనవరి 2: ఉపాధిహామీ నిధులతో మండలంలో నిర్మిస్తున్న వివిధ నిర్మాణపనుల్ని పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలకు ఆటస్థలాలు, రన్నింగ్ ట్రాకుల నిర్మాణాలకు నిధులు కేటాయించినా నిర్మాణపనులు పూర్తికాలేదన్నారు. అలాగే అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగానే ఉన్నాయని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని నాయకులు ఈశ్వరరావు, మందనక్క తనుకు రాజు కోరారు.

పేదరికంలేని సమాజమే ప్రభుత్వ ధ్యేయం

» ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు , టీడీపీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు » నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు

ముమ్మిడివరం, జనవరి 2: పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చెప్పారు. మండలంలోని అన్నంపల్లి, కమిని గ్రామాల్లో ఎంపీడీవో డి.రాంబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే జన్మభూమిలో ప్రజల వ్యక్తిగత, సామాజిక సమస్యలను జన్మభూమి సభలో అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని ఆన్‌లైన్ చేసి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వివిధ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి 4901మందికి రూ.7,79,56,3 07లు పంపిణీ చేశారు. అలాగే చంద్రన్నబీమాకు సంబంధించి 20మందికి రూ.7.41లక్షలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ, జడ్పీటీసీ శీలం సత్యనారాయణ, గుత్తుల సాయి, అర్ధాని శ్రీనివాసరావు, తాడి నరసింహారావు, పొత్తూరి విజయభాస్కరవర్మ, నడిమింటి సూర్యప్రభాకరం, తాడి జానకిరామ్, చిక్కాల అంజి, కేఎస్ఎన్ మూర్తి, స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, డీఎల్‌పీవో యజ్ఞనారాయణ, తహసీల్దార్ ఎం.వీర్రాజు పాల్గొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 1, 17, 18 వార్డుల్లో కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి పాల్గొన్నారు. ఇద్దరు లబ్ధిదారులు కలిసి జిప్లస్-1గా ఇళ్లు నిర్మించుకోవచ్చునన్నారు. 1వ వార్డులో 40రేషన్‌కార్డులు, 17, 18వార్డుల్లో 16రేషన్‌కార్డులు మంజూరైనట్టు కమిషనర్ పి.రవివర్మ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వైస్‌చైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి, చెల్లి అశోక్, కౌన్సిలర్ జగతా గోవిందరావు, విళ్ల వరలక్ష్మి, కడలి వెంకటేశ్వరరావు, లోకినీడి వెంకటేశ్వరరావు, ములపర్తి బాలకృష్ణ, శీలం కృష్ణమూర్తి, దొమ్మేటి రమణకుమార్, హౌసింగ్ పీడీ జీవీ ప్రసాద్, డి.నాగలక్ష్మి, ఆర్ఐ భారతిపాల్గొన్నారు.

ఐ.పోలవరంలో.. ఐ.పోలవరం మండలం కేశనకుర్రు, తిల్లకుప్ప గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు శీలం పార్వతి, శీలం గోవిందరావు అధ్యక్షతన మంగళవారం జన్మభూమి గ్రామసభలు ఏర్పాటుచేశారు. కేశనకుర్రు గ్రామసభకు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జన్మభూమి గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న రేషన్‌కార్డులు, యేడాది పూర్తయినా పరిష్కారానికి నోచుకోలేదని కేశనకుర్రు పంచాయతీ వార్డు సభ్యులు కలిదిండి అప్పలనరసింహరాజు ఎమ్మెల్యే ఎదుట ఆరోపించారు. గత జన్మభూమిలో 150మంది లబ్ధిదారులు కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోగా కేవలం 17మందికి మాత్రమే కార్డులు మంజూరైనట్టు ఆయన స్పష్టం చేశారు. అలాగే గతేడాది మృతిచెందిన తొత్తరమూడి శ్రీనివాసరావుకు ఇప్పటికీ కూడా చంద్రన్నబీమా మంజూరు కాలేదని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వేలిముద్రలు పడని కారణంగా రేషన్ కోల్పోతున్న లబ్ధిదారుల సమస్యపై గత జన్మభూమిలో ప్రస్తావించినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో వారికి రేషన్ బియ్యం అందని పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి అధికారి పి.కోటేశ్వరరావు, జన్మభూమి టీమ్‌లీడర్ కె.అప్పారావు, మండల ప్రత్యేకాధికారి ఎంఎ షంషి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎంపీపీ ఇందుకూరి పద్మ, జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, ఇందుకూరి కేశవరామరాజు, చిలువూరి సుబ్బరాజు, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, బొంతు శ్రీరాములు పాల్గొన్నారు.

కాట్రేనికోనలో.. కాట్రేనికోన మండలంలోని బలుసుతిప్ప, పల్లంకుర్రు గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు సంగాని సూర్యనారాయణ, ఇసుకపట్ల అమ్మాజీల అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టీడీపీ మండలాధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం చంద్రబాబు ఆలోచనా విధానాలతో రూపొందించారని అన్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో 40మందికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వగా, వివిధ సమస్యలపై 332 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి జీపీపీ ప్రసన్న, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో డి.రాంబాబు, ఎంపీడీవో కార్యాలయ ప్రధాన పర్యవేక్షకుడు కె.వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ కె.వెంకటేశ్వరరావు, నాయకులు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, ఇసుకపట్ల రాంబాబు, మంతెన విజయరామరాజు, ఆకాశం శ్రీను, బండారు ఏసు, గెద్దాడ శ్రీను, విత్తనాల బుజ్జి పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల



తాళ్లరేవులో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ



ఐ.పోలవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల



కాట్రేనికోనలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం

పథకాల్ని వినియోగించుకోవాలి: ఎమ్మెల్సీ

తాళ్లరేవులో.. మండలంలోని పిల్లంక, గోవలంక సర్పంచ్‌లు గంజా పార్వతి, డి.మల్లికార్జునరావుల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలను ప్రోగ్రాం కన్వీనర్ ఎంపీడీవో సీహెచ్.చినబాబు నిర్వహించారు. ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి, జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మందాల సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ అర్హులైన వారు రేషన్‌కార్డులు, పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జేసీ ఎ.మల్లికార్జున రేషన్‌కార్డులు, పింఛన్లకు అర్హత ఉండి పొందలేనటువంటి వారు ఉంటే వేదిక దగ్గరకు రావాలని పిలిచి వారితో చర్చించారు. అనంతరం రెండు రేషన్‌కార్డులు, విద్యార్థులకు ప్రతిభా అవార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జన్మభూమి-మాఊరు ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎల్.జోసఫ్, డిస్ట్రిబూటరీ కమిటీ చైర్మన్ సాగి సుబ్బరాజు, వేగేశ్న భాస్కరరాజు, ఎంపీటీసీ బోయిడి శ్రీనుకుమారి, టీడీపీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి వెంకటరమణ పాల్గొన్నారు.

సమాచారం

రుద్ర, చండీహోమాలు

ఐ.పోలవరం, జనవరి 2: మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం రుద్ర, చండీహోమ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్ర పురస్కరించుకుని రుద్రహోమం, పౌర్ణమి తిథి సందర్భంగా భద్రకాళీ అమ్మవారికి చండీహోమం, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, మండపారాధన, పూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ జంపన బాబు, ఈవో వై.సత్యనారాయణ, సూపరింటెండెంట్ కఠారి శ్రీనివాసరాజు, జగతా చిట్టిబాబు, వేదపండితులు గంటి సుబ్రహ్మణ్యశర్మ, నాగాభట్ల రవిప్రసాద్ పాల్గొన్నారు.

జనసేన ఆర్థికసాయం

ఐ.పోలవరం, జనవరి 2: నాలుగేళ్ల నుంచి కాలేయం వ్యాధితో బాధపడుతున్న కొమరగిరి గ్రామానికి చెందిన ఆకుల వీరేంద్ర సందీప్‌కు జనసేన కార్యకర్తలు రూ.లక్ష ఆర్థికసహాయం అందజేశారు. కొమరగిరికి చెందిన ఆకుల శ్రీనివాసరావు కుమారుడు వీరేంద్రసందీప్ కాలేయం వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో లక్షలాది రూపాయలు ఖర్చుచేసే స్థోమత లేక ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో తల్లడిల్లుతోంది. ఈ నేపథ్యంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి చెందిన జనసేన కార్యకర్తలు విరాళం రూపం లో రూ.లక్ష నిధులు వసూలు చేసి మంగళవారం ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గోదాశి పుండరీష్, ఏలూరి ఆదినారాయణ, సుంకర నాగబాబు, మీసాల నాని, కర్రి దుర్గాప్రసాద్, మాదాల పరంకుశం, దైవాల రాంబాబు, పి.సతీష్, ఆకుల సత్తిబాబు, కేశనకుర్రుపాలెం జనసేన యూత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తాళ్లరేవు, జనవరి 2: లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్ వారోత్సవాల్లో భాగంగా పి.మల్లవరం ధూళిపూడి గొల్లబాబు కల్యాణ మండపంలో వేగి భైరవప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. న్యూరోసర్జన్ ఆర్.గౌతమ్‌ప్రవీణ్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెన్మెత్స శ్రీనివాసరాజు, కార్యదర్శి గాదిరాజు సతీష్, కోశాధికారి తొగరు కృష్ణమూర్తి, యేలూరి సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, చోడే శ్రీనివాస్, కాళీ వీర్రాజు, నున్న దత్తు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత

ముమ్మిడివరం, జనవరి 2: ముమ్మిడివరం తార డి గ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాణెల్లంకలో మంగళవారం పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహించి గ్రామస్తులకు ఆధార్‌కార్డు నెంబర్‌ను, బ్యాంకు ఖాతాకు, ఫోన్‌నెంబర్‌కు అనుసంధానంపై అవగాహన కల్పించారు.

ఓఎన్‌జీసీ మొండి వైఖరి విడనాడాలి

తాళ్లరేవు, జనవరి 2: సివిల్ సెక్యూరిటీగార్డుల పట్ల ఓఎన్‌జీసీ యాజమాన్యం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని ఉభయరాష్ట్రాల ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణీశ్వరరావు అన్నారు. మంగళవారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెక్యూరిటీగార్డులు చేస్తున్న 99రోజులు దీక్షాశిబిరానికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ జీఎస్‌పీసీ నుంచి ఓఎన్‌జీసీకి మారిన ఈ కంపెనీలో పనిచేస్తున్న సివిల్ సెక్యూరిటీ గార్డుల్ని తొలగించడం దురదృష్టకరం అన్నారు. కాంట్రాక్టు మారినా ప్రిన్సిపల్ లైబుల్టీ ప్రకారం సెక్యూరిటీ గార్డులుగా పనికిరానుకుంటే చేంజ్ ఆఫ్ వర్క్యాక్టు ప్రకారం లోకల్ ఎంప్లాయ్‌మెంటుకి ప్రాధాన్యతనిచ్చి 100మంది సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థ బాగుంటేనే కార్మికులు బాగుంటారన్నది ఐఎన్‌టీయూసీ సిద్ధాంతమన్నారు. ఓఎన్‌జీసీ అధికారులు స్పందించకుంటే గడప గడపకు కార్మికుల సమస్యలు అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రెడ్డిబాబు, దున్నా సుబ్రహ్మణ్యం, మోకా బుజ్జి పాల్గొన్నారు.



సెక్యూరిటీ గార్డులకు మద్దతు తెలుపుతున్న ఐఎన్‌టీయూసీ

‘మహాపాదయాత్రకు తరలిరావాలి’

ముమ్మిడివరం, జనవరి 2: కాంగ్రెస్ పార్టీ చేపట్టే మహాపాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు ఏజేవీ బుచ్చిమహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నియోజకవర్గ ఇన్‌చార్జి గంగిరెడ్డి త్రినాథరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమావేశంలో బుచ్చిమహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జనవరి 7వ తేదీన ధవళేశ్వరంలో ఈ మహాపాదయాత్రను పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమవుతుందన్నారు. 7వ తేదీన ధవళేశ్వరంలో 10గంటలకు పాదయాత్ర ప్రారంభమై పోలవరం చేరుకుంటుందని, 10వ తేదీన పోలవరంలో సామూహిక సత్యాగ్రహాలు చేపడతామన్నారు. జనవరి 7, 8, 9 తేదీల్లో జరుగుతున్న మహా పాదయాత్ర పోస్టర్, లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పెన్మెత్స జగ్గప్పరాజు, ముషిణి రామకృష్ణారావు, కాశి లక్ష్మణస్వామి, పి.ఉదయభాస్కరరావువర్మ, వడ్డి నాగేశ్వరరావు, కుడుపూడి శంకరరావు, ఎంటీ ప్రసాద్, గోడి భాస్కరరావు, కె.అచ్యుతరామయ్య, ఎస్.శేఖర్ పాల్గొన్నారు.



మహాపాద యాత్ర బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఎంసీఏ
శ్రీకృష్ణ	హలో
తాళ్లరేవు:	
దేవి మహల్	ఆక్సిజన్

సాంబారులో ప్లాస్టిక్ వ్యర్థాలు

పెద్దాపురం రూరల్, జనవరి 2: పట్టణంలోని మెయిన్ రోడ్డులో వినాయకుడి ఆలయం దగ్గర ఉన్న ఓ హోటల్ సాంబారులో ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించాయి. పట్టణానికి చెందిన వై.బాబ్జి మంగళవారం ఉదయం టిఫిన్ తినేందుకు హోటల్‌కు వెళ్లాడు. సిబ్బంది తెచ్చిన సాంబారు ఇడ్లీలో ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించడంతో ప్రశ్నించాడు. ఆహార తనిఖీ నియంత్రణాధికారులు తనిఖీ చేయకపోవడం వల్ల ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నట్టు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సమాచారం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

'జన్మభూమి'తో సమస్యలు పరిష్కారం

మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు

పెద్దాపురం రూరల్, జనవరి 2: జన్మభూమి మాఊరులో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు అన్నారు. ఒకటి, రెండు, మూడు, నాలుగు వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో మంగళవారం ఆయన మాట్లాడారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని చైర్మన్ వెల్లడించారు. పట్టణాన్ని సుందరంగ తీర్చిద్దడంతో పాటు ప్రజలకు అన్ని వసతులను కల్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన అందజే శారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, కమిషనర్ బీఆర్ శేషాద్రి, కౌన్సిలర్లు అరెళ్ల వెంకటలక్ష్మి, ఆకుల కృష్ణబాపూజీ, శెట్టి సుబ్బలక్ష్మి, ఓడమాని దుర్గాభవాని, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రంధి సత్యనారాయణ (సత్తిబాబు), ఆరెళ్లి రాఘవ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాంతివర్ధనలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

పెద్దాపురం రూరల్, జనవరి 2: మండలంలోని పులిమేరు శాంతివర్ధన దివ్యాంగులు పాఠశాలలో చిన్నారులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. యానానికి చెందిన దండంగి రాజేష్ వీటిని అందచేశారు. సమాజంలో దివ్యాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారి పట్ల ప్రేమ, దయ ఆప్యా యతలను కలిగిఉండాలన్నారు. అనంతరం పాఠశాల నిర్వాహకుడు రాయవరపు వీరబాబును అభినందించారు. కార్యక్రమం లో రేలంగి రాజీవ్, గుర్రాల మ హేష్, సిద్దు, నాని, పెద్దేటి రా జేష్, కొమ్ము నిఖిల్ కుమార్, బాపూజీ, దేవ, సత్తి, లచ్చప్ప, బాలు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి-1	ఒక్క క్షణం
జయలక్ష్మి-2	2 కంట్రీస్
సత్యకృష్ణ	ఆక్సిజన్
విఘ్నేశ్వర	ఎంసీఏ

పెద్దాపురం:

లలిత	స్పైడర్
శ్రీలలిత	కథలో రాజకుమారి
శోభ	స్పైడర్
వీరభద్ర	జై లవకుశ

క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'





మాట్లాడుతున్న హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, తిరుపతిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న చిత్రం

పెద్దాపురం రూరల్, జనవరి 2: ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు జన్మభూమి మా ఊరు నిర్వహిస్తున్నట్టు హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని తిరుపతిలో మంగళవారం సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి ఆ ధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అం దరికీ పక్కా గృహాలు, సామాజిక భద్రతా పింఛన్లు, బీసీ ఎస్సీ, కా పు కార్పొరేషన్‌ల రుణాలను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ప్ర తీ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్టు చెప్పారు. అనంతరం చంద్రన్న కానుకలు, స్కాలర్‌షిప్పులు, పింఛన్లను ఆయన అందజేశారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన తిలకించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) ఎంపీపీ గుడాల రమేష్, జడ్పీటీసీ సుందరపల్లి శివనాగరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), అన్నవరం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు కందుల విశ్వేశ్వరరావు, గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని, ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, శృంగారవల్లభస్వామి దేవస్థానం చైర్మన్ బందిలి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దార్ గోగుల వరహాలయ్య, ఎంపీడీవో వసంతమాధవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం లక్ష్యం: చినరాజప్ప

అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని తిరుపతిలో రూ. రెండు కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారం భించారు. ముందుగా గ్రామ కూడళిలో పార్టీ జండాను ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించినప్పుడే దేశ ప్రగతి సాధ్యపడుతుందన్నారు.

పేదలకు పథకాలు అందేందుకు 'జన్మభూమి' దోహదం

సామర్లకోట జనవరి 2: ప్రతీ సంక్షేమ పథకం అర్హులైన పేదలకు సక్రమంగా అందేందుకు జన్మభూమి మా ఊరు ఎంతగానో దోహదపడుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి కోరారు. సామర్లకోట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 2,4,1,29 వార్డులలో నిర్వహించిన గ్రామసభలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ హాజరయ్యారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లగా నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నందున పనిచేసే ప్రభుత్వానికి అందరూ సహకారం అందించాలని ఆమె కోరారు. అంతకు ముందు జన్మభూమి ప్రతిజ్ఞను అధికారులు, కౌన్సిలర్లతో సామూహికంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రసంగాన్ని ప్రజల సౌకర్యార్థం గ్రామసభలలో వినిపించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చేపడుతున్న పలు పథకాలపై అర్బన్ సీడీపీఓ టిడిఆర్ పద్మావతి వివరించారు. కార్యక్రమాల్లో వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, పాగా శిరీషా, జుత్తుక సుబ్బలక్ష్మి, కరికం గోపాలం, పిల్లాడి సత్యవతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, ఎస్సీ, ఎస్టీ సెల్ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ స భ్యుడు బడుగు శ్రీకాంత్, అందుగుల జార్జి చక్రవర్తి, జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షుడు నూతల పాటి అప్పలకొండ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్ని రాంబాబు, మున్సిపల్ మేనేజర్ కె.డబ్ల్యు.జయకర్ తదితర జన్మభూమి నోడల్ బృందం, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ

సామర్లకోట జనవరి 2: మండలం, హుస్సేన్‌పురం పంచాయతీ కార్యాలయం వద్ద సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. టీడీపీ గ్రామాధ్యక్షుడు చల్లా బుజ్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి పోతురాజు తదితరులతో గ్రామానికి చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ప్రతీ పేద కుటుంబంలో సంక్రాంతి పండుగ చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కానుకలు పంపిణీ నిర్వహిస్తున్నారని చల్లా బుజ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌వల్లీ, నరసింహమూర్తి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

దాతలతో అంగన్‌వాడీ సేవలు విస్తృతం

సామర్లకోట జనవరి 2: అంగన్‌వాడీ కేంద్రాలు మరింత బలోపేతానికి దాతల సహకారంతో ముందుకెళ్లవచ్చని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి అన్నారు. ఐసీడీఎస్ రాష్ట్ర కమిషనర్ హనుమంతు అరుణ్‌కుమార్ ఆదేశాలమేరకు దాత రాజాల శ్రీనివాసరావు సహకారంతో అంగన్‌వాడీ కేంద్ర చిన్నారులకు పౌష్టికాహార పంపిణీలో భాగంగా సామూహిక అన్నప్రాసనను ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి చంద్రరావు ప్రారంభించారు. నెలకు రూ.5వేలు విలువ గల పోషకాహారాన్ని ఆరు నెలలపాటు చిన్నారులకు అందించేందుకు రాజాల శ్రీనివాసరావు ముందుకు రావడం అభినందనీయమని ఐసీడీఎస్ సీడీపీవో టిడిఆర్ పద్మావతి అన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, అడబాల కుమారస్వామి, మున్సిపల్ మేనేజర్ కె.డబ్ల్యు.జయకర్, పిల్లాడి సత్యవతి, జుత్తుక సుబ్బలక్ష్మి, అందుగుల జార్జి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారాన్ని అందిస్తున్న మన్యం పద్మావతి



వైద్య పరీక్షలు చేస్తున్న చిత్రం

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తెలుగ యువత మండలాధ్యక్షుడు నూనే రామారావు

పెద్దాపురం రూరల్, జనవరి 2: స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే నేత్ర వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగు యువత మండలాధ్యక్షుడు నూనే రామారావు కోరారు. మండలంలోని ఆర్‌బీ కొత్తూరులో అభయాంజనేయ ఆలయ కమిటీ సౌజన్యంతో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 40 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అవసరమైన వారికి కళ్లజోళ్లను అందించారు. శిబిరంలో కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు సేవలను అందజేశారు. కార్యక్రమంలో యెంద్రు రామారావు, మలిరెడ్డి సత్తిబాబు, సబ్బినీడి బాబ్జి, అబ్బు, పాలచర్ల జగ్గారావు, రెడ్డి సత్యనారాయణ, గుండపునీడి దొరయ్య, దేశిన నల్లబాబు, ఉండవిల్లి సూర్యభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



స్వామికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న చిత్రం

మాండవ్య నారాయణస్వామి గ్రామోత్సవం

సామర్లకోట జనవరి 2: ధనుర్మాసం పురస్కరించుకుని సామర్లకోటలో మాండవ్యనారాయణస్వామి గ్రామోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం పౌర్ణమి పురస్కరించుకుని ముందుగా ఆలయంలో అర్చకులు చక్రవర్తుల నారాయణాచార్యులు తదితర పండితులతో అభిషేకాలు, పుష్పార్చన, తులసి అర్చన నిర్వహించారు. స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేక వాహనంపై అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. దారి పొడవునా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్ర దానం

సామర్లకోట జనవరి 2: మండలంలోని హుస్సేన్‌పురం దళితవాడలో క్రిస్మస్ సంబరాలలో భాగంగా సమారు 60 మంది పేదలకు వస్త్రదానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి పోతురాజు తదితరుల సౌజన్యంతో 500మంది పేదలకు అన్నదానం చేశారు. అనంతరం పేదలకు వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ (బుజ్జి) తలారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రంపాలెంలో ఆయుర్వేద వైద్య శిబిరం

సామర్లకోట జనవరి 2: మండలంలోని చంద్రంపాలెంలో జన్మభూమి మా ఊరు గ్రామసభలలో భాగంగా పెదబ్రహ్మదేవం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ఆయుష్‌శాఖల సౌజన్యంతో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి వైద్యాధికారి నీరజ, సిబ్బంది అమ్మాణ్ణి సుమారు 200 మంది రోగులకు వైద్యపరీక్షలు చేసి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తలాటం వెంకటరమణ, ఎంపీడీఓ బి.నాగేశ్వరరావు, తహసీల్దార్ ఎల్.శివకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ చోరీపై కేసు నమోదు

పి.గన్నవరం, జనవరి 2: పి.గన్నవరం మండలం మానేపల్లి గ్రామానికి చెందిన మోకా శ్రీనివాస్ బైక్ చోరీపై పోలీసులు కేసు నమోదుచేశారు. మానేపల్లిలోని చినకందాలపాలెంకు చెందిన శ్రీనివాస్ డిసెంబరు 20వ తేదీన తన ఇంటి వద్ద ఉంచిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదుచేశాడు. శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఎస్ఐ ఎస్.రాము కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

» ఎమ్మెల్యే నారాయణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు » నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు

పి.గన్నవరం, జనవరి 2: ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయడానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటుచేశారని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామన రాంబాబు అన్నారు. కుందాలపల్లిలో గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పప్పుల సుబ్బలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సభలో వారు పాల్గొని మాట్లాడారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శాఖల వారీగా గత జన్మభూమి కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు. లబ్ధిదారులకు మంజూరైన రేషన్‌కార్డులు అందించడంతోపాటు పింఛన్లకు ఎంపికైన లబ్ధిదారుల వివరాలు ప్రకటించారు. ముంగండపాలెం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ గుత్తుల సోమచంద్రరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నరేంద్రపురం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ తరపట్ల సుభాషిణి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని మండల అధికారులు నిర్వహించారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ, అగ్రికల్చర్, పశువైద్యశాఖలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాద్‌బాబు,ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.భీష్మానందం, పులపర్తి రవికుమార్, తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఏడీఏ బి.నాగకుమార్, ఎంఈవో కె.ఎలీనా, నాయకులు ఎంపీటీసీ పప్పుల లక్ష్మీరత్నకుమారి, యాండ్ర శ్రీనివాసరావు, గుత్తుల చంటి, శేరు శ్రీనుబాబు, కె.సత్యనారాయణరాజు, కొండా వెంకటేశ్వరరావు, నక్కా సత్యనారాయణ, కేదాశి చిన్న పాల్గొన్నారు.

మామిడికుదురులో.. మండలంలోని పాశర్లపూడిలంక, ఆదుర్రు, లూటుకుర్రు, మాకనపాలెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మద్దాల సావిత్రి , జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని రేషన్‌కార్డులు, గృహనిర్మాణ మంజూరుపత్రాలు పంపిణీచేశారు. ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తోందని కొనియాడారు. ప్రజాసంక్షేమపథకాలు టీడీపీలోనే అమలవుతున్నాయన్నారు. ఆయా గ్రామస్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొరుసు నరసింహమూర్తి, కసిరెడ్డి అంజిబాబు, నేల ప్రభుదాసు, దాకే సుభాష్‌చంద్రబోస్, నాయకులు సూదా బాబ్జి, ఉండ్రు రామారావు,కోలా సత్యనారాయణమూర్తి, ప్రత్యేకాధికారి పీఎస్ విజయ్‌కుమార్, ఎంపీడీవో జి.రామశివాజీ, తహసీల్దార్ జి.చిన్నిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో.. అంబాజీపేట మండలంలోని పసుపల్లి, ముక్కామల గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు పులిమే రాజారావు, కొప్పిశెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు, కొత్త గృహాలను మంజూరు చేస్తున్నామన్నారు. పసుపల్లి, ముక్కామల గ్రామాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, టీడీపీ మండలాధ్యక్షుడు గణపతి బాబులు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, ఎంఈవో ఎం.సుభాష్ బాబు, ఆత్మా కమిటీ చైర్మన్ పబ్బినీడి రాంబాబు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దువ్వూరి సురేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు నేదునూరి దుర్గాదేవి, ఏవో ఎం.విజయలక్ష్మి, ఎంపీటీసీ బొడ్డు నల్లమ్మ పాల్గొన్నారు.

అయినవిల్లిలో.. అర్హులందరికీ సంక్షేమఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు అన్నారు. మంగళవారం పొట్టిలంక, కొండుకుదురులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశాలకు సర్పంచ్‌లు వడ్డిమణి, పెట్టా సుధాకర్ అధ్యక్షత వహించగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, అందరూ చంద్రబాబు నాయకత్వానికి మద్దతు తెలపాలన్నారు. గ్రామాల్లో మునుపెన్నడూ లేనివిధంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఫింఛన్ల ద్వారా పేదల బతుకులకు ప్రభుత్వం భరోసా కల్పించిందని, చంద్రన్న బీమా వంటి పథకాలు అమల్లోకి తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ గంగుమళ్ల అన్నపూర్ణ, టీడీపీ మండలాధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, సయ్యపురాజు సత్యనారాయణరాజు, ఎంపీటీసీలు మద్దా సునీత, మెల్లం సత్యనారాయణ, నేదునూరి వీర్రాజు, ప్రత్యేకాధికారి కె.విజయభాస్కరరెడ్డి, ఎంపీడీవో బండారు సూరన్న, తహసీల్దార్ వి.సుస్వాగతం, పశువైద్యాధికారి సాహిత్యభుక్త, ఏఈ సీహెచ్‌సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పి.గన్నవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, నామన రాంబాబు



మామిడికుదురులో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



అయినవిల్లిలోని పొట్టిలంకలో మాట్లాడుతున్న ఎంపీపీ



అంబాజీపేటలోని ముక్కామలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సమాచారం

అంతరపంటగా కోకో

అయినవిల్లి, జనవరి 2: కొబ్బరిలో కోకో అంతరపంటగా వేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యాన శాస్త్రవేత్త రామానందం తెలిపారు. మంగళవారం అయినవిల్లిలంకలో అంబాజీపేట ఉద్యాన పరిశోధనాకేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో కొబ్బరితోటలు 60వేల హెక్టార్లు ఉండగా, కోకో 10వేల హెక్టార్లలో మాత్రమే సాగవుతోందన్నారు. కొబ్బరితోటల్లోను, ఆయిల్‌ఫామ్ తోటల్లోను కోకో సాగు చేయవచ్చునని శాస్త్రవేత్తలు చెప్పారు. కోకో తోటలకు బిందుసేద్యానికి ప్రభుత్వం రాయితీ కల్పిస్తోందన్నారు. పశ్చిమగోదావరి డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ శాస్త్రవేత్త దిలీప్‌బాబు కోకోలో యాజమాన్య పద్ధతులను వివరించారు. సమావేశంలో శాస్త్రవేత్తలు జి.రామనాథం, ఎన్‌బీవీ చలపతి, ఇ.పద్మ, ఎన్.శ్రీనివాసరావు, సర్పంచ్ నక్కా మాణిక్యాంబ, ఉద్యాన అధికారి అమర్‌నాథ్, విళ్ల దొరబాబు, రైతులు పాల్గొన్నారు.

వీరవల్లిపాలెంలో రాస్తారోకో

అయినవిల్లి, జనవరి 2: వీరవల్లిపాలెంలో డిసెంబరు 31 రాత్రి సమయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఒక వర్గానికి చెందిన యువకుడు అయినవిల్లి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. నిందితులను అరెస్ట్‌చేయాలని మంగళవారం వీరవల్లిపాలెంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో అయినవిల్లి ఎస్ఐ షేక్‌బాషా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అమలాపురం రూరల్ సీఐ జి.దేవకుమార్ రాస్తారోకో జరుగుతున్న ప్రాంతానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలపడంతో రాస్తారోకో విరమించారు.

టీడీపీ అనుబంధ కమిటీలు

అంబాజీపేట, జనవరి2: మండలంలోని పలువురు నాయకులను అనుబంధ కమిటీలకు ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి ఎంపిక చేసినట్లు టీడీపీ మండలాధ్యక్షుడు గణపతి బాబులు తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడిగా రవణం శ్రీరాములు, కార్యదర్శిగా ఈతకోట సురేష్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులుగా పితాని కేశవరావు, సీహెచ్‌వీఎస్.రాజు, ఎస్సీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులుగా నాగాబత్తుల సుబ్బారావు, యాళ్ళ వెంకటరమణ, టీఎన్‌టీయూసీ అధ్యక్ష, కార్యదర్శులుగా మట్టపర్తి శ్రీనివాస్, రంకిరెడ్డి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ అధ్యక్ష, కార్యదర్శులుగా గుమ్మడి నాగమణి, మట్టపర్తి భారతి, తెలుగు రైతు అధ్యక్ష, కార్యదర్శులుగా వక్కపట్ల వెంకటరత్నం, చప్పిడి శ్రీనివాసరావు, సాంస్కృతిక విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా గ్రంధి సత్యనారాయణమూర్తి, నిమ్మకాయల నరసింహరావు, మైనార్టీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులుగా మహ్మద్ మహబూబ్ షరీఫ్, అహమ్మద్ వల్లీ భాషా, వాణిజ్య సెల్ అధ్యక్ష, కార్యదర్శులుగా గంగుమళ్ళ వీరభద్రం, అప్పన సుబ్రహ్మణ్యం ఎంపికయ్యారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీనివాసా	టైగర్ జిందా హై
శ్రీలక్ష్మి	ఎంసీఏ
పద్మప్రియ	పడిపోయానే నీ మాయలో
వెంకటేశ్వర	ఇఈ
అన్నపూర్ణ	హలో

అంబాజీపేట:

వీరభద్ర	ఒక్కక్షణం

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

ఎస్ఐ రాము

పి.గన్నవరం, జనవరి 2: మండలంలో ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయదలచుకుంటే ఆయా గ్రామపంచాయతీల నుంచి విధిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. పి.గన్నవరంలో మంగళవారం ఫ్లెక్సీలను తొలగించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫ్లెక్సీలు నిరంతరం ఉండటం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఫ్లెక్సీల ఏర్పాటుకు ముందుగా పంచాయతీ అనుమతులు తీసుకోవాలని, లేనిచో సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాట, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే కఠినచర్యలు ఉంటాయని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అటువంటి వారిపై కేసులు నమోదుచేస్తామన్నారు. ఆటోలపై ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించకూడదని చెప్పారు.

నారాయణ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

అయినవిల్లి, జనవరి 2: ఎస్.మూలపొలంలో నారాయణ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, పి.గన్నవరం వైసీపీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు పూజలు నిర్వహించారు. మంగళవారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పీఠాధిపతి దేవుడుబాబు ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా చిట్టబ్బాయి మాట్లాడుతూ పి.గన్నవరం వైసీపీ అభ్యర్థిగా సోమవారం కొండేటి చిట్టిబాబు పేరును అధిష్టానం ఖరారుచేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మిండగుదిటి మోహన్, మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి విద్యాసాగర్, కడలి భూపతిరావు, కుడుపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ పి.గన్నవరం అభ్యర్థిగా చిట్టిబాబు

అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోస్

మామిడికుదురు, జనవరి 2: వైసీపీ పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా కొండేటి చిట్టిబాబును ఎంపిక చేసినట్టు అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. పెదపట్నంలంకలో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సూచనలమేరకు గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా చిట్టిబాబును ప్రకటిస్తున్నట్టు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో చిట్టిబాబు విజయానికి అందరూ కృషిచేయాలని ఈసందర్భంగా తెలిపారు. సమావేశంలో కుడుపూడి చిట్టబ్బాయి, జక్కంపూడి రాజా, మిండుగుదిటి మోహన్, పాముల రాజేశ్వరిదేవి, కొమ్ముల రాము పాల్గొన్నారు.

'మరింత సేవ చేయాలి'



సత్యశ్రీని ఫౌండేషన్ ఆవిష్కరిస్తున్న చిరంజీవి

అంబాజీపేట, జనవరి2: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి మరణించిన అనంతరం కార్నియాలను సేకరిస్తున్న శ్రీ యర్రా బలరామమూర్తి కోనసీమ ఐ బ్యాంక్ సేవలు అభినందనీయమని సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. హైదరాబాద్‌లో కోనసీమ ఐ బ్యాంక్ కన్వీనర్ యర్రా నాగబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్యశ్రీని మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ లోగోను చిరంజీవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఐ బ్యాంక్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లిన విధంగా ఈ సేవా సంస్థను విలువలతో కూడిన సంస్థగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో ఐ బ్యాంక్ మెడికల్ డైరక్టర్ అయ్యగారి వెంకటేశ్వరరావు, జాతీయ చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామినాయుడు, గంగాధర్, చందక్ రామదాస్, పి.మురళీ, కొండలరావు పాల్గొన్నారు.

ముక్కామలలో లఘుచిత్రం

అంబాజీపేట, జనవ2: ముక్కామల వైరు బ్రిడ్జి వద్ద లఘుచిత్రాన్ని చిత్రీకరించారు. టెలివిజన్ యూనిట్ సభ్యులు, డైరక్టర్ శోభన్ ఆధ్వర్యంలో చిన్నారుల మనోభావాలు, విద్య, ఉన్నతస్థాయి గౌరవ విధానాలపై లఘుచిత్రాన్ని చిత్రీకరించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ప్రేమతో పాటు సమాజంలో తనకంటూ మంచి గౌరవం సంపాదించుకొనేందుకు అనుసరించాల్సిన అంశాలపై ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామన్నారు.

5న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు జాబ్ మేళా

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ చొరవతో ఈనెల 5వ తేదీన నన్నయ యూనివర్సిటీలో ఎస్సీ, ఎ స్టీ నిరుద్యోగుల కోసం ప్రత్యేక జాబ్‌మేళను నిర్వహిస్తున్నారని షెడ్యూల్ కులా ల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అ ధ్యక్షుడు తాళ్ళూరి బాబూరాజేంద్రప్రసాద్ అన్నారు. రాజమహేంద్రవరం అంబేద్కర్ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు వికాస్‌తో సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్‌మేళ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో 30 కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని, 10, ఇం టర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ కోర్సులు పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

సమస్యల సుడిగుండంలో ప్రజలు



ప్రతాప్‌నగర్‌లో కరెంట్ ఆఫీస్‌కెళ్లే మార్గంలో డంపర్ పక్కన రోడ్డుపై దర్శనమిస్తున్న చెత్త, వ్యర్థాలు

అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ
శిథిలావస్థకు చేరిన డ్రైనేజీలతో ఇక్కట్లు
రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు
ఇదీ 44వ డివిజన్ దుస్థితి

సర్పవరం జంక్షన్ (కాకినాడ), జనవరి 2: కాకినాడ 44వ డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ లోపించడంతో అపా రిశుధ్యం విలయ తాండవం చేస్తోంది. మరోపక్క పూర్వం నిర్మించిన డ్రైనేజీలు శిథిలావస్థకు చేరడంతో డ్రైనేజీ అంచులు పగలిపోయాయి. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో, మురుగు నీరు వెదజల్లుతోన్న దుర్గంధపూరిత దుర్వాసనతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.

అస్తవ్యస్తం పారిశుధ్య నిర్వహణతో ఇక్కట్లు

కాకినాడ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలో సుమారు సుమారు 5,500 మంది జనాభా నివసిస్తున్నారు. మల్లయ్య అగ్రహారం, జవహర్ ఆలీ వీధి, ప్రతాప్‌నగర్, ట్రెజరీ కాలనీ, వాటర్ ట్యాంకు ముందు, వెనకాల వీధులు, రామాలయం, రెడ్‌క్రాస్ వీధి, టీచర్స్ కాలనీకెళ్లే వీధుల్లో నుంచి పారిశుధ్య సిబ్బంది నిత్యం సుమారు 2 నుంచి 2.50 టన్నుల మేర చెత్త సేకరిస్తూంటారు. వీధుల్లో సేకరించిన చెత్తను పలు కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన డంపర్లలో పోగుచేసి, డంపర్ నిండిపోయిన తర్వాత డంపింగ్ యార్డుకి తరలించాలి. అయితే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ లోపించడంతో వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తీసుకొచ్చి డంపర్లలో వేయకుండా రోడ్ల పక్కనే వేయడంతో గాలికి ప్లాస్టిక్ వ్యర్థా లు ఎగిరొచ్చి మీదపడటంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పందులు, ఆవు లు వచ్చి డంపర్ పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను పాడుచేయడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు.



రెడ్‌క్రాస్‌కెళ్లే వీధిలో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు దృశ్యం

శిథిలావస్థకు చేరిన డ్రైనేజీలతో ఇక్కట్లు

డివిజన్ పరిధిలోని రెడ్‌క్రాస్, టీచర్స్ కాలనీకెళ్లే రహదారులు, మల్లయ్య అగ్రహారం వంటి పలు వీధుల్లో పూర్వం నిర్మించిన పలు డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకున్నాయి. డ్రైనేజీ అంచులకు కార్పొరేషన్ అధికారులు ఏళ్ల తరబడి మరమ్మతులు చేపట్టకపోవడంతో డ్రైనేజీలలోని మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోండటంతో నివాసితులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. పలుచోట్ల డ్రైనేజీలోని మురుగునీరు రోడ్లుపై ప్రవహిస్తూండటంతో మురుగునీరులో నుంచి నడచుకుంటూ పిల్లలు, విద్యార్థులు వెళ్లడంతో అంటురోగాలు, రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క డ్రైనేజీల్లోని మురుగునీరు ముందుకెళ్లే అవకాశం లేక నిల్వ ఉండిపోవడంతో దోమలు పెరిగిపోవడం, డ్రైనేజీల నుంచి వచ్చే దుర్వాసన భరించలేకున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. దోమల నివారణకు శానిటేషన్ అధికారులు ఫాగింగ్, బ్లీచింగ్ చల్లడం లేదని వాపోయారు. కనీసం వారానికోసారైనా ఫాగింగ్ చేస్తే దోమల బాధ నుంచి ఉపసమనం కలుగుతుందన్నారు. డివిజన్ పరిధిలో నెలకొన్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



డ్రైనేజీ సౌకర్యం లేని ఓ వీధి దృశ్యం



డెయిరీఫారం అపార్టుమెంట్ల ఏరియాలో మురుగునీరు

మూడు ప్రాంతాలు...

నూట అరవై ఒక్క బ్లాక్‌లు

ఇదీ 11వ డివిజన్ స్వరూపం
ఎక్కడ చూసినా చెత్తాచెదారం
శాశ్వత పారిశుధ్య సిబ్బంది కరవు



దుమ్ములపేట అపార్టుమెంట్లు

కాకినాడ అర్బన్, జనవరి 2: కాలు మోపడానికి కూడా ఖాళీ జాగా లేకుండా ఆవిర్భవించిన నగరంలోని 11వ డివిజన్ సదుపాయాల లేమితో కొట్టుమిట్టాడుతోంది. మూడు వేర్వేరు ప్రాంతాల్లో గల అపార్టుమెంట్లతో రూపుదిద్దుకున్న ఈ డివిజన్ ను అపారిశుధ్యం వెంటాడుతోంది. డెయిరీఫారం అపార్టుమెంట్లు, దుమ్ములపేట అపార్టుమెంట్లు, సాంబమూర్తినగర్ అపార్టుమెంట్లు కలిపి ఒక డివిజన్ గా విభజించారు. ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి పొంతన లేకుండా మూడు వైపులా విసిరేసినట్టు ఉండే ఈ డివిజన్ కు శాశ్వత పారిశుధ్య సిబ్బందిని కేటాయించలేదు. ఈ అపార్టుమెంట్ల ప్రాంతాల్లో కేవలం ట్రైసైకిల్ వర్కర్లు మాత్రమే చెత్తను తొలగిస్తున్నారు. అప్పుడప్పుడు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పెట్టినప్పుడు తప్పితే ఇక్కడి చెత్త కుప్పలు కదలవు. మూడు ప్రాంతాల్లోనూ కలిపి 161 బ్లాక్‌లలో ఒక్కో బ్లాక్‌కు 24 ఫ్లాట్‌లు ఉన్నాయి. దాదాపు 7600 మంది ఓటర్లు, 18వేల మంది జనాభా గల ఈ డివిజన్ గాలిలో ఉయ్యాలలా మిగిలింది. సాంబమూర్తినగర్ అపార్టుమెంట్లు 2006 సంవత్సరంలోను, డెయిరీఫారం అపార్లుమెంట్లు 2007 సంవత్సరంలోను, దుమ్ములపేట అపార్లుమెంట్లు 2009 సంవత్సరంలోను కేటాయించారు. డెయిరీఫారం ఏరియాలో 3180 ఫ్లాట్‌లు, దుమ్ములపేట ఏరియాలో 554 ఫ్లాట్‌లు, సాంబమూర్తినగర్ ఏరియాలో 192 ఫ్లాట్‌లు ఉన్నాయి. అత్యంత జన సమర్ధం గల ఈ అపారుమెంట్ల నుంచి వెలువడే వాడకం నీరు బయటకు పోయేందుకు అవుట్ లెట్‌లు నిర్మించలేదు. రోజువారీ వెలువడే చెత్తను ఒకచోట చేర్చి వాహనాల ద్వారా తరలించేందుకు బ్లాక్ స్పాట్‌లు లేవు. దీంతో బ్లాక్‌కు, బ్లాక్‌కు మధ్య నిర్మించిన లెట్రిన్ ట్యాంకుల చుట్టూ మురుగునీరు చేరి పందులు, దోమల బెడదతో ప్రజలు సతమతమవుతున్నారు. బ్లాక్‌లపైన నిర్మించిన వాడకం నీటి ట్యాంకులను నీటిని భూగర్భ సంప్‌ల నుంచి పంపింగ్ చేసేందుకు ఏర్పాటుచేసిన పీవీసీ పైప్‌ల లీకేజ్‌లతో నాచుపట్టి దుర్భరంగా మారాయి.

అదే విధంగా బ్లాక్‌ల మధ్య నిర్మించిన సిమెంట్ రోడ్లు చాలాచోట్ల గోతులమయంగా మారాయి. వెడల్పు, లోతు తక్కువగా డ్రైన్ లు నిర్మించడంతో ఎక్కడికక్కడ కూరుకుపోయి మురుగునీరు ప్రవహించడం లేదు. డెయిరీఫారం అపార్టుమెంట్ల మధ్య చాలాచోట్ల డ్రైన్ లు పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ అపార్టుమెంట్ల వెనుక నిర్మించిన వాడకం నీటి భూగర్భ సంప్ పందుల ఆవాసంగా మారింది. దుమ్ములపేట అపార్టుమెంట్లలో డ్రైన్ లో చెత్త పేరుకుపోయి దుర్గంధభరితంగా తయారయ్యాయి. సాంబమూర్తినగర్ అపార్టుమెంట్లలో పారిశుధ్య నిర్వహణ కాస్త మెరుగ్గానే జరుగుతోంది.



దుమ్ములపేట అపార్టుమెంట్ల వద్ద చెత్త కుప్పలు

పారిశుధ్య సిబ్బందిని కేటాయించడం లేదు..



నగరంలోనే అతి పెద్ద మురికివాడగా అపార్టుమెంట్ల ప్రాంతాలు తయారయ్యాయి. ఏమాత్రం పొంతన లేకుండా మూడు వేర్వేరు ప్రాంతాల్లో గల అపార్టుమెంట్లను కలిపి డివిజన్ గా ప్రకటించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతాలకు శాశ్వత పారిశుధ్య సిబ్బందిని కేటాయించలేదు. గృహ నిర్మాణ సంస్థ నిర్మించిన రోడ్లు, డ్రైన్ లు తప్ప ఈ పదేళ్ల కాలంలో ఎటువంటి అభివృద్ధి పనులూ జరగలేదు. మొత్తం డ్రైన్ లు శిథిలమై మురుగునీరు ప్రవహించడం లేదు. డ్రైన్ లు వెడల్పు చేసి నిర్మించాలని అధికారులను కోరినా కదలిక లేదు. ఈ బ్లాక్‌లలో మోటార్లు కాలిపోయినా రోజుల తరబడి మరమ్మతులు చేయట్లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే తమ డివిజన్ పట్ల జరుగుతున్న వివక్షతపై న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తా.

గద్దేపల్లి దానమ్మ, 11వ డివిజన్ కార్పొరేటర్

పొగతో వాహనదారుల అవస్థ

రౌతులపూడి, జనవరి2: గుమ్మరేగుల పంచాయతీ పరిధిలో రహదారి పక్కనే మంగళవారం చెత్తను తగలబెట్టారు దట్టమైన పొగ రావడంతో వాహనాలు కన్పించక ప్రజలు ఇబ్బంది పడ్డారు. బహిరంగ ప్రదేశంలో రహ దారి పక్కనే చెత్తను తగలబెట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. తహసీల్దార్ కార్యాలయం అతి సమీపంలోనే జరగడం గమనార్హం.



సమాచారం



వైసీపీ ప్రదర్శన

ఏలేశ్వరం,జనవరి 2: వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఏలేశ్వరంలో పార్టీ శ్రేణులు ప్రదర్శన చేశారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అలమండ చలమయ్య, పార్టీ కన్వీనర్ కాశపు నూకపతిరావుల నేతృ త్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని బాలాజీ చౌక్ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు.కౌన్సిలర్ సామంతుల సూర్యకుమార్, కర్రోతు గాంధీ, పాండ్రంకి అప్పారావు, తొండారపు రాం బాబు, వసంత మోహన్ , కూనపురెడ్డి సీతా రాం పాల్గొన్నారు.

యూనిఫామ్ పంపిణీ

శంఖవరం,జనవరి2: స్థానిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్‌ను సర్పంచ్ నక్కా అశ్వని అందజేశారు. కార్పొరేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బైరా రాంబాబు, పగడాల బాబ్జి, గుద్దటి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సీహెచ్.చంద్రయ్య, జి.నూకరాజు, వి.వి.పార్థసారధి పాల్గొన్నారు.

నేత్ర వైద్యపరీక్షలు

ప్రత్తిపాడు,జనవరి2 స్థానిక హైస్కూల్ మైదానంలో డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ప్రత్తిపాడు, ఏలేశ్వరం,రౌతు లపూడి. శంకవరం మండలాల నుంచి 524 మంది శిబిరానికి తరలి వచ్చారు. వీరికి రాజమహేంద్రవరం గౌతమీ నేత్రాలయా ఆసుపత్రి వైద్యులు రమేష్, శంకర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 20 మందిని ఆపరేషన్లకు ఎంపికచేసి రాజమహేంద్రవరం గౌతమీ నేత్రాలయ ఆసుపత్రికి తరలించారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు,జనవరి 2: కిర్లంపూడి మండలం కృష్ణవరంలో మంగళవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు జరిపారు. 25 కుండలు, 2 డ్రమ్ములలో సారా తయారీకి నిల్వ ఉంచిన 1650 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. సీఐ అరుణకుమారి, ఎస్ఐ ఎస్. నవీన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఎంసీఏ
జయశ్రీ	హలో

కత్తిపూడి:

సత్యనారాయణ	హలో

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	ఎంసీఏ





ఏలేశ్వరంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల, శంఖవరంలో రేషన్ కార్డులు అందజేస్తున్న దృశ్యం, దిగిశివాడలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్

నూరుశాతం అభివృద్ధి టీడీపీ లక్ష్యం

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే వరుపుల

ఏలేశ్వరం,జనవరి 2:ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా రాష్ట్రంలో నూరు శాతం అభివృద్ధి సాధించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. మంగళవారం ప్రత్యేక అధికారులు ఎం.జ్యోతి, ఎ.రాధాకృష్ణారావు, ఎంపీడీవో డి.రత్నకుమారి,మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబుల నేతృత్వంలో మర్రి వీడు,జె.అన్నవరం గ్రామాలు, పట్టణంలోని 1,20వ మున్సిపల్ వార్డులో జన్మభూమి-మన ఊరు సభలను నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, మర్రివీడు సర్పంచ్ ఓలపల్లి సుజాత, జె.అన్నవరం సర్పంచ్ శారదల అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలకు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే వివరించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా చెక్కును పంపిణీ చేశారు. ఏలేరు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రైతుల కష్టాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పైల సత్య నారాయణ, మలకల వేణు, ముత్యాల నారాయణ పాల్గొన్నారు.

రూ.కోటి 80 లక్షలతో వాకపల్లి రహదారి అభివృద్ధి

ప్రత్తిపాడు,జనవరి2: వాకపల్లి పోతులూరు శాంతాశ్రమం రహదారికి రూ.కోటి 80లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తెలిపారు. మండలంలోని వాకపల్లిలో సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే వరుపుల, ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి, ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ప్రత్యేక అధికారులు ఎం. జ్యోతి, కె.వెంకటేశ్వరరావు, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గొంతిన సురేష్, ఎంపీటీసీ సభ్యులు పంచాది వీరబాబు, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎస్.వి.చలం ,ఏపీవో కొండలరావు, ఏవో రాజేష్‌లు పాల్గొన్నారు. గర్భిణులకు పోతులూరులో సర్పంచ్ పంచాది సూర్యాకాంతం, వాకపల్లిలో ఎమ్మెల్యే వరుపుల ఎమ్మెల్సీలు శ్రీమంతాలు నిర్వహించారు. చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. యూజేపురంలో సర్పంచ్ వోటికూరి కృష్ణవేణి అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. ఎంపీటీసీ సభ్యులు వట్టి కూళ్ల కృష్ణ, సత్యన్నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

శంఖవరం,జనవరి2:సుస్థిర అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బద్దిమణి, జడ్పీటీసీ సభ్యులు బచ్చల గంగ అన్నారు. మంగళవారం మండలంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గోపికుమార్, సర్పంచ్ చాగంటి బేబి, బద్ది రామారావు. చిన్నా, వెంకటరత్నం, ఎంపీ డీవో మల్లపురెడ్డి శ్రీను, తహశీల్దారు సుజాత తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



వాకపల్లిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రౌతులపూడి, జనవరి 2: సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జన్మభూమి సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకా ధికారి ఎం. శ్రీనివాస్ అన్నారు. గంగవరం, దిగిశివాడలోని పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి సభలు నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక లను పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కర రావు, జడ్పీటీసీ సభ్యుడు చెన్నాడ సత్తిబాబు, తహసీల్దార్ ఎం.సావిత్రి, ఈవో పీఆర్డీ కిషోర్, రమణికుమారి, శ్రీదేవి, ఎంఈవో ఎస్వీ నాయు డు, బుజ్జీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

'సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి'

ఏలేశ్వరం,జనవరి2: సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సిరిపురం శ్రీ గీతా ఆశ్రమ పీఠాధిపతులు పర బ్రహ్మానంద భారతస్వామి, దయానంద భారత స్వాములు అన్నారు. పుష్యమాసం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సిరిపురం శ్రీ గీతా ఆశ్రమంలో ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ప్రతీ ఒక్కరు కొంత సమ యాన్ని దైవ అనుగ్రహానికి కేటాయించాలన్నారు. ఆధ్యాత్మికతను అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం భగవద్గీత పారాయణం, భజనలు చేశారు. లక్ష్మీనరసాపురం ఆశ్రమ పీఠాధిపతి సూర్యానందగిరి స్వామి, ఆశ్రమ కార్యదర్శి తిరుపతిరావు, భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లపు సూర్యనారాయణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధులు కోటేశ్వరరావు, పొలమూరి పెద కాపు, ధర్మ రాజు, రాసంశెట్టి రాజా పాల్గొన్నారు.



సిరిపురంలో మాట్లాడుతున్న ఆశ్రమపీఠాధిపతులు

స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందాలి

ప్రత్తిపాడు,జనవరి2: స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ మత్సర్ల నాగలక్ష్మి కోరారు. రాజమహేంద్రవరం ఆంధ్రాబ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం ఆంధ్రాబ్యాంకు పర్యవేక్షణలో గ్రామంలోని 42 మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణలో పాల్గొన్న వారికి మంగళవారం స్థానిక రాజగోపాలస్వామి ఆలయంలో సర్పంచ్ నాగలక్ష్మి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు.. స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంచాలకులు సుబ్బరాజు, మేనేజర్ పిప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణవేణి, పి.గంగాధర్‌రావు ,కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు ధృవీకరణ పత్రాలు అందిస్తున్న దృశ్యం

వాకపల్లిలో సిమెంట్ రహదారుల ప్రారంభం



వాకపల్లిలో సిమెంట్ రహదారిని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు,జనవరి2: మండలంలోని వాకపల్లిలో రూ.13 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీభవనం, సిమెంట్ రహదారులను మంగళవారం ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అల్లూరి లక్ష్మీశివకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ కన్నబాబు ఎంపీటీసీ సభ్యుడు పంచాది వీరబాబు, ఎంపీపీ బత్తుల లోవకుమారి నాగార్జున, టీడీపీ నాయకులు గొంతిన సురేష్,పురందాసు బాబూరావు అప్పలరాజు,చినబాబు, ప్రత్యేక అధికారులు ఎం.జ్యోతి వెంకటేశ్వరరావు తహసీల్దారు నాగమల్లేశ్వరరావు ఎంపీడీవో చలం తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం

నియోజకవర్గం

పాదగయలో ఉత్తర ద్వార దర్శనం



పిఠాపురం, జనవరి 2: త్రిశస్సకోటి పౌర్ణమిని పురస్కరించుకుని ప్రతీఏటా పాదగయ కుక్కుటేశ్వరస్వామి ఆలయ ఉత్తర ద్వారాన్ని తెరుస్తారు. ఈ ద్వారం గుండా భక్తులు ప్రవేశించి మంగళవారం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. పౌర్ణమిని పురస్కరించుకుని శాంతి కల్యాణం జరిగింది. కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొండేపూడి ప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు జన్మభూమి జరిగే గ్రామాలివే..

కొత్తపల్లి, జనవరి 2: మండలంలోని శ్రీరాంపురం, అమరవల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి సభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీరాంపురంలో ఉదయం 9గంటలకు, అమరవల్లిలో 11.30గంటలకు సభలు జరుగుతాయని ఎంపీడీవో నారాయణమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తారని, లబ్ధిదారులు వచ్చి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తపల్లిలో అప్రకటిత విద్యుత్ కోత

కొత్తపల్లి, జనవరి 2: మండలంలో అప్రకటిత విద్యుత్ కోత విధిస్తున్నారు. సరఫరా నిలిచిపోయిందని వివరాలు తెలుసుకునేందుకు ఫ్యూజ్ఆఫ్‌కాల్ ఆఫీసుకు ఫోన్ చేసినా ఎప్పుడూ బిజీగా ఉంటోందని వినియోగదారులు వాపోతున్నారు. చాలాసార్లు ప్రయత్నించగా పై నుంచి కోత ఉందని సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో వినియోగదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. చలికాలం దోమలు విజృంభించడంతో రాత్రివేళల్లో ఫ్యాన్లు కచ్చితంగా వేసుకుతీరాల్సిందే. అయితే విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు విద్యుత్ కోత విషయంలో సరైన సమాధానం చెప్పకపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. చలికాలంలో గంటల తరబడి సరఫరా

రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

పిఠాపురం, జనవరి 2: పాదగయ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానిక ఆదర్శ స్కూలు బస్సు సామర్లకోట రోడ్డు నుంచి పట్టణంలోకి వస్తూ మోటారు సైకిలుపై వస్తున్న కుమారపురం గ్రామానికి చెందిన రెడ్డి అప్పారావును ఢీకొంది. గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్ఐ శోభన్‌కుమార్ తెలిపారు.



స్కూల్‌బస్, మోటార్ సైకిల్ ఢీకొన్న దృశ్యం

● సినిమా గైడ్

పిఠాపురం:

అన్నపూర్ణ	ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)
వెంకటేశ్వర	ఇ ఈ
శివదుర్గ	మాతంగి
శ్రీసత్యా	c/o సూర్య



పిఠాపురం పట్టణంలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్మ



20వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో ఇరువర్గాల మధ్య జరుగుతున్న వాగ్వివాదం



గొల్లప్రోలులో 1,2 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న నగరపంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం

సంతృప్తి కలిగేలా కార్యక్రమాలు

జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, జనవరి 2: ప్రజలకు పూర్తిస్థాయిలో సంతృప్తి కలిగించే విధంగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పట్టణంలోని 20, 21 వార్డుల్లో మంగళవారం జరిగిన జన్మభూమి సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరుతున్నాయా, వారికి ఏయే సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటిని సత్వరం పరిష్కరించేందుకే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజల నుంచి ప్రతీ వినతి, ఫిర్యాదుకు రసీదు ఇస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు నిర్వహిస్తోందని చెప్పారు. 20, 21వార్డుల్లో జన్మభూమి సభల్లో 9, 10 తరగతి విద్యార్థులకు చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన ఉపకార వేతనాల మంజూరు ఉత్తర్వులను తీసుకురాకపోవడంతో మెప్మా సిబ్బంది, అధికారులపై ఎమ్మెల్యే వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదేశాలను పాటించరా అంటూ మండిపడ్డారు. జన్మభూమి సభలో ఈ మంజూరు ఉత్తర్వులను అందజేయాలని స్పష్టం చేశారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల నివేదిక ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం 15, 23వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఆయా సభల్లో మునిసిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, వైస్ చైర్మన్ పిల్లి చిన్నా, కమిషనర్ ఎం.రామ్మోహన్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్డెం భాస్కరరావు, అర్బన్ సొసైటీ చైర్మన్ దేవరపల్లి రామారావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జన్మభూమి సభలో వాగ్వివాదం..ఉద్రిక్తత

పిఠాపురం, జనవరి 2: పట్టణంలోని 20వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో వివాదం చోటుచేసుకుంది. రెండువర్గాల మధ్య వాగ్వివాదం జరిగి తోపులాటకు దిగగా పోలీసులు నియంత్రించారు. మంగళవారం ఉదయం సభ ప్రారంభం కాగానే వార్డులో జన్మభూమి కమిటీ సభ్యులు ఎవరో తెలియట్లేదని, తమకు కార్యక్రమాల గురించి చెప్పడం లేదంటూ లోవరాజు తదితరులు అధికారులను ప్రశ్నించారు. దీనివల్ల అర్హులకు సంక్షేమ పథకాలు అందట్లేదన్నారు. ఈ సమయంలో మరికొందరు దీనిపై అభ్యంతరం తెలిపారు. అందరకూ తెలిపే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో కౌన్సిలరు కోళ్ల సావిత్రి, బంగారుబాబు మద్దతుదారులు, లోవరాజు తదితరుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఒక సమయంలో తోపులాటకు దిగారు. పోలీసులు కలుగజేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వార్డులో రెండు వర్గాల నాయకుల మధ్య గతం నుంచి ఉన్న విభేదాల నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్టు భావిస్తున్నారు.

ప్రాధాన్యక్రమంలో సమస్యల పరిష్కారం

గొల్లప్రోలు, జనవరి 2: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తున్నామని గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం తెలిపారు. పట్టణంలోని 1, 2 వార్డుల్లో మంగళవారం జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించామన్నారు. పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ గొల్లప్రోలు పట్టణాభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పడాల రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదేపల్లి వినీల్‌వర్మ, టీడీపీ జిల్లా అధికారప్రతినిధి జ్యోతుల భీముడు, పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, నీటి సంఘం అధ్యక్షుడు కడారి బాబ్జీ, ఎస్సీ కార్పొరేషన్ ఈవో డాక్టర్ కిషోర్, నగర పంచాయతీ ఏఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



గొల్లప్రోలు మండలం దుర్గాడలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ

మొదటి విడతలో ఇచ్చినా పరిష్కరించలేదు

శ్మశానానికి దారి లేదని, అంతిమ సంస్కారాలకు పార్థివదేహాలకు తీసుకువచ్చే సమయంలో ఇబ్బంది పడుతున్నామని పూర్వ పంచాయతీ సభ్యుడు నేకూరి ప్రసాద్, తాతపూడి సాల్మన్‌రాజు, పలువురు మహిళలు తెలిపారు. వారంతా జన్మభూమి సభకు వచ్చి తమ ఇబ్బందులను ఏకరవు పెట్టారు. మొదటి విడత జన్మభూమిలో శ్మశానవాటిక అభివృద్ధి కోసం దరఖాస్తు ఇచ్చామని, ఇప్పటికీ అది పరిష్కారం కాలేదన్నారు. డ్రైన్ నిర్మించినా వాలు సరిగా లేకపోవడంతో నీరు బయటకు వెళ్లట్లేదని, కాలువలోని నీరు వెనక్కి వచ్చి ఎస్సీ కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని వారు వివరించారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ చైర్మన్ మాణిక్యం తెలిపారు. సాయంత్రం 3,4 వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. సామూహిక సీమంతాలు నిర్వహించారు.

సంక్షేమ పథకాల అమలే ధ్యేయం

రమణక్కపేట/నాగులాపల్లి (కొత్తపల్లి), జనవరి 2: ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన రమణక్కపేటలో 'జన్మభూమి-మా ఊరు' ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి అన్నారు. నాగులాపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎంపీపీ పిర్ల సత్యవతి, వైస్ ఎంపీపీ అనిశెట్టి సత్యానందరెడ్డి, జడ్పీటీసీ బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి, తహసీల్దార్ కర్నీడి రత్నకుమారి ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే వర్మ పంపిణీ చేశారు. సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



నాగులాపల్లిలో జన్మభూమి ప్రతిజ్ఞచేస్తున్న నేతలు, అధికారులు

టీడీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

గొల్లప్రోలు రూరల్, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని టీడీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో మంగళవారం సాయంత్రం జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా దుర్గాడను అన్ని విధాల అభివృద్ధి చేశామని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు గునపాలు, జాబ్‌కార్డులు, చంద్రన్న బీమా పథకంలో ఉపకార వేతనాలను అందజేశారు. సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోయ డ్యాన్సులు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మీరాంబాబు, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎంపీడీవో విజయథామస్, నాయకులు ఉమ్మిడి గోపాలకృష్ణ, తూము బాబు, కొమ్మూరి కృష్ణ, సాయిరాజు, తహసీల్దారు వై.జయ, ఎంపీడీవో విజయథామస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ క్లైయిమ్‌లు తక్షణం విడుదల చేయాలి

పిఠాపురం, జనవరి 2: భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు నుంచి రావాల్సిన పెండింగ్ క్లైయిమ్‌లను తక్షణం విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొయ్యల రమణ, డేగల సత్తిబాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం మోరుకుర్తి సూరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సిన నిధులను ఇతర పథకాలకు దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. దీనివలన కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అనంతరం సంఘ సీనియర్ నాయకులు అడబాల రాము, దంట్ల రామకృష్ణ, దాసరి చిన్నారావులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కరణం విశ్వనాథం, పప్పుల వీరబాబు, కరణం శ్రీను, సుంకర సత్తిబాబు, ఉమ్మిడి గోవిందు, చెల్లూరి త్రిమూర్తులు, దంట్ల నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, పెద్దింటి కృప, మోరుకుర్తి సత్తిబాబు పాల్గొన్నారు.

'అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

పిఠాపురం రూరల్, జనవరి 2: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వర్మ అన్నారు. బి.ప్రత్తిపాడు, విరవ గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. అనంతరం చంద్రన్న బీమా ద్వారా విద్యార్థులకు ఉపకారవేతనాలు, ఉపాధి కూలీలకు గునపాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీలు ముంజవరపు విజయలత, బర్ల అప్పారావు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు సకుమళ్ల గంగాధర్, ప్రత్యేకాధికారి, వ్యవసాయశాఖ ఏడీ జీవీ పద్మశ్రీ, తహసీల్దార్ బి.సుగుణ, ఎంపీడీవో కేఎస్ఎస్ సుబ్బారావు పాల్గొన్నారు. భోగాపురంలో హేబిటేషన్ అధికారి, హైస్కూలు హెచ్ఎం కె.వెంకటజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు అల్లుమల్లు ధనలక్ష్మి, ఈవోపీ ఆర్డీ సాగర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రి వైద్య సేవల నిలిపివేత

రామచంద్రపురం, జనవరి 2 : నేషనల్ మెడికల్ బిల్లుకు వ్యతిరేకంగా ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు వైద్య సేవలను నిలిపివేశారు. మంగళవారం ఉదయం 6నుంచి సాయంత్రం 6గం. వరకూ సేవలను నిలిపి నిరసన తెలిపారు. ప్రయివేటు మెడికల్ కళాశాలలకు అనుకూలంగా, దేశంలో చదివిన వారు ప్రాక్టీస్‌కు పరీక్ష రాయాలని, ఇతర దేశాలో చదివినవారు పరీక్ష రాయకుండానే ఇక్కడ ప్రాక్టీస్ చేసుకునేలా బిల్లును రూపొందించారన్నారు. బిల్లును సవరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పీ వెంకటరత్నం, కార్యదర్శి జీ జానకిరామయ్యచౌదరి డిమాండ్ చేశారు.

సంక్షిప్తంగా..



యర్రపోతవరంలో నవరత్నాల కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ బోస్

నవరత్నాలతో సమగ్రాభివృద్ధి

» ఎమ్మెల్సీ బోస్

కె.గంగవరం, జనవరి 2: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలు పథకాలు అమలులోకి వస్తాయి. సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మంగళవారం ఆయన యర్రపోతవరంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటిం టింకీ తిరిగి నవరత్నాల కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ వాసంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వట్టికూటి సూర్యచంద్రరాజశేఖర్, పంపన సుబ్బారావు, కొప్పిశెట్టి వీరభద్రరావు, మాగాపు అమ్మిరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్షపత్రి పూజ



స్వామికి అభిషేకాలుచేస్తున్న భక్తులు

రామచంద్రపురం, జనవరి 2: స్థానిక అగస్త్యేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామికి వెంటూరు మాస శివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో లక్షపత్రిపూజ, కుంకుమార్చన, సూర్యనమస్కారాలు, లింగార్చన, మహన్యాస అభిషేకాలను నిర్వహించారు. పూజలలో కొండేపూడి జోగన్న, తటవర్తి రామవరాజు, వాడ్రేవు సాయిప్రసాద్ పాల్గొన్నారు.

» వైభవంగా పల్లకీ సేవ



స్వామిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

హౌసింగ్‌బోర్డులోని గోవిందక్షేత్రంలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైభవంగా స్వామివారి పల్లకీసేవ జరిగింది. మంగళవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా స్వామికి ఆలయ ధర్మకర్త చిలుకూరి వీరవెంకటసత్యనారాయణ, జయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలను చేశారు.

నియోజకవర్గానికి భారీ ప్రాజెక్టులు

» రూ.180 కోట్లతో వాటర్ గ్రిడ్

» రూ.25 కోట్లతో బీసీ గురుకుల పాఠశాల

» 'జన్మభూమి'లో ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు

ద్రాక్షారామ, జనవరి 2 : రామచంద్రపురం నియోజకవర్గానికి రూ 180 కోట్లతో వాటర్ గ్రిడ్, రూ 25 కోట్ల బీసీ గురుకుల పాఠశాల మంజూరు కానున్నట్లు ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ప్రకటించారు. మంగళవారం రామచంద్రపురం మండలం ఆదివారపుపేటలో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు మాట్లాడారు. నియోజక వర్గంలో కాజులూరు, కె.గంగవరం, రామచంద్రపురం మండలాల్లో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీరు అందించే 180 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మాణానికి, కాపవరంలో రూ.25 కోట్లతో బీసీ గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఖరారు చేసి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఎన్నికలకు ముందే ఇవి మంజూరు వుతాయన్నారు. ఆదివారపుపేటలో ఎస్సీ గురుకుల పాఠశాలకు రూ.15 కోట్లతో నిర్మాణం జరుగుతుందని, నిధులు సరిపడక పోవడంతో మరో రూ.5 కోట్లు మంజూరు చేయించామన్నారు. దళితుల గురించి మాట్లాడే మాజీ మంత్రి బోస్ తాను సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా ఉండికూడా ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేయాలని తలంపు రాలేదని విమర్శించారు. బీసీ వర్గానికి చెందిన ఆయన బీసీ కులస్థులను ఓటు బ్యాంకుగా చూశారే తప్ప వారి సంక్షేమానికి ఏమీ చేయలేదని తాను బీసీలకు గురుకుల పాఠశాల నిర్మాణం చేయిస్తానని ప్రకటించారు.

» రూ.61 లక్షల నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు

రామచంద్రపురం మండలం ఆదివారపుపేటలో మంగళవారం రూ 61 లక్షలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ప్రారంభించారు. ఆదివారపుపేటలో రూ 46 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, జగన్నాయకులపాలెం పంచాయతీ పరిధిలో రూ 16 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ఎమ్మెల్యే తోట ప్రారంభించారు. అదే విధంగా రూ 5 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ పాఠశాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తోట మాట్లాడుతూ ఆదివారపుపేట ఏరుపల్లి, ఆదివారపు పేట తాళ్లపొలం రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, సర్పంచ్ గుత్తి శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి పార్థసారధి, చేనేత శాఖ డీవో ఆనందకుమార్, తహసీల్దార్ వైద్యనాద శర్మ, ఈవో పీఆర్డీ ఎం.రామకృష్ణారెడ్డి, జగన్నాయకులపాలెం సర్పంచ్ బీర వీరవెంకట సత్యనారాయణ, ఉప సర్పంచ్ చవ్వాకుల సూర్యభాస్కరరావు, పీఆర్ ఏఈ నాగేశ్వరరావు, ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

» ఓదూరులో రొయ్యల చెరువుల తవ్వకం ఆపాలని ఆందోళన

మండలం ఓదూరులో మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో రొయ్యలచెరువుల తవ్వకం ఆపాలని కొంతమంది ఆందోళనకు దిగారు. గ్రామ సభ ప్రారంభం అనంతరం రొయ్యల చెరువుల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు వింజమళ్ల శ్రీనివాస్, రొక్కాల చంద్రశేఖర్, తాతపూడి బల భద్రరాజు, యర్ర మల్లేశ్వరరావు, శివ శంకర్ తదితరులు గ్రామ సభలో అధికారులను ప్రశ్నించారు. రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఉన్నత అధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో, ప్రత్యేకాధికారి పార్థసారధి చెప్పినప్పటికీ ఆందోళనకు దిగడంతో పోలీసులు జోక్యం చేసుకుని అదుపులోనికి తీసుకునే ప్రయత్నం చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. చివరకు రొయ్యల చెరువుల తవ్వకం ఆపాలని అధికారులకు వినతి పత్రం అందించారు. ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, సర్పంచ్ కొండేపూడి జానకి రామయ్య, ఆర్‌వి పద్మనాభం, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అన్నాయిపేటలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ పొట్టిపోతుల రామకృష్ణ, ఎంపీటీసీ శాకా బాబి, ఇన్‌చార్జి తహసీల్దార్ వైద్యనాథ శర్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ఆదివారపుపేటలో అంగన్ వాడీ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేతోట

» సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

కాజులూరు, జనవరి 2: స్థానిక సమస్యల సంపూర్ణ పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన జన్మభూమి-మన ఊరు కార్యక్రమం దోహదపడుతుందని రామచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. కాజులూరు మండలం తనుకువాడ, శలపాక, గొల్లపాలెం, తర్లంపూడి గ్రామాల్లో అధికారులు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపాలెంలో జరిగిన కార్యక్రమానికి రామచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ముఖ్యాతిథిగా హాజరయ్యారు. స్థానిక వాడల్లో పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే ఆరాతీశారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులకు ఏకేపీ ద్వారా ప్రకటించే స్కాలర్‌షిప్‌లతో పాటూ కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీఓ రాజ్‌కుమార్, స్థానిక సర్పంచ్ వడ్డీ సత్యవతి,వెంకటరమణ(కొండబాబు), ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, జడ్పీటీసీ యాళ్ల సూర్యప్రకాష్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పోతురాజు భీమారావు, ఎంపీడీఓ నరసారావు, తహసీల్దార్ ఎస్ పోతురాజు, మండల ప్రత్యేకాధికారి మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

» అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యాలు

రామచంద్రపురం, జనవరి 2 : అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా పారదర్శకతతోకూడిన పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్నారని ఆర్డీవో ఎన్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన మూడవ వార్డు జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మున్సిపల్ ఛైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు మాట్లాడుతూ పురపాలకసంఘ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లను అందజేస్తామని, పేదవాడి సొంతింటి కల నెరవేరనుందని ఆయన చెప్పారు. మున్సిపల్ కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని, పురఫాన్‌ను వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం చంద్రన్న కానుకలను అందజేశారు. పలు శాఖలకు చెందిన అధికారులు అభివృద్ధి, సంక్షేమపథకాలను వివరించారు. 1,2, 3 వార్డులలో జరిగిన ఈసభలకు ఆయా వార్డు కౌన్సిలర్లు చింతపల్లి వెంకట్రావు, పలివెల సీతామహాలక్ష్మి, మామిడి మంగరాణిలు అధ్యక్షత వహించగా టీడీపీ సీనియర్ నాయకుడు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొమరిన వీర్రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, టీడీపీ నాయకులు తోట బాబులు, పెంటపాటి శ్రీనివాస్, పోతంశెట్టి గోపాలకృష్ణ, కంచుమర్తి బాబూరావు, కలిదిండి సూరిబాబు, పలివెల వెంకటరమణ, పదం మూర్తి, పిట్టా నాని, కౌన్సిలర్లు కొండపల్లి విశ్వతేజ, పసుపులేటి సత్తిబాబు, పాఠశాలల కోఆర్డినేటర్ బి శివరామకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సుందరపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోట

» అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


గ్రామసభలలో కొత్తూరు, స్టీల్‌వెల్‌పేట, పిల్లావారి మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పిల్లావారి స్కూల్ విద్యార్థి ఎలుగుబంట్ల హరీష్ హరిదాసు వేషధారణలో, చేతులు పరిశుభ్రతపై విద్యార్థుల సందేశాత్మకంగా నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. తొలిసారిగా గ్రామసభలలో ప్రారంభించిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు సభలలో పాల్గొన్న అధికారులను, ప్రజలను ఉత్సాహపరిచాయి. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఎంఏఆర్ సంధ్యావళి, కాదా శ్రీరాములు, సీహెచ్ శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

» ప్రజల వద్దకు పాలన తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే


కె.గంగవరం, జనవరి 2: ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించి సుపరిపాలన అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఆయన సుందరపల్లి, కోటిపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాలను ప్రారంభించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. సుందరపల్లిలో రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించారు. కోటిపల్లిలో సీజనల్ హస్టల్‌ను, డిజిటల్ తరగతి గదిని ప్రాంభించారు. చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు.

» ట్రాక్టరు నడిపిన ఎమ్మెల్యే తోట:


సుందరపల్లిలో రైతు రథం పథకంలో మంజూరైన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు నడిపి అభిమానులను ఉత్సాహపరిచారు. గ్రామంలో రైతు రథం పథకంలో ట్రాక్టర్లు పొందిన అడపా వెంకట్రావు, సలాది ఆంజనేయులు, అడపా సూరిబాబులతో ఎమ్మెల్యే తోట మాట్లాడుతూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యండగండి, కూళ్ళ గ్రామాల్లోనూ జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జన్మభూమి ప్రత్యేకాధికారి కిశోర్, ఎంపీడీవో డివిఎల్ఎన్ శాస్త్రి, తహసీల్దార్ కె.జె.ప్రకాష్‌బాబు, జడ్పీటీసీ సభ్యుడు మేడిశెట్టి రవికుమార్, ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, ఆయాగ్రామాల సర్పంచ్‌లు కర్రి నాగవేణిచిట్టిబాబు, అడపా రామలక్ష్మీదేవి నారాయణస్వామి, పెంకే సీతారత్నం రామకృష్ణ, చిట్టూరి వెంకట్రామయ్య, ఎంపీటీసీ సభ్యులు కోటిపల్లి కృష్ణ, రవ్వా భూషణం, కస్సె రాతడల్లీ, పార్టీ సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న(రేవుశ్రీను), అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఆర్డీవో రాజశేఖర్



గొల్లపాలెంలో జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట



రామచంద్రపురంలో చేతుల పరిశుభ్రతపై ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

రాజానగరం
నియోజకవర్గం
ఆంధ్రజ్యోతి 4
తూర్పుగోదావరి • బుధవారం 3 జనవరి 2018
www.andhrajyothy.com

విద్యా సమాచారంతో నివేదికలు రూపొందించాలి

దివాన్‌చెరువు, జనవరి 2: పాఠశాలకు సంబంధించిన విద్యా సమాచారం నివేదికలను రూపొందించి అందజేయాలని దివాన్‌చెరువు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం, దివాన్‌చెరువు గ్రామ నోడల్ అధికారి సత్య శ్రీదేవీ కోరారు. దివాన్‌చెరువు పంచాయతీ పరిధిలోని దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం, రఘునాదపురం గ్రామాల ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో మంగళవారం దివాన్‌చెరువు గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టిన కార్యక్రమాలు, తదితర విద్యా సంబంధిత విషయాలతో నివేదికలను తయారు చేయాలని సూచించారు.

విద్యా ప్రగతికి సమాచార సాధకులు

» పాఠశాల ప్రధానోపాధ్యాయులే గ్రామ నోడల్ అధికారులు
» మండలంలో 25 మంది నియామకం

దివాన్‌చెరువు, జనవరి 2: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో విద్యా సమాచారం అందించే నిమిత్తం గ్రామనోడల్ అధికారులను తాజాగా నియమించింది. ఆయా పంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులే గ్రామ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు. మండలంలో ఈ విధంగా 25 మంది ప్రధానోపాధ్యాయులను గ్రామ నోడల్ అధికారులుగా నియమించినట్టు సమాచారం. ఒకే పంచాయతీ పరిధిలో ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలుంటే ఉన్నత పాఠశాల హెచ్ఎం, నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. యూపీ, ప్రాథమిక పాఠశాలలు వుంటే యుపీ పాఠశాల హెచ్ఎం, ప్రాథమిక పాఠశాలలు మాత్రమే ఉంటే ఆ పాఠశాల హెచ్ఎం, గ్రామ నోడల్ అధికారిగా నివేదికలు జన్మభూమి-మా ఊరు గ్రామసభకు సమర్పిస్తారు.

గత మూడేళ్లగా ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు పాఠశాల విద్యార్థులకు విడుదలైన వివిధ పథకాలకు సంబంధించి ఉపకార వేతనాలు, 10వ తరగతిలో సాధించిన ఫలితాలు ప్రగతి, ఏకరూప దుస్తులు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యం, ఓడిఎఫ్ వంటి అంశాలను నివేదికల్లో పేర్కొంటారు. అయితే గతంలో జన్మభూమి గ్రామసభలు జరిగిన సందర్భాల్లో సైతం పాఠశాలల విద్యానివేదికలను సమర్పించేవారమని, ఉపాధ్యాయ వర్గాలు తెలిపాయి. అదే సందర్భాల్లో పాఠశాల అవసరాలు కూడా తెలియజేసేవారమన్నారు. అయితే పంచాయతీ పరిధిలోని పాఠశాలలన్నింటినీ కలిపి విద్యా ప్రగతి విషయమై ప్రధానోపాధ్యాయులను గ్రామ నోడల్ అధికారులుగా నియమించడం ఇదే తొలిసారన్నారు. ఈ విషయమై ఎంఈవో జే ఝాన్సీరాణిని ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిమిత్తం పంచాయతీకి ఒకరు వంతున 25 మంది ప్రధానోపాధ్యాయులను గ్రామ నోడల్ అధికారులుగా నియమించామన్నారు. ఆయా గ్రామాల సంబంధించిన విద్యా ప్రగతి నివేదికను జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు వారు సమర్పిస్తారని తెలిపారు.

కొనసాగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలు





ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలు కొనసాగుతున్నా యి. నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్తంగా టాప్‌టెన్‌లో స్థానం సంపాదించేందుకు అధికారులు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తడి, పొడి చెత్త సేకరణపై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల భాగస్వామ్యంతో విద్యార్థులచే అవగాహ నా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. స్థానిక దానవాయిపేటలోని శ్రీఆదర్శ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీని ఆ స్కూల్ కరస్పాండెంట్ మేడపాటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. తొలుతగా విద్యార్థులు స్కూల్ ప్రాంగణాన్ని శుభ్రంచేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి, వ్యాధులకు దూరంగా ఉండం డి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.రమాదేవి, డైరెక్టర్ ఆదిరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

300 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరంలో 300మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. స్థానిక 49వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన నేమాలి వేణు శ్రీవాస్‌తో సహ 300మంది వైసీపీ కార్యకర్తలు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు నివాసంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా టీడీపీలోకి రావడానికి ఆ పార్టీ యువనాయకుడు ఆదిరెడ్డి వాసు కృషిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పేదలకున్యాయం చేయడం, అర్హులకు పథకాలు అందించడం వంటి వాటిని పరిశీలించి తమ పార్టీ పట్ల ఆకర్షితులై నేమాలి శ్రీనివాస్, నేమాలి వేణులు మరొక 300మంది టీడీపీలోకి వచ్చారన్నారు. వారందరికీ పార్టీ కండువాతో ఆయన స్వాగతించారు. మరింత మంది టీడీపీలో చేరేందుకు వస్తున్నారన్నారు. టీడీపీలో చేరినవారిలో ఆదిబుల్లి, గుడాల కొండబాబు, గోకేడ కాసులమ్మ, యర్రా నాని, బుదిరెడ్డి సత్తి బాబు, రాంబాబు, సేనాపతి నాగ రాజు, మామిడి దుర్గాప్రసాద్, బాణాల వనజాక్షి, వెంకటలక్ష్మి, కార్యకర్తలు ఉన్నారు.



టీడీపీలోకి చేరిన నాయకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

'హత్యపై వాస్తవాలను బహిర్గతం చేయాలి'

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం లాలాచెరువు మసీదులో జరిగిన ఫరూఖ్ హత్య ఘటన పై వాస్తవాలను బహిర్గత పరచాలని, లౌకికవాదాన్ని పరిరక్షించాలని ఆర్‌పిఐ, డీవైటీయూ, సీఎంఎస్, సీఎల్‌సీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు యాడిజే భీమారావు, నగర నాయకులు జే.సురేష్‌కుమార్, డెమొక్రెటిక్ ట్రేడ్‌యూనియన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు జీ.మనోహర్, చైతన్య మహి ళా సంఘం రాష్ట్ర నాయకురాలు రమా, పౌరహక్కుల సంఘం నాయకులు నాగేశ్వరరావులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ హ త్యజరిగిన మసీదు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని, నిర్లక్ష్యం చేయడంవల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నా రు. నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన ఫరూఖ్ బతుకుతెరువుకోసం ఎక్కడో రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చి మసీదును శుభ్రంచేసే పనిలో చేరి బతుకుతుండగా ఈ ఘటన జరగడం దారుణమని దీని వెనుక ఉ న్న వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తంగా..



కోరుకొండలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి

5న ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక జాబ్‌మేళా

» ఎమ్మెల్యే పెందుర్తి

కోరుకొండ, జనవరి 2 : ఈనెల 5వ తేదీన నన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ జాబ్‌మేళాలో 3వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 40 కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ జాబ్‌మేళా ద్వారా 10వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న వారు ఈనెల 5వ తేదీ ఉదయం 8 గంటలకు రాజానగరం నన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో ముందుగా తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

అదే రోజు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. ఈ జాబ్‌మేళాలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజి ముఖ్య అతిథిగా హాజరౌతారన్నారు. కావున ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ కోరారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ తనకాలనాగేశ్వరరావు, నాగారమేష్, లక్ష్మీనారాయణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

దివాన్‌చెరువు, జనవరి 2: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం పాలచర్లలో మంగళవారం నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో స్వామి, అమ్మవార్లు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వేదిక పై ఉంచి సంప్రదాయబద్ధంగా వేద పండితుల ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి సోమేశ్వరరావు దంపతులు కల్యాణోత్సవం చేయించారు. ధనుర్మాసం సందర్భంగా సహస్ర కలశాభిషేకం చేశారు. గ్రామంలో స్వామి పల్లకీ ఉత్సవం జరిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



స్వామికి కల్యాణోత్సవం జరిపిస్తున్న సోమేశ్వరరావు దంపతులు



కేశవరం గ్రామసభలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ దృశ్యం

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కోరుకొండ, జనవరి 2 : కోరుకొండ మండలం కోటి కేశవరం జన్మభూమి, మాఊరి కార్యక్రమంలో ఐకేపీ ద్వారా మంజూరైన స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందజేశారు. 5వ విడత జన్మభూమి, మాఊరి కార్యక్రమం మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అడపా సుధీర్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జన్మభూమి ప్రత్యేక అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలనుంచి సమస్యలపై అర్జీలు తీసుకున్నారు. కోటికేశవరంలో త్వరలో 15 కోట్ల రూపాయలతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ సహకారంతో ఏర్పాటు చేస్తున్నామని టీడీపీ నాయకులు మింగి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కొర్పు నరేంద్రకుమార్, ఎంపీటీసీ నాలు దుర్గాదేవి, ఎంపీపీ భర్త బుద్దా బాపూజీ, ఏవో కరుణాకరరాజు, ఎంపీడీవో ఈ మహేశ్వరరావు, హౌసింగ్ ఆర్‌డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమం, వెలుగు, విద్యా, వైద్యం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: స్థానిక వెంకటేశ్వరనగర్‌కు చెందిన గుబ్బల హరీష్ అనే 20ఏళ్ల యువకుడు గతనెల 7వతేదీ నుంచి కనిపించడంలేదని ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనంప్రకారం వివరాల్లోకి వెళితే స్థానిక జాతీయరహదారి బెస్ట్‌ప్రైజ్ షోరూమ్‌లో పనిచేస్తున్న హరీష్ తరచూలానే డ్యూటీకి వెళ్తున్నానని అక్క నీలిమకు చెప్పి ఇంటినుంచి వెళ్లాడు. ఫోన్ పనిచేయకపోవడం, బంధువుల ఇంట వెతికినా కనిపించకపోవడంతో బాధితులు ప్రకాష్‌నగర్‌పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు

దివాన్‌చెరువు, జనవరి 2: అఖిల భారత ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన నిరసన దీక్షకు మద్దతుగా కొండగుంటూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపవాస దీక్షను మంగళవారం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తపల్లి రఘు ఆధ్వర్యంలో ఈ దీక్షలు చేపట్టినట్టు ఎమ్మార్పీఎస్ డివిజన్ వర్కింగ్ అధ్యక్షుడు యార్లగడ్డ నరేష్ తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల్లో దీక్షలు చేపట్టామన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ హైదరాబాద్‌లో తలపెట్టిన ఉపవాస దీక్షలకు మద్దతుగా తాము దీక్షలు చేస్తున్నామన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానిని కలిసి వర్గీకరణ బిల్లుపై ఒత్తిడి తేవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తోందన్నారు. కొండగుంటూరులో జిల్లా నాయకుడు పెనుముబ్బ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ నరేష్, కొత్తపల్లి అశోక్, కొమ్ము వివేక్, యార్లగడ్డ కిషోర్, మహిళా కమిటీ పీ లక్ష్మి, కే లక్ష్మి దీక్షల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు పెనుముబ్బ శ్రీనివాస్ మాదిగ సంఘీభావం తెలిపారు. దీక్ష విరమణ అనంతరం పంచాయతీ కార్యదర్శికి తమ డిమాండ్లుతో కూడిన వినతిపత్రం సమర్పించారు.



కొండ గుంటూరులో ఉపవాస దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ ధర్నా

సీతానగరం, జనవరి 2 : ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సనమండ్ర లాజరు బాబు ఆధ్వర్యంలో మంగళవారం కూనవరం పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం తన అసంబ్లీ తీర్మానాన్ని అఖిల పక్షంతో ఢిల్లీకి పంపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిడిపి స్టాలిన్, చిడిపి పోశిబాబు, పత్తిపాటి సుబ్బారావు, పుప్పిడి చంద్రశేఖర్, పత్తిపాటి వెంకట్రావు, కాల్లిబ్రహ్మాణుడు, బొలిపే సుబ్బారావు, ముప్పిడి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం

నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 5

తూర్పుగోదావరి • బుధవారం 3 జనవరి 2018

www.andhrajyothy.com

సమాచారం..



దోసకాయలపల్లిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

కోరుకొండ, జనవరి 2: కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో పౌరసరఫరా శాఖ ద్వారా మంజూరు చేసిన చంద్రన్న సంక్రాంతి కానుకలను తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు అందజేసారు. ఈ చంద్రన్న సంక్రాంతి కానుక సంచిలో బెల్లం, గోదుమపిండి, నెయ్యి, శనగపప్పు, మంచినూని తదితర వస్తువులు ఉన్నాయి. వీటిని పంపిణీ చేసినవారిలో జన్మభూమి కమిటీ సభ్యులు మార్ని నాని, ఎంపీటీసీ కర్రి సత్యవతి పాల్గొన్నారు.

విద్యార్థుల 'జన్మభూమి'



జూనియర్ కళాశాల విద్యార్థుల జన్మభూమి ర్యాలీ

సీతానగరం, జనవరి 2: 5వ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యం అనే అంశంపై సీతానగరం వెలమపేట గ్రామంలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య రక్ష, ఉద్యోగుల హెల్త్ స్కీం, తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాలకృష్ణ, లైబ్రేరియన్ విజయకుమార్, సిబ్బంది జయప్రకాష్, పిఆచ్చుత్, కె.ఎన్ రమణ, మాణిఖ్యాలరావు, గోపి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీలలితకు బీసీ యువజన సంఘం మద్దతు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: అత్తింటి వేధింపులతో రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు ఎంప్లాయిస్ కాలనీలో అత్తవారింటి ఎదుట న్యాయం కోసం దీక్ష చేస్తున్న అంబటిపూడి శ్రీలలితకు బీసీ యువజన సంఘం మద్దతు ప్రకటించింది. మంగళవారం సాయంత్రం యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ బాధితురాలి వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీలలితకు న్యాయం చేయాలన్నారు. బాధితురాలు పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. మహిళకు ఇంత అన్యాయం జరిగితే పోలీసులు ఆమెను దీక్ష విరమించమని కోరడం విడ్డూరంగా ఉందని ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు విత్తనాల శివ వెంకటేష్, నగరప్రధాన కార్యదర్శి ఉల్లూరిరాజు, రూరల్ కార్యదర్శి మైసర్ల సంతోష్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పనిచేయాలి

» జన్మభూమి సదస్సులో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

» ఘనంగా ప్రారంభమైన జన్మభూమి-మాఊరు సదస్సులు



సీతారాంపురం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి

రాజానగరం, జనవరి 2 : గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలంలో తూర్పుగోనగూడెం, సీతారాంపురం, కలచర్ల, నందరాడ గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పార్టీలను పక్కనపెట్టి పేదల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. పేదల కళ్లలో వెలుగులు ప్రసరించాలనే ఉద్దేశం క్రైస్తవ కుటుంబాలకు చంద్రన్న క్రిస్మస్ కానుకలు, హిందువులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేస్తున్నారన్నారు. గతంలో నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో నమోదు కానివారు మార్పిలోగా నమోదు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణంలో భాగంగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే త్వరిత గతిన రుణాలు మంజూరు చేస్తామన్నారు.

కలవచర్ల గ్రామంలో జరిగిన సదస్సులో జేసీ-2 రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. గ్రామాల్లో అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు కాకుంటే సదరు విజ్ఞప్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అలాగే సాధికార మిత్రలు ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనకు స్వస్తి చెప్పి సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా మారేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ బచ్చు శ్యామల ప్రసాద్, జడ్పీటీసీ కొల్లం రత్నం, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వంక మల్లిఖార్జునస్వామి, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షులు మద్దిరెడ్డి చిన వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు, ఎఎంసీ డైరెక్టర్ నూనె వెంకన్న, ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

» గ్రామాల్లో 75 శాతం సీసీ రోడ్లుగా మారుస్తాం



బొల్లెద్దుపాలెం జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి

కోరుకొండ, జనవరి 2: చంద్రన్న బాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రాబోవు సంవత్సర కాలంలో 75 శాతం రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో భాగంగా బొల్లెద్దుపాలెం గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం సర్పంచ్ రేయిలేసి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యేపెందుర్తి వెంకటేష్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా గ్రామంలోని వారంతా గ్రామాభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేసుకుని అభివృద్ధి చేసుకోవడమే జన్మభూమి గ్రామ సభల ముఖ్య ఉద్దేశమన్నారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా ముందుకు నడవాలన్నారు. గ్రామానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జన్మభూమి అధికారులకు లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో గ్రామస్తులంతా కలిసికట్టుగా పని చేస్తేనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందన్నారు. కట్టెల పొయ్యల వల్ల పంటపొలాల్లో చెత్తను తగులబెట్టడం వల్ల వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ పెరిగి ఆక్సిజన్ శాతం తగ్గిపోతుందన్నారు. అందువల్ల చెత్తను తగులబెట్టకుండా ఎరువుగా మార్చుకుని పొలాలకు ఎరువుగా వేసుకోవాలన్నారు. అదే విధంగా రూ.కోటి 50లక్షలతో గరగలంపాలెం-బొల్లెద్దుపాలెం రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమానికి ముందు యూపీ పాఠశాల విద్యార్థులు చదువు ఆవశ్యకతను తెలియజేస్తు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి వరప్రసాద్, ఎంపీడీవో ఈ మహేశ్వరరావు, ఈవోపీఆర్డీ భగవాన్లు, ఎంపీపీ భర్త బుద్దాబాపూజీ, టీడీపీ నాయకులు కుప్పాల వెంకటరత్నం, నాగులపాటి బాలాజీ, మింగిలక్ష్మీనారాయణ, తెలగంశెట్టి శ్రీనివాస్, ఉపాధిహామీ ఏపీవో బీ.శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, వివిధ ప్రభుత్వ శాఖలను చెందిన అధికారులు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బొల్లెద్దుపాలెం గ్రామసభలో జానపద నృత్యం చేస్తున్న విద్యార్థులు

» గత జన్మభూమి అర్జీలు నూరు శాతం పరిష్కారం

సీతానగరం, జనవరి 2: గత నాలుగు విడతల జన్మభూమి గ్రామ సభలలో వచ్చిన అర్జీలు నూరు శాతం పరిష్కారమయినట్లు నోడల్ అధికారి కృష్ణ తెలిపారు. మంగళవారం పురు



పురుషోత్తపట్నం జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

షోత్తపట్నంలో 5 వ విడత జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, హౌసింగ్, రేషన్ కార్డులు, పింఛన్లు, పారిశుద్ధం విద్య తదితర అంశాలలో రేషన్ కార్డులు మినహాయించి నూరుశాతం అర్జీలు పూర్తిచేసినట్టు అధికారులు తెలిపారు. రేషన్ కార్డులలో దరఖాస్తుదారు పేరు పాత కార్డులలో ఉండడం వలన ఆ కార్డులలో తొలగించి కొత్తకార్డు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం, అంగన్ వాడిలో పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, పాఠశాలలో విద్యార్థులకు బోధనకు ఉపకరించే పరికరాలతో మేళా ఏర్పాటు చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు ఏర్పాటుచేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చినకొండేపూడి జన్మభూమి కార్యక్రమంలో ఎంపీడీఓ దబ్బాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీగా ఉండాలంటే వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రతీ ఇంటికి విద్యుత్ కనెక్షన్, గ్యాస్ కనెక్షన్, అర్హులందరికి పింఛన్లు, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఉండాలని అవి అన్నీ చినకొండేపూడి గ్రామంలో పూర్తయ్యాయన్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి, తహసీల్దార్ కనకం చంద్రశేఖరరావు, జడ్పీటీసీ కాండ్రు త్రివేణి, ఎంపీపీ చిట్టూరి శారద, షేక్ రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోసూరి త్రిమూర్తులు రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గాదరాడ జన్మభూమిలో రేషన్ కార్డులు పంచుతున్న నాయకులు

సమస్యల పరిష్కారంపై అధికారులను నిలదీసిన వైసీపీ నాయకులు

కోరుకొండ, జనవరి 2 : కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో మంగళవారం సాయంత్రం 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమం సర్పంచ్ పెంకి లక్ష్మీసుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై గ్రామానికి చెందిన వైసీపీనాయకులు అధికారులను నిలదీశారు. ఒక దశలో టీడీపీ నాయకులకూ, వైసీపీ నాయకుల కూమధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం ఏఎంసీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు మాట్లాడంతో ఆ వాగ్వివాదం సద్దుమణిగింది. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలికాని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విషయంలో ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని తనకాల నాగేశ్వరరావు హితవు పలికారు. అనంతరం పలువురుకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, వానర్‌షిప్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సొసైటీ అధ్యక్షుడు నాగారమేష్, సర్పంచ్ లక్ష్మీసుజాత, ఉపసర్పంచ్ చినబాబు, ఎంపీటీసీలు కాంతారావు, ప్రదీప్, జడ్పీటీసీ భర్త మళ్ళ అప్పలనరసారావు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎస్ఐ మురళీమోహన్, ఎంఈవో కుసలవదర, ఐసీడీఎస్ పీవో సీతారామలక్ష్మి, హౌసింగ్ ఏఈ ప్రసాద్, వెలుగు ఏపీయం అప్పలకొండ, పంచాయితీ కార్యదర్శి మతార్ బీబీ, ఈఆర్ఓ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ చినబాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. గాదరాడకు ముందు కణుపూరు గ్రామంలో సర్పంచ్ యడ్ల వెంకటలక్ష్మి, ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి, మాఊరి గ్రామసభను నిర్వహించారు.

ఫిబ్రవరి 8 నుంచి 'గైట్'లో మేగ్నస్ 2018

రాజానగరం, జనవరి 2 : గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ స్వయం ప్రతిపత్తి కళాశాల, గైట్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో 3వ జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఉత్సవం మేగ్నస్ 2018ను ఫిబ్రవరి 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు డీఎంఎస్ డైరెక్టర్, ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ పీఆర్‌కె రాజు తెలిపారు. గైట్ కళాశాలలో మంగళవారం మేగ్నస్ 2018 బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డైరెక్టర్ డాక్టర్ రాజు మాట్లాడుతూ బిజినెస్ ఇంటిలిజెన్స్ థీమ్‌గా మేగ్నస్ 2018 నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని, సమాచారం కోసం కళాశాల వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. గైట్.ఏసీ.ఇన్/మేగ్నస్‌ను సందర్శించాలని కోరారు. ఇతర సమాచారం కోసం 88866 66249ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎన్వి రాజు, డైరెక్టర్ డాక్టర్ ఎల్ఎస్ గుప్త, వైస్ ప్రిన్సిపాల్స్ పి.వి.జికె జగన్నాధరావు, డాక్టర్ మూర్తి, డీన్లు డాక్టర్ ఎం.వరప్రసాదరావు, డాక్టర్ టి.జయానందకుమార్, జనరల్ మేనేజర్ పి.సుబ్బరాజు, వివిధ విభాగాల అధిపతులు, ఎంబీఏ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మేగ్నస్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రామ్మూర్తి

రేపు ప్రభుత్వాసుపత్రి ఎదుట నిరసన

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: ఏపీ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, స్టాఫ్‌కు డిసెంబర్‌నెల జీతాలు ఇంకా ఇవ్వలేదని, దీనిపై బుధవారం ఉన్నతాధికారులకు నోటీసు ఇచ్చి గురువారం నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ తెలిపారు.

సమాచారం

● ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

- మేయర్(రజనీశేషసాయి): 7680987601
- డిప్యూటీ మేయర్(వి.రాంబాబు): 9866612626
- కమిషనర్(విజయరామరాజు): 9866657600
- అదనపు కమిషనర్(సత్యనారాయణ): 9866657601
- డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్): 9849908358
- సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్): 9866657627
- సిటీ ప్లానర్(రామ్‌కుమార్): 9866657604
- ఎంహెచ్ఓ(ఎంవీఆర్ మూర్తి): 9440176706
- వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు): 9866657606
- శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు): 9849908325

● సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యామంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యామంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

● రైతుబజార్లలో కూరగాయల ధరలు

2-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	18-00
తెల్ల వంకాయలు	20-00
దొమ్మేరు వంకాయలు	24-00
పచ్చిమిర్చి	16-00
బెండకాయలు	28-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	30-00
కాలిఫ్లవర్	13-00
క్యాబేజీ	16-00
క్యారెట్	48-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	10-00
గోరుచిక్కుడు	26-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	5-00
చిక్కుళ్లు	28-00
చేమదుంపలు	30-00
కంద	24-00
ములక్కాడ	10-00
బీట్‌రూట్	30-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	28-00
బీన్స్ గింజలు	52-00
అల్లం	34-00
క్యాప్సికమ్	40-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	26-00
ఆకాకరకాయ	
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఎన్ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట

ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల ధర్నా

● సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) బిల్లును వ్యతిరేకిస్తూ రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తక్షణం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న వైద్యులవద్దకు వచ్చిన సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ తన సంఘీభావం తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులంతా రోడ్డెక్కి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో కొంత అవినీతి జరుగుతున్నదనే కారణంతో వైద్యులను ఇబ్బందిపెట్టేవిధంగా ఎన్ఎంసీ పేరుతో కమిషన్ తీసుకురావాలని ప్రయత్నించడం దారుణమన్నారు. ఎంసీఐలో 25 మంది సభ్యులుంటే వీరంతా దాదాపుగా వైద్యరంగానికి చెందినవారే ఉంటారని, కానీ కొత్తగా తీసుకువస్తున్న ఎన్ఎంసీలో కేవలం 20 శాతం మంది మాత్రమే వైద్యులు ఉంటారన్నారు. దీనివల్ల వైద్యరంగం పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ వేలూరి రామచంద్ర, కార్యదర్శి డాక్టర్ డాక్టర్ వైఎస్ గురుప్రసాద్ మాట్లాడుతూ కొత్త కమిషన్‌వల్ల హోమియోపతి, ఆయుర్వేదం చదువుకున్న వాళ్లు కూడా ఆరు నెలలపాటు ఇచ్చే బ్రిడ్జి కోర్సుపూర్తిచేస్తే వారిని కూడా ఎంబీబీఎస్ వైద్యులుగా గుర్తించే ప్రమాదం ఉందన్నారు. అవసరమైన మేర వైద్యులు లేరన్న సాకు చూపించి, ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ చదువుకున్న వైద్యులతో సమానంగా ఇతర వైద్య వృత్తిలో ఉన్న వారికి ఎలా ప్రాతినిథ్యం కల్పిస్తారన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ మెడికల్ కాలేజీలను విస్తృతంగా అనుమతించి అందులో 60శాతం సీట్లను వారిష్టం వచ్చినట్టు భర్తీ చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారన్నారు. దీనివల్ల అవినీతి మరింత పెరుగుతుందన్నారు. ఈ ఆందోళనలో ఐఎంఏ నగర కోశాధికారి డాక్టర్ గంపా వీరభద్రస్వామి, డాక్టర్ పి.కేశవస్వామి, డాక్టర్ మొవ్వా రాధాకృష్ణమూర్తి, డాక్టర్ అగస్త్యరాజు, డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ వాసిరెడ్డి బిందు, డాక్టర్ బలభద్రవెంకట్రాజు, డాక్టర్ సజ్జా పద్మ, డాక్టర్ కస్తూరిశర్మ పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వైద్యుల ఆందోళనకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

ప్రధాని దృష్టికి తీసుకెళతా: ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

ప్రైవేట్ వైద్యుల నిరసనను ప్రధాని దృష్టికి తీసుకెళతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల ఆందోళనకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా తీసుకురాబోయే ఎన్ఎంసీ బిల్లులో కొన్ని లోపాలున్నాయన్నారు. ఎంపీలు అందరితో మాట్లాడి వీటిని ప్రధాని దృష్టిలో పెడతామని, వైద్యులు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో డ్రైవర్ ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం పనసచెట్టు సమీపానికి చెందిన కొప్పుల రాజలింగేశ్వరరావు (39)మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులవల్ల మనస్థాపం చెందిన అతను ఇంట్లో అందరూ పడుకున్నాక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారమందుకున్న త్రీటౌన్ పోలీసులు రాజలింగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరా సత్యనగర్ వాసుల సమస్యలపై స్పందన

రాజమహేంద్రవరంసిటీ, జనవరి2: రాజమహేంద్రవరం 44, 47డివిజన్ పరిధిలోని ఇందిరా సత్యనగర్ పుంతరోడ్డువాసుల ఇళ్లను కార్పొరేషన్ అధికారులు తొలగించే ప్రయత్నాన్ని నిరసిస్తూ చేపట్టిన ఉద్యమంలో భాగంగా మంగళవారం లోక్‌సత్తా నాయకులు ఎంవీ రాజగోపాల్ ఆధ్వర్యంలో కాకినాడ వెళ్లి జిల్లాస్థాయి ఉన్నతాధికారులను కలసి సమస్యను వివరించారు. జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా, జాయింట్ కలెక్టర్ రాధాకృష్ణమూర్తి, రెవెన్యూ అధికారులను కలసి వినతిపత్రాలు అందజేసి, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని విన్నవించినట్టు హారిక తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించారని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులను కలిసినవారిలో మహిళా సంఘం నాయకురాలు యడ్ల లక్ష్మి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రాజాజీ నాయుడు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎన్‌వీ శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఉన్నారు.

9 నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె

● ఆర్టీసీ ఆర్ఎంకు నోటీసు అందజేసిన యూనియన్ నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి రీజనల్ మేనేజర్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని, దీంతో రాజమహేంద్రవరం రీజియన్‌లో ఉన్న 9 డిపోలలో ఈనెల 9వ తేదీన మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నామని రీజనల్ మేనేజర్ రవికుమార్‌కు నోటీసు అందజేశామని ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాజమహేంద్రవరం రీజనల్ అధ్యక్షుడు మేడిద శ్రీనివాసరావు, రీజనల్ కార్యదర్శి జి.చిరంజీవి తెలిపారు. జిల్లాలో చేపట్టబోతున్న నిరవధిక సమ్మెను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. మంగళవారంవారు ఒక ప్రకటన విడుదల చేస్తూ, రీజనల్ మేనేజర్ కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్న విధానాలపై గతనెల 19న ఇచ్చిన సమ్మె నోటీసుపై నేటికీ స్పందన లేదన్నారు. దీంతో మరో గత్యంతరంలేక సమ్మెకు సిద్ధపడుతున్నట్టు తెలిపారు. సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 4, 5తేదీల్లో జిల్లాలోని 9డిపోల్లోనూ యూనియన్ రాష్ట్రనాయకులు పలిశెట్టి దామోదరరావు, పి.జా ర్జిబాబు, పి.సత్యానందం, ఎస్‌వీ రావు, విజయనగరం జోన్ ఈ యూ జోనల్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, జోనల్ కార్యదర్శి పి.భానుమూర్తితోపాటు రీజియన్‌లో ఉన్న జోన్, రీజనల్ నాయకులంతా పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

'ఫరూఖ్ హత్యకేసు విచారణకు

ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలి'

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: పరాయి రాష్ట్రం నుంచి బతుకుదెరువుకోసం వచ్చి రాజమహేంద్రవరం లాలాచెరువు మసీదులో దేవుని పరిచర్యలు చేసుకుంటున్న మౌజన్‌ను హత్య చేయడం దారుణమైన ఘటన అని దీనిపై ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబానికి అండ గానిలవాలని, ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసి విచారణ జరిపించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కోరారు. ఈమేర కు మంగళవారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ పంపారు. ధనార్జనే ప్రధానంగా దొంగతనాలుచేస్తూ, అడ్డవచ్చిన వారిని హతమారుస్తూ మానవత్వానికే మచ్చ కలిగిస్తూ పవిత్రతను, మానవత్వ విలువలను మంట కలుపుతున్న మణిరత్నం సామాజిక జీవితానికి అనర్హుడిగా భావించాలన్నారు. దీనిపై ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసి పౌర భద్రతను కాపాడాలని ఆయన లేఖలో కోరారు. నేరస్తులను పట్టుకున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి, ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్పందించిన ఏపీ ఇంటెలిజెన్సీ డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు, ఏపీ సీఐడీ డైరెక్టర్ జనరల్ ద్వారకా తిరుమలరావు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ, అవిశ్రాంత సేవలు అందించిన క్లూస్ టీమ్ సభ్యుల కృషికి అభినందనలు తెలిపారు.

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖ	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖ	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖ	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

ఆంధ్రజ్యోతి 5
తూర్పుగోదావరి • బుధవారం
3 జనవరి 2018
www.andhrajyothy.com

రాజమహేంద్రవరం సిటీ

శ్యామలా సెంటర్, కోటిపల్లిబస్టాండ్, గోకవరం బస్టాండ్, పుష్కరాల రేవు, దేవీచౌక్, కంబాలచెరువు, రైల్వేస్టేషన్, వి.ఎల్.పురం, ఏవీ అప్పారావురోడ్డు, వైజంక్షన్, దానవాయిపేట, జెండాపంజారోడ్డు, సీటీఆర్ఐ

నేడు, రేపు..

● బుధవారం ఉదయం 9గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో గుడా ఛైర్మన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నారు.

● స్థానిక 9 ,11, 13, 15 డివిజన్లలో ఉదయం 8 నుంచి 10గంటల వరకు జన్మభూమి కార్యక్రమాలు ఉదయం 11 నుంచి ఒంటి గంటవరకు 12, 14, 22, మధ్యాహ్నం 10వ డివిజన్‌లో జన్మభూమి మాఊరి సభ నిర్వహిస్తారు.

సమాచారం

5న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు జాబ్ మేళా



సమావేశంలో మాట్లాడుతున్న బాబూరాజేంద్రప్రసాద్

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: ఈనెల 5వ తేదీన నన్నయ యూనివర్సిటీలో మొట్టమొదటిసారిగా ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులకోసం ప్రత్యేక జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారని షెడ్యుల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఏపీ అధ్యక్షుడు తాళ్ళూరి బాబూరాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం అంబేద్కర్ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు వికాస్‌తో సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ జాబ్‌మేళ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో 30 కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని, 10, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ కోర్సులు పూర్తిచేసి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులసంఘం నాయకులు చిరంజీవి, గన్నెయ్య, ప్రొఫెసర్ టీ.సత్యనారాయణ, మాల మహానాడు రాష్ట్రనాయకులు తుమ్మలతాతారావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు, దళి త సంఘాల నాయకులు ఉసురుమర్తి రామారావు, పొలుగుమాటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'హత్యపై వాస్తవాలను బహిర్గతం చేయాలి'

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం లాలాచెరువు మసీదులో జరిగిన ఫరూఖ్ హత్య ఘటనపై వాస్తవాలను బహిర్గత పరచాలని, లౌకికవాదాన్ని పరిరక్షించాలని ఆర్‌పీఐ, డీఐటీయూ, సీఎంఎస్, సీఎల్‌సీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు యూడీజే భీమారావు, నగర నాయకులు జే.సురేష్‌కుమార్, డెమోక్రెటిక్ ట్రేడ్‌యూనియన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు జీ.మనోహర్, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు రమా, పౌరహక్కుల సంఘం నాయకులు నాగేశ్వరరావులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ హత్యజరిగిన మసీదు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని, నిర్లక్ష్యం చేయడంవల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన ఫరూఖ్ బతుకుతెరువుకోసం పరాయి రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చి మసీదును శుభ్రంచేసే పనిలో చేరి బతుకుతుండగా ఈ ఘటన జరగడం దారుణమని దీని వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

జవహర్ వాకర్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం వెంకటేశ్వరనగర్ పార్కులో జవహర్ వాకర్స్‌క్లబ్ నూతన పాలకవర్గం ఎన్నిక జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా క్లబ్ మాజీ గవర్నర్ కృష్ణార్జునరావు, ప్రస్తుత గవర్నర్ కే.సాయికుమార్‌లు హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షుడిగా అక్కెన సత్యనారాయణ, సెక్రటరీగా కే.రామ్‌కుమర్, కోశాధికారిగా పాలూరి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారిచేత ముఖ్యఅతిథులు ప్రమాణ స్వీకారం చేయించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో క్లబ్ సేవలను ముందుకు తీసుకువెళ్లాలని, క్లబ్‌ను బలోపేతం చేయాలని సాయికుమార్ పిలుపునిచ్చారు.



క్లబ్ నూతన అధ్యక్షుడిని అభినందిస్తున్న సభ్యులు

విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి

● మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: స్థానిక లాలాచెరువు మున్సిపల్ గ్రౌండ్‌లో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు తన తల్లిదండ్రులు లక్ష్మీసుందరరావు పేరిట మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. మంగళవారం ఈ టోర్నమెంట్‌ను గుడాచైర్మన్ గన్ని కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యతోపాటు క్రీడలపై దృష్టిసారించాలన్నారు. ప్రతి ఏడాది క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం గన్ని కృష్ణ బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంబించగా, వైసీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గుత్తుల మురళీధరరావు బౌలింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మాజీ కార్పొరేటర్లు చంటి, కొయ్యలరమణ, స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు, టీడీపీ ఇన్‌చార్జ్ రవి యాదవ్, ధన్‌రాజ్, మధులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో 30 టీమ్‌లు పాల్గొంటున్నాయి.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న గుడా చైర్మన్ గన్ని కృష్ణ

వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

● డీసీహెచ్‌ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



డాక్టర్ రమేష్‌కిషోర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి తాను అన్ని చర్యలు తీసుకుంటానని, రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్యసేవలు అందించేందుకు ఉద్యోగులంతా సహకరించాలని జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి డాక్టర్ టి.రమేష్‌కిషోర్ అన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు మంగళవారం డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌కిషోర్‌ను ఆయన చాంబర్‌లో కలసి భారీ పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో గ్రీటింగ్స్ తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ మాట్లాడుతూ ఈఏడాదంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. రోగులకు మంచి వైద్యంతోపాటు, ఇతర సేవలు అందజేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలని కోరారు. దీనిపై డాక్టర్ రమేష్‌కిషోర్ మాట్లాడుతూ అందరం సమష్టిగా పనిచేసి ఆసుపత్రికి మంచిపేరు తీసుకువద్దామని పేర్కొన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌ఆర్‌కే రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.ఆశీర్వాదం, జిల్లా ఉపాధ్యక్షుడు వైవీవీఎస్ నాయుడు, రమాకాంతరెడ్డి, ఉమాశంకర్, ఎన్‌సత్యనారాయణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలు





ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, చీపురుతో శుభ్రం చేస్తున్న విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలు కొనసాగుతున్నాయి. నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్తంగా టాప్‌టెన్‌లో స్థానం సంపాదించేందుకు అధికారులు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తడి, పొడి చెత్త సేకరణపై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల భాగస్వామ్యంతో విద్యార్థులచే అవగాహనా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. స్థానిక దానవాయిపేటలోని శ్రీఆదర్శ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీని ఆ స్కూల్ కరస్పాండెంట్ మేడపాటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. తొలుతగా విద్యార్థులు స్కూల్ ప్రాంగణాన్ని శుభ్రంచేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి, వ్యాధులకు దూరంగా ఉండండి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.రమాదేవి, డైరెక్టర్ ఆదిరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ రిలే దీక్షలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: ఎస్సీ వర్గీకరణ సాధనకోసం ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హైదరాబాద్‌లో చేపట్టిన ఉపవాసదీక్షకు మద్దతుగా మంగళవారం రాజమహేంద్రవరం నగర ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వైరాల అప్పారావు మాదిగ మాట్లాడారు. నగర అధ్యక్షుడు తోలేటి రాంప్రసాద్, అనంతవరపు గాంధీ పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

యువకుడి అదృశ్యం

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: స్థానిక వెంకటేశ్వరనగర్‌కు చెందిన గుబ్బల హరీష్ అనే 20ఏళ్ల యువకుడు గతనెల 7వతేదీ నుంచి కనిపించడంలేదని ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనంప్రకారం వివరాల్లోకి వెళితే స్థానిక జాతీయరహదారి బెస్ట్‌ప్రైజ్ షోరూమ్‌లో పనిచేస్తున్న హరీష్ తరచూలానే డ్యూటీకి వెళ్తున్నానని అక్క నీలిమాకు చెప్పి ఇంటినుంచి వెళ్లాడు. ఫోన్ పనిచేయకపోవడం, బంధువుల ఇంట వెతికినా కనిపించకపోవడంతో బాధితులు ప్రకాష్‌నగర్‌పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీలలితకు బీసీ యువజన సంఘం మద్దతు



బాధితురాలు లలితతో మాట్లాడుతున్న దాస్యంప్రసాద్

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: అత్తింటి వేధింపులతో రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు ఎంప్లాయిస్ కాలనీలో అత్తవారింటి ఎదుట న్యాయం కోసం దీక్ష చేస్తున్న అంబటిపూడి శ్రీలలితకు బీసీ యువజన సంఘం మద్దతు ప్రకటించింది. మంగళవారం సాయంత్రం యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ బాధితురాలి వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీలతితకు న్యాయం చేయాలన్నారు. భర్త రవీంద్ర, అత్త, మామలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, డిమాండ్ చేశారు. బాధితురాలు పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. మహిళకు ఇంత అన్యాయం జరిగితే పోలీసులు ఆమెను దీక్ష విరమించమని కోరడం విడ్డూరంగా ఉందని ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు విత్తనాల శివవెంకటేష్, నగర ప్రధాన కార్యదర్శి ఉల్లూరిరాజు, రూరల్ కార్యదర్శి మైసర్ల సంతోష్, శ్యామ్, నాని, సతీష్, సంజు, ఐ.రాజు పాల్గొన్నారు.

300 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరంలో 300మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. స్థానిక 49వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన నేమాలి వేణు శ్రీవాస్‌తో సహ 300మంది వైసీపీ కార్యకర్తలు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు నివాసంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా టీడీపీలోకి రావడానికి ఆ పార్టీ యువనాకుడు ఆదిరెడ్డి వాసు కృషిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పేదలకున్యాయం చేయడం, అర్హులకు పథకాలు అందించడం వంటి వాటిని పరిశీలించి తమ పార్టీ పట్ల ఆకర్షితులై నేమాలి శ్రీనివాస్, నేమాలి వేణులు మరొక 300మంది టీడీపీలోకి వచ్చారన్నారు. వారందరికీ పార్టీ కండువాతో ఆయన స్వాగతించారు. మరింత మంది టీడీపీలో చేరేందుకు వస్తున్నారన్నారు.

టీడీపీలో చేరినవారిలో ఆదిబుల్లి, గుడాల కొండబాబు, గోకేడ కాసులమ్మ, యర్రా నాని, బుదిరెడ్డి సత్తి బాబు, రాంబాబు, సేనాపతి నాగరాజు, మామిడి దుర్గాప్రసాద్, బాణాల వనజాక్షి, వెంకటలక్ష్మి, కార్యకర్తలు ఉన్నారు.



టీడీపీలోకి వస్తున్న నాయకులు
పార్టీ కండువాతో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ

రాజమహేంద్రవరం సిటీ

నియోజకవర్గం

రేపు ప్రభుత్వాసుపత్రి ఎదుట నిరసన

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: ఏపీ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, స్టాఫ్‌కు డిసెంబర్‌నెల జీతాలు ఇంకా ఇవ్వలేదని, దీనిపై బుధవారం ఉన్నతాధికారులకు నోటీసు ఇచ్చి గురువారం నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ తెలిపారు.

సమాచారం

● ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

● మేయర్(రజనీశేషసాయి):	7680987601
● డిప్యూటీ మేయర్(వి.రాంబాబు):	9866612626
● కమిషనర్(విజయరామరాజు):	9866657600
● అదనపు కమిషనర్(సత్యనారాయణ):	9866657601
● డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్):	9849908358
● సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్):	9866657627
● సిటీ ప్లానర్(రామ్‌కుమార్):	9866657604
● ఎంహెచ్‌ఓ(ఎంవీఆర్ మూర్తి):	9440176706
● వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు):	9866657606
● శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు):	9849908325

● సినిమా గైడ్

అశోక	**ఎంసీఏ**
స్వామి	**హలో**
గీతా అప్సర	**ఎంసీఏ**
కుమారి	**ఎంసీఏ**
నాగదేవి	**జవాన్**
శ్రీ శివజ్యోతి	**2 కంట్రీస్**
రంభ	**2 కంట్రీస్**
ఊర్వశి	**మళ్లీ రావా**
మేనక	**జ్యామంజి**
అనూశ్రీ(సాయికృష్ణ)	**ఒక్కక్షణం**
సూర్యప్యాలెస్	**ఒక్క క్షణం**
సూర్యమినీ	**జ్యామంజి**
శ్యామల	**మళ్లీ రావా**
రాజా	**హలో**

● రైతుబజార్లలో కూరగాయల ధరలు

2-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	18-00
తెల్ల వంకాయలు	20-00
దొమ్మేరు వంకాయలు	24-00
పచ్చిమిర్చి	16-00
బెండకాయలు	28-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	30-00
కాలిఫ్లవర్	13-00
క్యాబేజీ	16-00
క్యారెట్	48-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	10-00
గోరుచిక్కుడు	26-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	5-00
చిక్కుళ్లు	28-00
చేమదుంపలు	30-00
కంద	24-00
ములక్కాడ	10-00
బీట్‌రూట్	30-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	28-00
బీన్స్ గింజలు	52-00
అల్లం	34-00
క్యాప్సికమ్	40-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	26-00
ఆకాకరకాయ	
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఎన్‌ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట

ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల ధర్నా

● సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) బిల్లును వ్యతిరేకిస్తూ రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తక్షణం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న వైద్యులవద్దకు వచ్చిన సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ తన సంఘీభావం తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులంతా రోడ్డెక్కి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో కొంత అవినీతి జరుగుతున్నదనే కారణంతో వైద్యులను ఇబ్బందిపెట్టేవిధంగా ఎన్‌ఎంసీ పేరుతో కమిషన్ తీసుకురావాలని ప్రయత్నించడం దారుణమన్నారు. ఎంసీఐలో 25 మంది సభ్యులుంటే వీరంతా దాదాపుగా వైద్యరంగానికి చెందినవారే ఉంటారని, కానీ కొత్తగా తీసుకువస్తున్న ఎన్‌ఎంసీలో కేవలం 20 శాతం మంది మాత్రమే వైద్యులు ఉంటారన్నారు. దీనివల్ల వైద్యరంగం పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ వేలూరి రామచంద్ర, కార్యదర్శి డాక్టర్ డాక్టర్ వైఎస్ గురుప్రసాద్ మాట్లాడుతూ కొత్త కమిషన్‌వల్ల హోమియోపతి, ఆయుర్వేదం చదువుకున్న వాళ్లు కూడా ఆరు నెలలపాటు ఇచ్చే బ్రిడ్జి కోర్సుపూర్తిచేస్తే వారిని కూడా ఎంబీబీఎస్ వైద్యులుగా గుర్తించే ప్రమాదం ఉందన్నారు. అవసరమైన మేర వైద్యులు లేరన్న సాకు చూపించి, ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ చదువుకున్న వైద్యులతో సమానంగా ఇతర వైద్య వృత్తిలో ఉన్న వారికి ఎలా ప్రాతినిధ్యం కల్పిస్తారన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ మెడికల్ కాలేజీలను విస్తృతంగా అనుమతించి అందులో 60శాతం సీట్లను వారిష్టం వచ్చినట్టు భర్తీ చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారన్నారు. దీనివల్ల అవినీతి మరింత పెరుగుతుందన్నారు. ఈ ఆందోళనలో ఐఎంఏ నగర కోశాధికారి డాక్టర్ గంపా వీరభద్రస్వామి, డాక్టర్ పి.కేశవస్వామి, డాక్టర్ మొవ్వా రాధాకృష్ణమూర్తి, డాక్టర్ అగస్త్యరాజు, డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ వాసిరెడ్డి బిందు, డాక్టర్ బలభద్రవెంకట్రాజు, డాక్టర్ సజ్జా పద్మ, డాక్టర్ కస్తూరిశర్మ పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వైద్యుల ఆందోళనకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

ప్రధాని దృష్టికి తీసుకెళతా: ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

ప్రైవేట్ వైద్యుల నిరసనను ప్రధాని దృష్టికి తీసుకెళతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల ఆందోళనకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా తీసుకురాబోయే ఎన్‌ఎంసీ బిల్లులో కొన్ని లోపాలున్నాయన్నారు. ఎంపీలు అందరితో మాట్లాడి వీటిని ప్రధాని దృష్టిలో పెడతామని, వైద్యులు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో డ్రైవర్ ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం పనసచెట్టు సమీపానికి చెందిన కొప్పుల రాజలింగేశ్వరరావు (39)మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులవల్ల మనస్థాపం చెందిన అతను ఇంట్లో అందరూ పడుకున్నాక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారమందుకున్న త్రీటౌన్ పోలీసులు రాజలింగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరా సత్యనగర్ వాసుల సమస్యలపై స్పందన

రాజమహేంద్రవరంసిటీ, జనవరి2: రాజమహేంద్రవరం 44, 47డివిజన్ పరిధిలోని ఇందిరా సత్యనగర్ పుంతరోడ్డువాసుల ఇళ్లను కార్పొరేషన్ అధికారులు తొలగించే ప్రయత్నాన్ని నిరసిస్తూ చేపట్టిన ఉద్యమంలో భాగంగా మంగళవారం లోక్‌సత్తా నాయకులు ఎంవీ రాజగోపాల్ ఆధ్వర్యంలో కాకినాడ వెళ్లి జిల్లాస్థాయి ఉన్నతాధికారులను కలసి సమస్యను వివరించారు. జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా, జాయింట్ కలెక్టర్ రాధాకృష్ణమూర్తి, రెవెన్యూ అధికారులను కలసి వినతిపత్రాలు అందజేసి, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని విన్నవించినట్టు హారిక తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించారని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులను కలిసినవారిలో మహిళా సంఘం నాయకురాలు యడ్ల లక్ష్మి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రాజాజీ నాయుడు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎన్‌వీ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఉన్నారు.

9 నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె

● ఆర్టీసీ ఆర్‌ఎంకు నోటీసు అందజేసిన యూనియన్ నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి రీజనల్ మేనేజర్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని, దీంతో రాజమహేంద్రవరం రీజియన్‌లో ఉన్న 9 డిపోలలో ఈనెల 9వ తేదీన మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నామని రీజనల్ మేనేజర్ రవికుమార్‌కు నోటీసు అందజేశామని ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాజమహేంద్రవరం రీజనల్ అధ్యక్షుడు మేడిద శ్రీనివాసరావు, రీజనల్ కార్యదర్శి జి.చిరంజీవి తెలిపారు. జిల్లాలో చేపట్టబోతున్న నిరవధిక సమ్మెను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. మంగళవారంవారు ఒక ప్రకటన విడుదల చేస్తూ, రీజనల్ మేనేజర్ కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్న విధానాలపై గతనెల 19న ఇచ్చిన సమ్మె నోటీసుపై నేటికీ స్పందన లేదన్నారు. దీంతో మరో గత్యంతరంలేక సమ్మెకు సిద్ధపడుతున్నట్టు తెలిపారు. సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 4, 5తేదీల్లో జిల్లాలోని 9డిపోల్లోనూ యూనియన్ రాష్ట్రనాయకులు పలిశెట్టి దామోదరరావు, పి.జార్జిబాబు, పి.సత్యానందం, ఎస్‌వీ రావు, విజయనగరం జోన్ ఈ యూ జోనల్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, జోనల్ కార్యదర్శి పి.భానుమూర్తితోపాటు రీజియన్‌లో ఉన్న జోన్, రీజనల్ నాయకులంతా పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

'ఫరూఖ్ హత్యకేసు విచారణకు

ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలి'

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: పరాయి రాష్ట్రం నుంచి బతుకుదెరువుకోసం వచ్చి రాజమహేంద్రవరం లాలాచెరువు మసీదులో దేవుని పరిచర్యలు చేసుకుంటున్న మౌజన్‌ను హత్య చేయడం దారుణమైన ఘటన అని దీనిపై ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబానికి అండ గానిలవాలని, ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసి విచారణ జరిపించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కోరారు. ఈమేర కు మంగళవారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ పంపారు. ధనార్జనే ప్రధానంగా దొంగతనాలుచేస్తూ, అడ్డువచ్చిన వారిని హతమారుస్తూ మానవత్వానికే మచ్చ కలిగిస్తూ పవిత్రతను, మానవత్వ విలువలను మంట కలుపుతున్న మణిరత్నం సామాజిక జీవితానికి అనర్హుడిగా భావించాలన్నారు. దీనిపై ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసి పౌర భద్రతను కాపాడాలని ఆయన లేఖలో కోరారు. నేరస్తులను పట్టుకున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి, ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్పంధించిన ఏపీ ఇంటెలిజెన్సీ డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు, ఏపీ సీఐడీ డైరెక్టర్ జనరల్ ద్వారకా తిరుమలరావు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ, అవిశ్రాంత సేవలు అందించిన క్లూస్ టీమ్ సభ్యుల కృషికి అభినందనలు తెలిపారు.

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖ	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖ	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖ	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

ఆస్పరా కంపెనీకి 82 మంది ఎంపిక

జగ్గంపేట, జనవరి2: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య పాలి టెక్నికల్ కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీ పైజర్ ఆస్పరా నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 82మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని వైస్‌చైర్మన్ సతీష్‌రెడ్డి తెలిపారు.

అగస్టేశ్వరస్వామికి జన్మనక్షత్ర పూజలు



ధవళేశ్వరం, జనవరి 2: ధవళేశ్వరంలోని స్వయంభూ శ్రీబాలాత్రిపురసుందరీ సమేత అగస్టేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచి ఉదయంవరకు విశేష అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం విశేష అలంకరణలోఉన్న స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వామికి దూపసేవ, ప్రాకారసేవా నిర్వహించారు.

నారసింహ అలంకరణలో జనార్ధనస్వామి



ధవళేశ్వరం, జనవరి2: ధవళేశ్వరం జనార్ధనగిరిపై ఉన్న లక్ష్మీజనార్ధనస్వామికి ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం స్వామివారు నారసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారి దర్శనానికి పెద్దఎత్తున భక్తులు క్యూకట్టారు. ఈ నెల 27వ తేదీనుంచి జనార్ధనస్వామి రథకల్యాణోత్సవాలు నిర్వహించనున్న దృష్ట్యా గురువారం సాయంత్రం ఆలయప్రాంగణంలో పాలకమండలి, పంచాయతీ, విద్యుత్‌శా ఖ, పోలీస్ శాఖ, అధికారులు గ్రామపెద్దలతో ఏ ర్పాట్లపై చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆలయ మేనేజర్ ఎన్.సుబ్బారావు తెలిపారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఎంసీఏ మిడిల్ క్లాస్..
శ్రీవిజయాటాకీస్	ఒక్క క్షణం
శ్రీవెంకటసూర్య	ఎంసీఏ మిడిల్ క్లాస్..
మురళీకృష్ణ	2కంట్రీస్

● కడియం పూల మార్కెట్ ధరలు

కిలో	రూపాయలు
చామంతి	80
కుంకుమ చామంతి	100
ఎల్లో క్రీం చామంతి	60
ఎల్లో చందమామ చామంతి	50
వైట్ చందమామ చామంతి	80
జూలు చామంతి	50
నీలం చామంతి	60
ఎల్లో బంతి	30
కలకత్తా బంతి	30
క్రిష్ణబంతి	50
జాజులు	600
కాగడాలు	400
లిల్లీ	40
కనకంబరం(బారు-1)	100
దేశవాళీ గులాబీలు(100పూలు)	50
హైబ్రీడ్ గులాబీలు(20పూలు)	150
స్టార్ గులాబీలు(కిలో)	200

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మా ఊరు

అర్జీలన్నీ సంబంధిత కౌంటర్లలో ఇవ్వండి: సబ్ కలెక్టర్

పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు, మీ కోసం కార్యక్రమాల ద్వారా ఇప్పటికే గ్రామాల్లో చాలావరకు సమస్యలు తీరిపోయాయన్నారు. ఇంకా మిగిలిఉన్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్ధేశంతో అన్ని శాఖల అధికారులు ప్రజలవద్దకే వచ్చి సమస్యలు తెలుసుకొనే విధంగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తామన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించేందుకు సంబంధిత అధికారులు కౌంటర్లు ఏర్పాటు చేశారని, తమ అర్జీలను కౌంటర్‌లో ఇచ్చి రశీదు తీసుకోవాలని సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పంపించిన సందేశాన్ని రూరల్ మండల విద్యాశాఖాధికారి నరసింహారెడ్డి చదివి వినిపించారు. ఆ తరువాత వ్యవసాయశాఖ, ఎన్‌ఆర్‌ఈజీఎస్, విద్య, వెలుగు, పంచాయతీరాజ్, హౌసింగ్ ఇరిగేషన్, పశుసంవర్ధకశాఖ తదితర శాఖల ద్వారా నిర్వహించిన ప్రగతి ప్రజలకు వివరించారు. రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ పరీక్షలు పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు అక్కడికక్కడ కొంతమందికి రాకపోయినా ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ అందేలా అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు.



సభలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న సబ్‌కలెక్టర్

ఈ సందర్భంగా 219మంది 2016-17కు సంబంధించిన విద్యార్థులకుస్కాలర్‌షిప్‌లు ఒక్కొక్కరికీ రూ.1200చొప్పున రూ.82,800, చంద్రన్న బీమా 20 క్లెయిమ్‌లకుగాను రూ.30 లక్షల 95 వేలు, చంద్రన్న, సంక్రాంతి కానుకలు సబ్‌కలెక్టరు లబ్ధిదారులకు అందజేశారు. సాంఘిక సంక్షేమశాఖ పథకాలతో కూడిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండల వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

సబ్‌కలెక్టర్ దృష్టికి గ్రామస్థుల సమస్యలు

వెంకటనగరం పంపింగ్ స్కీమ్‌కు సంబంధించి ఇరిగేషన్ అధికారులు పనులు నిర్వహించడంలేదని నిధులు విడుదలైనా సంవత్సర కాలంగా పనులు చేపట్టడంలేదని దీంతో ఇబ్బందులు పడుతున్నామని పంపింగ్ స్కీమ్‌కు సంబంధించి గేట్లు రిపేర్లు కూడా రైతులే ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ గ్రామానికి చెందిన కొత్తపల్లి బుజ్జి అధికారులకు, నాయకులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ సంబంధిత పనికి టెండరు ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శి లేరని దీంతో గ్రామంలో ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని గ్రామస్థులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పోసియ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో సుబ్బారావు, మండల వ్యవసాయాధికారి కే.శ్రీనివాస్, జేఈ సూర్యనారాయణ, హౌసింగ్ డీఈ మోహనరావు, ఏఈ శ్రీకాంత్, వెలుగు ఏపీఎం పద్మావతి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ జేఈ కాంచన, ఇరిగేషన్ ఏఈ జగదీష్, పశువైద్యాధికారి ఎల్.విజయ్‌రెడ్డి, రూరల్ మండలం వైద్యాధికారి, సుధాకర్, స్టీఫెన్ మన్యం నరేంద్ర, సుంకవల్లి వెంకటరత్నం, చిట్టూరి మోహనగాంధీ, కురుకూరి కిషోర్, మద్దుకూరి అచ్యుతరామారావు, అంగన్‌వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.





విశేష అలంకరణలో వాసవీ మాత, చండీహోమం నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా వాసవీమాతకు పూజలు

● వైభవంగా చండీహోమం

ధవళేశ్వరం, జనవరి 2: ధవళేశ్వరం పవిత్ర గోదావరి తీరాన రామపాదాలరేవు చెంతన ఉన్న శ్రీచక్రసహిత శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం వాసవీమాతకు విశేష అభిషేకం, పూజలు, గణపతి హోమం, చండీహోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజు, గ్రామ సభాపతి మంగళంపల్లి చంద్రశేఖరశాస్త్రి నేతృత్వంలో వాసవీమాతకు వివిధ పండ్ల రసాలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య చండీహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి హోమపూర్ణాహుతి గావించారు.

ఈ సందర్భంగా విశేష అలంకరణలో వాసవీమాత భక్తులకు దర్శనమిచ్చారు. యువవైశ్యా పేరుతో వైశ్యయువత ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పూజాది కార్యక్రమాలు అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

'సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలి'

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల దత్తత గ్రామాలైన హుకుంపేట, పిడింగొయ్యి, కోలమూరు, గాడాల, కాతేరు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి, అందరికీ అందేలా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ పథకాలపై అవగాహన కల్పించడం, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు, చిత్రలేఖనం, ఆటల పోటీలను దత్తత గ్రామాల్లో నిర్వహించి ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు అందజేస్తామని తెలిపారు. తొలిరోజైన మంగళవారం ఆయా గ్రామాల్లో ప్రత్యేక అంశమైన సంక్షేమం-సంతృప్తిపై సభలు నిర్వహించి ప్రభుత్వపథకాలపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలతో అవగాహన సమావేశాలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.ఆంజనేయులు, ఆర్.రమేష్‌కుమార్, డాక్టర్ బీపీ నర్సారెడ్డి, గౌతమ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జె.యాకోబ్, డాక్టర్ కె.రత్నమాణిక్యం, డాక్టర్ పి.షణ్ముఖరావు, డాక్టర్ బి.మాధవ్, డాక్టర్ బి.గీతాదేవి, ఎన్‌సీసీ ఆఫీసర్లు లెఫ్టినెంట్ డి.రుద్ర పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **వీక్లీ స్పెషల్స్..**

✓ విశాఖపట్నం వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: వీక్లీ

రైలునెంబరు	నుంచి-వరకు	ఏవారం	వెళ్లేసమయం
22613	చెన్నై-హల్దీయా	శుక్ర	00.13
12375	చెన్నై-అసాంసోల్	ఆది	00.13
22852	మంగుళూరు-శాంత్రాగచీ	సోమ	00.13
12846	యశ్వంత్‌పూర్-భువనేశ్వర్	బుధ	00.13
12836	యశ్వంత్‌పూర్-హటియా	గురు,శని	00.13
12890	యశ్వంత్‌పూర్-టాటానగర్	మంగళ	00.13
17480	తిరుపతి-పూరీ	ఆది,మంగళ,బుధ,గురు,శని	00.25
17482	తిరుపతి-బిలాస్‌పూర్	సోమ,శుక్ర	00.25
22860	చెన్నై-పూరీ	మంగళ	02.03
22826	చెన్నై-షాలీమార్	శుక్ర	02.03
22604	విల్లుపురం-ఖరగ్‌పూర్	బుధ,గురు	02.03
22606	విల్లుపురం-పురులియా	ఆది	02.03
12253	యశ్వంత్‌పూర్-భాగల్‌పూర్	ఆది	05.13
22856	తిరుపతి-శాంత్రాగచ్చి	మంగళ	05.13
18048	వాస్కోడిగామా-హౌరా (అమరావతి)	సోమ,బుధ,శుక్ర,శని	05.13
18510	నాందేడ్-విశాఖ	సోమ,గురు,శుక్ర	06.17
18310	నిజామాబాద్-సంబల్‌పూర్ (నాగావళి)	ఆది,బుధ	06.17
22870	చెన్నై-విశాఖ	మంగళ	06.32
12829	చెన్నై-భువనేశ్వరం	శని	06.32
12666	కన్యాకుమారి-హౌరా	ఆది	07.53
15929	చెన్నై-దిబ్రుగర్	శుక్ర,మంగళ	07.53
12664	తిరుచనాపల్లి-హౌరా	బుధ,శని	07.53
15629	చెన్నై-గౌహతి	మంగళ	07.53
12897	పాండిచ్చేరి-భువనేశ్వర్	గురు	07.53
18502	గాంధీధామ్-విశాఖ	మంగళ	10.25
12774	సికింద్రాబాద్-షాలీమార్	మంగళ	13.38
22850	సికింద్రాబాద్-షాలీమార్	శుక్ర	13.38
12804	నిజాముద్దీన్-విశాఖ	సోమ, గురు	13.38
22643	ఎర్నాకుళం-పాట్నా	మంగళ, బుధ	15.29
12515	త్రివేండ్రం-గౌహతి	సోమ	15.29
12509	బెంగుళూరు-గౌహతి	గురు,శుక్ర,శని	15.29
18638	యశ్వంత్‌పూర్-హటియా	మంగళ	16.44
22884	యశ్వంత్‌పూర్-పూరీ(గరీభ్‌ధర్)	ఆది	17.42
18504	షిరిడీ-విశాఖ	శని	17.47
17205	మన్మాడ్-కాకినాడ(షిరిడీ)	సోమ, శుక్ర	17.47
12659	నాగర్‌కోయిల్-షాలీమార్ (గురుదేవ్)	సోమ	18.45
15905	కన్యాకుమారి-దిబ్రూగర్	ఆది	18.40
22818	మైసూర్-హౌరా	సోమ	19.12
15901	బెంగళూరు-దిబ్రూగర్	మంగళ	19.12
15227	యశ్వంత్‌పూర్-ముజఫర్‌పూర్	గురు	19.12
22641	త్రివేండ్రమ్-షాలీమార్	ఆది, శుక్ర	19.12
12507	యర్నాకులం-గౌహతి	బుధ	19.12
17203	భావనగర్-కాకినాడ	ఆది	19.42
22880	తిరుపతి-భువనేశ్వర్	ఆది	21.36
18568	కొల్లామ్-విశాఖ	శని	21.36
22872	తిరుపతి-భువనేశ్వర్	సోమ	21.38
18402	ఓఖా-పూరీ(ద్వారక)	గురు	21.33

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

కోరుకొండ, జనవరి 2 : మండలంలోని దోసకాయలపల్లి గ్రామంలో పౌరసరఫరా శాఖ ద్వారా మంజూరు చేసిన చంద్రన్న సంక్రాంతి కానుకలను తెల్లరేషన్‌కార్డు లబ్దిదారులకు అందజేసారు. జన్మభూమి కమిటీ సభ్యులు మార్ని నాని, ఎంపీటీసీ కర్రి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

పోలీస్ ఇంట్రాగేషన్‌లో మణిరత్నం

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం లాలాచెరువు మసీద్‌లో మౌజన్‌ఫరూఖ్‌ను హత్యచేసిన మణిరత్నంను అర్బన్‌జిల్లా పోలీసులు విచారిస్తున్నారు. దేవాలయాలు, చర్చిలలో చోరీలు చేసే అతడు మసీదులోకి ఎందుకు వెళ్లాడు. ఎందువల్ల మౌజన్‌ఫరూఖ్‌ను హత్య చేసాడనే అంశాలపై విచారిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించిన మౌజన్ హత్యకేసును అత్యంత వేగంగా చేధించిన పోలీసులు 24 గంటల నుంచి మణిరత్నాన్ని విచారిస్తున్నట్లు సమాచారం. బుధవారం పూర్తి వివరాలను ఎస్పీ రాజకుమారి వెల్లడించే అవకాశం ఉంది.

6న ఆర్ట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నోడల్ జేకేసిలో ఈనెల 6న ఉదయం 9 గంటలకు ఉద్యోగాల కోసం ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాపాక డేవిడ్ కుమార్ తెలిపారు. ఏదైన డిగ్రీ ఉత్తీర్ణులై 35 ఏళ్లలోపు వయస్సు కలిగిన పురుష అభ్యర్థులు ఇంటర్వ్యూలకు అర్హులన్నారు. విద్యార్హత జిరాక్స్ కాపీలు, ఫొటో బయోడేటాతో జేకేసీలో పేరులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంగణ ఎంపికలను ప్రముఖ ముత్తూత్ ఫైనాన్స్ కంపెనీ నిర్వహిస్తుందని, విశాఖ, ఉభయగోదావరి జిల్లాల పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. వివరాల కోసం జేకేసి కోఆర్డినేటర్ బీపీ నరసారెడ్డి 0883-2474434 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీసిన వైసీపీ నాయకులు

కోరుకొండ, జనవరి 2: కోరుకొండ మండలంలోని గాదరాడ లో మంగళవారం సాయంత్రం 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమం సర్పంచ్ పెంకిలక్ష్మీసుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అధికారులను నిలదీసారు. ఒక దశలో టీడీపీ నాయకులు, వైసీపీ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం ఏఎంసీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు మాట్లాడంతో ఆ వాగ్వివాదం సద్దుమణిగింది. అనంతరం పలువురుకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, వానర్‌షిప్ పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరుకొండ సొసైటీ అధ్యక్షుడు నాగారమేష్, సర్పంచ్ లక్ష్మీసుజాత, ఉపసర్పంచ్ చినబాబు, ఎంపీటీసీలు కాంతారావు, ప్రదీప్, జడ్పీటీసీ భర్త మళ్ళ అప్పల నరసారావు, తహసీల్లార్ రియాజ్‌హుస్సేన్, ఎస్ఐ మురళీమోహన్, ఎంఈవో కుసలవధర, హౌసింగ్ ఏఈ ప్రసాద్, వెలుగు ఏపీఎం అప్పలకొండ, పంచాయతీ కార్యదర్శి మతార్‌బీబీ, ఈఆర్‌వో శ్రీనివాస్, విద్యుత్ ఏఈ చినబాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పాటుపడేది టీడీపీ ప్రభుత్వం



చంద్రన్న సంక్రాతి కానుకలు అందచేస్తున్న ప్రజాప్రతినిధులు

కడియం, జనవరి 2: పేదల అభ్యున్నతికి పాటు పడేది తెలుగుదేశం ప్రభుత్వమని ఎంపీపీ మార్గాని లక్ష్మి సత్యనారాయణ అన్నారు. మంగళవారం దుళ్ళలో సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తెలుగుతల్లి ప్రార్ధనా గీతం ఆలపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ మార్గాని లక్ష్మి సత్యనారాయణ, జడ్పీటీసీ పాలపర్తి రోజా, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని మాట్లాడుతూ ప్రజా

దుళ్ళ జన్మభూమి గ్రామ సభలో ఎంపీపీ

సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సారధ్యంలో నియోజకవర్గం ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు. రహదారులు, సీసీ డ్రైన్లు, సీసీ రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించి పల్లెసీమలను సుందరంగా తీర్చి దిద్దడంలో ఎంతో కృషి చేశారన్నారు. సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఊరినే తల్లిలా అభివృద్ధి చేసానని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా లక్ష్యం కోసం పనిచేసానని, ఆ అభివృద్ధే సీఎం చంద్రబాబునాయుడు నుంచి జిల్లా అధికారుల వరకు ప్రశంసలు పొందానన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సహకారంతో గ్రామాభివృద్ధి సాధించగలిగామన్నారు. రూ.4.85కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే గోరంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ అర్హులందరికీ పెన్షన్లు, ఖరీదైన వైద్యసేవలు, ప్రతీ ఒక్కరికీ ఇల్లు సదుపాయం తదితర పథకాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో చిట్టూరి అమ్మిరాజు, గుత్తుల హరిప్రసాద్, దొంతంశెట్టి భద్రయ్య, నాగిరెడ్డి వీరశివాజీ, ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, షేక్ రహ్మాన్, పాలపర్తి ప్రకాష్, పడమటి పట్టాభి, షేక్ సిద్దయ్య, కాయల సత్యనారాయణ, వేములూరి వెంకటేష్, ప్రత్యేకాధికారి జి.కాశీవిశ్వనాద్‌చౌదరి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె.రత్నకుమారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

చిన్నారులు స్వచ్ఛభారత్‌పై ఆలపించిన గీతాలు, బాలికలు ప్రదర్శించిన నాటిక తదితర అంశాలు అందర్నీ అలరించాయి. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో సహకారం అందించిన పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీపై మంజూరైన మినీ ట్రాక్టర్‌ను రైతులకు అందచేశారు. చంద్రన్న సంక్రాంతి సరుకులను లబ్ధిదారులకు అందచేశారు.

అధికారుల పరిశీలన

దుళ్ళలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ, ఐఎఫ్ఎస్ అధికారి అనంతశేఖర్ పరిశీలించారు. ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చే ఈవిధానం వల్ల గ్రామాలకు సౌలభ్యం ఏర్పడుతోందని, ఈకార్యక్రమం ద్వారా నమోదైన ప్రతీ సమస్య ఆన్‌లైన్ ద్వారా నమోదు అవుతుందని, ప్రాధాన్యత అంశాలవారీ పరిష్కారం అవుతుందని వెల్లడించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా తిలకించారు. ప్రజలను పలు విషయాలను అడిగారు. జన్మభూమి వద్ద స్టాల్స్‌ను పరిశీలించారు.



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



క్రిషిట్రాక్టర్లను అందచేస్తున్న దృశ్యం



జన్మభూమిని సందర్శించిన సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ, ప్రత్యేకాధికారి అనంతశేఖర్

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఆదిత్య కళాశాల ప్రాంగణంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

గోదావరి సిటీ, జనవరి 2: విద్యార్థినులంతా సంప్రదాయ దుస్తులు ధరించాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పంతం కొండలరావు అన్నారు. మంగళవారం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం బోగి మంటలతో ప్రారంభమై గొబ్బిళ్ళు, పూజు, పాటలు, హరిదాసు సంకీర్తనాలతో సంప్రదాయ దుస్తులతో సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థినులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పంతం కొండలరావు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన తగ్గుతుందని గుర్తించి, పండుగ సంబరాల ద్వారా ఆప్యాయతా అనురాగాలు పంచాలని, పశుపక్షాదుల కనీస అవసరాలు మనం రక్షించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తన గురువు గంగిరెడ్డి చదువుతోపాటు సంస్కారం నేర్పడమే కాకుండా విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ భవితకు మార్గం చూపిస్తున్నారన్నారు. ఈసందర్భంగా ఆదిత్య సంస్థల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి మాట్లాడుతూ పంతం చారిటబుల్‌ట్రస్ట్, సీసీసీ వారు కళాశాలలో సంక్రాంతికి ముందుగానే సంక్రాంతి సంబరాలు నిర్వహించడం, ఈకార్యక్రమానికి తమ కళాశాలను ఎంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కల్గిస్తుందన్నారు. కళాశాలలో జరిగిన రంగవల్లుల పోటీల్లో విద్యార్థినులు సంక్రాంతి రోజుల్లో జరిగే వేడుకలు ప్రతిభింబించేలా రంగులతో చుక్కలు, గీతల ముగ్గులను అందంగా తీర్చిదిద్దారు. ఈకార్యక్రమంలో భాగంగా పాటల పోటీ, సంప్రదాయ నృత్యపోటీ, మణిహారంగా తెలుగమ్మాయి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కేసీ సాగర్, పీహెచ్ ఫణికుమార్, యాంకర్ చోటు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగమ్మాయి పోటీలో విజేతలైన అమ్మాయిలకు టైటిల్ బ్యాండ్, కిరీటంతోపాటు చీరలను, అదే విధంగా రంగవల్లులు, శాస్త్రీయ నృత్యం పోటీలు, లక్కీగాళ్ పోటీల్లో విజేతలకు ముఖ్యఅతిథి బహుమతులు అందజేశారు.

లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మంగళవారం సాయంత్రం అంబరాన్నంటాయి. ప్రెసిడెంట్ కేరుక్మిణి, మాజీ అధ్యక్షురాలు లక్ష్మీలు క్లబ్ సభ్యులతో ముగ్గులు, గొబ్బెమ్మలు పెట్టించి పోటీలు నిర్వహించారు. బోగిమంటలు వేసి సందడి చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధపోటీల్లో గెలుపొందిన మహిళలకు అధ్యక్షురాలు రుక్మిణీ చీరలు అందించారు. వారం రోజుల ముందుగా బోగి, సంక్రాంతి సంబరాలతో లేడీస్ క్లబ్ ఆనందంగా సందడి చేసింది. ఈ కార్యక్రమాల్లో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.



భోగి మంటలు వేసిన లేడీస్ క్లబ్ సభ్యులు

దేవాంగ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం దేవాంగ సంక్షేమ సంఘం 2018 క్యాలెండర్‌ను ఆ సంఘం అధ్యక్షుడు బొమ్మనరాజ్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని, పేదదేవాంగుల అభ్యున్నతికి సహాయపడాలన్నారు. ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సంఘానికి అనుబంధంగా ఉన్న గోరంక్షణపేట, జాంపేట తదితర సంఘాల సహకారంతో ఎన్నో సంక్షేమపథకాలు నిర్వహించామని, సంఘం తరుపున పేద దేవాంగ విద్యార్థులను చదివిస్తున్నట్లు చెప్పారు. అనంతరం దేవాంగ మహిళా సంఘం ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. దేవాంగ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కేకే సంజీవరావు, గోరంక్షణ పేట సంఘం గౌరవ అధ్యక్షులు పడాల వీరభద్రరావు, సిపిఐ నగర కార్యదర్శి నల్లా రామారావు, కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి, గోరక్షణపేట అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాస్, జాంపేట అధ్యక్షుడ అల్లాడ సూర్యప్రకాశరావు, చింతా చలపతి, ఆంధ్ర నమశ్శివాయ, కొండపల్లి పట్టాభి రామారావు, చప్పిడి సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కోరుకొండ, జనవరి 2 : కోరుకొండ మండలం కోటి కేశవరం జన్మభూమి, మాఊరి కార్యక్రమంలో ఐకేసీ ద్వారా మంజూరైన స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందజేశారు. 5వ విడత జన్మభూమి, మాఊరి కార్యక్రమం మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు అడపా సుధీర్‌కుమార్, అధ్యక్షతన జరిగింది.

అరుణకుమారికి సావిత్రిభాయిపూలే అవార్డు

మలికిపురం, జనవరి 2: మేడిచర్లపాలెం ఎలిమెంటరీ పాఠశాలకు చెందిన జి.అరుణకుమారి సావిత్రిభాయిపూలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుకు ఎంపికైనట్టు ఎంఈవో ఎం.విజయశ్రీ తెలిపారు. కాకినాడలో కలెక్టర్ చేతులమీదుగా అవార్డు తీసుకుంటారన్నారు. 'బడిరుణం తీర్చుకుందాం' కార్యక్రమంలో అరుణకుమారి గుడిమెళ్లంకలో రూ.7 లక్షలు విరాళాలు సేకరించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారు. రూ.50వేల విలువైన డిజిటల్ తరగతి గదిని ఏర్పాటు చేయించారు.


అరుణకుమారి

సంక్షిప్తం..

14న పూర్వ విద్యార్థుల సమావేశం

మలికిపురం, జనవరి 2: మలికిపురం ఎంవీఎన్‌జేఎస్ అండ్ ఆర్‌వీఎస్ డిగ్రీ కళాశాలలో మంగెన శివరామకృష్ణ అధ్యక్షతన ఏఎస్‌డీటీ పూర్వ విద్యార్థుల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈనెల 14న మధ్యాహ్నం కళాశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. పూర్వ విద్యార్థులకు సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ ఆనంద్, ఆర్.వెంకట్రాజు, వెంకటరత్నం, ప్రభాకర్,సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మలికిపురం, జనవరి 2: విశ్వేశ్వరాయపురంలో జరిగిన అగ్నిప్రమాదంలో గృహాలు కోల్పోయిన సాకా ముసలయ్య, చిట్టిబాబు, ఆర్.ఏసుబాబు, ఎం.సత్యనారాయణకు విశ్వేశ్వరాయపురం శెట్టిబలిజ సేవాసంక్షేమసంఘం రూ.2వేలు చొప్పున ఆర్థికసాయం, ఒక్కో కుటుంబానికి 20కేజీల చొప్పున బియ్యం అందించారు. కార్యక్రమంలో సంక్షేమసంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.త

ఉచిత వైద్యశిబిరం

మలికిపురం, జనవరి 2: తాటిపాకలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రేమ కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని జన్మభూమి ప్రత్యేకాధికారి రాజకుమారి, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ప్రారంభించారు. డాక్టర్ బిక్కిన వీరాస్వామి, డాక్టర్ గేదెల వరలక్ష్మి, డాక్టర్ ఆరుమిల్లి సుబ్బారావు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సూచించిన గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్టు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ బిక్కిన వీరాస్వామి, బోనం నాగేశ్వరరావు తెలిపారు. ప్రేమకమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

ఉచితంగా కళ్లజోళ్లు

అంతర్వేది, జనవరి 2: కేశవదాసుపాలెం గ్రామంలో ఐఎస్‌డీఎం బైబిల్ కాలేజి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఉచిత కంటి వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకున్నవారికి ఉచితంగా కళ్లజోళ్లను మంగళవారం పంపిణీ చేశారు. సుమారు వంద మందికిపైగా కళ్లజోళ్లను పంపిణీచేసి పరీక్షలు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

• సినిమా గైడ్

మలికిపురం:	
వెంకటనారాయణ	ఎంసీఏ
శంకర్	----------------
పద్మజ	హలో
సత్యజ్యోతి	గృహం
లక్కవరం:	
వేణుగోపాల	ఎంసీఏ

తప్పని ట్రాఫిక్ కష్టాలు

- ఇరుకుగా రహదారులు
- ప్రయాణికులకు ఇబ్బందులు


సఖినేటిపల్లిలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు

అంతర్వేది, జనవరి 2: సఖినేటిపల్లి మండలంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధాన రహదారులతో పాటు మారుమూల ప్రాంతాల రహదారుల్లో తీవ్రమైన రద్దీ ఉంటుంది. సఖినేటిపల్లి సెంటర్, మూడుతూములు, అంతర్వేదిపాలెం రోడ్డు, కేశవదాసుపాలెం, అంతర్వేది సైకిల్‌షాపు సెంటర్, అంతర్వేది దేవస్థానం పరిసర ప్రాంతాల్లో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. వచ్చే నెల 24నుంచి ప్రారంభమయ్యే అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఉత్సవాలకు పోలీసులు వన్‌వే ఏర్పాటుచేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మండలంలో చాలా రహదారులు ఇరుకుగా ఉన్నాయి. ప్రస్తుతం ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్న కారణంగా ముందస్తుగా అధికారులు చర్యలు చేపట్టి ఉత్సవాలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. అంతర్వేదిపాలెం రోడ్డు నుంచి కేశవదాసుపాలెం, అంతర్వేది, అలాగే ఏటిగట్టు మీదుగా సఖినేటిపల్లి చేరుకునే మార్గాల్లో సాధారణమైన రోజుల్లోనే విపరీతమైన రద్దీ ఉంటుంది. ఉత్సవాల సమయంలో ఎక్కువ బస్సులు, ఆటోలు, టూవీలర్స్‌తో ఈ ఇరుకు రోడ్లపై మరిన్ని సమస్యలు తప్పవు. రహదారుల గుండా వెళ్లే ప్రయాణికులు కరెంట్ స్తంభాలు ఢీకొన్న సంఘటనలు లేకపోలేవు. ఉత్సవాలు ప్రారంభానికి ముందే ఎటువంటి సమస్యలు లేకుండా రోడ్డును ఆనుకుని ఉన్న కరెంట్ స్తంభాలు తీసివేసి, రద్దీగా ఉన్న సెంటర్లలో బారికేడ్లు ఏర్పాటుచేసి అధికారులు పర్యవేక్షించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

అంతర్వేదిలో వాకీటాకీల ట్రయల్‌రన్


వాకీటాకీలు ట్రయల్‌రన్ చేస్తున్న సిబ్బంది

అంతర్వేది, జనవరి 2: జనవరి 24నుంచి ప్రారంభమయ్యే అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆర్డీవో బీవీ రమణ ఆదేశాలమేరకు వివిధ శాఖల అధికారులందరికీ వాకీటాకీలు పంపిణీ చేయనున్నట్టు స్థానిక వీఆర్వో పోతురాజు బాబులు తెలిపారు. ముందస్తుగా అంతర్వేది కల్యాణోత్సవాల ప్రదేశాల్లో మూడు వాకీటాకీలను ట్రయల్ రన్ వేసి పరిశీలించారు. అంతర్వేది సాగరసంగమం,బీచ్, స్నానాలరేవు, గుర్రాలక్కమ్మ ఆలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన ప్రదేశాలు, ట్రాఫిక్ వన్‌వే రూట్ సెంటర్‌లలో పరిశీలించి వాటి పనితీరుపై ఆర్డీవోకు తెలియజేస్తామని సంబంధిత అధికారులు రమణ, ధనుకోటి తెలిపారు. సన్‌రైజ్ కమ్యూనికేషన్ సంస్థ ప్రతినిధులు మూడు కి.మీ. పరిధిలో ఈ వాకీటాకీలు పనిచేస్తాయని తెలిపారు.

ముత్తూట్ ఫిన్‌కార్ప్ బ్రాంచి ప్రారంభం


బ్రాంచిని ప్రారంభిస్తున్న ఆర్ఎం వీర్రాజు

అంతర్వేది, జనవరి 2: సఖినేటిపల్లి మండలం మూడుతూముల వద్ద ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ నూతన బ్రాంచిని ఉభయగోదావరి జిల్లాల ఆర్ఎం ఎ.వీర్రాజు సోమవారం ప్రారంభించారు. దేశంలోనే 4వేల బ్రాంచిలు కలిగిన ముత్తూట్ ఫిన్‌కార్ప్ ఉభయగోదావరి జిల్లాల్లో 73 బ్రాంచిలను ప్రారంభించామన్నారు. ఖాతాదారులను దృష్టిలో ఉంచుకుని వారి సౌకర్యార్థం సేవలందించడమే ముఖ్యలక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. సామాన్యునికి తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామన్నారు. క్యాష్ కౌంటర్, స్ట్రాంగ్ రూమ్ తదితర విభాగాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్తూట్ ఫిన్‌కార్ప్ అసిస్టెంట్ మేనేజర్లు వి.సురేష్, ఎ.లతీఫ్, కేఎన్‌వీ మురళీకృష్ణ, ఎస్. ఈశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదిక 'జన్మభూమి'

- రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు
- పలు చోట్ల 'జన్మభూమి- మా ఊరు'


తాటిపాకలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం, జనవరి 2: జన్మభూమి గ్రామసభలు సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక అని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. విశ్వేశ్వరాయపురంలో జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ని సమస్యలులేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తూ అమరావతిలో రాజధాని నిర్మాణం, మరోపక్క పోలవరం వంటి బృహత్తర కార్యక్రమాలను సీఎం చేపట్టారని పేర్కొన్నారు. గ్రామాల్లో అన్ని సమస్యల పరిష్కారానికి తాను కృషిచేస్తానని ఎమ్మెల్యే హామినిచ్చారు. జన్మభూమి సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరుపత్రాలు ఎమ్మెల్యే అందచేశారు. సమావేశంలో సర్పంచ్ చెల్లుబోయిన పెద్దిరాజు, సెంట్రల్ డెల్టా చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, జన్మభూమి ప్రత్యేకాధికారి డేవిడ్‌రాజు, జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీటీసీ రాయుడు ఈశ్వరి పాల్గొన్నారు. గుడిమెళ్లంకలో జన్మభూమి-మా ఊరు ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ చెల్లింగి సీతామహాలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. మేడిచర్లపాలెంలో సర్పంచ్ మేడిచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన లబ్ధిదారులకు బాండ్లు అందచేశారు. మలికిపురంలో సర్పంచ్ కాకి లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గర్భిణీలకు సీమంతాలు చేశారు. వివిధ పథకాల లబ్ధిదారులకు బాండ్లు అందించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గంగాభవాని, ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీటీసీలు ముత్యాల కనకదుర్గ, రాయుడు ఈశ్వరి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే లక్ష్యం

రాజోలు: రాష్ట్రంలో పేదప్రజల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. తాటిపాకలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు పండుగలు చేసుకోవాలనే ఉద్దేశంతో రూ.450 కోట్లతో రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి కానుకలు అందజేస్తున్నారని తెలిపారు. జిల్లాలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గం ముందంజలో ఉన్నందుకు అధికారులను అభినందించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, చదువులకు ఆర్థికసాయం, విదేశీ విద్యకోసం రూ.10 లక్షలు చొప్పున టీడీపీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. రాజోలు నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం రాజోలు నియోజకవర్గానికి 2వేలు పెన్షన్లు మంజూరు చేసిందని తెలిపారు. తొలుత సీఎం సందేశం వినిపించి అందరిచేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ అల్లూరి వెంకటసూర్యనారాయణరాజు, గోదావరి డెల్టా ప్రాజెక్టుకమిటీ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఏఎంసీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ పిల్లి సత్యవతి, ఎంపీపీ అనచూరి సునీత, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, సర్పంచ్ అనచూరి పురుషోత్తం, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామమూర్తి, పంచాయతీ సెక్రటరీ పాలిక శ్రీనివాసబాబు, ఎంపీటీసీలు గటిగంటి రాఘవేంద్రరావు, మెడబల రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ మద్దుల కాసు, ఎంపీడీవో ఎల్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు. కడలి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వడ్డీ సత్యం అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది.

చంద్రన్న కిట్ల అందజేత

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో సఖినేటిపల్లిలంక, సఖినేటిపల్లి గ్రామపంచాయతీల వద్ద జన్మభూమి-మా ఊరు గ్రామసభలను తహసీల్దార్ సుధాకర్‌రాజు, ఎంపీడీవో త్రిశూలపాణిల అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సఖినేటిపల్లిలో అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేశారని తహసీల్దార్ సుధాకర్‌రాజు తెలిపారు. అనంతరం రైతులకు చంద్రన్న కిట్లను అందజేశారు. సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. సఖినేటిపల్లిలంక గ్రామంలో ఇద్దరు ఆడపిల్లలు ఉన్న లబ్ధిదారులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రూ.60వేల బాండ్లను పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతాలు జరిపించి పౌష్టికాహారం అందించారు. సఖినేటిపల్లిలంక గ్రామకార్యదర్శిపై గ్రామస్తులు సీసీ రోడ్లపై ఆరాతీశారు. బిల్లులు రాసుకుని రోడ్లు అభివృద్ధిచేయకపోవడం దారుణమని విమర్శించారు. నా హయాంలో జరగలేదని కార్యదర్శి గ్రామస్తులకు బదులిచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు మేనేజర్ చంద్రకళ, సర్పంచ్‌లు దుర్గ, రావి ధర్మరాజు, గ్రామశాఖ అధ్యక్షులు పడాల సోమశంకర్, ఈవోపీఆర్‌డీ శ్రీహరి పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

అంతర్వేది, జనవరి 2: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పనిచేస్తున్న అన్నదాన సిబ్బందికి విజయవాడ బాలాజీ ట్రేడర్స్ అధినేత వెంకట్రామరెడ్డి సహకారంతో విష్ణుభట్ల సుందరరావు, ఆలయ అధికారులు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 50మందికి పైగా అన్నదాన, అర్చక,గోశాల సిబ్బందికి వీటిని పంపిణీ చేసినట్టు సుందరరావు తెలిపారు. అనంతరం బాలాజీ ట్రేడర్స్ అధినేత వెంకట్రామరెడ్డి పేరు మీద ఆలయంలో అర్చకస్వాములచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పార్థసారధి, జోగి వెంకటేశ్వరరావు, ఇసుకపట్ల సుందరరావు, నాగబాబు, సర్వేశ్వరరావు, రావి ప్రసాద్ పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి'

అంతర్వేది, జనవరి 2: గ్రామస్థాయి నుంచే పార్టీని బలోపేతం చేసేవిధంగా కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేష్ కోరారు. టేకిశెట్టిపాలెంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు బళ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసనగేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్ లెవెల్‌లో నిర్వహించి, కేంద్రపథకాలు ఇంటింటికీ చేరువ అయ్యేలా కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చెంపాటి శివరామకృష్ణంరాజు, తిరుమల వెంకటేశ్వరరావు, కటికిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నసమారాధనలు

అంతర్వేది, జనవరి 2: అంతర్వేది తీరప్రాంతంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంతర్వేది చెరువుగట్టు, చిన గునిశెట్టివారిపుంత ఆలయాల వద్ద అన్నసమారాధనలు, స్వామివారికి భజన నిర్వహించారు.

వనదుర్గ ఆలయంలో ప్రత్యంగిరి హోమం

అన్నవరం, జనవరి 2: పౌర్ణమిని పుర స్కరించుకుని రత్నగిరి వనదేవత వన దుర్గ ఆలయంలో మంగళవారం ప్రత్యంగిరి హోమం ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటలకు ప్రధానార్చకులు గాడేపల్లి వెంక ట్రావు ఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. ఉదయం 11.30 నిమిషాలకు పూర్ణాహుతి జరిగింది. ఆలయ సహాయ కమిషనర్ ఈరంకి జగ న్నాథరావు తది తరులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



తుని
నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 4

తూర్పుగోదావరి • బుధవారం
3 జనవరి 2018
www.andhrajyothy.com

సమాచారం



చంద్రన్న బీమా అందజేత

కోటనందూరు, జనవరి 2: మండల ంలోని కాకరాపల్లి గ్రామ శివారు ఉప్పర గూడెంలో గాడి సీత మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు టీడీపీ నేత సామినీడు కృష్ణార్జున చంద్రన్న బీమా సహాయం అందజే శారు. కార్యక్రమంలో బీమా మిత్ర కనకలక్ష్మి, వాసం మణిబాబు, నక్కా ఏడు కొండలు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

తుని, జనవరి 2: స్థానిక ఉమారామలింగేశ్వరస్వామి ఆల యంలో ఆరుద్ర నక్షత్రంను పురస్కరించుకుని మంగళవారం స్వామివారిని జటజూట అలం కారం చేశారు. ఆలయ అర్చకులు కొండవీటి రామలింగేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేసి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజ ేశారు.

● సినిమా గైడ్

తుని:	
శ్రీరామ	---
వీర్రాజు	2కంట్రీ
స్	
శ్రీనివాస	ఎంసీఏ
పాయకరావుపేట:	
గౌతమ్	2కంట్రీ
స్	
చిత్రమందిర్	
సాయిమహల్	హలో
సూర్యమహల్	ఒక్కక్షణం
శ్రీ శ్రీలక్ష్మి	ఎంసీఏ

● రైతుబజార్లలో కూరగాయల ధరలు

ఉల్లి	35-40
అల్లం	40
బంగాళాదుంప	15
వంకాయలు	30
బెండకాయ	40
బీరకాయ	40
దొండకాయ	30
కాకరకాయ	40
చిక్కుళ్లు	40
బొబ్బర్లు	30
గోరుచిక్కుళ్లు	40
దోస	30
క్యారెట్	40
బీట్‌రూట్	40
కంద	35
చేమ	40
క్యాబేజి	30
టమాటా	10
అనబ (ఒకటి)	15
అరటి (ఒకటి)	5
మిర్చి	30
క్యాప్సికమ్	80

కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థికమంత్రి యనమల

జన్మభూమి సభలో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు

తుని, తొండంగిరూరల్, జనవరి 2: కోన ప్రాంతంలోని సెజ్‌భూముల్లో కాలుష్యరహిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తామని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. తొండంగి మండలం వేమవరంలో మంగళవారం నిర్వహించిన జన్మ భూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో పంపాదిపేట ప్రాం తంలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తుంటే వారంతా అడ్డుకున్నారు. అయితే ఆ ప్రాంతంలో అల్లర్లు జరిగినప్పటికీ ఒక్కరిపై కూడా కేసులు పెట్టవద్దని స్వయంగా ఎస్పీకి చెప్పారన్నారు. ప్రజలు వ్యతిరేకించే పరిశ్రమలు ఎప్పటికి తాను ఉండగా రావడం జరగదన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా నియోజవర్గం ప్రజల కోసం పనిచేస్తానన్నారు. అయితే సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న ముంబయ్ వంటి నగరాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కాకినాడ తీర ప్రాంతాన్ని కూడా అదేస్థాయిలో అభివృద్ధి చేయా లన్న ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమలు తరలివచ్చినప్పుడే యువతకు భారీగా ఉద్యోగవకాశాలు వస్తాయన్నారు. గతంలో రోడ్లు లేనప్పుడు బీచ్‌రోడు నిర్మించడం వల్లే కోన ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు 6 లైన్ల రోడ్ల నిర్మాణం చేస్తు న్నారన్నారు. కార్యక్రమంలో హోంమంత్రి చినరాజప్ప, కలెక్టర్ కార్తికేయమిశ్రా, మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి యనమల శివ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరించిన యనమల

తుని, జనవరి 2: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ఆవిష్కరించారు. మంగళవారం తునిలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎస్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ ఆవిష్కరణ జరిగింది. అనంతరం సీపీఎస్ విధానం రద్దుచేసి ఓపీఎస్ ప్రవేశపెట్టాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాం బాబు, మండల అధ్యక్షుడు చిట్రా వెంకట సత్యనారాయణ, కార్యదర్శి బి. వైకుంఠం, జిల్లా కార్యదర్శి బూర్ల సత్యప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సిరాజ్, ఫిలిప్‌రాజు పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం’



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వరుపుల సుబ్బారావు



తునిలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యినుగంటి

అన్నవరం, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన 5వ విడత జన్మభూమిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ రాజాల గంగాభవానీ మాట్లాడుతూ టీడీపీ పాలనలో అన్నవరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమ పథకాల కోసం నిబం ధనల మేరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎండీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 5వ విడత జన్మ భూమిలో 66 ఇళ్ల మంజూరు అయ్యాయని తెలిపారు. 334 మం దికి ఉపకార వేతనాలు అందించామన్నారు. 38 రేషన్‌కార్డులు మంజూరు అయ్యాయ న్నారు. ప్రత్యేకాధికారి ఎం. జ్యోతి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సిమెంట్ రోడ్లను వేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బచ్చల గంగ, ఎంపీపీ బద్ది మణిరామారావు, పర్వత సురేష్, రాజాల చిట్టి బాబు, వీర్ల సూరిబాబు, బలువు రాంబాబ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల ఆందోళన:

మంగళవారం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో అర్హు లందరికీ సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలకే అందు తున్నాయని విమ ర్శించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శెట్టిబత్తుల కుమార్ రాజా, రాయవరపు భాస్కరరావు, సరమర్ల మదుబాబు, తాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం

తుని, జనవరి2: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారి స్తారని మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అన్నారు. స్థానిక 1,2,3,4 వార్డులకు సంబంధించి నెహూనగర్, కొండ వారిపేట కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి 4 విడతలు జన్మభూమి నిర్వహించామన్నారు. అనేక సమస్యలు పరిష్కరి ం చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల కోసం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవా లన్నారు. అనంతరం వినతిపత్రాలు స్వీక రించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బం గారు సింహాచలం, మళ్ళ గణేష్, సిద్దాంతపు సత్తిబాబు, సప్పా సత్యనారాయణ, అల్లు రాజు, జల్లు వాసు, రాపేటి సూరిబాబు, శిల్పరశెట్టి జగన్మోహన్, మునగ అర్జున్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తున్న చైర్మన్

సంక్రాంతి కానుకలు పంపిణీ

తుని,జనవరి2: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముఖ్య మంత్రి చంద్రబాబు అందించే సంక్రాంతి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ హాజరై లబ్ధిదారులకు చంద్రన్న సంంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు పండుగను సం తోషంగా చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పండుగకు కానుకలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మళ్ళ గణేష్, గురజాపు సత్యదేవ్, ఆడారి కోటేశ్వరరావు, ఈశ్వరరావు, రాపేటి సూరిబాబు, అల్లు రాజు, దిబ్బ శ్రీను, జల్లు వాసు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపికైన శ్రీదేవి



తుని, జనవరి 2: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న బహుకరించనున్న రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డుకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని వి. శ్రీదేవి ఎంపికయ్యింది. ఉత్తమ విద్యాబోధన, హాజరు నమోదు బాలికా విద్య ప్రోత్స హించడం తదితర కార్యక్రమాల్లో ఆమె చురుగ్గా పాల్గొడతో ఈ అవార్డు దక్కింది.

రైతు సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యం:డైరెక్టర్

కోటనందూరు, జనవరి 2: పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యమని విశాఖడైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అన్నారు. మంగళవారం కె.కొట్టాంలో 380మంది రైతులకు రూ.4.30లక్షలు బోనస్‌ను, క్లెయిమ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల యొక్క అవసరాలకు అనుగుణంగా విశాఖ డెయిరీ కృషి చేస్తుందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సబ్సిడీపై అనేక సంక్షేమ కార్యక్రమాలు అంది స్తున్నారన్నారు. రైతులందరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అనంతరం మేనేజర్ ఆడారి రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం డెయిరీ పరిధిలో రోజుకు 27వేలు పాల సేకరణ చేస్తున్నా మన్నారు. దీనిని మరింత పెంచేందుకు వెయ్యిమంది రైతులకు రూ.3.5 కోట్ల రుణాలందిం చామన్నారు. పాల ఉత్పత్తిని పెంచే ఉద్దే శ్యంతో మరిన్ని రుణాలిస్తామన్నారు. విశాఖ డెయిరీ అందించే సంక్షేమ కార్యక్రమాలను రైతులందరూ సద్విని యోగపర్చుకోవాలని కోరారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ సభ్యులు లగుడు శివ కుమారి, మాజీ సర్పంచ్ చిటికెల సత్య నారాయణ, ఫీల్డ్ అధికారి బొల్లం శివాజీ, కె.కొట్టాం, డైయిరీ అధ్యక్షుడు అడిగర్ల నూకరాజు, సెక్రటరీ కూనిశెట్టి బుజ్జి, సూపర్‌వైజర్‌లు కిరణ్, శ్రీను, అడిగర్ల నర్సింహమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కె.కొట్టాంలో రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్నరామకృష్ణ

కదంబ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



తొండంగి రూరల్, జనవరి 2: ఎ.కొత్తపల్లి భువనేశ్వరీ సహిత విజయేశ్వరుని ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మార్గశిర పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పంచా మృతాభిషేకాలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి కలసి రావడంతో అమ్మవారికి విశేష అర్చనలు జరిపారు. ఆలయ అర్చకులు చిట్టెం కామేశ్వరరావు, నిర్వాహకులు అచ్చా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం



గర్భిణులకు సీమంతం

కోటనందూరు, జనవరి 2: గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసు కోవటం వలన తల్లి, బిడ్డలు ఆరోగ్యకరంగా ఉం టారని వ్యవసాయాధికారి ఎం.వాణి తెలిపారు. మంగళవారం బిళ్ళనందూరు, భీమవరప్కోటలో సీమంతం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భి ణులు, చిన్నారులు, బాలింతలకు కోట్లాది రూపాయలు ఖర్చుచేసి పౌష్టికాహారం అంది స్తుందన్నారు...కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమ ణమ్మ, సీసీ భవాని పాల్గొన్నారు.

10 లక్షల లీటర్ల
పాల సేకరణ లక్ష్యం

కోటనందూరు, జనవరి 2: ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు గోదావరి జిల్లాల్లో 10 లక్షల లీటర్లపాల సేకరణ లక్ష్యంగా పెట్టు కున్నామని విశాఖ డె యిరీ డైరెక్టర్ రెడ్డి రామ కృష్ణ అన్నారు. మంగళ



రెడ్డి రామకృష్ణ

వారం కె.కొట్టాలలో మాట్లాడుతూ డెయిరీ పరి ధిలోని విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రోజులకు 7లక్షల లీటర్ల పాలు సేకరణ చేస్తున్నా మన్నారు. పాలు అమ్మకం సరిపడక పోవ డంతో కర్ణాటక రాష్ట్రం నుంచి అదనంగా లక్ష లీటర్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. పశు గణాభివృద్ధికి గణనీయంగా పెంచి పాల ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు చేప ట్టామన్నారు. ఇందుకోసం రూ.40కోట్లతో రైతు లందరికి రుణాలిచ్చామన్నారు. రైతులకు హర్యాణా గేదెలు, కర్ణాటక నుంచి ఆవులను సబ్సిడీపై కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతు లకు ఈఏడాది ఇంత వరకు రూ60కోట్లు బోనస్ అందించామన్నారు. రైతులకు సుభిక్ష కార్డులు ద్వారా వైద్యం అందించి పూర్తిగా ఆదుకుంటున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం చైర్మన్ తులసీరావు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రైతులం దరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. మేనేజరు రామకృష్ణ, బొల్లం శివాజీ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలు
అవార్డుకు కేజీబీవీ ఎస్‌వో

తునిరూరల్, జనవరి 2: సావిత్రి బాయిపూలే జన్మదినాన్ని పురస్కరి ంచుకుని సర్వశిక్షా భియాన్ రాష్ట్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో ప్రక టించిన రాష్ట్రస్థాయి మహిళ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తుని రూరల్ కేజీబీవీ పాఠశాల నుంచి పాఠశాల ఎస్‌వో ఎం.రాజేశ్వరి ఎంపికైనట్లు ఒక ప్రక టనలో తెలిపారు.



అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు: వైస్ ఎంపీపీ

కోటనందూరు, జనవరి 2: అర్హులందరికీ సంక్షేమ కార్యక్ర మాలు అందించడానికి ప్రభుత్వం జన్మభూమి - మన ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు అన్నారు. మంగళవారం భీమవరపుకోట, ఎన్ఆర్ పేట, బిళ్ళనం దూరు, ఇండుగపల్లి గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కళ్లలో వెలు గులు నింపాలనే లక్ష్యంతో అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు జన్మ భూమి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధానంగా పింఛన్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణం వంటి కార్యక్ర మాలు అందిస్తున్నామన్నారు. సంక్రాంతికి వెలుగులు నింపే ందుకు చంద్రన్న కానుకలు అందజేస్తు న్నారన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యులు లగుడు శివకుమారి, పెం టకోట భాస్కర సత్యనారాయణ, తహ సీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో మదుసూదన్, సర్పంచ్‌లు, మోర్త లక్ష్మి గాది సరోజిని, లగుడు ఆదిలక్ష్మి, జిగటాల వీరబాబు, పోతల సూరిబాబు, బైలపూడి శ్రీరామ్మూర్తి, గాది రాము ఏవో వాణి, ఏతలు రామాను జమ్, కృష్ణ, ఏపీఎం సూర్యకుమారి, ఏపీవో సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, సీసీ భవాని, ఐ.కృష్ణ, మారుతీరావు, పెంటకోట కృష్ణభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన జన్మభూమి

తుని రూరల్, జనవరి 2: రాష్ట్ర ప్రభు త్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జన్మ భూమి మా ఊరు కార్యక్రమం తుని నియో జకవర్గం తొండంగి మండలంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభిం చారు. సంక్రాంతి పెద్ద పండగ అయితే 11 రోజులపాటు సాగు అతిపెద్ద పండగ జన్మ భూమి అని సీఎం చంద్రబాబు పేర్కొన్న సం గతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా విజయవంతంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి సభకు అధికారుల బృం దం ఒక కంప్యూటర్, ప్రింటర్ తీసుకెళ్లి సభల్లో అర్జీలను అక్కడి కక్కడే పరిష్కరించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఇప్ప టికే ఎంపిక చేసిన అర్హులకు జన్మసభల్లో పింఛన్లు రేషన్‌కార్డులు ఐడీ నంబర్లు అందజే యనున్నారు.

మండల గ్రామాల్లో షెడ్యూల్ ఇలా:

3వ తేదీన రేఖవానిపాలెం, వల్లూరు, తాళ్ళూరు, కొలిమేరు గ్రామాల్లో 4వ తేదీన తిమ్మాపురం, వి.కొత్తూరు, హంసవరం, చేపూరు గ్రామాల్లో 5వతేదీన చామవరం, కుమ్మరిలోవ, డి.పోలవరం, తేటగుంట, 8వ న ఎన్. సూరవరం, ఎస్.అన్నవరం, ఎన్ ఎస్‌వీ నగరం అటికివానిపాలెం 9న కేవో మల్లవరం, రాపాక, దొండవాక గ్రామ పంచా యతీలో ఎంపీడీవో తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బీమేశ్వర్ తెలిపారు.



భీమవరపుకోటలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గాడి రాజు బాబు

ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక

తొండంగి అర్బన్: జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డుకు తొండంగి కేజీబీవీ ఉపాధ్యాయిని రవణం కనకదుర్గ ఎంపికయ్యారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరిం చుకుని ఏటా జనవరి 3వతేదీన నిర్వహించే జాతీయ మహిళా ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి పురస్కారం అందజే స్తున్న విషయం విదితమే. జిల్లాకు ఒకరిని మాత్రమే ఎంపిక చేసే ఈ అవార్డు ఈసారి తొండంగి మండలానికి చెందిన కన కదుర్గకు దక్కడం విశేషం. తొండంగి కేజీబీవీలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయినిగా కనకదుర్గ పనిచేస్తు న్నారు. విశాఖలో జరిగే కార్యక్ర మంలో విద్యాశాఖామంత్రి గంటా శ్రీని వాసరావు నుంచి ఆమె అవార్డు అందుకోనున్నారు. ఆమెను మండలా భివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతా ళుడు, ఎంఈఓ షేక్ బాబ్జి, కొంజర్ల రమణ, కొయ్యా శ్రీనుబాబుతోపాటు పలువురు ఉపాధ్యా యులు, నాయకులు అభినందనలు తెలియజేశారు.



కనకదుర్గ



చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న సాధనాల సూరరాజు

గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

● యనమల కృష్ణుడు

తొండంగి అర్బన్: తీరప్రాంతం, కోనసీమల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక అనుమతి ఇవ్వాలని జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ల ఛాంబర్ కన్వీనర్ యనమల కృష్ణుడు కోరారు. మంగళవారం ఆయన వేమవరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సదస్సులో ప్రసంగించారు. జిల్లా అంతటా అమలవుతున్న గ్రావెల్ రోడ్లకు ఇచ్చే ధరలు ఈరెండు ప్రాంతాల్లో గిట్టుబాటుకావడం లేద న్నారు. గ్రావెల్‌ను ఈరెండు ప్రాంతాలకు సుదూర ప్రాంతాల నుంచి తీసుకురావాల్సి వస్తుందన్నారు. దీంతో ప్రభుత్వం ఇస్తున్న ట్రాక్టరు 250 రూపాయలు గిట్టుబాటు కావడం లేద న్నారు. దీంతో ఈరెండు ప్రాంతాలు ఈపథకాన్ని వినియోగిం చుకోలేకపోతున్నాయన్నారు. ఈప్రాంతాలకు గ్రావెల్‌ను తర లించాలంటే ట్రాక్టరుకు 1100రూపాయలకు పైగా ఖర్చవుతు న్నదన్నారు. గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి వీలుగా గిట్టుబాటు ధరలు కల్పించి అభివృద్ధికి సహకరించాలన్నారు. సభలో పోల్నాటి శేషగిరిరావు, సుర్ల లోవరాజు, యినుగంటి సత్యనారా యణ, యడ్ల బేతాళుడు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న యనమల కృష్ణుడు

చంద్రన్న కానుకలతో
పేదల ఇంట ఆనందం

తొండంగి రూరల్, జనవరి 2: చంద్రన్న సంక్రాంతి కానుకలతో పేదల ఇంట ఆనందం వెల్లివిరుస్తోందని బెండపూడి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాధనాల సూరరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో చంద్రబాబు ప్రభుత్వం మతాలకు అతీతంగా అందరికీ పండగ కానుకలు అందిస్తోందన్నారు. సంప్రదాయ బద్ధంగా పండగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూసాల శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ సాధనాల వీరబాబు, తెలుగు రైతు అధ్యక్షులు పాలచర్ల యర్రబ్బు, గోపి, సుబ్బారావు, నమ్మి వరహాలు, పెంకె శ్రీరాములు, కోరుకొండ శివ, వెంకటరమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామ సభల
షెడ్యూల్ విడుదల

తొండంగి రూరల్, జనవరి 2: మండలంలో జన్మభూమి గ్రామ సభల నిర్వా హణకు రెండు టీములు ఏర్పాటయ్యాయి. తహసీల్దార్, ఎంపీడీవోలు చెరొక టీముకు నేతృత్వం వహిస్తారు. 3వ తేదీన ఎ.కొత్తపల్లి, జీఎం పేట, కొమ్మనాపల్లి, 4న దాన వాయి పేట, కృష్ణాపురం, ఏవీ నగరం పెరు మాళ్ళపురంలో, 5న పీఈ చిన్నయ్య పాలెం, రావికంపాడు, బెండపూడి, గోపాల పట్నం లలో 8న పైడికొండ, యర్రయ్యపేట, తొండంగి కోదాడ గ్రామాల్లోను 9న సీతా రాం పురం, పి.అగ్రహారం గ్రామాల్లోను 11న శృంగవృక్షంలో గ్రామ సభలు నిర్వహించనున్నారు.

బూరుగుపూడికి చిత్తూరు వాసుల రాక

కిర్లంపూడి, జనవరి 2: చిత్తూరు జిల్లా వి.కోట పా కాల, తొట్టంబేడు, అరగొండ, కార్వేటినగరం, కురబలకోట మండలాల నుంచి 8 మంది ఫీల్డ్ ఇన్‌స్పెక్టర్లు, హరిత రాయబారులు, సర్పంచ్‌ల బృందం బూరుగుపూడి పంచా యతీ నందు గల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, న్యూట్రీ గార్డెన్, మొక్కల పెంపకం, గ్రామాభివృద్ధిలో గ్రామప్రజల భాగ స్వామ్యం మొదలగు పలు కార్య క్ర మాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య చంద్ర వానపాములు రైతు నేస్తాలన్నారు. ప్రస్తుత పరి స్థితులలో నేలతల్లిని విష పూరితమైన మందులతో ని ర్జీవం చేస్తున్నామని, రైతులు సేంద్రీయ ఎరువు వాడేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ని ర్మించడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ప్ర జలు ఆరోగ్యంగా ఉంటారని తద్వారా స్వచ్ఛగ్రామం సా ధ్యమవతమే కాక ఈ సంపద కేంద్రం ద్వారా తయారు చేసే సేంద్రీయ ఎరువు రైతులకు ఎంతో ఉపయోగ పడతుందని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూ రు జిల్లా రిసోర్స్‌పర్సన్ శివరాజు, సోము ప్రకాశరావు, పాటంశెట్టి గోవిందయ్య, ఎవ్‌టీసీలు గణేష్, బాలాజీ, పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన అభ్యర్థులు

క్రీడా పోటీలలో రెవెన్యూ అధికారుల ప్రతిభ

గోకవరం, జనవరి 2: కాకినాడలో ఇటీ వల జరిగిన రెవెన్యూ క్రీడా పోటీలలో గోకవరం అధికారులు విశేష ప్రతిభ కనబర్చారు. ఈపోటీలలో తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణ, డిప్యూటీ తహసీ ల్దార్ బాజి, ఇతర సిబ్బంది 20పతకాలను సాధించారు.

భవనాల క్రమబద్ధీకరణకు గడువు పెంపు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థల పరిధిలో స్థలాలు, భవనాల క్రమబద్ధీకరణకు గడువును మార్చి 31వతేదీ వరకు పొడిగించినట్లు కమిషనర్ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే వీటికి అర్హులని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

అద్దెలు బాబోయ్

- అర్బన్X లో పెరిగిన అద్దెలతో జనం గగ్గోలు
- నెలకు రూ.20వేలపైన ఆదాయం ఉండాలి.. లేకుంటే కష్టాలే
- ఇల్లు లేని వారికి తీవ్ర ఇక్కట్లు



రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: అర్బన్‌లో అద్దెకు ఉండాలంటేనే అయ్యబాబోయ్ అంటున్నారు సామాన్య జనం. దీంతో నగరాల్లో పనులు చేసుకునే వారు ఇక్కడ అద్దెలను తట్టుకోలేక రూరల్ గ్రామాలకు అద్దెలకు వెళ్లే పరిస్థితి. ఇక రూ.20వేల నెలవారీ ఆదాయం కలిగిన వారు మాత్రమే అద్దెలు చెల్లిస్తూ భారంగానే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.

అఫీషియల్ ప్రాంతాలు.. వ్యాపార సముదాయాలు

రాజమహేంద్రవరంలోని 50 డివిజన్ల పరిధిలో 4లక్షల80 వేలమంది జనాభా నివాసం ఉంటున్నారు. కుటుంబానికి సగటున నలుగురిని చొప్పున చూసుకుంటే లక్ష కుటుంబాలు రాజమహేంద్రవరంలో నివాసం ఉంటున్నాయి. 65వేల గృహాలు, 20వేల వ్యాపార సముదాయాలు, అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు, లగ్జరీ హౌసెస్, డూప్లెక్స్ ఇళ్లు రాజమహేంద్రవరంలో ఉన్నాయి. నగరంలో దానవాయిపేట, ప్రకాష్‌నగర్, జేఎన్‌రోడ్డు, ఏవీఏ రోడ్డు, శ్రీనివాసగార్డెన్స్, గాంధీపురం, ఆర్వీనగర్, వీఎల్‌పురం, తిలక్‌రోడ్డు, ఆల్‌బ్యాంక్ కాలనీ, పోస్టల్ కాలనీ, గెయిల్ ఆఫీస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో అఫీషియల్‌గా పరిగణించారు. మిగిలిన వాటిలో మెయిర్‌రోడ్డు, శ్యామలాసెంటర్, డీలక్స్ సెంటర్, రైల్వేస్టేషన్, స్టేడియం రోడ్డు, బైపాస్ రోడ్డుప్రాంతాలు వ్యాపార సముదాయాలు అధికంగా ఉండే ప్రాంతాలుగా ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఒక చిన్నపాటి గది అద్దెకు తీసుకోవాలంటే సామాన్యుడికి అందుబాటు ధర లేదు. కమర్షియల్ అయితే ఒక షాపును అద్దెకు తీసుకుంటే రూ.లక్ష అడ్వాన్స్ నెలకు రూ.25వేల వరకు ప్రాంతాల ఆధారంగా అద్దె ఉంటోంది.

రూ.20వేల ఆదాయం ఉంటే గానీ..

గృహాల విషయానికి వస్తే ఉన్న ఇంటి సదుపాయాలను బట్టి అద్దె నిర్ణయిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇంటి అద్దెలు చాపకింత నీరులా పెరుగుతూ వస్తున్నాయి. గతంలో భవనంలో ఒక పోర్షన్‌కు నెలకు 1500 నుంచి 2000 అద్దె ఉంటే ఇప్పుడు 4,500 అయ్యింది. దానికి విద్యుత్ బిల్లు జోడిస్తే రూ.5వేలు దాటుతుంది. కుటుంబపోషణకు మరొక రూ.10 వేలు ఉంటే తప్ప అద్దె ఇళ్లలో జీవనం సాగించడం కష్టం. దీన్నిబట్టి నెలకు 15 నుంచి రూ.20వేల ఆదాయం సంపాదిస్తేనే రాజమహేంద్రవరంలో అద్దె ఇంట్లో నివసించగలరు. ఇక అఫీషియల్‌గా ఉండే ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్స్‌లో డబుల్ బెడ్‌రూమ్, త్రిబుల్ బెడ్‌రూమ్ ఉండే ఫ్లాటులు రూ.10వేల నుంచి రూ.25వేల అద్దెలో ఉన్నాయి. వీటిని అందుకోవాలంటే సగటున నెలకు రూ.40వేలు సంపాదించాలి. ఈ లెక్కల ప్రకారం చూస్తే రాజమహేంద్రవరంలో అద్దె ఇల్లు సామాన్యుడికి అందని ద్రాక్ష అనేది స్పష్టమవుతోంది. దీంతో వాంబేగృహాల్లో ఎక్కడైనా ఇల్లు ఖాళీ ఉంటే తక్కువ అద్దెకు వెళ్లడం లేదనుకుంటే రాజమహేంద్రవరంలోని సమీపంలోని రూరల్ గ్రామాల్లో రూ.రెండు వేల అద్దెలు కలిగిన భవనాలు,పెంకుటిళ్లలు,షెడ్‌ల్లో నివాసముండేందుకు ఇళ్లులేనివారు వెళ్లిపోతున్నారు.

● బ్యాచ్‌లర్‌లు, వలసదారులతో పెరిగిన అద్దెలు

రాజమహేంద్రవరం వాణిజ్యనగరం ఈ నగరంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ దీంతో ఉత్తరాంధ్రానుంచి వలసలు వచ్చేవారు రాజమహేంద్రవరానికే వస్తారు. నగరం ఎడ్యుకేషన్ సెంటర్ కూడా. దీంతో చదువుకోవడానికి విద్యార్థులు వస్తారు. వారు గదులు అద్దెకు తీసుకోవడంవల్ల ఎక్కువ అద్దె అయినా వారి సౌకర్యార్థం చెల్లించేస్తున్నారు. సగటున మనిషికి 1500 చొప్పున కేటాయించినా 4వేలు అద్దె ఉన్న ఇల్లు అమాంతంగా రూ.10వేలకు పెంచేస్తున్నారు. వివిధ పనులపై ఇక్కడికి వచ్చిన వారు వారి పనుల వేళలను బట్టి బంధువులు అయితే రెండు కుటుంబాలు ఒకే పోర్షన్ తీసుకోవడం అద్దె సగం సగం పెట్టడంతో అధిక మొత్తంలో అద్దెను చెల్లించేందుకు సిద్ధమౌతున్నారు. దీంతో అద్దెలు పెరిగిపోయాయి. నిన్న మొన్నటి వరకు హైదరాబాద్, విజయవాడ నగరాల్లో ఉండి రాజమహేంద్రవరానికి మకాం మార్చిన ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, వివిధ కంపెనీల ఉన్నతాధికారులు అఫీషియల్ ఏరియాల్లో విల్లాస్, అపార్ట్‌మెంట్లలో అద్దెలకు దిగుతున్నారు. వీరు పెద్దనగరాల్లో ఎలా అద్దెలు చెల్లిస్తారో అదే విధానం ఇక్కడా అమలు చేసేశారు. ఫలితంగా అద్దెలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. ఇవి తగ్గే ప్రసక్తేలేదు.

● వాంబేగృహాలు కేటాయిస్తే బాధలు తప్పుతాయి



ఇంటి అద్దెలు పెరగడం మాపై అదనపు భారం పడడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సమస్య అర్హులమైన మాకు ప్రభుత్వం సొంత గృహాలను కేటాయిస్తే ఈ బాధ ఉండదు. ఎన్నాళ్లున్నా ఇల్లు అద్దెకే కదా అని పలుమార్లు దరఖాస్తులు పెట్టినా వాంబే గృహాల్లో మాకు అవకాశాలు ఇవ్వలేదు. దశాబ్ధంనర కాలంగా నగరంలో పలు చోట్ల అద్దెలకు ఉన్నాము. ఇల్లు మారిన ప్రతిసారి అద్దె పెరుగుతూనే ఉంది. దీనికి పరిష్కారం పేదలైన మాకు ప్రభుత్వం ఇళ్ల కేటాయించడమే.

-అధికారి లక్ష్మీ రాజమహేంద్రవరం

● భారమైనా తప్పడం లేదు



ఎన్నో ఏళ్లుగా రాజమహేంద్రవరంలో నివాసం ఉంటున్న మాకు సొంతిల్లు లేదు. ప్రయత్నించినా ప్రభుత్వగృహం కేటాయించ లేదు. దీంతో అద్దెలు చెల్లిస్తూ ఇబ్బంది అనిపిస్తే ఇల్లు మారడం మళ్లీ అద్దెలు పెరిగితే ఇక మారలేక భారమైనా అలా నెట్టుకు రావడం వంటి ఇబ్బందులతో జీవనం సాగించడం చేస్తున్నాం. పన్నులు పెరగడంతో యాజమాన్యాలు తప్పనిసరై అద్దెలు పెంచుతున్నాయి. పేదరికంలో ఉన్న మాలాంటి వారికి ప్రభుత్వం ఇళ్ల కేటాయిస్తే అద్దెల బాధ ఉండదు.

-ముమ్మిడి విజయ గాంధీపురం రాజమహేంద్రవరం

ప్రజాసంక్షేమమే ధ్యేయం

- జన్మభూమిలో ప్రజాప్రతినిధులు
- 5వ విడత జన్మభూమి
- -మా ఊరు ప్రారంభం



3వ డివిజన్‌లో ఎమ్మెల్సీని చుట్టుముట్టిన మహిళలు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 2: చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తోందని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని టీడీపీ నేతలు అన్నారు. ఐదో విడత జన్మభూమి-మా ఊరు మంగళవారం ప్రారంభమైంది. నగర పాలక సంస్థ పరిధిలోని 50, 2, 3, 4, 5, 6, 7, 8 డివిజన్‌ల్లో కార్పొరేటర్ల అధ్యక్షతన జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ.. జన్మభూమిలో స్వీకరించిన దరఖాస్తులు, అర్జీలను ప్రతిరోజు జీపీఎస్‌కు అనుసంధానం చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపుతామన్నారు. కాబట్టి జన్మభూమిలో ప్రజలందరూ పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పారు. నగరాన్ని ఓడీఎఫ్ సిటీగా ప్రకటించారని, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంక్ కోసం ప్రజలందరూ నగరపాలక సంస్థకు సహకరించాలన్నారు. డ్వాక్రా తదితర సమావేశాలకు 5వ డివిజన్‌లో కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆదాయం సమకూరేలా అనేక పథకాలకు సీఎం శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. సంచలనం రేకెత్తించిన నగరంలోని మౌజన్X హత్య కేసులో సీఎం స్వయంగా కల్పించుకుని ఆదేశాలు జారీ చేశారని, రెండురోజుల్లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. సంక్షేమ పథకాలతోపాటుగా శాంతి భద్రతలపై కూడా సీఎం ప్రత్యేక దృష్టి సారిస్తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ.. గత పదేళ్లతో పోల్చుకుంటే ఈ మూడున్నరేళ్లలో నగరంలో చెప్పుకోదగిన అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాన మంత్రి హౌసింగ్ ఫర్ ఆల్ పథకాన్ని వినియోగించుకుని సొంతింటి కల సాకారం చేసుకోవాలన్నారు. చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని, కుటుంబానికి భరోసా వంటిదన్నారు. గుడా ఛైర్మన్ గన్నికృష్ణ మాట్లాడుతూ.. జన్మభూమి ద్వారా ప్రజల వద్దకు అధికారులు వెళ్లి సమస్య పరిష్కరించడానికి ఆస్కారం ఏర్పడిందని, దీన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఆపై ప్రజా సంక్షేమమే ముఖ్యమన్నారు. కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. ఆధార్, రేషన్‌కార్డుల్లో చిన్న పొరబాట్ల వల్ల ఇబ్బందులు ఎదురౌతున్నాయని, అధికారులు తమ వద్దకు వచ్చినపుడు వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. బీఎల్‌సీ పథకం కింద ఎంత మందికైనా గృహ వసతి కల్పించడానకి వెసులుబాటు ఉందని, నగరంలో 18వేల మంది అర్హులున్నట్లుగా గుర్తించామన్నారు. కార్పొరేటర్లు గుత్తుల మురళీధరరావు, పితాని లక్ష్మీకుమారి, మేడపాటి షర్మిలారెడ్డి, బొంతా శ్రీహరి, తలారి ఉమాదేవి, కురుమిల్లి అనురాధ, కోరుమెల్లి విజయశేఖర్, వర్రె శ్రీనివాసరావు, డిప్యూటి మేయర్ వాసిరెడ్డి రాంబాబు, ఎమ్మార్వో రాజేశ్వరారవు, డీఐ దిలీప్‌కుమార్, కార్పొరేషన్ ఏడీసీ సత్యనారాయణ, డీసీ ఫణిరాం, మేనేజర్ శ్రీనివాసరావు, వివిధ శాఖలు, విభాగాల సిబ్బంది, అధికారులు, టీడీపీ నాయకులు మురుకుర్తి రవియాదవ్, కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకి రామయ్య, మళ్లా వెంకట్రాజు పాల్గొన్నారు.

● సమస్యల ఏకరువు..

జన్మభూమిలో ప్రజలు సమస్యలు ఏకరువు పెట్టడం కనిపించింది. గృహాలు, పింఛను, రేషను కార్డుల కోసం అధికంగా మహిళలు కోరుతున్నారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులైన వారికి కేటాయిస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. మంజూరైన వాటిని చెప్పడానికి కూడా సరైన ఏర్పాట్లు లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు. గత జన్మభూమిలో అర్జీలు పరిష్కారం కానివారు ఎక్కువగా ఉంటున్నారు. జన్మభూమి కమిటీ కూడా పలుచోట్ల దురుసుగా సమాధానం చెబుతున్నారు. మూడేళ్లుగా తనకు వితంతు పింఛను రావడం లేదని ఆకుల కాంతం చెప్పగా సీఎం కమిటీ మెంబర్ అని చెబుతున్న జి.రాణి విసురుగా సమాధానం చెప్పారు.

● రేషన్‌కార్డు లేదు: కరింగిని నీరజ, 5వ డివిజన్



ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా రేషన్‌కార్డు మంజూరు కావడం లేదు. నాభర్త నాగరాజు కూలి పని చేస్తారు. జన్మభూమిలో ఒకసారి, కార్పొరేషన్లో రెండుసార్లు దరఖాస్తు చేశాను. ప్రతి జన్మభూమికి వస్తున్నాను. మాకు కార్డు లేకపోవడంవల్ల ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నాం.

● వృద్ధాప్య పింఛను ఇప్పించండి: కట్టోజు సరోజిని, 5వ వార్డు



నాకు 70ఏళ్ల పైన ఉంటాయి. సరైన సమాచారం ఇవ్వలేకపోవడం వల్ల కార్డు, ఆధార్‌ల్లో నా వయసు తప్పుగా నమోదైంది. అందువల్ల 61ఏళ్లని నాకు పింఛను ఇవ్వడం లేదు. నడిచే ఓపిక కూడా లేదు. పింఛను డబ్బులు వస్తే మందులకైనా సరిపోతాయి. నేను వయసును ఎలా సరిచేసుకోవాలో కూడా చెప్పడం లేదు. ఏం చేయాలో తెలియడం లేదు.. అని 70 ఏళ్ల వృద్ధురాలు కన్నీటి పర్యంతమైంది.

● ఎవరైనా పెడితే తినడం.. లేకుంటే లేదు: కొనపాకల వెంకమ్మ, 3వ డివిజన్



నా భర్త అన్నారం, కొడుకు వెంకటేష్‌లు మద్యానికి బానిసలై ఒకేసారి మృతి చెందారు. నా భర్తకు పింఛను ఉండేది(ఐడీ668509). మరణం తర్వాత తీసేశారు. కానీ నాకు మాత్రం ఇప్పటివరకూ ఇవ్వలేదు.. అని కొనపాకల వెంకమ్మ కన్నీరుకార్చింది. వెంకమ్మ అతి పేదరాలని పైగా చెవుడు కూడా ఉందని, ఎవరైనా పెడితే తినడం లేకుంటే పస్తులు ఉండటమేనని సాటి మహిళలు చెప్పారు. వెంకమ్మ కార్డు నెం.డబ్ల్యుఏపీ 041071ఎ0416.

● వితంతు పింఛను కోసం.. : అంగాడి రమణమ్మ, 3వ డివిజన్



తాను వితంతు పింఛను కోసం ఎన్నిసార్లు తిరుగుతున్నా ఇప్పటికీ రాలేదని, తనలాంటి పేదవారిని సీఎం ఆదుకోవాలని 3వ డివిజన్‌కు చెందిన అంగాడి రమణమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. దరఖాస్తు చేసుకోవడం రశీదు పట్టుకుని తిరగడం సరిపోతుందని చెప్పింది. జన్మభూమిలో అధికారులు వస్తారని సమస్యలు తీరుస్తారని చెబుతున్నారని, తనలాంటి వాళ్లని పట్టించుకోవడం లేదని, తనకు పింఛను ఇప్పించాలని కోరింది.

మొక్కలు పంపిణీ



అమలాపురం రూరల్, జనవరి 2: ఇంటింటా ఓంనమశ్శివాయ.. ఊరంతా ఓంనమశ్శివాయ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పంపిణీ చేస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు చింతా శంకరమూర్తి తెలిపారు. బండారులంకలోని భోజనపల్లి రమేష్ ఇంటి వద్ద మొక్కలు పంపిణీ చేశారు. పుత్సల వరదరాజులు, బళ్ల వీర్రాజు, చింతా బాలాజీ, కొండా వీరసూర్యసత్యనారాయణ పాల్గొన్నారు.

లక్ష చామంతి పూజ



అమలాపురం టౌన్, జనవరి 2: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ధనుర్మాసం పర్వదినాలను పురస్కరించుకుని మంగళవారం లక్షచామంతి పూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి మూలమంత్రజపం, అభిషేకాలు నిర్వహించారు. శాంతిహోమం జరిపించారు. సామూహిక కుంకుమార్చన అనంతరం పూజ్యం విశ్వనాథశర్మ, పూజ్యం సుబ్రహ్మణ్యశర్మ, వెలవెలపల్లి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాలను చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవకమిటీ చైర్మన్ యెండూరి వెంకట్రామయ్య, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యెండూరి నాగేశ్వరరావు, నంబూరి మూర్తి, కోశాధికారి వరదా సూరిబాబు, నూలు కృష్ణ, వంకాయల కాశీ పాల్గొన్నారు.

రేపు మత్స్యకారుల ఆందోళన

అల్లవరం, జనవరి 2: ఆర్థికంగా దుర్భర జీవితం గడుపుతున్న మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న జిల్లాలోని మత్స్యకారులంతా కలెక్టరేట్‌కు తరలిరావాలని మత్స్యకార సంక్షేమసమితి రాష్ట్ర కార్యదర్శి మల్లాడి హనుమంతరావు పిలుపునిచ్చారు. వేటవృత్తితో ఇబ్బందులకు గురైన మత్స్యకారులకు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

సీలింగ్ ఫ్యాన్ల బహూకరణ

అమలాపురం రూరల్, జనవరి 2: రాయుడు శ్యామ్‌బాబు అనే విద్యార్థి ఆకస్మికంగా మృతిచెందడంతో అతని జ్ఞాపకార్థం సహచర విద్యార్థులు బండారులంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.6వేలు విలువ చేసే సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిట్టల వీఎస్ఎస్ దుర్గాప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ బళ్ల శ్రీనివాస చక్రవర్తి, మాజీ చైర్మన్ ఎ.లక్ష్మీకుమారి, పల్లపురాజు, కేబీ రామారావు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 ఎంసీఏ
స్క్రీన్-2 జవాన్
గణపతి ఆక్సిజన్
రమా ఒక్కక్షణం
శేఖర్ స్క్రీన్-1 హలో
స్క్రీన్-2 ఎంసీఏ
శ్రీలలిత -----------
వెంకటరామ జూమాంజీ
వెంకటరమణ 2కంట్రీస్

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు'

● అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం
● ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురం టౌన్, జనవరి 2: 'నియోజకవర్గంలో రూ.160 కోట్లతో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంచాయతీరాజ్‌శాఖమంత్రి నారా లోకేష్‌కు అందజేసినట్టు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. పలు జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామసభల వద్ద పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శనను నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకల కిట్లను పంపిణీ చేశారు. అమలాపురం పట్టణ పరిధిలోని 3, 5, 6 వార్డుల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రసంగించారు. మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, నల్లా స్వామి, తిక్కిరెడ్డి నేతాజీ, అల్లాడ సోంబాబు, వలవల శివరావు, భాస్కర్ల రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, డీఈ కె.అప్పలరాజు, మేనేజర్ బి.శ్రీధర్ పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు



ఉప్పలగుప్తం: భీమనపల్లిలో ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఉప్పలగుప్తంలో..

భీమనపల్లిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తమ ప్రాంతంలో డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలంటూ సింగరాయపాలెంకు చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్యేకు విన్నవించారు. సర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగు రాజా, పీహెచ్‌సీల చైర్మన్లు చీకట్ల సత్తిబాబు, చిక్కం పెద్దబ్బులు, టీడీపీ నాయకులు గుత్తుల నాగేశ్వరరావు, చీకట్ల నాని, పండు వెంకటేశ్వరరావు, కంకటాల రాము, జంపన వెంకట్రాజు, ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, తహసిల్దార్ సలాది సుబ్బారావు, హౌసింగ్ డీఈ ఇసుకపట్ల రామచంద్రరావు, వీఆర్వో నాగులపల్లి పల్లంరాజు, పంచాయతీ కార్యదర్శి పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విలసవిల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గుంటు అనంతలక్ష్మి సత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు పెసల సత్యవతి, గుంటు ఫణిప్రసాద్, నల్లా ఏసు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరంలో..

గూడాల, తాడికోన గ్రామాల్లో సర్పంచ్‌లు మడికి మరియమ్మ, దాసరి అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున పాల్గొన్నారు. జిల్లాలో రేషన్‌కార్డుల కోసం 23వేల దరఖాస్తులు రాగా 11500 మంజూరైనట్టు జేసీ చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో బి.వెంకటరమణ, ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, గ్రామీణ పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.కోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ఎన్.సూర్యనారాయణమూర్తి, మాజీ చైర్మన్ గునిశెట్టి చినబాబు, దాట్ల గోపీరాజు, ఎంపీడీవో వి.శాంతామణి, తహసీల్దార్ వి.సత్యవతి, ఎంపీటీసీ సభ్యుడు గోసంగి సత్యనారాయణమ్మ, పంపిరెడ్డి కాశీ, గోసంగి స్టాలిన్, వేగిరాజు వెంకట్రాజు, ఎన్.సుబ్బరాజు, చింతా శ్రీను, పోలిశెట్టి భాస్కరరావు, నూకల శ్రీను, సుంకర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



అల్లవరం చంద్రన్న సంక్రాంతి కిట్లను పంపిణీ చేస్తున్న జేసీ

ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు 'మద్దూరి' కన్నుమూత

నివాళులర్పించిన నాయకులు



మద్దూరి(ఫైల్‌ఫొటో)

అమలాపురం టౌన్, జనవరి 2: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గణపతి గ్రూప్స్ అధినేత మద్దూరి నాగేశ్వరరావు(70) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. మార్కెట్ సెంటర్‌లోని ఆయన నివాసంలోనే గుండెపోటు రాగా అక్కడికక్కడే చనిపోయారు. వ్యాపారవేత్తగా ఆయన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నాగేశ్వరరావుకు భార్య సత్యవతి, కుమారుడు రాంబాబు, కుమార్తె వెంకటలక్ష్మి ఉన్నారు. భౌతికకాయాన్ని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మాజీమంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, నల్లా స్వామి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్‌కుమార్, గోకరకొండ హరిబాబు, వలవల శివరావు సందర్శించి నివాళులర్పించారు. అలాగే చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో చాంబర్ ప్రతినిధులు విత్తనాల శ్రీనివాసరావు, యెండూరి నాగబాబు, సప్పా నాగేశ్వరరావు, ఆర్‌వీ నాయుడు, వాసిరెడ్డి ఈసు, కట్టోజు సన్యాసు, తోట బాబ్జీ, సలాది రమణ, బోనం సత్తిబాబు తదితరులు సంతాపం తెలిపారు. స్వీట్స్ అండ్ బేకరీ గౌరవాధ్యక్షుడిగా ఉన్న నాగేశ్వరరావు మృతితో బుధవారం పట్టణంలోని అన్నిరకాల హోటళ్లు, స్వీట్‌షాపులు, బేకరీలు బంద్ పాటించనున్నట్టు వ్యాపారవర్గాలు తెలిపాయి.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

సబ్‌పోస్ట్ మాస్టర్‌కు సత్కారం



పోస్టుమాస్టర్‌కు సత్కారం

అమలాపురం టౌన్, జనవరి 2: తపాలాశాఖలో వివిధ కేడర్లలో పనిచేసి సబ్‌పోస్టు మాస్టర్‌గా పదవీ విరమణ చేసిన బళ్ల మల్లేశ్వరరావు సేవలు ఉద్యోగులందరికీ ఆదర్శప్రాయమని అమలాపురం పోస్టల్ సూపరింటెండెంట్ జి.షణ్ముఖేశ్వరరావు అన్నారు. మల్లేశ్వరరావును సూపరింటెండెంట్ ఘనంగా సత్కరించారు. కార్యదర్శి కె.మధుసూదనరావు, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వి.హరిబాబు, వీవీ రామకృష్ణ, చక్రధరరావు, సీహెచ్ కోటయ్య, సీహెచ్‌వీ ప్రసాదరాజు, అప్పారి వెంకట సత్యనారాయణ, కె.జాన్సన్, ఆర్.పాపారాయుడు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఇక్కట్లు

ఉప్పలగుప్తం, జనవరి 2: తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డిసెంబరు 31వ తేదీన చల్లపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు సమీపంలో ప్రధాన పైపులైన్ ధ్వంసమైంది. రెండ్రోజులుగా గొల్లవిల్లి, సన్నవిల్లి, ఉప్పలగుప్తం పంచాయతీల పరిధిలో నీటి సరఫరా నిలిచిపోయింది. అయితే మంగళవారం సాయంత్రానికి కూడా పైపులైన్ మరమ్మతులు పూర్తికాలేదు. పైపులైన్ సామగ్రి విజయవాడ నుంచి రావాల్సి ఉన్నందున మరమ్మతుల్లో జాప్యం జరిగిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ తెలిపారు. ఏదో విధంగా ఈనెల 3వ తేదీకి తాగునీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

జన్మభూమి సభలో సొమ్మసిల్లిన వృద్ధుడు

● అర్హతలున్నా మంజూరు కాని పింఛన్
● కొంతకాలంగా ప్రభుత్వ ఆసరా కోసం పోరాటం
● ఆందోళనతో అస్వస్థతకు గురైన పండుటాకు

ఉప్పలగుప్తం, జనవరి 2: సింగరాయపాలానికి చెందిన గుత్తుల అప్పారావు వృద్ధాప్య పెన్షన్ కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం దక్కడం లేదు. అన్ని అర్హతలున్నా అతనికి ప్రభుత్వ ఆసరా అందడం లేదు. మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కూడా ఆయన దరఖాస్తు ఇచ్చేందుకు నీరసంతోనే వచ్చారు. తీవ్ర అస్వస్థతకు గురై కార్యక్రమం జరుగుతున్న ప్రాంగణంలోనే సొమ్మసిల్లిపడిపోయాడు. అక్కడ ఉన్న వారు సపర్యలు చేశారు. వయసు తక్కువగా నమోదు అయిన కారణంగా అతనికి పింఛన్ రాలేదని అధికారులు చెబుతున్నారు. అయితే తన వయసు 70 సంవత్సరాలు ఉంటుందని అయినా ఎందుకు పింఛన్ రావడం లేదో అర్థం కావడం లేదని అప్పారావు అంటున్నారు. దీనిపై ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులును వివరణ కోరగా అప్పారావు వయసుకు సంబంధించి మీసేవ ద్వారా మార్పు చేయించామన్నారు. అయితే 2014 తర్వాత వయసు మార్పు చేసిన ఆధార్‌కార్డులను అంగీకరించడం లేదన్నారు. ఈ కారణంగానే అప్పారావుకు పెన్షన్ మంజూరు కాలేదన్నారు. నోడల్ అధికారులకు యథార్థ పరిస్థితిని వివరిస్తే అతనికి పింఛన్ మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు.



సొమ్మసిల్లిపడిపోయిన వృద్ధుడు

నాయీబ్రాహ్మణుల 'చలో విజయవాడ'

కరప, జనవరి 2: నాయీ బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 30న తలపెట్టిన 'చలో విజయవాడ'ను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు పసలపూడి బాలసుబ్రహ్మణ్యం కోరారు. నడకుదురులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల మంది నాయీబ్రాహ్మణులు ఉన్నారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వర్గానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విజయవాడలో నిర్వహించనున్న మహాజన సభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రత్యేక పూజలు



ఆశీర్వచనం అందిస్తున్న పండితులు

కొత్తపేట, జనవరి 2: ప్రసిద్ధ మందపల్లి మందేశ్వర(శనేశ్వర) ఆలయంలో కోనసీమ పవర్ ప్రాజెక్టు ఎండీ మతుకుమిల్లి రామారావు కుటుంబసభ్యులతో పూజలు చేశారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ బండారు సూర్యనారాయణమూర్తి ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మందేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ రాకుర్తి అనంతమాణిక్యాలరావు, ప్రధాన అర్చకులు అయినవిల్లి శ్రీరామమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్ ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం పనసచెట్టు ప్రాంతానికి చెందిన డ్రైవర్ కొప్పుల రాజలింగేశ్వరరావు (39)మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులవల్ల మనస్తాపం చెందిన అతను ఇంట్లో అందరూ పడుకున్నాక ఉరివేసుకుని చనిపోయాడు. సమాచారమందుకున్న త్రీటౌన్ పోలీసులు రాజలింగేశ్వరరా వు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

• అరటిమార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

• కొబ్బరి మార్కెట్ ధరలు

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

ఉదయం ఉత్సాహం..సాయంత్రం నిరుత్సాహం

- తొలిరోజు జన్మభూమి గ్రామసభలకు స్పందన అంతంతమాత్రమే
- అమలాపురం రూరల్ సభలకు గైర్హాజరైన ఎంపీపీ
- పెన్షన్ల పంపిణీ లేక నిరుత్సాహానికి గురైన లబ్ధిదారులు



సభలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో బుర్రకథ కాలక్షేపంలో లబ్ధిదారులు

(ఆంధ్రజ్యోతి-అమలాపురం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి తొలిరోజు ప్రజా స్పందన అంతంతమాత్రంగానే కనిపించింది. కొన్ని సభలు వెలవెలపోగా, మరికొన్ని సభలు జనంతో కళకళలాడాయి. మొక్కుబడిగా మాత్రమే పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయడం వల్ల చాలా మంది లబ్ధిదారులు తీవ్రమైన నిరుత్సాహానికి గురయ్యారు.

ఉదయం ఉత్సాహం..సాయంత్రం నిరుత్సాహం..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం కోనసీమవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో అట్టహాసంగా ప్రారంభమయ్యింది. అయితే ఉదయం జనంతో ఉత్సాహంగా కనిపించిన సభలు సాయంత్రం జనం లేక వెలవెలబోయాయి. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉప్పలగుప్తం,అల్లవరం, అమలాపురం రూరల్ మండలాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. రూరల్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమిసభకు సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా ముఖ్యఅతిథిగా హాజరై పథకాలను వివరించారు. అయితే అమలాపురం రూరల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభలకు మండల పరిషత్ అధ్యక్షుడు బొర్రా ఈశ్వరరావు గైర్హాజరయ్యారు. అనారోగ్య కారణాల వల్ల సభలకు దూరంగా ఉన్నానని సన్నిహితుల దగ్గర చెబుతున్నప్పటికీ మరికొన్ని రోజుల్లో పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఎంపీపీ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అల్లవరం మండలం గూడాలలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున ప్రభుత్వ పథకాలను వివరించారు. ముమ్మిడివరం, రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో జరిగిన గ్రామసభలకు పెద్దగా ప్రజాస్పందన కనబడలేదు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారుల రాకకోసమే చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చింది.

స్టార్ రేటింగ్స్ పొందిన పంచాయతీలకు రాయితీలు

సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా

అమలాపురం రూరల్, జనవరి 2: ప్రభుత్వం నిర్దేశించిన స్టార్‌రేటింగ్స్‌లో ముందున్న గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలతోపాటు అవార్డులను అందజేస్తుందని సీనియర్ ఐఏఎస్ అధికారి, అమలాపురం డివిజన్ జన్మభూమి ప్రత్యేక అధికారి పాండా చెప్పారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెడ్డిపల్లిలో ప్రారంభమైన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. అనంతరం సవరప్పాలెం, కామనగరువు గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభలకు ఆయన హాజరై గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రకటించిన స్టార్‌రేటింగ్స్ గురించి వివరించారు. సర్పంచ్‌లు చుట్టుగుళ్ల పుణ్యవతి, సత్తి నాగబాబు, రాజులపూడి వెంకటేశ్వరరావు(భీముడు) అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, ఆర్డీవో బీవీ రమణ, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎ.విశ్వేశ్వరరావు, ఎంపీడీవో ఎ.శారారాణి, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, నడింపల్లి ఉదయబాబు, మంద గెద్దయ్య, బడుగు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఎండీ అబ్బాస్‌అలీ, పీవీఆర్‌కే రాజు, చేగొండి సత్యనారాయణమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాండా

జతకలిసే సినిమా షూటింగ్ ప్రారంభం



షూటింగ్ ప్రారంభ సూచికగా క్లాప్ కొడుతున్న రమణబాబు

అమలాపురంటౌన్, జనవరి 2: గీతాకృష్ణా ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న జతకలిసే సినిమా షూటింగ్ మంగళవారం షిరిడీ సాయి స్వర్ణ మందిరంలో ప్రారంభమైంది. యువదర్శకుడు సుదర్శన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. రమేష్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సినిమాలో హీరోగా సూర్య, హీరోయిన్‌గా స్వాతిరెడ్డి నటిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్ ఆధ్వర్యంలో స్క్రిప్టుకు పూజలు చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు క్లాప్ కొట్టారు. కోనసీమ ఫిల్మ్‌క్లబ్ అధ్యక్షుడు గనిశెట్టి రమణలాల్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, నాయకులు ఆర్‌వీ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న దృశ్యం

పెళ్లి కథాంశంతో కుటుంబ కథా చిత్రం తెరకెక్కిస్తున్నట్టు దర్శకుడు సుదర్శనరెడ్డి తెలిపారు. గుర్రం రామకృష్ణారావు, బ్రహ్మాజీ, కృష్ణమోహన్, జ్యోతినాయుడు, ఆదుర్తి శ్రీనివాస్, జాను, కృష్ణవేణి, హరి, కుమార్, మంజుల చౌదరి, మంగారావు తదితరులు నటిస్తున్నారు. కెమెరామన్‌గా హరి, బాబి, కోడైరెక్టర్‌గా పితాని జీవన్ శ్రీనివాస్ పనిచేస్తున్నారు.


మెడికల్ బిల్లును వ్యతిరేకిస్తూ ధర్నా



ఆందోళన నిర్వహిస్తున్న వైద్యులు

అమలాపురం టౌన్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోనసీమశాఖ వైద్యుల బృందం మంగళవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో ధర్నా నిర్వహించింది. లోపాలతో కూడిన బిల్లును సవరించాలని నినాదాలు చేశారు. ఆయూష్ (హోమియోపతి), ఆయుర్వేదం (యునాని)ను అలోపతి వైద్యానికి అనుమతించడం వల్ల సామాన్యులకు అన్యాయం జరిగే పరిసితులు ఉన్నాయని ఆరోపించారు. ఐఎంఏ శాఖ అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్డీవో బీవీ రమణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ జె.శివకుమార్, డాక్టర్లు పీఎస్ శర్మ, రాఘవేంద్రరావు, సీఎస్ మూర్తి, కొప్పినీడి రమణకుమార్, పయ్యావుల సురేష్‌బాబు, ఎం.రామ్మూర్తి, ఝాన్సీ, అయ్యగారి రాధిక, దీక్షితులు, గంధం రామం, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం



సత్యనారాయణను సత్కరిస్తున్న ప్రముఖులు

అమలాపురం టౌన్, జనవరి 2: న్యూఢిల్లీలో మహాత్మ పూలే జాతీయ అవార్డునందుకున్న కడలి సత్యనారాయణను మంగళవారం సత్కరించారు. కిమ్స్ ప్రాంగణంలో ది కోనసీమ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కిమ్స్ విద్యాసంస్థల అధినేత కేవీవీ సత్యనారాయణరాజు(చైతన్యరాజు) మాట్లాడుతూ సత్యనారాయణ అవార్డు అందుకోవడం ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్సీ, కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్‌వర్మ, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎన్.లక్ష్మణరావు, మహ్మద్ రఫీ, కంబాల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల 'చలో విజయవాడ'

కడప, జనవరి 2: నాయీ బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 30న తలపెట్టిన 'చలో విజయవాడ'ను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు పసలపూడి బాలసుబ్రహ్మణ్యం కోరారు. నడకుదురులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల మంది నాయీబ్రాహ్మణులు ఉన్నారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వర్గానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విజయవాడలో నిర్వహించనున్న మహాజన సభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రత్యేక పూజలు



ఆశీర్వచనం అందిస్తున్న పండితులు

కొత్తపేట, జనవరి 2: ప్రసిద్ధ మందపల్లి మందేశ్వర(శనేశ్వర) ఆలయంలో కోనసీమ పవర్ ప్రాజెక్టు ఎండీ మతుకుమిల్లి రామారావు కుటుంబసభ్యులతో పూజలు చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ బండారు సూర్యనారాయణమూర్తి ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మందేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాకుర్తి అనంతమాణిక్యాలరావు, ప్రధాన అర్చకులు అయినవిల్లి శ్రీరామమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్ ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 2: రాజమహేంద్రవరం పనసచెట్టు ప్రాంతానికి చెందిన డ్రైవర్ కొప్పుల రాజలింగేశ్వరరావు (39)మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులవల్ల మనస్తాపం చెందిన అతను ఇంట్లో అందరూ పడుకున్నాక ఉరివేసుకుని చనిపోయాడు. సమాచారమందుకున్న త్రీటౌన్ పోలీసులు రాజలింగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

• అరటిమార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ట రూ.	గరిష్ట రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

• కొబ్బరి మార్కెట్ ధరలు

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

ఉదయం ఉత్సాహం..సాయంత్రం నిరుత్సాహం

- తొలిరోజు జన్మభూమి గ్రామసభలకు స్పందన అంతంతమాత్రమే
- అమలాపురం రూరల్ సభలకు గైర్హాజరైన ఎంపీపీ
- పెన్షన్ల పంపిణీ లేక నిరుత్సాహానికి గురైన లబ్ధిదారులు



సభలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో బుర్రకథ కాలక్షేపంలో లబ్ధిదారులు

(ఆంధ్రజ్యోతి-అమలాపురం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి తొలిరోజు ప్రజా స్పందన అంతంతమాత్రంగానే కనిపించింది. కొన్ని సభలు వెలవెలపోగా, మరికొన్ని సభలు జనంతో కళకళలాడాయి. ముక్కుబడిగా మాత్రమే పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయడం వల్ల చాలా మంది లబ్ధిదారులు తీవ్రమైన నిరుత్సాహానికి గురయ్యారు.

ఉదయం ఉత్సాహం..సాయంత్రం నిరుత్సాహం..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం కోనసీమవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో అట్టహాసంగా ప్రారంభమయ్యింది. అయితే ఉదయం జనంతో ఉత్సాహంగా కనిపించిన సభలు సాయంత్రం జనం లేక వెలవెలబోయాయి. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉప్పలగుప్తం,అల్లవరం, అమలాపురం రూరల్ మండలాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. రూరల్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమిసభకు సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా ముఖ్యఅతిథిగా హాజరై పథకాలను వివరించారు. అయితే అమలాపురం రూరల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభలకు మండల పరిషత్ అధ్యక్షుడు బొర్రా ఈశ్వరరావు గైర్హాజరయ్యారు. అనారోగ్య కారణాల వల్ల సభలకు దూరంగా ఉన్నానని సన్నిహితుల దగ్గర చెబుతున్నప్పటికీ మరికొన్ని రోజుల్లో పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఎంపీపీ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అల్లవరం మండలం గూడాలలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున ప్రభుత్వ పథకాలను వివరించారు. ముమ్మిడివరం, రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో జరిగిన గ్రామసభలకు పెద్దగా ప్రజాస్పందన కనబడలేదు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారుల రాకకోసమే చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చింది.

స్టార్ రేటింగ్స్ పొందిన పంచాయతీలకు రాయితీలు

సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా



సమావేశంలో మాట్లాడుతున్న పాండా

అమలాపురం రూరల్, జనవరి 2: ప్రభుత్వం నిర్దేశించిన స్టార్‌రేటింగ్స్‌లో ముందున్న గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలతోపాటు అవార్డులను అందజేస్తుందని సీనియర్ ఐఏఎస్ అధికారి, అమలాపురం డివిజన్ జన్మభూమి ప్రత్యేక అధికారి పాండా చెప్పారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెడ్డిపల్లిలో ప్రారంభమైన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. అనంతరం సవరప్పాలెం, కామనగరువు గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభలకు ఆయన హాజరై గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రకటించిన స్టార్‌రేటింగ్స్ గురించి వివరించారు. సర్పంచ్‌లు చుట్టుగుళ్ల పుణ్యవతి, సత్తి నాగబాబు, రాజులపూడి వెంకటేశ్వరరావు(భీముడు) అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, ఆర్డీవో బీవీ రమణ, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎ.విశ్వేశ్వరరావు, ఎంపీడీవో ఏ.శారారాణి, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, నడింపల్లి ఉదయబాబు, మంద గెద్దయ్య, బడుగు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఎండీ అబ్బాస్‌అలీ, పీవీఆర్‌కే రాజు, చేగొండి సత్యనారాయణమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జతకలిసే సినిమా షూటింగ్ ప్రారంభం



షూటింగ్ ప్రారంభ సూచికగా క్లాప్ కొడుతున్న రమణబాబు



సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న దృశ్యం

అమలాపురంటౌన్, జనవరి 2: గీతాకృష్ణా ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న జతకలిసే సినిమా షూటింగ్ మంగళవారం షిరిడీ సాయి స్వర్ణ మందిరంలో ప్రారంభమైంది. యువదర్శకుడు సుదర్శన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. రమేష్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సినిమాలో హీరోగా సూర్య, హీరోయిన్‌గా స్వాతిరెడ్డి నటిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ ఆధ్వర్యంలో స్క్రిప్టుకు పూజలు చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్లకొలను తాతాజీ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు క్లాప్ కొట్టారు. కోనసీమ ఫిల్మ్‌క్లబ్ అధ్యక్షుడు గనిశెట్టి రమణలాల్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, నాయకులు ఆర్‌వీ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెళ్లి కథాంశంతో కుటుంబ కథా చిత్రం తెరకెక్కిస్తున్నట్టు దర్శకుడు సుదర్శనరెడ్డి తెలిపారు. గుర్రం రామకృష్ణారావు, బ్రహ్మాజీ, కృష్ణమోహన్, జ్యోతినాయుడు, ఆదుర్తి శ్రీనివాస్, జాను, కృష్ణవేణి, హరి, కుమార్, మంజుల చౌదరి, మంగారావు తదితరులు నటిస్తున్నారు. కెమెరామన్‌గా హరి, బాబి, కోడైరెక్టర్‌గా పితాని జీవన్ శ్రీనివాస్ పనిచేస్తున్నారు.

మెడికల్ బిల్లును వ్యతిరేకిస్తూ ధర్నా



ఆందోళన నిర్వహిస్తున్న వైద్యులు

అమలాపురం టౌన్, జనవరి 2:కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోనసీమశాఖ వైద్యుల బృందం మంగళవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో ధర్నా నిర్వహించింది. లోపాలతో కూడిన బిల్లును సవరించాలని నినాదాలు చేశారు. ఆయుష్ (హోమియోపతి), ఆయుర్వేదం (యునాని)ను అలోపతి వైద్యానికి అనుమతించడం వల్ల సామాన్యులకు అన్యాయం జరిగే పరిసితులు ఉన్నాయని ఆరోపించారు. ఐఎంఏ శాఖ అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్డీవో బీవీ రమణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ జె.శివకుమార్, డాక్టర్లు పీఎస్ శర్మ, రాఘవేంద్రరావు, సీఎస్ మూర్తి, కొప్పినీడి రమణకుమార్, పయ్యావుల సురేష్‌బాబు, ఎం.రామ్మూర్తి, ర్యూస్నీ అయ్యగారి రాధిక, దీక్షితులు, గంధం రామం, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం



సత్యనారాయణను సత్కరిస్తున్న ప్రముఖులు

అమలాపురం టౌన్, జనవరి 2: న్యూఢిల్లీలో మహాత్మ పూలే జాతీయ అవార్డునందుకున్న కడలి సత్యనారాయణను మంగళవారం సత్కరించారు. కిమ్స్ ప్రాంగణంలో ది కోనసీమ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కిమ్స్ విద్యాసంస్థల అధినేత కేవీవీ సత్యనారాయణరాజు(చైతన్యరాజు) మాట్లాడుతూ సత్యనారాయణ అవార్డు అందుకోవడం ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్సీ కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్‌వర్మ, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎన్.లక్ష్మణరావు, మహ్మద్ రఫీ, కంబాల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర దీపాలంకరణ



బిక్కవోలు, జనవరి 2: కొంకుదురు బుడతలమామిడి వద్దనున్న వెంకటేశ్వరుని ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి ఆలయంలో సహస్ర దీపాలంకరణ జరిగింది. ప్రత్యేక అలంకరణలో వున్న కళ్యాణ వెంకటేశ్వరున్ని దర్శించడానికి భక్తులు బారులు తీరారు. రుత్వికులు రమణశర్మ, భాస్కరశర్మల ఆధ్వర్యంలో పదిమంది వేదపండితులు శ్రీవారికి ఊంజల్‌సేవ జరిపారు. సామూహిక విష్ణుసహస్రనామ పారాయణ, గోవిందనామస్మరణ నిర్వహించారు.

సమాచారం

ఇన్‌చార్జి వ్యవసాయాధికారిగా రామతులసి

రంగంపేట, జనవరి 2: మండల వ్యవసాయ అధికారిగా రాజమండ్రి విత్తనాలశాఖ ఏవో రామతులసి నియమితులయ్యారు. ఇక్కడి ఏవో గౌరీదేవి మెటర్నిటీ లీవులో వెళ్లటంతో రాజమండ్రిలోని విత్తనాల విభాగం ఏవోను ఇక్కడ ఇన్‌చార్జిగా నియమించారు. దీంతో ఆమె చార్జి తీసుకుని జన్మభూమి మాఊరు కార్యక్రమాలలో పాల్గొన్నారు.



ధనమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

బిక్కవోలు, జనవరి 2: కొంకుదురులోని ధనమ్మతల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈసందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు లలితా సహస్రనామ పారాయణ చేశారు. ఆధ్యాత్మికవేత్త వెలగల సత్యనారాయణరెడ్డి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. వెలగల నాగిరెడ్డి, సరోజిని దంపతులు ప్రసాద వితరణ చేశారు.

వాహనాల తనిఖీ

బిక్కవోలు, జనవరి 2: మెయిన్ రోడ్డులో మంగళవారం బిక్కవోలు ఎస్‌ఐ బి.వినయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేసారు. ఈసందర్భంగా రికార్డులు, లైసెన్సులు, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 19 మందిపై కేసులు నమోదు చేసి రూ.2200 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

శ్రీదేవి మిల్క్ డెయిరీ కృషి భేష్

అనపర్తి, జనవరి 2: రైతుల సంక్షేమం కోసం శ్రీదేవి మిల్క్ డెయిరీ చేస్తున్న కృషి అభినందనీయమని నేత్ర వైద్యులు, రాష్ట్ర నేత్ర వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ తేతలి సత్యనారాయణరెడ్డి అన్నారు. మిల్క్ డెయిరీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలండర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డెయిరీ అధినేత పోతంశెట్టి శ్రీనివాసరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు వెలగల పణికృష్ణారెడ్డి, జీబీఆర్ విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి(కొండబాబు) తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రిసోర్సుపర్సన్‌కు సత్కారం

బిక్కవోలు, జనవరి 2: చెత్త నుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ముందంజలో వున్న జిల్లా రిసోర్సున్ ఎంఎస్ఎన్ రెడ్డిని తొస్సిపూడి గ్రామసభలో అనపర్తి ఎమ్మెల్యే సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈకేంద్రాల ఏర్పాటు వల్ల గ్రామాలు పరిశుభ్రంగా వుండడంతో పాటు పంచాయతీలకు ఆదాయం కూడా సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ద్వారంపూడి సూరారెడ్డి, జిల్లా వనరుల కేంద్ర సిబ్బంది లక్షణరావు, రవిశంకర్, గోపాలరాజు, క్రిష్ణగోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	**అదిరింది**
సత్యగౌరి	**ఒక్కడు మిగిలాడు**



అనపర్తి మండలం దుప్పలపూడి జన్మభూమిలో గర్భిణిలకు సారె అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



రంగంపేట జన్మభూమి గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి, జనవరి 2: రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం దుప్పలపూడి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. అదే విధంగా చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీమంతాల కార్యక్రమంలో గర్భిణిలకు పుసుపు, కుంకుమలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, మండల ప్రత్యేకాధికారి కాకి నాగేశ్వరరావు, ఎంపీడీవో మాలతి, తహసీల్దార్ ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ పేదల పార్టీ: పేదల కష్టం తెలిసిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి అన్నారు. రామవరంలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తేనెల శ్రీనివాస్, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి రామ్మూర్తిరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, కేవీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే జన్మభూమి

రంగంపేట, జనవరి 2: ప్రజలు జన్మభూమి-మాఊరు గ్రామసభలో తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవాలని జడ్పీ వైస్ ఛైర్మన్ పి.నళినీకాంత్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్.త్రిమూర్తులు కోరారు. మంగళవారం జన్మభూమిలో భాగంగా నల్లమిల్లి గ్రామంలో సర్పంచ్ కె.సీత అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడారు. అంతకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని ఎంపీడీవో వినిపించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను జడ్పీ వైస్ ఛైర్మన్ నళినీకాంత్, ఎంపీపీ ఎన్.వీరవేణి, ఆస్పతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎన్.త్రిమూర్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగలత, తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతురాజు, ఎఈలు శ్రీనివాసరావు, భరత్‌రావు పాల్గొన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి లక్ష్మీదేవి, పశువైద్యురాలు సుప్రియ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.

ప్రజల మనోభావాలు తెలుసుకోవాలి: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు ఎలా ఉందో ప్రజల నుంచే తెలుసుకోవాలని ఎమ్మెల్యే ఎన్.రామకృష్ణారెడ్డి తెలిపారు. జన్మభూమిలో భాగంగా ఆయన సర్పంచ్ పులుగుల రాజు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రసంగించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ సంక్షేమం-సంతృప్తి అంశాలపై సంక్షేమ పథకాల మార్గదర్శిని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నల్లమిల్లి, సింగంపల్లి గ్రామాలలో 18 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని తహసీల్దార్ కృష్ణమూర్తి తెలిపారు. గ్రామసభలో ప్రజల అర్జీలను ఈ రోజే ఆన్‌లైన్ చేయిస్తామని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ నళినీకాంత్, ఎంపీపీ ఎన్.వీరవేణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్.త్రిమూర్తులు, ఆత్మ డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కె.రాంబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు వి.సత్తిబాబు, అన్నవరం పాలకమండలి సభ్యుడు దేవదానరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు, జనవరి 2: ప్రజల సమస్యలు పరిష్కరించడానికే చంద్రబాబు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. తొస్సిపూడిలో మంగళవారం ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ ద్వారంపూడి సూరారెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు అధికారులు వెళ్లి సత్వరమే పరిష్కరిస్తారన్నారు. అనంతరం పలువురు గర్భిణిలకు సీమంతాలు జరిపారు. కార్యక్రమంలో జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి సీతామహలక్ష్మి, ఎంపీపీ బేరా వేణమ్మ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థాన పాలకమండలి సభ్యులు సత్తి దేవానందరెడ్డి, బిక్కవోలు పీహెచ్‌సీ ఛైర్మన్ తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ తేజోమణి, అశోక్‌కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జన్మభూమి ప్రసంగం: జన్మభూమి-మావూరులో భాగంగా చంద్రబాబు చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. రంగాపురం పంచాయతీలో మంగళవారం టీవీ ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు కార్యదర్శి ప్రసాద్ చంద్రబాబు ప్రసంగాన్ని వినిపించారు.



బిక్కవోలులో వాలీబాల్ జట్లను పరిచయం చేసుకుంటున్న హెచ్ఎం రాఘవరెడ్డి

వాలీబాల్ పోటీలు ప్రారంభం

బిక్కవోలు, జనవరి 2: జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలలో భాగంగా మంగళవారం బిక్కవోలు ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు జరిపారు. గ్రామంలో 25 యేళ్లలోపు యువకులు, యువతులకు వేర్వేరుగా పోటీలు జరిపారు. క్రీడాకారులను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిచయం చేసుకున్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన వారికి త్వరలో మండలస్థాయిలో పోటీలు జరుపుతామని మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య తెలిపారు.

విద్యార్థులకు యూనిపామ్‌ల పంపిణీ



దొంతమూరులో విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు

రంగంపేట, జనవరి 2: దొంతమూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిపామ్‌లను టీడీపీ మం డల అధ్యక్షుడు వి.సత్తిబాబు పం పిణీ చేశారు. ప్రతీ విద్యార్థికి రెండుజతల యూనిపామ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాయమ్మ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు జటప్రోలు వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభం

అనపర్తి, జనవరి 2: జగతిని జాగృతం చేసేవి కళలేనని వాటిని ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రముఖ వైద్యురాలు స్వర్ణలత అన్నారు. అనపర్తిలోని శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపంలో ఎనిమిది రోజులపాటు జరుగనున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలను మంగళవారం రాత్రి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమంలో కాకినాడకు చెందిన ఆకొండి శ్రీనివాస రాజారావు ఆలపించిన గాత్ర కచేరి ఆకట్టుకుంది. కార్యక్రమంలో సంగీత కళా సమితి ఉపాధ్యక్షులు తమలంపూడి చినఆదిరెడ్డి, కోశాదికారి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి కార్యదర్శి కొవ్వూరి రఘునాధరెడ్డి, పారిశ్రామికవేత్త మేడపాటి చెల్లారెడ్డి, కర్రి సాంబశివరెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, రెడ్డి సతీష్, మిరియాల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



త్యాగరాజ ఆరాధనోత్సవాలను ప్రారంభిస్తున్న వైద్యురాలు స్వర్ణలత



ఆరాధనోత్సవాలలో గాత్ర కచేరి చేస్తున్న ఆకొండి శ్రీనివాస రాజారావు

కాకినాడ సిటీ

నియోజకవర్గం

కళాజాత ప్రారంభం

కాకినాడ అర్బన్; జనవరి 2: రాజా ట్యాంకు ఆవరణలోని జన్మభూమి స్ఫూర్తి కేంద్రంలో మంగళ వారం రాత్రి కళాజాతాలను మేయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ కె.శివపార్వతి, అదనపు కమిషనర్ వై.శ్రీనివాస రావు, కార్పొరేటర్లు, అధికారు లు పాల్గొన్నారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

5వ విడత జన్మభూమి సభలో ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కాకినాడ రూరల్, జనవరి 2: అర్హులైన పేద ప్రజలంద రికీ సంక్షేమ ఫలాలు అందించి వారికి సామాజిక, ఆర్థిక భద్రత క ల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం నేమాం లో 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలను మంగళవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రూరల్ ప్రత్యేకాధికారి భవాని అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే టీడీపీ మూడున్నరేళ్ల పాల నలో రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివ రించారు. వెనుకబడిన తరగతులకు బీసీ కార్పొరేషన్ నుంచి 50 శాతం సబ్సిడీతో గ్రూపు రుణాలను మంజూరు చేశామన్నారు. 400 మందికి తక్కువ కాకుండా కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సి డీతో రుణాలను ఇస్తున్నామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు రూ.3 కోట్లు ఇచ్చామన్నారు. నేమాంలో నూతనంగా 60 మం దికి పింఛన్లు, 33 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యా యన్నారు. నియోజకవర్గంలో రైతు రథం పథకం ద్వారా 62 ట్రాక్ట ర్లను రూ1.50 లక్షల సబ్సిడీతో రైతులకు అందజేశామని తెలి పారు. డీఆర్డీఏ మల్లిబాబు మాట్లాడుతూ తెలుగును మర్చిపో తున్న ఈ రోజుల్లో చిన్నారులు తెలుగు పద్యాలను అనర్గళంగా చెప్పడం ఎంతో సంతోషమన్నారు. పలు ప్రభుత్వ శాఖల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంత రం చంద్రన్న సంక్రాంతి కానుకల కిట్లను, నూతనంగా మంజూ రైన రేషన్ కార్డులను, పింఛను మంజూరు పత్రాలను అందజేశా రు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పి.వెంకటా పురం జన్మభూమి సభలో నూతనంగా మం జూరైన రేషన్ కా ర్డులు, పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, సర్పంచ్ కాటూరి కొండబాబు, ఎంపీపీ పుల్ల సు ధాచందు, జడ్పీటీసీ సత్యవతీ చలపతి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, వైస్ ఎంపీపీ కర్రి గోపాలకృష్ణ, ఏఈలు, డీఈలు, డాక్టర్ ప్రభాకర్, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ సింహాద్రి, టీడీపీ నాయకుడు సీతయ్యదొర, ఎంపీటీసీ దుర్గ, సాంఘిక సంక్షే మాధికారి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్

కాకినాడ రూరల్, జనవరి 2: స్థానిక ఈశ్వర్‌నగర్‌లోని మోహన్ జూని యర్, డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో వి ద్యార్థులు పండూరు, తమ్మవరం గ్రా మా ల్లో మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహిం చారు. గ్రామాల్లో పరిస రాలను శుభ్రప రిచి, మురికికాల్వల్లో బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.మోహ న్‌రావు, కార్యదర్శి ఎం.వెంకటేష్, ప్రిన్సి

సినిమాలు

ఆనంద్	2 కంట్రీస్
అంజని	ప్రాజెక్టు డెడ్
గీత్	జ్యూమాంజి వెల్‌కమ్ టు ద జంగల్
సంగీత్	ఒక్క క్షణం
దేవీస్క్రీన్1	ఎంసీఏ మిడిల్‌క్లాస్
అబ్బాయి	
దేవీస్క్రీన్ 2	ఒక్కక్షణం
దేవీస్క్రీన్ 3	2 కంట్రీస్
శ్రీప్రియ	హలో
పద్మప్రియ	ఎంసీఏ మిడిల్‌క్లాస్
అబ్బాయి	
సీ1	ఎంసీఏ మిడిల్‌క్లాస్
అబ్బాయి	
సీ2	హలో
మయూరి	....
సత్యగౌరి	గృహం
తిరుమల	జ్యూమాంజి వెల్‌కమ్ టు ద జంగల్
వీర్‌కమల్	2 కంట్రీస్
లక్ష్మి	2 కంట్రీస్

రైతుబజారు ధరలు

ఉల్లి	38-40
అల్లం	48
బంగాళాదుంప	11-15
నీటి వంకాయ	20
తెల్ల వంగ	24
ముప్వ వంకాయ	20
మెట్ట వంకాయ	24
బెండకాయ	26
బీరకాయ	44
దొండకాయ	30
కాకరకాయ	28
ఆకాకరకాయ	60
చిక్కుళ్లు	20
బొబ్బర్లు	20
గోరుచిక్కుళ్లు	24
దోస	14
క్యారెట్	46
బీట్‌రూట్	30
కంద	30
చేమ	32
చిలగడదుంప	30
క్యాబేజి	24
టమాటా	10
అనబ (ఒకటి)	18-20
అరటి (ఒకటి)	3-5
మునగ (ఒకటి)	5-8
మామిడి (ఒకటి)	20
పొట్లకాయ (ఒకటి)	12-14
కాలిఫ్లవర్ (ఒకటి)	15-18
బరంపురం మిర్చి	34
సన్నాలు మిర్చి	28
బజ్జి మిర్చి	40
క్యాప్సికమ్	40
కీరదోస	20
బీన్స్	74
ముల్లంగి	20
కొత్తిమీర	20
పుదీనా	50
కరివేపాకు	55
దబ్బకాయ	12-14

భానుగుడి

తాగునీటి పథకాన్ని ప్రారంభించనున్న నారా లోకేష్



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కాకినాడ రూరల్, జనవరి 2: కాకినాడ రూరల్ మండలం పండూరులో నూతనంగా నిర్మించిన మంచినీటి పథకాన్ని రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 6వ తేదీన ప్రారం భిస్తారని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆమె మంచినీటి పథకం పనులను పరిశీలించారు. అనంత రం మాట్లాడుతూ బీచ్‌ఫెస్టివల్ సందర్భంగా ఈ పథకాన్ని సీఎం తో ప్రారంభింపచేసేందుకు ఏర్పాట్లు చేశామని, అయితే ఆ సమయంలో ఆయన సీఎం విదేశీ పర్యటనలో ఉన్నారన్నారు. 6న జిల్లాలో పర్యటించే మంత్రి లోకేష్ మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. తూరంగిలో మంచినీటి పథకం పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. పండూరు మంచినీటి పథకం ద్వారా కాకినాడ రూరల్ మండలంలోని 16 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కలుగుతుందన్నారు. తూరంగి మంచినీటి పథకం ద్వారా 6 గ్రామాలకు, కరప మంచి పథకం ద్వారా 7 గ్రామాలకు, వేళంగి మంచినీటి పథకం ద్వారా 8గ్రామాలకు, గొడ్డటిపాలెం మంచినీటి పథకం ద్వారా 2 గ్రామాలకు, గొర్రిపూడి మంచినీటి పథకం ద్వారా ఒక గ్రామానికి మంచినీరు సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో రూరల్ నియో జకవర్గంలోని మొత్తం 43 గ్రామాలకు మంచినీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించనున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, జడ్పీటీసీ సత్యవతీచలపతి, పండూరు ఉప సర్పంచ్ బావిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

జీజీహెచ్, జనవరి 2: కడుపునొప్పి తాళలేక ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. వివరాలిలా ఉన్నాయి. కాజు లూరు మండలం శీలలంకకు చెందిన జల్లి మీనా (20) కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఆమెకు సోమవారం రాత్రి నొప్పి మరింత తీవ్రతరం కావడంతో తట్టుకో లేక ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగే సింది. తీవ్ర అవస్థతకు గురైన మీనాను కుటుంబీకులు 108 అంబులెన్సులో జీజీహె చ్‌కు తరలించగా చికిత్స పొందుతోంది. గొల్ల పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ నలుగురు మృతి

జీజీహెచ్, జనవరి 2: వేర్వేరు ప్రాంతాలకు చెందిన నలుగురు వివిధ కారణా లతో కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందారు. పోలీ సులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.... రావులపాలెం మండలం ఈత కోటకు చెందిన మందా వెంకటేశ్వరరావు (38) గత నెల 29న ఈతకోటలో జరిగిన భారీ అగ్నిప్రమా దంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని జీజీహెచ్‌కు తరలించగా చికి త్స పొం దుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. రావులపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తుని మండలం తేటగుంటకు చెందిన రాయి నాగేశ్వరరావు (50) వ్యక్తిగత కారణాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురై గత నెల 26న పురుగుల మందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని కుటుంబీకులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందాడు. తుని రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముమ్మిడివరం మండలం చిన కొత్తలంకు చెందిన పాతూరి సుబ్బరాజు (55) గత ఏడాది డిసెంబరు 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డా డు. స్థానికుడు అతడిని జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విష మించి మంగళవారం మృతి చెందాడు. ముమ్మిడివరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు చెందిన శ్రీ వల్లి కనకరాజు (22) సామర్లకోటలో గ త ఏడాది డిసెంబరు 24న విద్యుత్ పోల్‌కు పెయింటింగ్ వేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబీకులు అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికి త్స చేయించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం కనకరాజును కుటుంబీకులు జీజీహెచ్‌కు తరలించగా చికి త్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. సామర్లకోట పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నరసింహావతారంలో వేణుగోపాలుడు



విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తున్న భజన మండలి సభ్యులు

నాగమల్లితోట జంక్షన్, జనవరి 2: కా కినాడ దేవాలయం వీధిలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసం మహోత్సవాల్లో భాగంగా స్వామివారు మంగళవారం నర సింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉద యం నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈవో అడబాల శ్రీనివాసరావు భక్తులకు తీర్థ ప్రసాత వితరణ చేయించారు. సాయంత్రం వసుంధర భజన మండలి సభ్యులు సహస్రనామ పారాయణ చేశారు.

భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

దేవాలయం వీధిలోని శ్రీభీమేశ్వర ఆలయంలో మంగళవారం భీమేశ్వరుడి జన్మ నక్షత్రం (ఆరుద్ర నక్షత్రం) లక్షపత్రి పూజలు నిర్వ హించారు. ఆ నక్షత్రంలో జన్మించిన వారంతా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించుకుని స్వామిని దర్శించుకున్నారు. ఈవో అడబాల శ్రీనివాసరావు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

'రోటరీ సేవలు సమాజానికి వరం'

కాకినాడ అర్బన్, జనవరి 2: రోటరీ సేవలు సమాజానికి వరం అని రోటరీ జిల్లా పూర్వ గవర్నర్ కేవీఎస్ ఆంజనేయమూర్తి పేర్కొన్నారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ వాకచర్ల సూర్యం, ఎలక్ట్ గవర్నర్ వీరభదారెడ్డి, జీకే శ్రీనివాస్ మాట్లాడుతూ తాము సమాజానికి సేవ అందించాలన్న భావనకు అంకితమయ్యామన్నారు. కార్యక్రమంలో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు ఉదయభాను, స్మార్ట్‌సిటీ క్లబ్ అధ్యక్షుడు వాకచర్ల రవి, కురెళ్ల సత్యనారాయణ, గ్రంధి రాజా, వై.వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు



రేషన్ కార్డుల కోసం ఎమ్మెల్యేను అడుగుతున్న ప్రజలు

సమస్యలు లేని ఆదర్శ నగరంగా కాకినాడ

'జన్మభూమి' సభలో ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ అర్బన్, జనవరి 2: సమస్యలు లేని ఆదర్శ నగరంగా కాకినాడను తీర్చిదిద్దుతామని, జన్మభూమి ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా నగరంలోని 5వ డివిజన్ పేర్రాజుపేట కేఎస్ఎం నగరపాలక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత జన్మభూమిలో సమస్యలను తెలుసుకుని పరిష్కరించామన్నారు. ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి ఇదో వేదికన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని మేలు చేయాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రేషన్ కార్డు, పింఛను, పారిశుధ్యం, తాగునీరు సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేని వారికి ఇచ్చామని, ఒక మనిషికి ఐదు కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 78వేల రేషన్ కార్డులు వున్నాయన్నారు. కార్డుదారులకు ప్రతీ నెలా రూ.2.95 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు. డ్వాక్రా సంఘాల్లో ఒక్కో సభ్యురాలికి ఇప్పటికే రూ.6 వేలు మాఫీ చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రన్న బీమా పథకం ప్రవేశ పెట్టిందన్నారు. లబ్ధిదారుడు రూ.15 చెల్లిస్తే, ప్రభుత్వం రూ.165 చెల్లిస్తుందని తద్వారా బీమా వర్తిస్తుందన్నారు. నగరంలో లక్షా 3,500 మంది బీమా చేయించుకున్నారన్నారు. గర్భిణి ప్రసవించే వరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల నుంచి మూడు వేల మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారన్నారు. నగరంలో 220 ఎల్ఈ డీ లైట్లు వేశామని, 658 కుళాయిలు ఉన్నాయని, కొత్తగా 82 కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, తెల్లరేషన్ కార్డు గల వారికి రూ. 200కే కుళాయి కనెక్షన్ ఇస్తున్నామన్నారు. సభలో మేయర్ సుంకర పావని, కమిషనర్ కె.శివపార్వతి, డివిజన్ కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం, ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



గర్భిణికులకు సీమంతాలు చేసిన ఐసీడీఎస్ అధికారులు



చంద్రన్న బీమా పాలసీ పట్టాలతో మహిళలు

పలు డివిజన్ లలో సందడిగా జన్మభూమి సభలు

కాకినాడ అర్బన్, జనవరి 2: నగరంలోని పలు డివిజన్లలో మంగళవారం జన్మభూమి సభలు సందడిగా సాగాయి. 4వ డివిజన్ సభ ఎండోమెంట్ కాలనీ స్కూలు, 6వ డివిజన్ సభ రేచెర్లపేట స్కూలు, 7వ డివిజన్ సభ రేచెర్లపేట కమ్యూనిటీ హాలు, 8వ డివిజన్ సభను ఇందిరా కాలనీలో నిర్వహించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి అన్నారు. అనంతరం చంద్రన్న బీమా పాలసీ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఆయా డివిజన్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు జరిపారు. చంద్రన్న బీమా పాలసీదారుల నామినీలకు ప్రీమియం సొమ్ము అందజేశారు. రేచెర్లపేట కమ్యూనిటీ హాలులో జరిగిన సభలో పలువురు తమకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని మొరపెట్టుకున్నారు. మేయర్ సుంకర పావని, కమిషనర్ కె.శివ పార్వతి, కార్పొరేటర్లు బండి సత్యనారాయణ, అంబటి క్రాంతి, అడ్డూరి వరలక్ష్మి, తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం, ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ సి.విజయ్‌కుమార్, రెవెన్యూ అధికారులు ఆకుమర్తి శామ్యూల్, డీవీఎస్ఎన్ మురళి, ఐసీడీఎస్ సీడీపీవో పంతం సావిత్రి, డీఈలు సుబ్బారావు, మాధవి, ఆర్ఐలు కామిరెడ్డి వరప్రసాద్, సుబ్బారావు, ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, టీడీపీ అధ్యక్షుడు సుంకర తిరుమల కుమార్, బీజేపీ నాయకులు ఎన్ వీ సాయిబాబా, బండారు భాస్కర్, గోడి వెంకట్, టీడీపీ నాయకులు మోసా పేతూరు, రాజాన సూర్యప్రకాష్, తుమ్మల రమేష్, గద్దేపల్లి దాసు, అంబటి చిన్న, యాసలపు శ్రీకాంత్ , వడిశెల దాలమ్మ పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలపై సీఐటీయూది ధృతరాష్ట్రుని పాత్ర

కార్పొరేషన్, జనవరి 2: మునిసిపల్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ధృతరాష్ట్రుని పాత్ర పోషిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కిర్ల కృష్ణారావు ఎద్దేవా చేశారు. మంగళవారం కార్పొరేషన్ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షుడు మీసాల అనంతరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసగించారు. రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా అమలు చేయాలని చూస్తూ జీవో నెం.279ని మునిసిపల్ కార్మికులపై రుద్దుతుంటే... దానికి వ్యతిరేకంగా మునిసిపల్ జేఏసీ దశలవారీ ఆందోళనతో పాటు మూడు రోజుల సమ్మెను విజయవంతం చేశామన్నారు. అంతటితో ఆగకుండా మరికొన్ని డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుదామని జేఏసీ నిర్ణయం తీసుకుందన్నారు. డీఎంఈతో చర్చలలో భాగంగా ఒక్కరోజు వాయిదా అడిగామని, అయితే ఆ విషయం పక్కన పెట్టి జేఏసీ నిర్ణయాన్ని కాదని సీఐటీయూ సమ్మెకు దిగడం, పైగా ఏఐటీయూసీపై విమర్శలు చేయడం ఏమిటని విమర్శించారు. ఈ చర్యలు కేవలం జేఏసీని చీల్చడమే పనిగా జరుగుతున్నాయన్నారు. జేఏసీలో ఉన్న సీఐటీయూ ఇక మీదట అటువంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఏఐటీయూసీ కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని, జేఏసీ నిబంధనలకు వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్న సీఐటీయూ తీరు మార్చుకోవాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉప్పలపాటి చంద్రబోస్, జిల్లా నాయకులు బొబ్బిలి సత్యనారాయణ, తుపాకుల నారాయణ, ఆకుల ఆశోక్‌కుమార్, నిమ్మకాయల వెంకటరమణ, ఆకుల గీత, అల్ల సుభద్ర, నావేటి కుమారి, తుపాకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హస్తకళలను ప్రోత్సహించాలి



హస్తకళ, చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న మేయర్ పావని

నాగమల్లితోట జంక్షన్, జనవరి 2: హస్తకళలను అందరూ ప్రోత్సహించాలని మేయర్ సుంకర పావని కోరారు. లేపాక్షి క్రాఫ్ట్‌బజార్ ఆధ్వర్యంలో డీసీఎంఎస్ మైదానంలో ఏర్పాటు చేసిన హస్తకళ, చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్‌ను మేయర్ మంగళవారం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన కళాకారులకు ప్రభుత్వం ప్రతీనెలా రూ.500 పింఛను ఇస్తోందన్నారు. హస్తకళాకారుల వృత్తి నైపుణ్యం పెంచడానికి, కొత్త కళాకారులను ప్రోత్సహించడానికి అన్ని హస్తకళలలో వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ హస్తకళలను, చేనేత వస్త్రాలను, కళాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. ఎగ్జిబిషన్‌లో వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వృత్తి కళాకారులను ప్రోత్సహించినట్టు ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, 1వ డివిజన్ కార్పొరేటర్ లోవబాబు, లేపాక్షి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు టీవీఎన్ఆర్ కుమార్, ఇన్‌చార్జి సీహెచ్ వీరబాబు పాల్గొన్నారు.

పెగోడా స్కూల్లో బల్లలకోసం ఐడీఏ విరాళం



హెచ్ఎంకు చెక్కు, పిల్లలకు డ్రమ్స్ అందజేసిన ఐడీఏ సభ్యులు

కాకినాడ అర్బన్. జనవరి 2: స్థానిక పెగోడా స్కూలు లో పిల్లలు కూర్చునేందుకు బల్లల కొనుగోలు నిమిత్తం ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) సభ్యులు మంగళవారం రూ.12 వేలు చెక్కు అందజేశారు. ఈ పాఠ శాలలో దంత వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తి మేరకు సీనియర్ దంత వైద్యులు డాక్టర్ రావు, డాక్టర్ శిరీష, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ఈ నగదును సమకూర్చారు. విద్యార్థులలో కళను గుర్తించిన అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రఘురామ్ ప్రత్యేక డ్రమ్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సహకారంతో దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఆ సమయంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తెలిపిన పరిస్థితుల మేరకు తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రవిచంద్, పొట్లూరి శిరీష, చైతన్యదీప్తి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.